01-11Pg1exHMNWJQE:Layout 1 11/1/22 12:28 AM Page 1

ఆయువు
గత వారంరోజుల్లో విడుదలైన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
1-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 271, పేజీలు : 10+6 వెల : 6.50

141కి పెరిగిన 'బ్రిడ్జి' మృతులు
15లో

నరమాంస భక్షక బాక్టీరియా వెలుగులోకి



## నేటినుంచి ఆర్బీఐ డిజిటల్ కరెన్సీ

### 'ఇరూపీ' పేరుతో ప్రయోగాత్మక అమలు

**ముంబయి, అక్టోబరు 31:** భారతీయ రిజర్వుబ్యాంకు డిజిటల్‌రూపీ పైలట్‌ప్రాజెక్టును మంగళవారంనుంచి ప్రారంభిస్తోంది. ఇందు కోసం ఎస్‌బిఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిసిఐ బ్యాంకు, కోటక్ మహీంద్ర బ్యాంకు, ఎస్‌బ్యాంకు, ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాక్, హెచ్‌ఎస్‌బిసి బ్యాంకులను గుర్తించింది. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్‌కరెన్సీ హోల్‌సేల్ ఇరూపీ వాలట్ పైలట్‌పేరుతో ప్రారంభిస్తోంది. ప్రభుత్వ సెక్యూరిటీలలో సెకండరీ మార్కెట్ లావాదేవీల సెటిల్‌మెంట్‌కోసం డిజిటల్‌రూపీని వినియోగించనుంది. ఆర్‌బిఐ డిజిటల్ రూపాయిని ఉపయోగించడంవల్ల ఇంటర్‌బ్యాంక్ లావాదేవీల మార్కెట్‌మరింతపెరుగుతుంది. రీటైల్ సెగ్మెంట్‌లో డిజిటల్‌రూపీ వినియోగం కోసం కొన్ని ప్రాంతాల్లో మరొక నెలరోజుల్లో రిటైల్ ఇరూపీని ప్రారంభించనున్నది. సాధారణ వ్యాపారులు, కస్టమర్లు ≫2

## ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై నిషేధం జనవరి 26కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై నిషేదం అమలును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాయిదా వేసింది. వాస్తవానికి నవంబరు 1 నుంచి ఈ నిషేదం అమలులోకి రావాల్సివుంది. వచ్చే ఏడాది జనవరి 26ను తిరిగి రద్దు ఆదేశాలు అమలు అవుతాయి. నిషేదాన్ని గౌరవిస్తామని, అయితే అమలుకు కొంత సమయం ఇవ్వాలని ఫ్లెక్సీ తయారీదారులు కోరడంతో ప్రభుత్వం ఈ తాజా నిర్ణయం తీసుకుంది, ఫ్లెక్సీలకు ప్రత్యామ్నయం అమలు చేయాలంటే సాంకేతిక పరిజ్ఞానం,తయారీ సామాగ్రి మార్చుకోవాల్సి ఉందని వారు ప్రభుత్వానికి వివరించారు. దీనిపై సిఎం జగన్ స్పందించారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీ తయారీదారులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

వారికి సామాగ్రి తరలించేందుకు రూ.20లక్షల వరకు రుణం ఇవ్వాలని ఆదేశం చారు.2027 నాటికి రాష్ట్రాన్ని ప్లాస్టిక్ కాలుష్యంలేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని సిఎం జగన్ ప్రకటించారు.ఆయన ప్రకటనకు అనుగుణంగా అధికారులు నోటిఫికేషన్ జారీ చేసారు.నిషేదం అమలులోకి వస్తే నిబంధనలను అతిక్రమించి ఫ్లెక్సీకి రూ.100 చొప్పున జరిమానా విధిస్తామని హెచ్చరించింది. అయితే మంగళ వారం నుంచి రద్దు విధారం అమలులోకి రావడం లేదు వచ్చే ఏడాది జనవరి నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిబంధన అమలులోకి వస్తోంది,

## మాజీ మంత్రి నారాయణ బెయిల్ రద్దు

### 30వ తేదీలోపు కోర్టు ఎదుట లొంగిపోవాలని ఉత్తర్వులు

**చిత్తూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త:** నారాయణ విద్యా సంస్థల అధినేత, మాజీమంత్రి నారాయణకు సోమవారం చిత్తూరు జిల్లా కోర్టులో చుక్కెదురైంది. టెన్త్ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో నిందితుడిగా ఉంటూ బెయిల్‌పై వున్న మాజీ మంత్రి నారాయణ బెయిల్‌ను సోమవారం చిత్తూరు జిల్లా కోర్టు రద్దుచేసింది. మాజీ మంత్రి నారాయణ నవంబర్ 30వ తేదీలోపు 4వ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఎదుట లొంగిపోవాలని 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఆదేశాలు జారీ చేశారు. చిత్తూరు జిల్లాలో 2022 ఏప్రిల్‌లో జరిగిన టెన్త్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై నెల్లేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల టెన్త్‌పరీక్షా కేంద్రంలో ప్రశ్నా పత్రాలు లీక్ అయ్యాయని చిత్తూరు ≫2



## సమైక్యతా మూర్తికి పుష్పాంజలి

### సర్దార్ పటేల్‌కు ప్రధాని మోడీ నివాళులు

**అహ్మదాబాద్, అక్టోబరు 31:** సర్దార్‌పటేల్ 147వ జయంతిని ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. గుజరాత్‌పర్యటనలోనే ఉన్న ప్రధాని నరేంద్రమోడీ కేవాడియాలోని సర్దార్ పటేల్ నిలువద్ద విగ్రహంవద్ద పూలు జల్లి నివాళులర్పించారు. సర్దార్‌పటేల్ జయంతిని కేంద్ర ప్రభ్తువం సమైక్యతా దినోత్సవంగా నిర్వహిస్తున్న సంగతితెలిసిందే. దేశ ప్రథమ హోంమంత్రిగాపనిచేసిన పటేల్ స్మారకంగా ప్రతి ఏటా పటేల్ జయంతిని జాతీయ సమైక్యతా దినంగాపరిగణిస్తోంది. గుజరాత్‌లోని పటేల్ సమైక్యతా విగ్రహం వద్ద ప్రధానిమోడీతోపాటు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ముఖ్య మంత్రి భూపేంద్రపటేల్ ఇతర భారతీయ జనతాపార్టీనాయకులు పలువురు నివాళులర్పిం ≫2

# సుస్థిరాభివృద్ధి మన లక్ష్యం



● ప్రగతి అంకెల్లో కాదు, వాస్తవంగా కనిపించాలి ● ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం యధాతథం ● విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళాభ్యుదయంలో మంచి ఫలితాలు సాధించాలి: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగులు పూర్తి జవాబుదారీతనంతో వ్యవహరించాలని సిఎం జగన్ ఆదేశించారు.సంక్షేమం,అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యాలు,వాటి అమలులో కీలక బాధ్యత క్షేత్రస్థాయి నుంచి ఉండాలన్నారు.ఏ విభాగంలోనైనా లక్ష్యాలు సాధించాలంటే సంబంధిత శాఖల అధికారులు,జిల్లా కలెక్టర్లు నిరంతం పర్యవేక్షణను బాధ్యతగా స్వీకరించాలన్నారు. సుస్థిరాభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధిలో మన లక్ష్యాలను ఎప్పటిప్పుడు పర్యవేక్షించుకుంటూ,సరిచేసుకుంటే పోతుంటే దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబరు వన్‌గా నిలుస్తోందన్నారు.ఈ విషయంలో ఆయా ప్రభుత్వ విభాగాల అధిపతులు,జిల్లా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలన్నారు.నెలకు రెండు పర్యాయాలు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలన్నారు,ప్రగతి అంటే కేవలం అందమైన అంకెల రూపంలో చూపడం కాదన్నారు.వాస్తవంలో ఉండాలన్నారు.ప్రతి అంశంలోను సాధించాల్సిన ప్రగతిపై నిశిత పరిశీలన, పర్యవేక్షణ చేయాలన్నారు.సుస్థిరాభివృద్ధి(ఎస్డీజీ),రాష్ట్ర ప్రగతి లక్ష్యాలపై తాడేపల్లిలోని తన మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సోమవారం అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు.

సంక్షేమం అనేది ఇంటి ముంగిటనే కన్పించాలనే లక్ష్యంతోనే వార్డు/గ్రామ సచివాలయ వ్యవస్థకు పునాదులు వేసామన్నారు.ఈ వ్యవస్థ ద్వారా మంచి ఫలితాలనే సాధిస్తున్నామన్నారు.అయినప్పటికి నూటికి నూరుశాతం లక్ష్యాలు పూర్తి కావాలంటే వార్డు/ గ్రామ సచివాలయాల సిబ్బంది నిరంతర పర్యవేక్షణ కావాలన్నారు,వార్డు,గ్రామ సచివాలయ వ్యవస్థను మన ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలతో తీసుకుని వచ్చిందన్నారు, ప్రగతికి సంబంధించిన లక్ష్యాలను అమలు చేయడం,నమోదు చేయడం సచివాలయ వ్యవస్థ సంపూర్ణ లక్ష్యమన్నారు. ఇలా చేయకపోతే సుస్థిర ప్రగతి లక్ష్యాలను చేరుకునే ప్రయాణంలో వాస్తవికత దూరం అవుతుందన్నారు.ఆధార్‌కార్డు నంబరు, వివరాలతో సహా డేటా నిక్షిప్తం చేయడంతో పాటుగా వచ్చిన మార్పు గుర్తించి చెప్పగలిగే స్థితిలో ఉండాలన్నారు.ఇందుకు తాను ఒక ఉదాహరణ చెబుతానన్నారు. స్త్రీలల్లోను, పసిపిల్లల్లోను రక్తహీనతను మనం లక్ష్యంగా పెట్టుకున్నందున దీని కోసం అమలుచేస్తున్న సంపూర్ణపోషణ్, పోషణ్‌ప్లస్ అమలు చేస్తున్నా ≫2

# ● జగన్ పాలనలో కాపులకు ఎంతో మేలు

రాజమండ్రిలో వైఎస్సార్సీ కాపు నేతల సమావేశం

చంద్రబాబు కాపులను దగా చేశారు

జనసేన రాజకీయపార్టీ కాదు

ధైర్యం ఉంటే సింగిల్‌గా పోటీ చేయాలని పవన్‌కు సవాల్



రాజమహేంద్రవరంలో సోమవారం వైఎస్సార్సీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశ దృశ్యం

**రాజమహేంద్రవరం, అక్టోబరు 31 (ప్రభాతవార్త బ్యూరో);** రాష్ట్రంలో అన్ని రంగాల్లోనూ కాపులకు ప్రాధాన్యతనిచ్చి రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం చేసింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని వైఎస్సార్సీ కాపు నేతలు అన్నారు. చంద్రబాబుకంటే కాపులకు జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం లక్ష రెట్లు మేలు చేసిందన్నారు. గడచిన మూడేళ్ల కాలంలో కాపులకు రూ.27 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, గతంలో వైఎస్సార్ ప్రభుత్వం ఒక్కటే కాపులకు మేలు చేసిందని, కాపులను చంద్రబాబు దగా చేశారని విమర్శించారు. రాజమహేంద్రవరంలో సోమవారం వైఎస్సార్సీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, మంత్రలు బొత్సా సత్యనారాయణ, అంబటి రాంబాబు, దాడిశెట్టి రాజా, మాజీ మంత్రి కురసాల కన్నబాబు మీడియాతో మాట్లాడారు. మంజీరా కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ సమావేశంలో సుమారు రెండు గంటల పాటు నేతలు చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాపు ఎమ్మెల్యేలపై జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాన్ వ్యాఖ్యలను ఈసంరదర్భంగా ఖండించారు. జనసేన పార్టీ అసలు రాజకీయ పార్టీనే కాదని, దానికి ఒక విధానం లేదన్నారు. అది కేవలం సెలబ్రిటీ పార్టీ అని, తమకు కేవలం పది సీట్లు ఇవ్వాలని కోరుతున్న పవన్ పార్టీని ఎవరికో తాకట్టు పెట్టినట్లేనన్నారు. పవన్‌ను తిట్టేందుకు తామంతా సమావేశం పెట్టుకోలేదని, అయన్ను మేము తిట్టలేదు, నా కొడకా అనలేదు, చెప్పు చూపలేదని మాకు సభ్యత, సంస్కారంఉందని ఎద్దేవా చేశారు. స్వశక్తితోఎదిగామన్న వైఎస్సార్సీ ≫2



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ కార్యదర్శి రామకృష్ణ

# లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం

### అధికారులు వేలల్లో చూపడం తగదు

పరిహారం పూర్తిగా ఇవ్వాలి: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, అక్టోబరు31 ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో అధిక వర్షాలకు లక్షల ఎకరాల్లో రైతులు పంటలు నష్టపోతే రెవెన్యూ అధికారులు వేలల్లో చూపిస్తున్నారని సర్వే నివేదికలు తప్పుల తడకగా మారాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఏపి రైతు సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ సంయుక్తంగా పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుదేలైన పంటలను ఈ నెల 27 నుంచి 3 రోజుల పాటు సిపిఐ, రైతు సంఘం జిల్లా నాయకులు పరిశీలించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నష్టపోయిన రైతులకు వెంటనేపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఐ, రైతు సంఘం నేతలు జిల్లా కలెక్టరేట్ ఎదుట దర్నా నిర్వహించారు. ఎపి రైతు సంఘం జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ నేత రామకృష్ణ, ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రసాద్‌తో పాటు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అకాల వర్షాలు పంటలను పూర్తిగా దెబ్బతీశాయని వాటితోపాటు పలుచోట్ల ఇళ్లు కూలి ≫2



షార్జా నుండి వచ్చిన విమానానికి గన్నవరంలో నీళ్ళు చిమ్ముతూ స్వాగతం పలుకుతున్న దృశ్యం

## విజయవాడ -షార్జాల మధ్య విమాన సర్వీసు ప్రారంభం

**గన్నవరం, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి నేరుగా షార్జా వెళ్లేందుకు విమానసర్వీసు సోమవారం నుండి అందుబాటులోకి వచ్చింది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం ప్రతి శనివారం, సోమవారం సర్వీసులు నడువనున్నాయి. విమానసర్వీసులు ప్రారంభమైన తొలిరోజు షార్జా నుండి వచ్చిన విమానానికి గన్నవరం విమానాశ్రయంలో ఫైర్ ఇంజిన్‌లతో నీళ్ల చల్లుతూ స్వాగతం పలికారు. తొలిరోజు షర్జా నుండి 50మంది ప్రయాణికులు రాగా ఇక్కడి నుండి 122మంది షార్జా వెళ్లారు. ఈకార్యక్రమానికి హాజరైన విజయవాడ యంపి కేశినేని నాని, మచిలీపట్నం యంపి వల్లభనేని బాలశౌరిలు ప్రయాణికులకు బోర్డిర్ పాస్‌లు అందచేసారు. ఈసందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ స్థానిక యంపిగానూ, ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అధారి టీ ఛైర్మన్‌గా అనేక సార్లు ఇక్కడి నుండి విదేశాలకు విమానసర్వీసులు కోసం ప్రయత్నాలు చేయగా తమ ప్రయత్నం ఫలించి ప్రస్తుతం షార్జా సర్వీసు ప్రారంభమైందన్నారు. త్వరలో థాయ్‌లాండ్, సింగపూర్, బ్యాంకాక్‌కు గన్నవరం నుండి విమనసర్వీసుల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ యంపి కేశినేని నాని మాట్లాడుతూ 2014 సంవత్సరానికి ముందు గన్నవరం విమానాశ్రయం బస్టాండ్ కంటే హీనంగా ఉండేదని, చంద్రబాబునాయుడు సియం అయిన తరువాత దీని రూపురేఖలే మారిపోయిన సంగతి గుర్తు చేసారు. విమానాశ్రయ విస్తరణ కోసం ఈప్రాంత రైతులను ఒప్పించి 1200 ఎకరాల భూమిని సేకరించినట్లు చెప్పారు. ఈవిమానాశ్రయం అభివృద్దిలో తమ పార్టీ చేసిన కృషి ఎనలేదని, అలాగే అప్పటి విమానయానశాఖా మంత్రి అశోక్‌గజపతిరాజు ఈవిమానాశ్రయం అభివృద్దికి కృషిచేసారని వివరించారు.

# పథకాల పేరుమార్పు సహించం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

**చీరాల, అక్టోబరు 31, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పేరుమార్చి రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా ప్రచారం చేసుకోవడాన్ని భారతీయ జనతాపార్టీ తీవ్రంగా పరిగణిస్తుందనీ అంతే తీవ్రంగా ఇటువంటి చర్యలను ఖండిస్తున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పేర్కొన్నారు. సోమవారం చీరాల ఆర్యవైశ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిశతంగా గమనిసు_న్నట్లుగా తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండా అమరావతికి మద్దతు తెలిపి ఇప్పుడు అధికారంలోకి రాగానే మూడు రాజధానుల అంశాన్ని తెరమీదకు తీసుకురావడం సమంజసం కాదన్నారు. పాదయాత్రచేస్తున్న రైతులను ఇబ్బందుల పాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అలానే ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల నమోదు అంశంలో ఉన్న అవకతవకలు కూడా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అరవపల్లి కుమార్, వెంకటరమణ, హేమంత్‌కుమార్, భరణీరావు, మల్లిఖార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

వేరే కార్యక్రమంలో చీరాల కారంచేడు రైల్వే గేటు సెంటర్‌లోని వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద వెయస్సార్‌సిపి రాష్ట్ర నాయకులు కొంద్రు బాబ్జి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అభినందనలు తెలుపుతూ కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

తలకాయల సుధీర్, సల్లూరి అనిల్, బి. వెంకట్రావ్, రత్నం, రాంబాబు, బి.అనిల్, చారి, ప్రేమ్‌కుమార్, రత్నబాబు, నాని, రాము, కృపారావు, జె.యం.జె యూత్ సభ్యులు పాల్గొన్నారు. అలానే చీరాల గడియారస్థంభం సెంటర్లో, ఆర్.అండ్‌బి అతిథి గృహంలో, మున్సిపల్ కౌన్సిలర్లు ఇంకా అనేక ప్రాంతాలలో వేడుకలు నిర్వహించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు.

# నేడు ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం

2లో

01-11Pg2exHMNWJQE:Layout 1 11/1/22 12:33 AM Page 1





# కాపులకు ఎంతో మేలు

≫ నేతలు పవన్‌కల్యాణ్ తీరుపై మాత్రం విమర్శలు ఎక్కుపెట్టారు. పవన్‌కల్యాణ్ సింగిల్‌గా పోటీ చేస్తారా.. ధైర్యం ఉంటే చెప్పండి.. అంటూ సవాల్ విసిరారు..

**కాపులు సంతృప్తిగా ఉన్నారు.. బొత్స..**

గత ప్రభుత్వాలన్నీ కాపులను కేవలం ఓటు బ్యాంకు గానే చూశాయని, కానీ కాపులను ఉపయోగించుకుని వారి అభ్యున్నతిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కానీ జగన్ పాలనలో కాపు సామాజిక వర్గానికి గౌరవం దక్కిందన్నారు. కాపు నేస్తం పథకం ద్వారా కాపు సామాజికవర్గ మహిళలకు రూ. రెండు వేల కోట్ల మేర ప్రయోజనం జరిగిందన్నారు. అందుకే కాపులు చాలా వరకు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. తమ పార్టీలోని తమ సామాజికవర్గానికి చెందిన నేతలను ఓ సెల్ఫీకి పార్టీ నాయకుడు అవహేళనగా మాట్లాడారని, వీటిని ఖండిస్తున్నామన్నారు. కాపు సామాజిక వర్గం కోసం మా ప్రభుత్వం ఏం చేసింది.. ఇంకా ఏం చేస్తే బాగుంటుందన్న అంశంపై చర్చించామని, ఒకకార్యచరణ రూపొందించుకున్నట్లు వెల్లడించారు. త్వరలోనే విజయవాడలో జరిగే సమావేశంలో మిగిలిన నామినేటెడ్ పదవులు పొందిన వారు, జడ్పీ ఛైర్మన్లు, మేయర్లుకూడా పాల్గొంటారని, త్వరలోనే విజయవాడలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామని, తేదీని కూడా ప్రకటిస్తామని బొత్స తెలిపారు.

పవన్ కల్యాణ్ చంద్రబాబుతో అంటకాగుతూ గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించిన పాపాన పోలేదని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ విమర్శించారు. ఈ రోజు పవన్ కల్యాణ్ నిజస్వరూపం బయటపడిందని, చంద్రబాబుతో మళ్లీ కుమ్మక్కై విజయవాడలో పార్టీ సమావేశం నిర్వహించాడన్నారు. వైఎస్సార్సీపీ కాపు నాయకులపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా మూడు పెళ్లిళ్లపై కూడా పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. కాపులంతా జగన్‌తోనే ఉంటాలన్నారు.

టిడిపి పాలనలో కాపులను చంద్రబాబు అణచివేశారని, చంద్రబాబు నాయకత్వంలో ఉన్న టిడిపి కాపు వ్యతిరేక కార్యకలాపాలు చేసి కాపు వ్యతిరేక పార్టీగా వ్యవహారించిందని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. దివంగత కాపు నేత వంగవీటి మోహనరంగా హత్య, రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి మోసం చేసిన పార్టీ టిడిపి అని, రిజర్వేషన్లు కోసం కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఉద్యమం చేస్తే దాన్ని అణిచి వేయడం కోసం చంద్రబాబు అనుసరించిన విధానం, ముద్రగడపై పోలీసులతో చేయించినటువంటి, ఆయన భార్యను తిట్టడం, వారి కుమారులు, కోడళ్లను వేధించడం మర్చిపోలేదన్నారు. ఆనాడు వైఎస్సార్ ప్రభుత్వంలోనేగానీ.. నేడు జగన్ ప్రభుత్వంలోగాని కాపులకు న్యాయం జరిగిందని, ఈప్రభుత్వాలు మాత్రమే కాపులకు పెద్దపీట వేశాయన్నారు. పవన్ కల్యాణ్ రాజకీయాలకు అనర్హుడుని, వైసీపీ కాపు నేతలపై పవన్ మాట్లాడిన తీరు అతని దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. వంగవీటి మోహనరంగా హత్యకు కారకుడైన చంద్రబాబును పవన్ కల్యాణ్ కలిశారని, ఈ దుర్మార్గాన్ని కాపు సామాజిక వర్గం అంతా గుర్తించాలన్నారు. కాపు రిజర్వేషన్లు ఉద్యమంలో చాలా మందిపై అక్రమంగా కేసులు పెట్టారని, జగన్ సీఎం కాగానే వాటన్నిటినీ ఎత్తేశారని గుర్తు చేశారు. పవన్ కల్యాణ్ ముసుగు తొలగిపోయిందని, చంద్రబాబును ముఖ్యమంత్రినిచేయడంకోసమే పవన్ పనిచేస్తున్నారని అంబటి రాంబాబు విమర్శించారు.

# మన లక్ష్యం

≫ మన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీలు,పిల్లలకు సరైన ఆహారం అందుతుందా? లేదా? అన్నదానిపై గ్రామ,వార్డు సచివాలయాల స్థాయిలోనే నిశిత దృష్టి ఉండాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి ఆస్థాయిలో బాధ్యత, జవాబుదారీతనం కచ్చితంగా ఉండాలన్నారు. ప్రభుత్వంలో వివిధ విభాగాల తరఫున వార్డు/గ్రామ సచివాలయ సిబ్బంది ఉన్నారన్నారు. తామ అనుకుంటున్న లక్ష్యాల సాధనకు సచివాలయాల సిబ్బంది చోదక శక్తులు మారిపోవాలని ఉపయోగపడాలన్నారు. సుస్థిర లక్ష్యాల సాధనలో గ్రామ/వార్డు సచివాలయాలు యూనిట్‌గా వ్యవహరించాలన్నారు. సచివాలయాల్లో ఆయా విభాగాలకు సంబంధించిన సిబ్బంది పని తీరుపై మండల స్థాయిలోనూ సమీక్ష జరగాలన్నారు. ప్రభుత్వంలో ప్రతి విభాగానికి చెందిన విభాగాధిపతి ప్రతి నెలలో రెండు సార్లు గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శించాలన్నారు. ఆయా శాఖలకు చెందిన సచివాలయాలను సందర్శించాలన్నారు. ఆశాఖకు చెందిన సచివాలయ ఉద్యోగుల ఏరకంగా పనిచేస్తున్నారనే దానిపై మనకు అవగాహన కలుగుతుందన్నారు. దీని వలన సచివాలయాల సిబ్బంది మెరుగైన పనితీరు కనిపిస్తుందన్నారు. అంతేకాదు ప్రాథమ్యాల సాధనలో మనం అడుగులు ముందుకు వేస్తామన్నారు. వ్యవసాయం, విద్య, మహిళా శిశు సంక్షేమ విషయంలో దేశంలో ఏ ప్రభుత్వం చేయని వంత ఖర్చును మనం చేస్తున్నామన్నారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా మన కార్యక్రమాలను రూపొందించుకున్నామన్నారు. విద్యారంగంలో మనం తీసుకుని వచ్చిన మార్పులు ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. మనం ఇంత స్ఫూర్తిదాయక తీసుకుని వచ్చిన ఈ మార్పుల వేదస్థంతరగతి విద్యార్థులకు వరం కావాలన్నారు. పిల్లలు బడిమానేసారనే మాట రాకూడదన్నారు. డ్రాప్ అవుట్స్ ఘటనలు జరిగిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా విద్యార్థుల హాజరును పరిశీలించాలన్నారు. పిల్లలు ఎవరైనా వరుసగా 3 రోజులు స్కూలుకు రాకపోతే కచ్చితంగా ఇంటికి వెళ్ళి ఆరా తీయాలన్నారు. పిల్లలు స్కూల్‌కు రాకపోతే కచ్చితంగా ఎస్ఎంఎస్‌లు పంపాలన్నారు. కళ్యాణమస్తు కోసం నిర్దేశించిన అర్హతలు బాల్య వివాహాల నివారణ, అక్షరాస్యత పెంపుకోసం తోడ్పాటునందిస్తాయన్నారు. వధువరులు కనీస విద్యార్హత పదో తరగతి నిర్ణయించామన్నారు. ఎస్డీజీ లక్ష్యాల్లో పర్యావరణం, పరిశుభ్రత అంశాలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, వాయు కాలుష్యం నివారణ,రక్షిత మంచినీరు అంశాలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. విద్యారంగంలో నాడు నేడు వంటి చర్యలతో మనం అమలు చేస్తున్న సంస్కరణలు వలన రానున్న రోజుల్లో మంచి ఫలితాలను ఇవ్వనున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం సహా అనేక సంస్కరణలు అమలు ద్వారా పరిస్థితులను మార్చాలన్న మహాయజ్ఞాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఒక ప్రక్రియ ప్రారంభమైందన్నారు. దీనిని అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. వీటి ఫలితాలు అన్నవి మంచి భవిష్యత్తు తరాలు రాబోయే కాలాల్లో అందుతాయన్నారు. ఇంగ్లీషు మీడియంను వ్యతిరేకంగా కొన్ని పత్రికలు నిరంతరం కథనాలు రాస్తున్నాయన్నారు. వారి పిల్లలు మాత్రం ఇంగ్లీషు మీడియంలో చదువుకోవాలి,పేద వాళ్ల పిల్లలు మాత్రం ఇంగ్లీషు మీడియంలో చదవకూడదన్న వారి వైఖరిని, పదే పదే దుష్ప్రచారం నడుపుతున్నారు. ఇవాళ ప్రభుత్వం చేపట్టిన యజ్ఞం కొనసాగుతుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్ రావత్, గ్రామ,వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్,పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వైద్యఆరోగ్య ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది,మహిళా,శిశు సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బెయిల్ రద్దు

≫ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏప్రిల్ 27న ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు కేసు విచారణ చేపట్టి ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు నారాయణ విద్యా సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఏడు మంది సిబ్బందిని అరెస్టు చేశారు. అలాగే చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు నారాయణ విద్యాసంస్థల అధినేత, మాజీ మంత్రి నారాయణను మే 10వ తేదీ అరెస్టు చేసి అదేరోజు అర్ధరాత్రి కోర్టు ఎదుట హాజరుపరిచారు. ఈ కేసు దర్యాప్తును పరిశీలించిన జడ్జి మాజీ మంత్రి నారాయణకు అదేరోజు అర్ధరాత్రి బెయిల్ మంజూరు చేయగా మిగిలిన 8 మంది నిందితులకు రిమాండ్‌కు పంపారు. మాజీ మంత్రి నారాయణ బెయిల్‌ను రద్దు చేయాలని చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు 9వ అదనపు జిల్లా కోర్టులో మాజీమంత్రి నారాయణ బెయిల్‌ను రద్దు చేయాలని పిటీషన్ దాఖలు చేశారు. పోలీసులు దాఖలు చేసిన పిటీషన్‌పై విచారించిన 9వ అదనపు జిల్లా కోర్టు మాజీ మంత్రి నారాయణ బెయిల్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



సోమవారం గుజరాత్‌లోని కేవడియాలో పటేల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# పుష్పాంజలి

≫ చారు. ప్రధానిమోడీ మాట్లాడుతూ శతృవులు భారత సమైక్యతను దెబ్బతీసేందుకు కుట్రలు చేస్తున్నాయని ఇలాంటిచర్యలను భారత్ సమర్థవంతంగా తిప్పికొడుతుందని అన్నారు. పటేల్ జయంతిని దేశవ్యాప్తంగా రాష్ట్రీయ ఏక్తాదివస్‌గా పరిగణిస్తున్న సందర్భాన్ని ఆయన గుర్తుచేసారు. కేవాడియాలో మోడీ మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా భారత్ ఐక్యతను విచ్ఛిన్నంచేసేందుకు కుట్రలుజరిగాయని, ఇంకా జరుగుతూనే ఉన్నాయని, అయితే భారత్ వీటన్నింటినీ సమిష్టిగా తిప్పికొడుతుందని అన్నారు. ఈకుట్రలవల్లనే భారత్ ఇప్పటికీ సమస్యలను ఎదుర్కొంటున్నదని దేశ విభజనను శతృవులు ఒక సాకుగా తీసుకుని మనపై దాడులకు తెగబడుతున్నారన్నారు. ఇప్పటికీ ఆశక్తులు ఉన్నాయని, కులం, ప్రాంతం, భాష ప్రాతిపదికన శతృవులు తయారవుతున్నారన్నారు. శతృవులు బయటినుంచే కాకుండా అంతర్గతంగా కూడా ఉన్నారని, బానిసత్వంతోకూడిన ముఠాలు ఆ తత్వాన్నే కోరుకుంటాయని ఆయన ధ్వజమెత్తారు. అలాగే గుజరాత్‌లోని ఒక విద్యాకార్యక్రమంలో పాల్గొన్న హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ దేశ తొలి ప్రధానిగా ఉండి ఉంటే దేశం అనేక సమస్యలను ఎదుర్కొనేది కాదని ఆలామంది నమ్మకం అని అన్నారు.

పటేల్ వారసత్వం తుడిచి పెట్టేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయని తనకు తానుగా చెప్పుకునేందుకు ఇష్టపడని నాయకులలో పటేల్ ఒకరని అమిత్‌షా అన్నారు. 500 కంటే ఎక్కువ రాచరిక రాష్ట్రాలు, లక్షద్వీప్, అండమాన్, నికోబార్ దీవులు, జునాగఢ్, హైదరాబాద్, కాశ్మీర్‌ల శాంతియుత ఏకీకరణకు పటేల్ కృషి అనిర్వచనీయమైనదని అన్నారు. పటేల్ ఆశయాలు అర్థంచేసుకోవాలంటే ఆయనజీవితాన్ని అధ్యయనంచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# తెలంగాణలో కొత్తగా 69 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు31:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 69 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,204పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 7330మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,79,28,393 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,35,572మంది కోలుకోగా సోమవారం 43 మంది కోలుకున్నారు.

## వారం - వర్జ్యం

**1-11-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తీక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
అష్టమి రా.12-40; ఉత్తరాషాఢ ఉ.06-50
తదుపరి శ్రవణం తె.05-12
వర్జ్యం ఉ.10-33 ల 12-02
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

# నేడు ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని గత మూడేళ్లుగా ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్నారు. 1956లో నవంబరు1న ఆంధ్రాలో తెలంగాణాను అక్కడి ప్రజల డిమాండ్‌ను అనుసరించే కలిపేసారు. అప్పుడు ఏర్పడిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌నుంచి 2014లో తెలంగాణా వేరుపడింది. 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఏపీ రాష్ట్రవతరణ దినోత్సవాన్ని గుర్తించలేదు. నవ్యాంధ్ర ఏర్పడిన జూన్ నెలలో ఉత్సవాలు ఆరంభించింది. ఈ క్రమంలో జగన్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి రాష్ట్ర అవతరణ దినోత్సవాలను అమల చేస్తోంది. నేటి ఉదయం 10.15 గంటలకు సిఎం క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ వేడుకలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయపతాకాన్ని సిఎం వైఎస్ జగన్ ఆవిష్కరించనున్నారు. అనంతరం తెలుగుతల్లికి, అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించనున్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా ఇచ్చే వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచివ్‌మెంటు అవార్డులను సిఎం జగన్ ప్రధానం చేస్తారు.

# సువిశాల భారతావని ఏర్పాటులో పటేల్ పాత్ర కీలకం

## గవర్నర్ బిశ్వభూషణ్

**విజయవాడ.అక్టోబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** సువిశాల భారతావని ఏర్పాటులో పటేల్ పాత్ర కీలకమని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు. భారత దేశ తొలి ఉప ప్రధాని దివంగత సర్దార్ వల్లబాయ్‌పటేల్ 147వ జయంతి వేడుకలను రాజ్‌భవన్ దర్బార్‌హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ వ్యాప్తంగా ఉన్న రాచరిక రాష్ట్రాలను స్వతంత్ర భారతంలో విలీనం చేయడం ద్వారా ఆయన గొప్పదీరోదాత్తంగా వ్యవహరించారన్నారు. సమగ్ర భారత దేశ నిర్మాణంలో ఆయన చూపించిన తెగువ, చొరవ శ్లాఘనీయమన్నారు. పటేల్‌ను భారతదేశం ఉక్కుమనిషిగా అభివర్ణిస్తుందన్నారు. ఆయన జయంతిని ప్రభుత్వం జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ చొరవతో ప్రపంచంలో అత్యంత ఎత్తయిన 182 మీటర్ల ఎత్తయిన పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసారన్నారు. సాతంత్ర ఉద్యమంలోను పటేల్ అనితర సాధ్యమైన పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాశ్, రాజ్‌భవన్ అధికారులు పాల్గొన్నారు.

# పంటలకు నష్టం

≫ పోయి ఆస్తులు సైతం నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విపత్కర పరిస్థితులు దాపురించి జిల్లాలో లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిని వందల కోట్ల రూపాయల నష్టం జరిగిందన్నారు. అయితే కేవలం 9వేల 8వందల ఎకరాలు మాత్రమే పంటలు దెబ్బతిని 16.50 కోట్లు నష్టం జరిగిందని రెవెన్యూశాఖ అధికారులు అంచనాలు తప్పుల తడకలుగా ఉన్నాయని అధికారులు బుద్ధిలేకుండా వ్యవహరిస్తున్నారని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. లక్షల్లో రైతులు పంటలు నష్టపోయిన విషయం ప్రత్యేక్షంగా కనపడుతోందని సిపిఐ శ్రేణులు నష్ట పోయిన ప్రాంతాల్లోపర్యటించి బాధితరైతుల ద్వారా పూర్తి సమాచారాం సేకరించారన్నారు. వెంటనే వాణిజ్య పంటలు నస్‌పటోయిన రైతులకు ఎకరాకు 25వేలు, పండ్లతోటలకు ఎకరాకు 50వేలు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. నగరంలోనిమ ఉంపు ప్రాంతాల్లో బాధతుల కుటుంబానికి 10వేల రూపాయలు పరిహారం చెల్లించాలని, ఇళ్లు కాలిన వారికి పూర్తి స్థాయిలో న్యాయంచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# డిజిటల్ కరెన్సీ

≫ కూడా డిజిటల్ రూపీని వినియోగించవచ్చు. అక్టోబరు మొదటి వారంలోనే సెంట్రల్ బ్యాంకు డిజిటల్‌కరెన్సీకి సంబంధించిన సంప్రదింపుల పత్రి విడుదలచేసింది. ఆర్‌బిఐ విడుదలచేసే డిజిటల్ కరెన్సీ వినియోగదారులకు అదనపు చెల్లింపు మార్గంగా ఉంటుందని, ఇప్పటికే ఉన్న చెల్లింపు వ్యవస్థల్ని రీప్లేస్‌చేయడం లక్ష్యం కాదని ఆర్‌బిఐ స్పష్టంచేసింది. సాధారణంగా సెంట్రల్‌బ్యాంకు డిజిటల్ కరెన్సీలగురించి అవగాహన కల్పించడం, డిజిటల్‌రూపాయి ప్రణాళికాబద్ధమైన ఫీచర్స్ తెలపడమే ఈ ముసాయిదా పత్రం జారీవెనుక ఉద్దేశ్యమని వివరించింది. ఆర్‌బిఐ రూపొందించే డిజిటల్‌కరెన్సీకి ఇరూపీఅని పేరుపెట్టారు. సెంట్రల్ బ్యాంకు డిజిటల్‌కరెన్సీ ఆర్‌బిఐ ఆధ్వర్యంలో వస్తుంది. డిజిటల్ ఫార్మాట్‌లో స్టోర్ అయి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న కరెన్సీకి అదనంగా ఉంటుంది. బ్యాంకు నోట్లకు భిన్నంగా ఏమీ ఉండదు. కానీ డిజిటల్‌గా ఉండటం వల్ల సులభంగా వేగంగా చౌకగా ఉంటుందని తేలింది. ఇది ఇతర రకాల డిజిటల్‌కరెన్సీకి ఉన్నట్లుగానే లావాదేవీలప్రయోజనాలుంటాయి. సిబిడిసి కరెన్సీని పేపర్ ఫార్మాట్‌లోకి మార్చుకోవచ్చు ఆర్‌బిఐ బ్యాలెన్స్‌షీట్‌లోకూడా ఉంటుందని చట్టబద్ధంగా ఎక్కడైనా చెల్లుతుందని తేల్చింది. పైలట్ పద్ధతిలో ఇరూపీ ద్వారా కొన్ని లావాదేవీలు జరగనున్నాయి. దశలవారీగా డిజిటల్ కరెన్సీవినియోగాన్ని విస్తరిస్తుంది. పైలట్ ప్రాజెక్టు లాంచ్ అయిన తర్వాత డిజిటల్‌కరెన్సీ ఫీచర్స్‌ని ఇరూపీ ప్రయోజనాలను ఎప్పటికప్పుడు వివరిస్తామని గతంలోనే ఆర్‌బిఐ తెలిపింది. ప్రస్తుతం డబ్బు కరెన్సీ నోట్లరూపంలో ఉన్నట్లు డిజిటల్ రూపంలోకూడా ఉంటుంది కరెన్సీ నోటుకు ఎంత విలువ ఉంటుందో డిజిటల్‌రూపీకి అంతే విలువ ఉంటుంది. ఆర్‌బిఐ ఆధ్వర్యంలో వస్తున్న డిజిటల్ కరెన్సీ కావడంతో కరెన్సీ నోట్ల చెల్లుబాటుకు ఆర్‌బిఐ ఎలా బాధ్యత తీసుకుంటుందో డిజిటల్‌కరెన్సీ చెల్లుబాటు బాధ్యతకూడా ఆర్‌బిఐపైనే ఉంటుంది.

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. మిత్రులను కలుసుకుంటారు.

**వృషభం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**మిథునం:** కుటుంబంలో వివాదాలకు అవకాశం. సమన్వయం పాటించండి

**కర్కాటకం:** వివాదాలు సమసిపోతాయి. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు అధికారుల ప్రశంసలు లభ్యం.

**కన్య:** సామాన్యంగా ఉంటుంది. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. వాహన ప్రాప్తి.

**తుల:** స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ప్రయాణ సూచన.

**వృశ్చికం:** తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.


**ధనుస్సు:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**మకరం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాలు పూర్తి చేస్తారు. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.57కోట్లు
మరణాలు-65.94 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 1321
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 69
మృతులు -0

---

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:31/10/22

DAY - SINGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 187463
2nd Prize Rs.7000/- 10314
3rd Prize Rs.3500/-
05866 14108 22269 25319 26624
43548 61417 76068 79964 98828
4th Prize Rs.200/-
0055 1066 2330 3322 5744 6038 6891
9208 9221 9337
5th Prize Rs.100/-
1143 3402 3871 4147 4509 5010 5947
6864 7350 7382
6th Prize Rs.50/-
0043 1777 3656 4672 6240 7974 9030
0087 1780 3694 4678 6307 7996 9120
0154 1979 3724 4683 6677 8133 9145
0525 2260 3783 4731 6739 8343 9473
0678 2297 3786 4737 7137 8399 9579
0804 2322 3811 4788 7167 8439 9698
0938 2355 3885 4804 7176 8526 9915
1153 2435 3977 4962 7189 8569 9916
1155 2468 4086 5680 7255 8603 9946
1175 2800 4107 5751 7404 8645 9998
1445 2821 4343 5851 7479 8665
1496 3189 4344 5968 7481 8683
1524 3298 4407 6026 7482 8693
1577 3465 4476 6120 7503 8763
1718 3553 4600 6205 7952 8782

DAY - KUIL SERIES Dr No:159
1st Prize Rs.100000/- 396974
2nd Prize Rs.7000/- 11970
3rd Prize Rs.3500/-
05760 09427 18735 29180 40236
46066 62496 92868 95365 99057
4th Prize Rs.200/-
2986 3364 3639 4050 4255 5118 5554
6089 7890 9140
5th Prize Rs.100/-
0785 2526 4393 5691 5796 6748 7457
7675 9398 9805
6th Prize Rs.50/-
0026 1547 2633 3873 5403 7012 8718
0247 1717 2753 3968 5447 7237 8867
0278 1730 2783 3984 5544 7275 8922
0296 1763 2813 4052 5577 7439 8956
0338 1946 2958 4054 5670 7497 9080
0429 2037 3020 4092 5780 7503 9225
0566 2112 3125 4550 5789 7679 9661
0729 2136 3414 4630 5819 7772 9679
0952 2225 3537 4704 5849 7844 9685
1068 2295 3700 4975 6008 8242 9744
1197 2384 3738 5053 6232 8374
1203 2475 3773 5078 6694 8411
1248 2503 3802 5107 6761 8515
1333 2525 3830 5167 6915 8527
1377 2616 3844 5349 6976 8546

**ROSA DEER ROYAL MONDAY**
DrawDate on:31/10/22

DAY - ROSA SERIES Dr No:159
1st Prize Rs.100000/- 662396
2nd Prize Rs.7000/- 66272
3rd Prize Rs.3500/-
01447 01741 06918 10155 28764
56065 58086 63796 70916 75708
4th Prize Rs.200/-
3176 3629 4851 4908 5284 7076 7632
8282 9069 9474
5th Prize Rs.100/-
0441 0572 0714 2896 4511 5529 7582
7658 8519 8911
6th Prize Rs.50/-
0174 1479 2988 3969 5151 6744 8943
0301 1662 3079 4035 5210 6907 9071
0415 1841 3122 4253 5234 7255 9147
0421 2064 3330 4360 5373 7295 9243
0424 2072 3358 4419 5403 7640 9312
0463 2073 3376 4443 5469 7655 9396
0481 2256 3432 4505 5538 7699 9421
0543 2356 3522 4594 5593 7984 9635
0737 2406 3549 4601 5660 8010 9733
0812 2536 3605 4687 6193 8025 9885
0860 2631 3663 4691 6216 8298
1026 2775 3702 5017 6249 8435
1259 2850 3715 5030 6353 8591
1361 2866 3837 5059 6677 8592
1439 2980 3914 5063 6687 8654

DAY - DEER SERIES Dr No:159
1st Prize Rs.100000/- 165159
2nd Prize Rs.7000/- 21292
3rd Prize Rs.3500/-
02053 14852 31888 38715 47303
62734 74097 85139 93049 93315
4th Prize Rs.200/-
0670 1413 3082 4628 5972 6422 8219
8724 8880 9446
5th Prize Rs.100/-
1077 2634 2694 3730 5905 6143 7351
7774 8761 9956
6th Prize Rs.50/-
0297 2009 2946 4134 5323 6891 8829
0311 2097 3007 4220 5340 7022 8836
0317 2107 3015 4255 5383 7044 8863
0355 2118 3076 4289 5404 7063 9048
0431 2151 3140 4406 5459 7478 9106
0654 2183 3224 4473 5504 7565 9216
0987 2205 3419 4491 5654 7694 9279
1040 2357 3527 4535 5724 7750 9379
1042 2443 3537 4555 5971 7902 9561
1078 2448 3546 4742 5974 8175 9846
1109 2714 3569 4814 5995 8208
1180 2816 3602 4917 6304 8284
1395 2880 3617 5036 6405 8569
1801 2892 3686 5078 6590 8598
1908 2921 3992 5158 6828 8801

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:31/10/22

DAY - THANGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 483781
2nd Prize Rs.7000/- 07564
3rd Prize Rs.3500/-
07459 17138 24054 50576 56519
68165 74539 81742 98649 99353
4th Prize Rs.200/-
1245 3039 3535 3866 4817 5545 7191
8922 9295 9710
5th Prize Rs.100/-
0117 0285 0379 0618 3119 3395 5864
7919 8299 9824
6th Prize Rs.50/-
0358 1334 2381 4090 5487 7587 9191
0463 1344 2452 4168 5591 7788 9292
0474 1351 2726 4206 5712 7989 9440
0568 1411 2899 4216 5719 8062 9496
0808 1555 3015 4434 6026 8085 9856
0824 1586 3074 4455 6143 8168 9873
0845 1587 3204 4484 6412 8254 9874
0887 1631 3456 4622 6433 8598 9950
0900 1684 3472 4658 6578 8716 9975
1052 1706 3493 4788 6965 8916 9996
1080 1833 3503 4974 7028 8929
1130 1866 3680 4995 7097 8952
1198 1990 3940 5130 7194 9009
1267 2027 3946 5343 7291 9019
1280 2343 4015 5420 7506 9104

DAY - VAIRAM SERIES Dr No:18
1st Prize Rs.50000/- 792435
2nd Prize Rs.7000/- 72705
3rd Prize Rs.3500/-
07092 08291 20912 22586 24008
48349 63278 66931 78612 88051
4th Prize Rs.200/-
0606 0727 1383 2846 3591 4155 4463
5508 5978 9852
5th Prize Rs.100/-
0742 1200 3433 4316 5943 7117 8108
8711 9007 9297
6th Prize Rs.50/-
0031 2014 2527 4274 5753 7544 8867
0193 2067 2608 4425 5795 7659 8940
0426 2095 2810 4785 5811 7734 8949
0773 2146 2957 5025 5986 7744 9085
0795 2163 3085 5193 6150 7758 9187
0849 2170 3089 5216 6441 7762 9287
0856 2176 3317 5287 6586 7921 9300
1041 2178 3408 5293 6674 8067 9477
1310 2184 3461 5299 6975 8123 9719
1486 2217 3480 5317 7034 8152 9875
1526 2264 3933 5346 7165 8450
1701 2269 4050 5404 7249 8466
1840 2289 4066 5443 7357 8599
1925 2347 4169 5491 7360 8725
1947 2523 4251 5558 7466 8823

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:31/10/22

DAY - NALLANERAM SERIES Dr No:159
1st Prize Rs.50000/- 289687
2nd Prize Rs.7000/- 09381
3rd Prize Rs.3500/-
05676 06929 14676 15284 31421
60730 73521 75789 76331 88186
4th Prize Rs.200/-
0599 1321 1934 3529 4185 5456 7210
7395 8015 9561
5th Prize Rs.100/-
0167 1288 3597 3891 5790 7514 8094
8549 8903 9364
6th Prize Rs.50/-
0033 1639 2637 3878 5904 7649 9008
0138 1667 2681 3907 5906 7687 9234
0166 1680 2692 3947 5982 7759 9249
0244 1685 2699 4178 6071 7778 9330
0683 1718 2732 4282 6291 7813 9349
0711 1909 2774 4424 6504 8431 9589
0797 1919 3035 4491 6629 8531 9608
0911 2066 3039 4571 6745 8576 9628
0995 2118 3144 4699 6790 8577 9658
1243 2130 3228 4739 6824 8630 9823
1336 2325 3377 4768 6884 8643
1384 2525 3386 5173 6893 8745
1431 2545 3512 5226 7133 8974
1550 2581 3545 5287 7448 8985
1584 2621 3669 5794 7455 8992

DAY - MANI SERIES Dr No:18
1st Prize Rs.50000/- 348108
2nd Prize Rs.7000/- 37606
3rd Prize Rs.3500/-
02284 04919 37215 38848 58471
58836 74591 78534 82057 97696
4th Prize Rs.200/-
0219 1329 2853 3038 3399 3666 5151
5613 7239 8300
5th Prize Rs.100/-
1828 2976 3173 4430 5082 5769 6319
8107 9341 9567
6th Prize Rs.50/-
0190 1818 3076 5090 6375 7927 9253
0277 1833 3123 5123 6625 7937 9297
0469 1846 3133 5141 6768 8135 9372
0507 1856 3339 5220 6797 8198 9434
0532 1874 3423 5331 6965 8340 9458
0609 1948 3790 5414 7027 8352 9583
0649 2214 3934 5503 7069 8484 9590
1094 2361 4080 5541 7233 8580 9669
1095 2422 4137 5672 7253 8781 9674
1117 2438 4230 5723 7571 8960 9745
1352 2502 4275 5854 7716 9009
1520 2557 4505 5855 7739 9181
1600 2624 4554 5884 7799 9189
1612 2920 4686 5933 7800 9215
1731 2980 4817 6171 7827 9216

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:31/10/22

DAY - KUMARAN SERIES Dr No:159
1st Prize Rs.50000/- 445100
2nd Prize Rs.7000/- 35366
3rd Prize Rs.3500/-
18985 21967 22709 30006 33986
65960 73008 77108 79054 89989
4th Prize Rs.200/-
0371 0578 1025 1623 2290 4007 5410
6360 8212 9172
5th Prize Rs.100/-
1208 2485 3258 4311 4534 5352 5988
6304 6760 9780
6th Prize Rs.50/-
0086 1604 3342 4824 6211 7271 8357
0098 1630 3367 5011 6433 7300 8942
0125 1931 3375 5020 6527 7362 9080
0406 1993 3452 5148 6583 7457 9141
0608 1999 3539 5289 6629 7546 9233
0657 2038 3673 5319 6654 7567 9243
0675 2140 4074 5356 6695 7643 9354
0878 2416 4140 5381 6713 7705 9448
1184 2593 4200 5398 6851 7855 9563
1266 2772 4270 5475 6855 7886 9723
1267 2858 4512 5614 6956 8083
1325 2881 4638 5641 7070 8231
1368 3092 4772 6013 7093 8247
1499 3130 4796 6129 7169 8249
1500 3240 4814 6130 7223 8341

DAY - VISHNU SERIES Dr No:159
1st Prize Rs.50000/- 736584
2nd Prize Rs.7000/- 47651
3rd Prize Rs.3500/-
02311 06811 13138 20542 34419
53382 73329 78494 80101 80342
4th Prize Rs.200/-
0212 2382 2783 3274 3298 4387 4489
7768 8725 8727
5th Prize Rs.100/-
0451 0953 1753 2603 3202 4592 5558
6410 7884 8886
6th Prize Rs.50/-
0202 1640 3403 4932 6518 7691 9187
0278 1903 3531 5053 6547 7704 9242
0335 1975 3795 5117 6646 7727 9251
0353 2042 3892 5179 6689 7756 9255
0359 2262 3982 5273 6788 7879 9399
0903 2305 4103 5328 7002 7940 9605
0941 2316 4145 5411 7024 8046 9614
1102 2352 4147 5575 7066 8122 9704
1156 2620 4156 5695 7248 8189 9752
1209 2689 4214 6134 7392 8456 9943
1283 2701 4290 6231 7531 8674
1285 2932 4344 6255 7598 8770
1325 3149 4407 6336 7609 8866
1348 3182 4434 6390 7631 9139
1611 3266 4525 6505 7646 9179

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:31/10/22

DAY - SWARNALAXMI SERIES Dr No:159
1st Prize Rs.50000/- 965318
2nd Prize Rs.7000/- 76578
3rd Prize Rs.3500/-
19615 21220 32529 43418 54334
65847 76106 87344 98438 98714
4th Prize Rs.200/-
1692 1934 2072 2612 4469 5986 6007
7578 7700 8365
5th Prize Rs.100/-
0219 1820 2397 3385 4324 5316 5328
8570 9257 9652
6th Prize Rs.50/-
0125 1654 2587 4630 6352 7747 8720
0195 1688 3011 4895 6423 7930 8726
0331 1761 3148 5165 6427 8085 8880
0537 1795 3210 5196 6466 8089 8942
0561 1803 3715 5203 6830 8178 9190
0727 1809 3770 5222 6848 8252 9198
0882 1866 3796 5549 6982 8281 9634
0979 1961 4008 5655 7019 8301 9637
1127 2032 4022 5740 7024 8445 9848
1195 2043 4029 5817 7127 8496 9961
1252 2057 4076 5818 7217 8554
1389 2093 4123 5903 7332 8571
1444 2183 4140 5915 7451 8669
1515 2367 4249 5939 7568 8707
1607 2562 4605 6139 7728 8710

DAY - LION SERIES Dr No:18
1st Prize Rs.50000/- 697798
2nd Prize Rs.7000/- 53221
3rd Prize Rs.3500/-
18312 29469 31802 42668 53600
64517 64864 75922 86955 97449
4th Prize Rs.200/-
0583 2788 3401 3848 4426 5493 6106
6751 6925 8499
5th Prize Rs.100/-
0284 0311 1045 1179 1191 2853 3729
4220 8728 9203
6th Prize Rs.50/-
0025 1491 2390 3980 5423 7786 8747
0099 1507 2729 4346 5575 7801 8869
0170 1581 2768 4364 5814 7816 9069
0177 1735 2965 4549 5868 7847 9228
0192 1746 3038 4759 5947 7946 9435
0332 1800 3156 4839 6012 8038 9472
0341 1803 3249 4899 6104 8124 9531
0490 1879 3262 4937 6349 8205 9664
0936 1928 3444 5008 6350 8329 9713
0998 2121 3474 5063 6596 8337 9825
1070 2179 3503 5151 7040 8411
1340 2208 3733 5155 7100 8509
1352 2211 3837 5162 7603 8525
1370 2313 3839 5288 7695 8716
1456 2351 3930 5373 7726 8737

# ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌కి అండగా ఉంటాం: దళిత బహుజన సంఘాలు



మారుమూడి విక్టర్ ప్రసాద్‌కు సంఘీభావం తెలుపుతున్న దళిత బహుజన సంఘాల ప్రతినిధులు

**విజయవాడ, అక్టోబరు 31, ప్రభాతవార్త :** ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌కి అండగా ఉంటామని దళిత బహుజన సంఘాలు ముక్తకంఠంతో వక్కాణించాయి. సోమవారం ప్రముఖ హోటల్‌లో జరిగిన సమావేశంలో సుమారు 60 దళిత సంఘాలు పాల్గొనడం జరిగింది. ఆ క్రమంలో వారు మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగి నేటికి పూరి గుడిసే నివాసం ఉన్న వ్యక్తి దళితులకు అండగా వుండి ఆధిపత్య కులాలకు కంటిలో నలుసుగా మారాడనే అక్కసుతో ఆదిపత్య కులాలు ఆయన చేసిన వ్యాఖ్యలను చిలువలు పలువలుగా చేయడం అనుచితమని,
ఆ వ్యాఖ్యలు చేసిన రాజకీయ పార్టీ నాయకులు, ఆధిపత్య వర్గాల వారు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి
విక్టర్ ప్రసాద్‌కి ఎటువంటి వేదింపులు జరిగినా దళిత సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ప్రతిఘటన ఉద్యమాలు చేస్తామని దళిత సంఘ ప్రతినిధులు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు మేదర సురేష్ కుమార్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ఫ్రాన్సిస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బూందీపోటులో అధునాతన యంత్రాలు !
## - 6లక్షల లడ్డూల తయారీపై దృష్టి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న తిరుమల లడ్డూ తయారీలో కీలకమైన బూందీపోటులో అధునాతన యంత్రాలు ఏర్పాటు చేసేదిశగా తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. ఇందుకు తగ్గట్లు అవసరమైన యాంత్రీకరణకు ఉన్న సాధ్యాసాధ్యాలను, అవకాశాలపై పలు సంస్థలకు చెందిన ప్రతినిధులతో టిటిడి అధికారులు, పోటు కార్మికులతో సమీక్షించి,యంత్రాల పనితీరుపై ఇటీవల పవర్‌పాయింట్ ప్రజంటేషన్ కూడా జరిగింది. బూందీ తయారీలో ముఖ్యంగా శనగపిండి ,చక్కెరపాకం కలపడం, పిండి తరలింపు, బూందీ నుంచి లడ్డు తయారయ్యే విధానంపై దృష్టి సారిస్తున్నారు. తిరుమలలోని బూందీ పోటులో ఇప్పటికీ రోజంతా మండే అధునాతన గ్యాస్‌పొయ్యిలు వినియోగం ఉంది. దీనివల్ల పోటులో పనిచేస్తున్న సుమారు 670మంది వరకు శాశ్వత, కాంట్రాక్టు విధానం కార్మికులు వేడికి కొంత ఇబ్బందులు పడుతున్నారనేది. అనారోగ్యం బారికి గురవుతున్నారనేది టిటిడికి అందిన సమాచారం. మూడుషిఫ్టుల్లో పోటులో శాశ్వత కార్మికులతోబాటు కాంట్రాక్టు విధానంలో కార్మికులు పనిచేస్తున్నారు. వీరంతా రోజంతా కష్టపడి పనిచేస్తున్నా 3.50లక్షల నుంచి 4లక్షల వరకు లడ్డూలు తయారుచేసే సామర్థ్యం ఉంది. ఇక్కడ కొంతవరకు కార్మికుల స్థానంలో బూందీ తయారీలో యంత్రాలను వినియోగిస్తే మరింత లడ్డూల ఉత్పత్తి పెంచేందుకు అవకాశం ఉంటుందనేది టిటిడి అధికారుల ప్రణాళికలు. ఆ దిశగా టిటిడి అధికారులు కూడా ఇప్పటికే కార్యాచరణ రూపొందించి అమలుదిశగా అడుగులేస్తున్నారు. బాంబినో, హీట్ కంట్రోల్ ఇండస్ట్రియల్ ఎక్విప్‌మెంట్, వేదిక్ ప్యాక్‌సిస్టమ్స్ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ బృందం పోటును సందర్శించి అవసరమైన మార్పులు సూచించింది. తిరుమలేశుని లడ్డూప్రసాదం తయారీలో కీలకమైన బూందీ తయారీకి పూర్తిగా నెయ్యిని వినియోగిస్తున్నారు. దిట్టం ప్రకారం నెయ్యి, జీడిపప్పు, ఎండుద్రాక్ష, యాలకులు, కుంకుమపువ్వు, చక్కెర తదితర ముడిపదార్థాలను మిశ్రమంగా చేయడం ముఖ్యం. ఇవన్నీ కూడా ఇప్పుడు పోటు కార్మికులే చేస్తున్నారు. దీనివల్ల ఎక్కువగంటలు పోటులో గ్యాస్‌పొయ్యిల వేడి మరింతగా వేధిస్తోంది. దీంతో పోటు కార్మికులకు కొంతవరకు ఇబ్బందులు తొలగించేలా టిటిడి అధికారులు బూందీపోటులో అధునాతన యంత్రాలను వినియోగించేందుకు చూస్తోంది.

**-అదనపు లడ్డూల ఉత్పత్తి దిశగా దృష్టి!:**
దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ, ఏ దాదికా ఏడాది అనూహ్యంగా రెట్టింపవుతున్నారు. సరాసరి సాధారణరోజుల్లోనూ ఆపదమొక్కుల వాడిని 90వేలమంది వరకు భక్తులు దర్శనం చేసుకుంటున్నారు. ఆ వెంకన్న దర్శనానంతరం ఎంతో ప్రియంగా భావించే లడ్డూప్రసాదాలను ప్రతి భక్తుడు తమతో బాటు ఐదు నుంచి పదివరకు పట్టుకెళ్ళాలని భావిస్తారు. ఇలా ప్రతి భక్తుడు ఐదు లడ్డూలు కొనుగోలుచేయాలన్నా రోజుకు 5లక్షల లడ్డూలు అవసరం. ఇంకా ఈ రద్దీ వారాంతంలో, ప్రత్యేక పర్వదినాల్లో సుమారుగా 1.30లక్షలమంది వరకు చేరితే లడ్డూల అవసరం , లడ్డూల అమ్మకాలు డిమాండ్ పెరుగుతుంది. భక్తుల రద్దీ పెరిగితే సామాన్యభక్తులకు స్వామివారి దర్శనానంతరం ఒక్కొక్కరికి 2లడ్డూలు మాత్రమే విక్రయించిన సందర్భాలు ఉన్నాయి. దీనివల్ల భక్తులు కోరినన్ని లడ్డూలు తీసుకెళ్ళలేకపోతున్నామని అసంతృప్తి చెందుతున్నారు. తిరుమలకు వచ్చి ఇష్టదైవమ్‌ను దర్శించుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ(170గ్రాముల బరువు,రూ.50ది) అందిస్తున్నారు. ఇదిగాక అదనపు లడ్డూలు కావాలంటే 50రూపాయలు ఇచ్చి ఒక లడ్డూకొనుగోలు చేయాల్సిందే. ఇలా భక్తుల నుంచి వస్తున్న డిమాండ్‌తో శ్రీవారి లడ్డూల ఉత్పత్తిని పెంచాలని టిటిడి యాజమాన్యం దృష్టి సారించింది. ఈ మేరకు కోరినన్ని లడ్డూలు విక్రయాలకు రోజుకు సరాసరి 6లక్షల వరకు లడ్డూలు తయారీకావాలి. కార్మికులతో ఈ పనిభారం అధికమవుతుందనే ఆలోచనతో యంత్రాలను ఉపయోగించేందుకు చూస్తోంది. కార్యాచరణ ఆచరణలోకి వస్తే లడ్డూల తయారీ మరింత పెంచేందుకు అవకాశం లభిస్తుందనేది టిటిడి వర్గాల సమాచారం.

# టిటిడి లగేజీ వ్యాన్ డ్రైవర్ గుండెపోటుతో మృతి

**తిరుమల,అక్టోబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** భక్తుల లగేజీలను తిరుమలలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 1,2ల నుంచి లగేజీ కేంద్రానికి చేరవేసే వాహనం డ్రైవర్ అమరేంద్రకుమార్ (45)గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం ఉదయం ఈ విషాద సంఘటన జరిగింది.



తీవ్రమైన పనిభారంతోనే ఒత్తిడికి గురై ప్రాణాలు కోల్పోయాడనే తోటి డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దేశవిదేశాల నుంచి తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులతోబాటు తిరు మలకు చేరుకున్న భక్తులు తమ తమ లగేజీలను ఆయా ప్రాంతాల్లోని లగేజీభద్రపరిచే కౌంటర్లలో డిపాజిట్ చేస్తారు.ఈ మొత్తం లగేజీలను వాహనంద్వారా తిరుమలలోని కామన్ లగేజీ కేంద్రానికి తరలిస్తారు. ఇందుకు టిటిడి వాహనాలను వినియోగిస్తుంది. ఈ వాహనాలకు డ్రైవర్లుగా సొసైటీ క్రింద తీసుకుని విధులు నిర్వర్తించేలా చూస్తుంది. రవాణావిభాగం క్రింద ఇలా లగేజీ వాహనాలు, రవాణా,ఉద్యానవనం, అటవీశాఖ, ఉచిత బస్సులు(ధర్మరధాలు), అంబులెన్స్‌లు, ఆటోమొబైల్‌క్లినిక్ వాహనాలకు సొసైటీ క్రింద డ్రైవర్లను నియమించుకుని సేవలందుకుంటుంది. ఇలా లగేజీ వాహనాలకు నలుగురు డ్రైవర్లు తిరుమలలో విధులు నిర్వహిస్తున్నారు. తిరుపతి జిల్లా పుత్తూరుకు సమీపంలోని తడుకు గ్రామానికి చెందిన అమరేంద్రకుమార్ ఆదివారం ఉదయం లగేజీవాహనంలో విధులు నిర్వహించేందుకు వచ్చాడు. ఆదివారం సాయంత్రం కొద్దిగా ఛాతీలో నొప్పి అని తెలియడంతో తోటి సిబ్బందికి, సంబంధిత పై అధికారులకు తెలిపాడు .అయితే ప్రత్యామ్నాయం డ్రైవర్ లేకపోవడంతో అతనే వాహనాన్ని నడిపే పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఛాతీలో తీవ్రమైన నొప్పిరావడంతో అశ్వనీకి ,అపోలా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. దీంతో తోటి డ్రైవర్లు , కన్నీటి పర్యంతమయ్యారు. సొసైటీకి చెందిన డ్రైవర్ మృతితో విషాదం అలముకుంది. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు తోటి డ్రైవర్ మృతితో ఉచిత బస్సులు(ధర్మరథాలు) నడపలేక ఎక్కడివక్కడ ఆగిపోయాయి. డ్రైవర్లు సంతాపంతో విధులకు దూరమయ్యారు. అయితే సొసైటీ క్రింద పనిచేస్తున్న కార్మికులకు తగిన ఆరోగ్యభద్రత, తగినన్ని సదుపాయాలు టిటిడి అందుబాటులో ఉంచలేదనేది ఆరోపణలు. డ్రైవర్ మృతి విషయం తెలియగానే కుటుంబసభ్యులు తీవ్రంగా విలపించారు.

# అంతరిక్ష కేంద్రంలో జాతీయ ఐక్యతా దినోత్సవం



షార్‌లో ప్రదర్శన చేస్తున్న శాస్త్రవేత్తలు, ఉద్యోగులు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 31 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో శ్రీహరికోటలోని స్పేస్ సెంట్రల్ స్కూల్ నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో మైలురాళ్లుగా గుర్తించిన 75 ఘటనలను ప్లకార్డులలో ఉంచి ఈ నినాదాలతో ప్రదర్శన జరిపారు. షార్ శాస్త్రవేత్తలు, ఉద్యోగులతో పాటు పెద్దసంఖ్యలో కేంద్ర పారిశ్రామిక భద్రత బలగాలు పాల్గొన్నాయి. స్పేస్ సెంట్రల్ స్కూలు విద్యార్థులు భారత్ మాతాకి జై అంటు నినాదాలతో షార్‌లో ప్రతిధ్వనించారు. షార్ కంట్రోలర్ శ్రీనివాసులురెడ్డి, సీజీఎంలు ముత్తు చెరియన్, శంకరన్, ఎంఎస్‌సీ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ రేఖానంబియార్, డిప్యూటీ కమాండెంట్, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజున ఈ జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. శ్రీహరికోట పోలీసులు కూడా ఎస్ఐ జిలానిబాషా ఆధ్వర్యంలో పోలీసుస్టేషన్ నుంచి అటకానితిప్ప వరకు ప్రదర్శన జరిపి జాతీయ సమైక్యత నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో కూడా సీఐఎస్ఎఫ్ దళాలు పాల్గొన్నాయి.

# పుష్పయాగానికి ఆగమోక్తంగా అంకురార్పణ



**తిరుమల,అక్టోబర్ 31 ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమంప్రకారం నిత్యకైంకర్యాలు జరిగే ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి ఏడాదిలో శ్రవణా నక్షత్రాన జరిపించే పుష్పయాగానికి సోమవారం రాత్రి ఆగమోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. నిత్యకైంకర్యాలన్నీ పూర్తిచేసుకున్న తరువాత రాత్రి 7గంటలకు శ్రీనివాసుడి సర్వసేనాధిపతి విశ్వక్సేనుడు ఆలయం నుంచి వెలుపలకు వచ్చి నాలుగుమాఢవీధుల్లో ఊరేగుతూ ఆలయానికి నైరుతిమూలన వున్న వసంతమండపానికి వేంచేపుచేసి అక్కడ మృత్సంగ్రహణం,ఆస్థానం నిర్వహించారు. ఆ తరువాత పవిత్రమండపంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు చేపట్టి, పుట్టమన్ను సేకరించారు. మంగళవారం సాయంత్రం జరిగే పుష్ప యాగానికి అంకురార్పణ ముగిసింది. ఈ ఆగమోక్త అంకురార్పణ కార్యక్రమంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, నరసింహదీక్షితులు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, అర్చకులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం.. భక్తులతో ఆలయం కిటకిట
## శివరాత్రిని మరపిస్తున్న భక్తజనం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 31 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం కార్తిక మాసం మొదటి సోమవారం భక్త జనంతో కిట కిట లాడింది.ఆలయం తరఫున దీపాలు వెలిగించుటకు మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.ఆలయ ఆవరణ శివనామస్మరణతో దద్దరిల్లింది. ఆలయం శివరాత్రిని మరపించింది. దీపాల వెలిగింపుతో పునీతమైంది. సాధారణంగా కార్తిక మాసంలో శివాలయంలో దీపాలు వెలిగిస్తే మంచిదనే నమ్మకం ఉంది.. ఈ నేపథ్యంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్త తాకిడి అధికంగా చోటు చేసుకుంది. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాయలంలో ఆది.సోమవారం గుక్కతిప్పుకునే వీలు లేని విధంగా రాహుకాలంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటారు. కార్తిక మాసంలో ఇక చెప్పక్కర్లేదన్నట్లు మారింది. ఎంతో నమ్మకంతో శ్రీకాళహస్తీశ్వరుని అభిషేకాలు జరిపించుకొనుటకు వస్తుంటారు. కోరిన భక్తులందరికి అభిషేకాల సేవలందించటానికి అధికారులు చొరవ చూపారు.సోవారం ఉదయం నుంచి వచ్చిన భక్తులు ఆలయం ఉరుస్తుండటంతో భకస్తులు జారి పడ్డారు. కాగా అందరికి సుదర్శనం కోసం పాలకులు మహాలఘుదర్శనం ఏర్పాటు చేసారు.అంతేకాక ఈ ఏడాది అంతరాలయ దర్శనాలకు తప్పని సరిగా సంప్రదాయ దుస్తుల నిర్ణయం సత్ఫలితాలను ప్రజల ప్రసంశలను అందుకున్నారు.అయితే స్థానికులకు కూడా దర్శనం టిక్కెట్లు కొనాలని కట్టడి చేయటంతో తీవ్ర అసంతృప్తి చోటు చేసుకుంది.

**ఎటు చూసినా శివనామస్మరణే:**
సోమవారం ఆకాశం మేఘావృతం అయినా సన్నగా వర్షం కురుస్తున్నా శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడావీధులు, సన్నిధివీధి, సువర్ణముఃః నది పరిసరాలు ఓంకార నాదం, శివనామస్మరణతో దద్ద రిల్లాయి. వేకువ జామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఃలో స్నాన ˘మాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వేకువ జాము 3 గంటలకే ఇఓ వి.కె. సాగర్‌బాబు ఆల యంలో గోపూజను పర్య వేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వ దర్శనానికి అనుమతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామిఅమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ప్రతి గంటకు ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.కానీ ఉదయం పదిగంటలకే ఉచిత ప్రసాదం లేదనటంతో తీవ్ర అసంతృప్తికి గురయ్యారు.

**ఎటు చూసినా దీపాల వెలుగులే:**
కార్తీమ మాసం శివాలయంలో దీపం వెలిగిస్తే మంచి జరుగుతుందనే నమ్మకం ఉంది.ఈ నేపథ్యంలో సోమవారం స్థానిక, పొరుగు రాష్ట్రాల నుంచి చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. ఈ ఏడాది భక్తుల సౌకర్యార్థం బిక్షాల గాలిగోపురం నుంచి రంగుల గోపురం వరకు చక్కగా దీపాలు వెలిగించుకునేందుకు అవకాశం కల్పించారు. దాంతో భక్తులు ఎంతో సంబర పడ్డారు. ఆలయ ఇఓ వి.కె.సాగరబాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎఇఓ ఆలయ ఇన్సెపెక్టర్ హరియాదవ్,శ్రీనివాసరాజు,సూపరింటెండెంట్‌లు వారి సిబ్బంది నెయ్యి, నూనె దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. తరువాత స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

మల్టిస్టోరేజ్ పార్కింగ్ ఒక్కటే శరణ్యం:
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల వాహనాలు ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ చేశారు. మాస్టర్ ప్లాన్ అమలు జరిగితే వచ్చే వేలాది వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ అవసరమౌతుంది.ఇక్కడ దేవస్థానం కు వచ్చే వాహనాల్ని పార్కింగ్‌కు మల్టిస్టోరేజ్ భవన నిర్మాణమే శరణ్యమని చెప్పవచ్చు. సోమవారం ఎన్ని సార్లు సన్నిధివీధిలో వాహనాలు గంటల కొద్ది నిలబడిపోయాయో? ముక్కంటీశునికే ఎరుక.అయితే భక్తులకు ఇబ్బంది లేకుండా భద్రత దృష్ట్యా డిఎస్పీ విశ్వనాధ్, అర్బన్‌సిఐ అంజూయాదవ్, ట్రాఫిక్ ఎఎస్ఐ రియాజ్, మరియు మహిళా సిబ్బంది పర్యవేక్షించారు.



# వాయులింగేశ్వరుని సేవలో వేమిరెడ్డి కుటుంబం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 31 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతిగాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సేవలో కార్తీక మాసం మొదటి సోమవారం ఆలయంలో అతిధుల తాకిడి పెరిగింది.ఈ నేపధ్యం రాజ్యసభ సభ్యుడు,ఆలయంలో ఉత్సవ వాహనాలను బంగారు తాపడం చేయించిన దాత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల సేవలో పాల్గొన్నారు. శివ భక్తుడు అయిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆలయాభివృద్ధిలో భాగస్వామిగా ఉన్నారు. ఆయన రాక సందర్భంగా దక్షిణ గోపురం వద్ద ఘనస్వాగతం ఏర్పాటు చేసారు.వేదపండితులతో వేద మంత్రాలతో స్వాగతం చెప్పారు. ఆలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో సత్కరించారు.ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శాసనసభ్యుని తనయ బియ్యపు పవిత్రా రెడ్డి సత్కరించి, లక్ష్మీదేవి అమ్మవారి ప్రతిమను అందజేసారు. ఏర్పాట్లను మల్లికార్జున ప్రసాద్,సుదర్శన్‌లు పర్యవేక్షించారు.కాగా మాజీ టిటిడి బోర్డు చైర్మెన్ మాజీ శాసనసభ్యుడు చదలవాడ కృష్ణమూర్తి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. కాగా కార్తీక మాసం ఆలయంలో దీపాల వెలుగుతో దేదీప్యమానంగా కనువిందు చేసింది. కాగా సోమవారం కార్తీక మాసం పలు స్వచ్ఛంద సేవా సంస్థలచే అన్నదానాలు, సహాపంక్తి భోజనాలు ఏర్పాటు చేసారు.

# కృష్ణాజలాల తాత్కాలిక సరఫరాకు గుత్తేదార్ నాసిరకం పనులు

**ఎ కొండూరు, అక్టోబరు 31, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో 'కిడ్నీ' ప్రభావిత 15 గిరిజన తండాల్లో ట్యాంకర్ల ద్వారా కృష్ణాజలాలను సింటెక్ ట్యాంక్‌లలో నింపి, ఆ నీటిని ట్యాపుల ద్వారా గిరిజనులు తాగునీటికి వినియోగించటానికి తాత్కాలికంగా రూ.5కోట్లు ప్రభుత్వం విడుదల చేయగా గుత్తేదార్ ఆయా తండాల్లో సింటెక్ ట్యాంకులను అమర్చడానికి నాసిరకం పాత సిమెంట్ వరలపై సిన్‌టెక్ ట్యాంక్‌లను ఏర్పాటు చేయడం, ఆ ట్యాంక్‌లకు అమర్చిన ట్యాపుల నుండి నీరు సరిగా రాకపోవడంతో బిందెల్లో పట్టుకోవడానికి గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తుందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ మండలానికి కృష్ణాజలాలు పైప్‌లైన్ ద్వారా సరఫరా చేయడానికి రూ.38కోట్లు నిధులు మంజూరు చేయాల్సి ఉండగా, ప్రస్తుతం తాత్కాలికంగా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం కుదప గ్రామంలోని కృష్ణాజలాల సంప్ నుండి ఈ నీటిని ట్రాక్టర్లకు ట్యాంకర్లు అమర్చి ఆ నీటిని ఆయా తండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సిన్‌టెక్స్ ట్యాంకుల్లో నింపి ఆ నీటిని గిరిజనులు తాగునీటికి వినియోగించుకోవాల్సి



ఉండటంతో ఆ ట్యాంకుల వద్ద కింద బేషన్, దిమ్మలు సరిగా లేకపోవడం వాటిపై ఆర్‌డబ్ల్యుఎస్ఎఇ పర్యవేక్షణ లేకపోవడం రూ.5 కోట్ల నిధులతో తాత్కాలిక పనులు నిర్వహిస్తున్న గుత్తేదార్ నాసిరకం పనులు చేపట్టి తమకు తీరని అన్యాయం చేశాడని,
ఇకనైనా ఈ గుత్తేదార్‌ఐ చర్యలు తీసుకొని, ఈ తాత్కాలిక కృష్ణాజలాల సరఫరా అన్ని తండాలకు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకొని ఆదుకోవాలని గిరిజనులు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పలమనేరు ఎమ్మెల్యే అక్రమాల నుండి న్యాయం చేయండి
## - ముఖ్యమంత్రికి విన్నవించుకున్న కోలారు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి జనార్ధన నాయుడు

**శాంతిపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** పలమనేరు ఎమ్మెల్యే వెంకటగౌడ నుంచి తనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి న్యాయం చేయాలని కోలారు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి జనార్ధన నాయుడు పేర్కొన్నారు. సోమవారం ఆయన శాంతిపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను ప్రస్తుతం వ్యాపార రీత్యా శాంతిపురంలో ఉన్నానన్నారు. తనకు పలమనేరు సమీపంలోని కొలమాసనపల్లి వద్దగల మాదిగ బండ సమీపంలో శ్రీవెంకటేశ్వర స్టోన్ క్రషర్ ఫ్యాక్టరీ ఉందన్నారు. దాన్ని తాను ఇతరుల వద్ద కొనుగోలు చేశానన్నారు. దానికి సంబంధించి ప్రభుత్వ బకాయిలను లక్షలు కట్టి క్లియర్ చేశానన్నారు. అనంతరం తాను రెండు నెలలు కూడా ఫ్యాక్టరీని నడపలేదని, పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అక్రమంగా ప్రస్తుతం ఫ్యాక్టరీని కబ్జా చేసుకుని నడుపుతున్నారన్నారు. అంతకుముందు తాను ఫ్యాక్టరీ నడిపిస్తే మైనింగ్ ఎడి సాయిరాం సింగ్ తన వద్దకు వచ్చి ఎమ్మెల్యేతో మాట్లాడి నడుపుకోవాలని సూచించారన్నారు. తాను అన్ని నిధులు చెల్లించి అనుమతులు పొందానన్నారు.

# వ్యక్తి దారుణ హత్య - దొనబావి వద్ద సంఘటన
## ద్విచక్రవాహనంలో పరారైన దుండగులు

**పెద్దపంజాణి అక్టోబర్ 31 ప్రభాతవార్త :** దీపావళి పండుగ కోసం అత్తారింటికి వచ్చిన భర్త తన భార్యతో కలసి ద్విచక్రవాహనంలో స్వగ్రామంకు తిరుగు ప్రయాణం కాగా గుర్తు తెలియని దుండగులు వారిని వెంబడించి జనసంచారం లేనిప్రాంతంలో అటకాయించి భర్త కళ్లలో కారంచల్లి విచక్షణా రహితంగా కత్తులతో దాడి చేసి హతమార్చిన సంఘటన సోమవారం రాత్రి పెద్దపంజాణి మండలం ఇటుకనెల్లూరు సమీపాన దొనబావి వద్ద చోటుచేసుకుంది.ఈ హత్య మండలంలో సంచలనం కలిగించింది, హత్య చేసిన అనంతరం హంతకులు ద్విచక్రవాహనంలో పారిపోయారు. ఈ సంఘటనకు సంబందించి ఎస్ఐ స్వర్ణతేజ,స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా..పుంగనూరు నియోజకవర్గం బత్తలాపురం గ్రామానికి చెందిన రెడ్డెప్ప కుమారుడు దామోదరం(26)కు పెద్దపంజాణి మండలం పెద్దకాప్పల్లి పంచాయతీ పెనుగొలకలకి చెందిన చంద్రమోహన్ కుమార్తె అనురాధతో సుమారు ఏడాది క్రితం వివాహమైనట్లు తెలిపారు.వీరి కాపురం అన్యోన్యంగా సాగుతోంది. ఇటీవల దీపావళి పండుగ సందర్భంగా దామోదరం తన భార్య అనురాధతో కలసి పెనుగొలకల గ్రామంలోని అత్తగారి ఇంటికి వచ్చాడు. సోమవారం పండుగ ముగుంచుకొని తమ అత్తగారి ఇంటినుంచి దామోదరం తన భార్య అనురాధతో కలసి ద్విచక్రవాహనంలో తన స్వగ్రామానికి కొత్తకోట మీదుగా బయలుదేరాడు. కాగా వీరు బయలు దేరిన మార్గంలో ఇటుకనెల్లూరు తరువాత ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు వీరిని ద్విచక్రవాహనంలోనే వెంబడించారని తెలిపారు. మార్గమధ్యంలో దొనబావి వద్ద దుండుగులు దామోదరంను అటాకాయించి కళ్లలో కారం చల్లినట్లు దామోదరం భార్య అనురాధ పేర్కొంది. అనంతరం వెంటనే తన భర్తను విచక్షణా రహితంగా కత్తులతో దాడిచేయడంతో అక్కడికక్కడే కుప్ప కూలాడని, దుండగులు ద్విచక్రవాహనంలో పారిపోయారని తెలిపారు. గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు దీంతో ఎస్ఐ స్వర్ణతేజ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

# సాఫీగా భక్తులకు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు
## - అర్ధరాత్రి తరువాత జారీ చేసిన టిటిడి



**తిరుమల,అక్టోబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తులు సాఫీగా...మరింత త్వరగా ఏడుకొండల వెంకన్నను దర్శనం చేసుకునేందుకు వీలుగా తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేసే సర్వదర్శన ఉచిత టోకెన్లను భక్తులు సాఫీగా అందుకునేలా ఏర్పాట్లుచేశారు. తిరుపతిలోని శ్రీనివాసం, అలిపిరి భూదేవికాంప్లెక్స్, గోవిందరాజస్వామి ఉచితసత్రాలు 2 వద్ద మొత్తం 30 కౌంటర్లు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఒక్కోచోట 10 కౌంటర్లలో రోజువారీగా భక్తులకు ఈ టోకెన్లు జారీచేస్తారు. ఇక్కడ భక్తులకు అవసరమైన తాగునీరు , క్యూలైన్లు అన్నీ సిద్ధమయ్యాయి. సోమవారం రాత్రి ఈ కౌంటర్లను టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు తనిఖీ చేశారు. కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. భక్తులు సంయమనంతో టోకెన్లు అందుకుని స్వామివారిని దర్శించుకోవాలని ఇఓ కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
**టెండరు నోటీసు**
నెం.13/(1)టి.ఓ/2022-23 తేది: 11.10.2022
2022-23 సం॥నకు రోడ్స్ మరమ్మత్తులు నిమిత్తం మొత్తం 1 పనికిగాను అంచనా విలువ: రూ. 32.00 లక్షలకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అప్‌లోడ్ చేసుకొనుటకు చివరి తేది: 02.11.2022 మ.3గం.ల వరకు. తదుపరి వివరాలను ఈ కార్యాలయములో పొందవచ్చును. ఫోన్ నెం. 08672-252500.
సం/-.కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) శాఖ, మచిలీపట్నం
DIPR.No. 6520/CL/Advt/1/1/2022-23 తేది: 31.10.2022

వార్త

ఈ విశ్వం శత్రువు కాదు, మిత్రుడు కాదు. అదెప్పుడూ తటస్థంగా ఉంటుంది.

-జాన్ హేనెస్ హోమ్స్

# మాటలకు అందని విషాదం!

మానవ తప్పిదంతో ఘోరాలు జరుగుతున్నాయి. ఎందరో అమాయకులు బలైపోతున్నారు. ఆదివారం సాయంత్రం గుజరాత్‌లోని మోర్బిలో జరిగిన సంఘటనలో దాదాపు 140 మందికిపైగా మరణించారు. మరెందరో క్షతగాత్రులయ్యారు. వారిని ఆస్పత్రులకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. త్రివిధ దళాలు, ఎన్‌డిఆర్‌ఎఫ్, స్థానిక పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు కలిసి దాదాపు రెండువందల మందికిపైగా నీట మునిగిపోతున్నవారిని రక్షించారు. అయితే లోతట్టుప్రాంతంలో పడినవారు నీటమునిగి మృతిచెందారు. లోతు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో పడిన వారిని ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది చాలావరకు రక్షించగలిగారు. మృతిచెందిన వారిలో అధికశాతం పిల్లలు, మహిళలున్నట్లు చెప్తున్నారు. రాజ్‌కోట పార్లమెంట్ సభ్యుడు మోహన్‌బాయ్ కళ్యాణ్‌జి కుందారియా కుటుంబానికి చెందిన పన్నెండు మంది ఈ సంఘటనలో ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనకు మానవ తప్పిదమే కారణమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవంగా కాలం చెల్లిన ఈ తీగలవంతెన తరచూ మరమ్మతుకు వస్తున్నది. ఏదో తాత్కాలిక మరమ్మతులు చేసి కాలం గడుపుతుండడంతో ఈపరిస్థితి దాపురించిందని ఆరోపణలు ఉన్నాయి. ఇంజినీరింగ్ అద్భుతంగా గుజరాతీయులు గర్వంగా చెప్పుకునే ఈ తీగల వంతెన 1879 ఫిబ్రవరి 20న నాటి ముంబాయి గవర్నర్ రిచర్డ్ టెంపుల్ ప్రారంభించాడు. అప్పట్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఇందుకు అవసరమైన మెటీరియల్ కూడాఇంగ్లాండ్ నుంచే తెప్పించారు. అప్పట్లో దీని నిర్మాణానికి మూడున్నర లక్షలరూపాయలకు పైగా వెచ్చించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఐరోపాలో అప్పట్లో అందుబాటులో ఉన్న అత్యాధు నిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిర్మించిన ఈ వంతెన ద్వారా మోర్బి నగరానికి గుర్తింపు తీసుకువచ్చే ప్రయత్నాలు చేశారు. అప్పటి పాలకులు నివాసం ఉంటు న్న దర్బార్‌గడ్ ప్యాలెస్‌ను నజీర్‌బాగ్‌కు అనుసంధానం చేసేవిధంగా మచ్చు నది పై దీనిని నిర్మించారు. ఈ వంతెనను గుజరాత్‌కే ఒక గర్వకారణంగా చెప్పుకోవడమే కాదు దూరప్రాంతాల నుంచి సందర్శకులు వచ్చి చూసివెళ్లేవారు. అయితే 2001లో వచ్చిన భూకంపంతో బ్రిడ్జ్ తీవ్రంగా దెబ్బ తిన్నది. అప్పటి నుంచి తరచుగా మరమ్మతులు వస్తూనే ఉన్నాయి. ఇటీవల బాగా దెబ్బతినడంతో వంతెననుమూసి వేసి రెండు కోట్ల రూపాయల వ్యయంతో ఏడునెలలకు పైగా మరమ్మతులు చేశారు. అయితే దీనిపై కూడా విమర్శలు వచ్చాయి. పటిష్టతపై మరమ్మత్తులలో వాడిన సామగ్రి నాణ్యతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పలువురు శాసన సభ్యులు సందేహాలు వ్యక్తం చేయడంతో గుజరాత్ అసెంబ్లీలో చర్చకు వచ్చింది. మొన్న గుజరాత్ నూతన సంవత్సరం సందర్భంగా అక్టోబరు 26న సందర్శకులకు అనుమతి ఇచ్చారు. మూడురోజులు సజావుగా సాగినా ఆదివారం సాయంత్రం అత్యంత పవిత్రమైన ఛట్‌పూజల సంబరాలతోపాటు సెలవులు కలిసిరావడంతో పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఆ వంతెన సామర్థ్యానికి మించి దాదాపు ఐదువందల మందికిపైగా సందర్శకులు బ్రిడ్జ్‌పైకి వచ్చి ఎవరిహడావుడిలో వారుఉండగా ఒక్కసారిగాఒకవైపు తీగలుతెగి బ్రిడ్జ్ కుప్పకూలిపోయింది. తీగలు తెగినవైపు ఉన్నవారంతా నదిలోకి జారి పోయారు. ఒక దశలో ఏం జరుగుతుందో అర్థమయ్యే లోపే నదిలో పడిపోయారు. మరోవైపు ఉన్నవారు చేతికి అందిన తీగలను పట్టుకొని నదిలోకి జారకుండా తమను తాము కాపాడుకోగలిగారు. మరమ్మతుల్లో జరిగిన అవక తవకలు, కాలంచెల్లిన పరికరాలు, సామగ్రిలో సామర్థ్యం లోపించడంవల్ల బరువు మోయలేక తెగిపోయినట్లు చెప్తున్నారు. మరమ్మతుల అనంతరం సంబంధిత అధికారుల తనిఖీలు లేకుండానే, సేఫ్టీసర్టిఫికేట్ అందకుండానే అనుమతి ఇచ్చేసిందనే ఆరోపణలున్నాయి. మరమ్మతులు సమగ్రంగా పూర్తిఅయిన తర్వాత సంబంధిత అధికారులు తనిఖీచేసి అది ఎంత బరువు తట్టుకోగలదో తదితర వివరాలు సమగ్రంగా అంచనా వేసి సేఫ్టీసర్టిఫికేట్ ఇవ్వాల్సి ఉంటుంది. నిర్ణీత బరువు కంటే మించి సందర్శకులను ఎట్టిపరిస్థితుల్లో అనుమతించకూడదు. అలాంటి జాగ్రత్తలు ఏమీ అధికారులు తీసుకోకపోవడం కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నది. అయితే ప్రమాదానికి కారణమైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందు కోసం ఐదుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని నియమించింది. వంతెన ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి అమిత్‌షా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే, వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు దిగ్భ్రాంతి ప్రకటించారు. గుజరాత్‌లోనే ఉన్న ప్రధానమంత్రిమోడీ దీనిపై ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్‌తో ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ బాధితులకు అవసరమైన అన్నిరకాల సహాయసహకారాలు అందించాల్సిందిగా ఆదేశించారు. మరోకపక్క మృతుల కుటుంబాలకు గుజరాత్ ప్రభుత్వం నాలుగులక్షలు, కేంద్రప్రభుత్వం రెండు లక్షలు పరిహా రం ప్రకటించాయి. దేశంలో తీగవంతెనలే కాదు ఇతర వంతెనలు ఎన్నోశిధిలావస్థకు చేరుకున్నాయి. అప్పుడప్పుడు కూలిపోతూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఎన్నో వంతెనలు కాలంచెల్లినట్లు ఇంజినీరింగ్ నిపుణులనివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రమాదంలో భారీ ప్రాణనష్టం జరిగిన తర్వాత చర్యలు చేపట్టేకంటే శిధిలావస్థలో ప్రమాదకర పరిస్థితిలో ఉన్న వంతెనలను గుర్తించి సకాలంలో పటి ష్టమైన మరమ్మతులు చేయకుంటే ఈ మారణహోమం ఇలాగే కొనసాగుతూనే ఉంటుంది.

చక్కని ప్రతిభకు సరైన తోడ్పాటునివడం, ప్రతిభను సృష్టించినంత ప్రత్యేక విషయం.




ఎడ్గార్ డబ్ల్యు.వర్క్

పరుగులెత్తించే ప్రతిపక్షమే ప్రజాప్రభుత్వానికి భద్రత చేకూరుస్తుంది.



బెంజమిన్ డిజ్రాయలి

## ప్రజావాక్కు



### అధికారాలు, నిధులు ఏవి?

గత ఎన్నికల్లో అత్యధిక శాతం ఎస్సీలు, బిసిలు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ ఓటర్లు వైకాపాకు ఓట్లేసి గెలిపించారు. గత మూడున్నర సంవత్సరాల్లో వారికి ప్రత్యేకంగా ఒనగూరిన మేలు ఏమీలేదు. కొద్దిమందికి పదవులిచ్చి ఆయావర్గాల వారిని తామే ఉద్ధరించినట్లు వైకాపా నేతలు మాట్లాడుతున్నారు. నిజానికి ఆ పదవులు పొందిన వారికి కూడా పేరు తప్పితే అధికారాలు లేవు. నిధులు అంతకంటే లేవు. వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా వాటికి నిధులులేవు. కనీసం ఛైర్మన్‌లుగా నియమితులైనవారికి కూర్చోవడానికి కుర్చీ, పని చేయడానికి కార్యాలయాలు కూడాలేవు. ప్రభుత్వ తిరోగమన విధానాలతోఓట్లేసిన బడుగు, బలహీనవర్గాల వారిజీవన ప్రమాణాలుమరింత దిగజారాయి అనిచెప్పడంలో అతిశయోక్తి లేదు.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### వరదల్లో కనుమరగవుతున్న పంటలు

గోదావరి జిల్లాల్లో వరదలు ముంచెత్తే సమయంలో సస్యశ్యామలమైన పంటభూములు, కొబ్బరితోటలు, పశువుల పాకలు, జనావాసాలు, దేవాలయాలు, ఏటికేడు కనుమరుగైపోతున్నాయి. నదీతీరానికి ఐదువందల గజాలు దాటి కొబ్బరి మొక్కలు నాటితే ఫలసాయం వచ్చేనాటికి నదిచొచ్చుకుంటూ కబళించి వేయడంతో తాతలు ఇచ్చిన భూములు కంటిముందే అంతరించిపోతున్నాయి. ఆయా ప్రాంత ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని పరిశీలించి పంటభూములు, ఆవాసాలు కోల్పోతున్న తీర ప్రాంతాన్ని గ్రోయన్లు, రివిట్మెంట్లతో పటిష్టంగా నిర్మించి వారి మనోవేదనకు అడ్డుకట్ట వేయాలి. రైతన్నలకు లక్షల కోట్ల రూపాయలు సాయం చేశామంటున్న ప్రభుత్వాలు నదీతీర ప్రాంతాన్ని రక్షణవలయం చేపట్టవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. లేకుంటే భావికాలంలో వందల ఎకరాల భూములు, ఊళ్లు కనుమరుగయ్యే ప్రమాదముంది.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### నోటిఫికేషన్స్ పేపర్‌లో వేయాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ప్రభుత్వఉద్యోగ నియామకాలకుసంబంధించి ప్రకటనను అన్నిప్రధాన వార్తా పత్రికల్లో వేయాలి. ప్రస్తుతం ఉద్యోగ నియామకాలుఅంతర్గతంగా ఎప్పుడో జరిగిపోతున్నాయి. ఉద్యోగ నియామకాలుప్రకటనలు, నిరుద్యోగులకు, ప్రజలకు తెలియకుండా జరిగిపోతున్నాయి. అలాగే విద్యార్థులకుఅడ్మిషన్స్ సంబంధిత నోటిఫికేషన్స్ కూడా ప్రధాన పత్రికల్లోవేయాలి. అలాగే ఉద్యోగనియామకాల్లో ఉపాధి కార్యాలయాల సీనియార్టీని పరిగణనలోకి తీసుకోవాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### కళ తప్పుతున్న పార్కులు

ఉరుకుల పరుగుల జీవితంలో సాయంత్రం వేళ కాస్త సేద తీరేందుకు నగరవాసులకు ఎంతగానో ఉపయోగపడే పార్కులు అభివృద్ధికి నోచుకోకపోవడంతో నేడు కళావిహీనంగా కనిపిస్తున్నాయి. నగరాలు, పట్టణాలలోని పార్కులు సాయంత్రం వేళల్లో పిల్లలు, పెద్దలతో కళకళలాడేవి. పిల్లలు జారుడు బల్లలపై జారుతూ, ఉయ్యాలలో ఊగుతూ ఆటలాడుకుంటుంటే మహిళలు వాకింగ్ ట్రాక్‌పై నడుస్తూ యువత ఫిట్నెస్‌పై దృష్టి సారిస్తూ, పెద్ద వయసు వారు సిమెంట్ బల్లలపై కూర్చుని స్నేహితులతో కబుర్లు చెప్పుకుంటూసేదతీరే దృశ్యాలు కనిపిస్తూఉండేవి. నేడు ఆట వస్తువులు మరమ్మతులకు నోచుకోకవాకింగ్ ట్రాక్‌లు దెబ్బ తిని శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటర్ ఫౌంటెన్లు మూలకు చేరాయి. విద్యుత్‌దీపాల వెలుగులు మాయమయ్యాయి. పార్కుల అభివృద్ధికి నగర పాలక సంస్థ అధికారులు కృషి చేయాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విద్యుత్ సరఫరా వ్యవస్థ గాలికి?

రాష్ట్రంలో ఎక్కడ చూసినా విద్యుత్ స్తంభాలు, తీగెలు సరైన పర్యవేక్షణ, నిర్వహణలేక నేలకొరుగుతున్నాయి. ఆపైన విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, తగినంతమంది సిబ్బంది లేకనేలకు వాలిన తీగెలతో అమాయకులు అనేకమంది విద్యుత్ ఘాతానికి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. నిత్యం ఈవిద్యుత్ ఘాతాలకు గురై మరణించిన వారి వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. గ్రామాల్లో రైతులు, రైతుకూలీలు లోపభూయిష్ట విద్యుత్ సరఫరా వ్యవస్థ వలన విద్యుత్ ఘాతాలకుగురై మరణిస్తున్నారు. ఆయా కుటుంబాల వారుఇంటిపెద్ద దిక్కును కోల్పోయి వీధినపడుతున్నారు. ఇందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకొని మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గాంధీజీపై అనుచిత వ్యాఖ్యలా?

రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ జాతిపిత గాంధీజీపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు తమ ప్రభుత్వానికి బాధ్యత లేదని మంత్రి మేరుగ నాగార్జున చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఆ పదవికి ఛైర్మన్‌ను రాష్ట్ర ప్రభుత్వమే నియమించింది. మంత్రిగారు ఛైర్మన్ వ్యాఖ్యలను తప్పుపడుతూనే ప్రభుత్వానికి బాధ్యత లేదనడం సరికాదు. తప్పుడు వ్యాఖ్యలు చేసిన వారిని కనీసం సంజాయిషీ కోరలేని బలహీన స్థితిలో ప్రభుత్వం ఉందా? ఇలా అయితే ప్రభుత్వానికి చెడ్డపేరుఉందా? ఈ ప్రభుత్వంలో ఎవరు ఎవరికి జవాబుదారీ అనేది ఎవరికీ అర్థంకాని అయోమయ స్థితిలో రాష్ట్ర పాలన సాగుతుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఓట్ల సమీకరణ సాధనంగా ఒబిసిలు?

**జస్టిస్ రోహిణికమిషన్ ఉద్యోగాలు, విద్యవంటి అంశాలతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని బిసికులాలకు అందేవిధంగా 10:10:7 నిష్పత్తిలో మొత్తం ఒబిసిలను ఎక్స్‌ట్రీమ్ బ్యాక్‌వర్డ్ క్లాస్ (ఇబిసి), మోస్ట్ బ్యాక్‌వర్డ్‌క్లాస్ (ఎంబిసి), బ్యాక్‌వర్డ్ క్లాస్ (బిసి) అనే మూడు కేటగిరిలుగా విభజించనున్నది. సామాజిక, రాజకీయ అంశాలలో ఇదేతరహా రిజర్వేషన్లను అమలుకు ప్రతిపాదన చేసే అవకాశంఉంది. ప్రతిపాదనలను కేంద్రసామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ఆమోదం తెలపడంతోపాటు ఒబిసికులాల గణనకు కూడా అంగీకరించినట్లయితే దేశరాజకీయాలలో విప్లవాత్మకమార్పులు చోటుచేసుకొంటాయి.**



అన్నవరపు బ్రహ్మయ్య

వెనుకబడిన తరగతులు (ఒబిసి) విభజనకు సంబంధించి ఉత్తర్వుల కోసం దేశవ్యాప్తంగా బిసి వర్గాలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాయి. ఒబిసి జాబితాలోని అన్ని కులాలకు న్యాయం జరిగే విధంగా ఒబిసి వర్గీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను ఢిల్లీ హైకోర్టు రిటైర్డ్ చీఫ్‌జస్టిస్ జి.రోహిణి నేతృత్వంలో అక్టోబర్ 2, 2017న కమిషన్ ఏర్పాటు చేశారు. ఆనాడు నిర్ణయించిన ప్రకారం ఈ కమిషన్ 12 వారాల నివేదిక సమర్పించాల్సి ఉంది. కాని నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ నివేదిక సిద్ధం కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఒకవేళ నివేదిక పూర్తయినా ఉద్దేశ్యపూరితంగా బహిర్గతం కాకుండా చేస్తున్నారా? అనే అనుమానం కలుగుతుంది. వెనుకబడిన తరగతులకు సంబంధించి తెలుగు రాష్ట్రాలతోసహా అనేక రాష్ట్రాలలో బిసి రిజర్వేషన్లను ఎబిసిడి వర్గాలకు విభజన చేసి అమలు చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం మాత్రం ఒబిసి రిజర్వేషన్‌లను అమలు చేసే సమయంలో ఒబిసి లందరిని ఒకే కేటగిరిగా పరిగణిస్తోంది. ఒబిసి జాబితాలో 2,600 కుపైగా కులాలు ఉన్నాయి. అయినా రిజర్వేషన్ ఫలాలనుమాత్రం అభివృద్ధి చెందిన అయిదారు బిసి కులాలవారే అందిపుచ్చుకుంటున్నారు. జస్టిస్ రోహిణి కమిషన్ ప్రాథమికంగా సేకరించిన సమాచారం ప్రకారం మొత్తం ఒబిసి కులాలలో దాదాపు 900 బిసి కులాలు విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి వంటి అంశాలలో ఒక్క ప్రయోజనం కూడా పొందలేదు. అయినప్పటికీ కేంద్రప్రభుత్వం బిసి కులాల విభజన పట్ల ఆసక్తి చూపకపోవడానికి ఒబిసి అంశాలు ఓట్లు సమీకరించే సాధనంగా మారినట్లుగా కనిపిస్తోంది. ఉద్యోగాల విషయంలో కూడా ఏ ప్రభుత్వ కార్యాలయంలో కూడా నిష్పత్తి ప్రకారం కనిపించరు. దేశ జనాభాలో ఒబిసిలు 52 శాతం ఉన్నందున కలెక్టర్, ఎస్పీ వంటి అన్ని రంగాలలో ఒబిసిలు కూడా 52 మంది ఉండాలి. కాని కోర్టుల ఉత్తర్వులకు లోబడి 27 శాతానికి పరిమితం చేస్తున్నారు. అయినా సమాజంలో అన్ని రంగాలలో బిసిలకు 52శాతం వాటా లభించే విధంగాచూడాలి. ప్రభుత్వ ఉద్యోగులలో 9 శాతం కూడా చేరుకోలేదు. న్యాయస్థానాలలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. సుప్రీంకోర్టులు మొత్తంగా 43 మంది న్యాయమూర్తులు ఉండగా, అందులో బిసి సామాజిక వర్గానికి చెందిన వారు కేవలం ముగ్గురు మాత్రమే. రాష్ట్రాలకు చెందిన హైకోర్టుల్లో కూడా ఇదే పరిస్థితి. ఇటువంటి అనేక సమస్యలకు జస్టిస్ రోహిణి కమిషన్ నివేదిక ద్వారా పరిష్కారం లభిస్తుందనే భావన వ్యక్తం అవుతోంది. తెలుగురాష్ట్రాల్లో మొత్తం అసెంబ్లీలో ఉన్న 296 స్థానాలకుగాను కనీసం 148 స్థానాలు బిసిలకు చెందాలి. కానీ ఆయా పరిస్థితులు, పార్టీ అవసరాలను బట్టి 90 నుంచి 100 స్థానాలను మాత్రమే బిసిలకు కేటాయిస్తున్నారు. ఆ స్థానాలను కూడా సంఖ్యాపరంగాను, ఆర్థికంగాముందున్న కొన్ని కులాలకు చెందిన వారికి మాత్రమే కేటాయిస్తున్నాయి. బిసిలలో తీరప్రాంతంలో సంఖ్యాపరంగా ఎక్కువగా ఉండే వారికి మాత్రం రెండు స్థానాలను కేటాయిస్తున్నారు. సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్న ఆయా సామాజికవర్గాలకు చెందిన నాయకులకు సీట్లు ఇస్తే చాలు. మిగిలిన బిసి కులాలను ఖాతరు చేయాల్సిన





అవసరం లేదనే భావనలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. నిజానికి సంఖ్యాపరంగా యాదవ, గౌడ వంటి కులాలు ఆధిక్యత కలిగి ఉన్నప్పటికీ మిగిలిన కమ్మరి, రజక, మేదర వంటి ఇతర కులాల సంఖ్యను కలిపితే 52 శాతం బిసి జనాభాలో 30 నుంచి 32 శాతం ఉంటారు. కాని విడివిడిగా ఆయా కులాల సంఖ్యాబలం తక్కువగా ఉండటం వల్ల వారిని పట్టించుకొనే స్థితి కనిపించడం లేదు. ఇక పార్లమెంటులో బిసి సభ్యుల సంఖ్య ఏనాడు 20 శాతానికి మించలేదు. అగ్రకులాలు ప్రాధాన్యత కలిగిన హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో బిసి పార్లమెంటు సభ్యుల సంఖ్య 12 శాతానికి మించడం లేదు. ప్రభుత్వాల వద్ద బిసి కులాలకు సంబంధించిన నిర్దిష్టమైన వివరాలు కూడా లేకపోవడం వల్ల కాకిలెక్కలపై ఆధారపడాల్సి వస్తోంది. స్వాతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు శాస్త్రీయంగా వెనుకబడిన కులాల వివరాలను సేకరించలేదు. బ్రిటిష్ ప్రభుత్వకాలంలో 1931లో జరిగిన జనాభా గణన సమయంలో కులాల వారీగా జనాభా గణన చేశారు. మండల కమిషన్ బిసి గణన చేసినప్పటికీ ఈ కమిషన్ కూడా 1931 సంవత్సరం నాటి జనాభా గణాంకాలనే ప్రామాణికంగా తీసుకొంది. మొత్తం జనాభాలో 52 శాతం బిసిలు ఉన్నారంటూ రాజకీయ పార్టీల నేతలు పదేపదే వ్యాఖ్యానిస్తుంటారు. పార్లమెంటులో మొత్తం 542 స్థానాలు ఉండగా, బిసిల 52 శాతంనిష్పత్తి ప్రకారం 275స్థానాలలో బిసిలు ఎంపిక కావాల్సి ఉంటుంది. కాని ప్రస్తుత పార్లమెంట్ (లోకసభలో) బిసి వర్గాలకు సంబంధించి కేవలం 93మంది (బిజెపి, కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలతో సహా అన్ని పార్టీల నుంచి) సభ్యులు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిసి సామాజికవర్గానికి చెందిన ఒక సామాన్య ఛాయ్‌వాలను ప్రధానమంత్రిని చేశామని గొప్పలు చెప్పుకొనే భారతీయ జనతాపార్టీ రోహిణి కమిషన్ నివేదికపట్ల శ్రద్ధ చూపకపోవడం, జనాభాలెక్కల సేకరణలో భాగంగా ఒబిసి కులాల గణాంకాలను సేకరించకపోవడానికి, అంగీకరించకపోవడానికి వెనుక ఉన్న ఆలోచనను అర్థం చేసుకోవచ్చు. 'యేట్లో వేసినాఎంచివేయాలి' అని పెద్దలు చెబుతారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిల అభివృద్ధి నిమిత్తం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెబుతుంటారు. కానీ దేశంలో ఎంతమంది ఒబిసిలున్నారు? ఎంతమందికి, ఎంత డబ్బు ఖర్చు చేశారంటే మాత్రం సమాధానం ఉండదు. రోహిణి కమిషన్ ఒబిసిల కేంద్రజాబితాలో చేర్చబడిన వివిధ కులాలు, వర్గాల సాపేక్ష జనాభాను నిర్ణయించడమే కాకుండా ఆయా వర్గాల విద్య, ఉపాధి, ఆర్థికస్థితి గురించి సమాచారాన్ని కూడాఅందిస్తుంది. అందువల్ల రోహిణి కమిషన్ నివేదిక తక్షణం ఆమోదించడం అవసరం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఒబిసి కులాలకు అమలు చేస్తున్న 27శాతం కోటాకోసం మొత్తం 2,633 ఉమ్మడిగా పోటీపడుతున్నాయి. జస్టిస్ రోహిణి కమిషన్‌ను మొత్తం 27శాతాన్ని మూడు విభాగాలుగా విభజించనున్నది. జస్టిస్ రోహిణికమిషన్ ఉద్యోగాలు, విద్య వంటి అంశాలతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని బిసి కులాలకు అందేవిధంగా 10:10:7నిష్పత్తిలో మొత్తం ఒబిసిలను ఎక్స్‌ట్రీమ్ బ్యాక్‌వర్డ్ క్లాస్ (ఇబిసి), మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాస్ (ఎంబిసి), బ్యాక్‌వర్డ్ క్లాస్ (బిసి) అనే మూడు కేటగిరిలుగా విభజించనున్నది. సామాజిక, రాజకీయ అంశాలలోఇదేతరహా రిజర్వేషన్లను అమలుకు ప్రతిపాదన చేసే అవకాశంఉంది. ప్రతిపాదనలను కేంద్రసామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ఆమోదం తెలపడంతోపాటు ఒబిసికులాల గణనకు కూడా అంగీకరించినట్లయితే దేశరాజకీయాలలో విప్లవాత్మకమార్పులు చోటుచేసుకొంటాయి. ●

(రచయిత:సీనియర్ పాత్రికేయులు)

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

తీగల అశోక్‌కుమార్

ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలి. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఓటు హక్కు పవిత్రమైనది. పరిపాలన విధానానికి ఆయుధం లాంటిది. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్యానికి దిక్సూచి ఓటు వినియోగించుకోవడం ప్రధాన కర్తవ్యం. దానికి సార్థకత ఉంటుంది. అందుకే ఎవరూ ఓటు అనే విలువైన ఆయుధాన్ని నోటుకు అమ్ముకోవద్దు. మనం వేసే ఓటుతోనే నవసమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైన ఆయుధం. ప్రజల చేత ఏర్పాటు చేయబడి, ప్రజల పరిపాలన విధానాల కొరకు పనిచేసే ప్రజాప్రభుత్వమే ప్రజాస్వామ్యం. మనది సర్వస్వతంత్ర దేశం. లౌకిక సామ్యవాద, సర్వసత్తాక, ప్రజాస్వామికమని మన రాజ్యాంగంలో మనమే చెప్పుకున్నాం. సమాజంలో అంతర్భాగం కాకుండా ఏ వ్యక్తీ విడిగా మనుగడ సాగించనూలేదు. అందుకే 'అందరికోసం ఒక్కడు నిలిచి, ఒక్కని కోసంఅందరు కలిసి, ప్రజాస్వామ్య మనుగడ కాపాడుకోవడానికి ఓటు హక్కు ఒక్కటే మార్గం. ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రనే మార్చేస్తాయి. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తున్న అధికార యంత్రాంగం సమర్థులైన పాలకులను ఎన్నుకునే అవకాశాన్ని సైతం కల్పించింది. అందుకే ఓటును దుర్వినియోగం చేయకుండా దానికి ఉన్న ప్రాధాన్యతను తెలుసుకొని సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి. ఎన్నికల్లో తమకు నచ్చిన అవినీతిరహిత పాలన అందించే సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే హక్కు ఈ ఓటుద్వారానే సాధ్య



పడుతుంది. ప్రజాస్వామ్య విలువలున్న సమాజం ప్రజా సంక్షేమానికి నాంది. ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రతి పౌరుడికి ఈ ఓటు ఎంతో కీలకం. ఎక్కడైనా, ఏనోట విన్నా అంతటా రాజకీయాల గురించే చర్చ. ఒక వ్యవస్థకు ప్రజాప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజాప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం. కానీ చాలా మంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి, మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండడమే కాదు ఓటూ ముఖ్యమే. అందుకే భారతప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతిఒక్కరూ ఓటు వేయాలి. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వార్థ రాజకీయం కోసం కోట్ల రూపాయల డబ్బు ఉంటే చాలు. ఎన్నికల్లో టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. ఓటు కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. నోటుకు నోరెళ్లబెట్టుకొని ఓటు వేసి నోరుమెదపలేని పరిస్థితుల్లో కృంగిపోతున్నారు. నోటు అనే నాణ్యాన్ని ప్రజలకు పంచి, బలహీనపరిచి, గెలుపును పటిష్టం చేసుకొంటున్నారు. కొన్ని పార్టీలు నోటుని నినాదంగా ఏర్పరుచుకొని, ఓటుని వాళ్లకి అనుగుణంగా మార్చుకొనే స్థితిలో కొంతమంది ప్రజాప్రతినిధులు మన ప్రజాస్వామ్యంలో ఉన్నారు. నోటుకు ఓటు వేసి ప్రశ్నించే హక్కుని కోల్పోతున్నాం. డబ్బుకు అమ్ముడుపోయి అవినీతి, కుళ్లు రాజకీయాలను ప్రజలను తప్పుడు దారిలోకి తీసుకొనిపోతున్నారు. రాజకీయ ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటేసాంఘిక, ఆర్థిక, సమానత్వాన్ని సాధించాలంటే మన జీవితాంతం తలరాతను మార్చేది ఎన్నికలు. మనం వేసే ఓటుతోనే నవ సమాజం నిర్మితమవుతుంది. మనం వేసే ఓటే మన భవిష్యత్తు. రాబోయే తరాల మనుగడ నిర్ణయిస్తాయి. రాజకీయనాయకుల తలరాతల్ని మార్చే ఆయుధం ఓటు. అందరూ ఓటు వేసినప్పుడే రాజ్యాంగం కల్పించిన హక్కుకు సార్థకత లభిస్తుంది. ●

# ఫ్లెక్సీల నిషేధంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమా?

డాక్టర్ తన్నీరు కళ్యాణ్ కుమార్

రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఒక్కో నిర్ణయం ఒక్కో రంగాన్ని కోలుకోలేనంతగా దెబ్బతీస్తోంది. రాష్ట్రంలో తాజాగా ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తున్నామంటూ ముఖ్యమంత్రి ప్రకటించడం ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారింది. నవంబరు 1వ తేదీ నుంచి రాష్ట్రంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తూ ప్రభుత్వం ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేసింది. ప్లాస్టిక్ ఫ్లెక్సీల దిగుమతి, ఉత్పత్తికి అనుమతి లేదని స్పష్టం చేసింది. ఫ్లెక్సీల వినియోగం, ప్రదర్శన, ముద్రణ, రవాణా వంటివాటిపై నిషేధం విధించింది. నగరాలు, పట్టణాలలో అధికారులు దీనికి బాధ్యత వహించాలని ప్రభుత్వం చెప్పింది. గ్రామీణ ప్రాంతాల్లో ఫ్లెక్సీలు వాడకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లపై పెట్టింది. నిబంధనను అతిక్రమించిన వారికి రూ.100 జరిమానా విధించనున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ ఉత్తర్వులు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. నిషేధాన్ని అమలు చేయాల్సిన బాధ్యత పోలీసులు, జిఎస్టీ అధికారులు, రవాణా శాఖ అధికారులపై ఉంచింది. ఆగస్టు 26వ తేదీన అకస్మాత్తుగా ముఖ్యమంత్రి విశాఖలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రకటించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు తాను కాన్వాయ్‌తో వస్తున్నప్పుడు రోడ్లపై ఫ్లెక్సీలను గమనించానని, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ కోసం వాటిని నిషేధిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నట్లు అట్టహాసంగా ప్రకటించారు. ఫ్లెక్సీలకు బదులుగా కాటన్ ఫ్లెక్సీలు, నేత వస్త్రాలు వాడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధం అమలులోకి తెచ్చింది. ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, గ్లాస్‌లు నిషేధించాలి. కానీ రాష్ట్రంలో అటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడా లేవు. కేవలం ప్లాస్టిక్ కవర్‌లు వినియోగించే షాపులకు వర్తమానం నామమాత్రంగా పంపారంతే. ఫలితంగా నేడు ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే కనిపిస్తున్నాయి. అయినప్పటికీ వీటి నిషేధంపై ఎలాంటి చర్యలు తీసుకోని ముఖ్యమంత్రి 350 మైక్రాన్లకుపైగా ఉండే ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తూ నిర్ణయం తీసుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ నిర్ణయం ఇప్పుడు ఫ్లెక్సీ షాపుల వారిని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఏళ్లతరబడి ఫ్లెక్సీ వ్యాపారాలు నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ రంగంపై ఆధారపడి లక్షలమంది జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో వీరంతా ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొంది. వాస్తవానికి మార్కెట్‌లో కడుతున్న ఫ్లెక్సీలు ప్లాస్టిక్ నిషేధిత జాబితాలోకి రావంటూ తయారీదారులు చెబుతున్నారు. వాటిని తిరిగి వినియోగించుకునే ప్లాస్టిక్‌గా పర్యావరణ శాఖ నిర్ధారించింది. ఇతర రాష్ట్రాల్లో ఇదే మాదిరిగా నిషేధం విధిస్తే అక్కడ తయారీదారులంతా పర్యావరణ సర్టిఫికేట్‌లు తెచ్చుకొని ఎప్పటిలాగే ఫ్లెక్సీలు తయారు చేస్తున్నారు. ఇప్పటికే ఫ్లెక్సీల యాజమాన్యం ప్రభుత్వ నిర్ణయంపై కోర్టును ఆశ్రయించింది. ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఫ్లెక్సీలలో ప్లాస్టిక్ తొమ్మిది శాతమే ఉంటుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఫ్లెక్సీల్లో అత్యధికంగా కాల్షియం కార్బొనేట్ అంటే సున్నం 36శాతం, పునర్వినియోగానికి పూర్తిగా పనికివచ్చే పివిసి రెజిన్ 33 శాతం, పాలిస్టర్ వస్త్రం 18 శాతం, ప్లాస్టిక్ 9 శాతం, ఇతర రసాయన మిశ్రమాలు నాలుగు




శాతం ఉంటాయంటున్నారు. వీటిలో 9శాతంగా ఉన్న ప్లాస్టిక్ మినహాయ మిగిలినవన్నీ పునర్వినియోగానికి పనికి వచ్చేవనిస్పష్టం చేస్తున్నారు. మైక్రాన్ల రూపంలో చూసినా ఫ్లెక్సీ 350 మైక్రాన్లకంటే మందంగా ఉంటుందని, అలాంటి ఫ్లెక్సీలను నిషేధించడం అనాలోచిత నిర్ణయంగా వారు అభివర్ణిస్తున్నారు. ఈ నిర్ణయాన్ని పున:సమీక్షించాలని ముఖ్యమంత్రిని వేడుకుంటున్నారు. ప్రస్తుతం తయారవుతున్న ఫ్లెక్సీలపై అడుగుకు రూ.10 వ్యయం అవుతోంది. అదే గుడ్డతో తయారు చేయాలంటే రూ.35 వెచ్చించాలి. అదికూడా ప్రస్తుతం ఉన్న యంత్ర పరికరాలతో సాధ్యంకాదు. పరికరాలను మార్చుకోవాలి. కనిష్టంగా రూ.20లక్షలు పెట్టుబడి అవసరం కానుంది. అంత పెద్దమొత్తంలో ఒకేసారి పెట్టుబడి పెట్టే పరిస్థితిలో తయారీదారులు లేరు. మరోవైపు గుడ్డతో తయారు చేస్తే ధర అధికమవుతుంది. ఇంత భారీ ఖర్చు భరించలేని సామాన్య, మధ్యతరగతి ప్రజలు, చిరువ్యాపారులు బ్యానర్లు వేయించేందుకు ముందుకురారు. పైగా వస్త్రం ఫ్లెక్సీ మన్నిక కూడా చాలా తక్కువ కావడం వల్ల వ్యాపారులు ఎవరూ బ్యానర్లు, హోర్డింగులువేయించే అవకాశమే లేదు. ఇలా మొత్తంగా వ్యవస్థ కుప్పకూలిపోయే పరిస్థితి నెలకొంది. ఇదిలావుంటే పురపాలక సంఘాలు, కార్పొరేషన్లు ఇప్పటికే ఫ్లెక్సీల యాజమాన్యాలతో సమావేశాన్ని నిర్వహించి నవంబర్ 1తేదీ నుండి ఎక్కడా ప్లాస్టిక్ ఫ్లెక్సీలు కనబడకూడదని హుకుం జారీ చేశాయి. గతంలో ఎప్పటి నుండో ఉన్న ఫ్లెక్సీలు సైతం తీసివేయాలని లేకుంటే చర్యలు తప్పవని ప్రకటించాయి. నవంబర్ 1వ తేదీ నుండి కొత్తవి అనుమతించమని అనడం సమంజసమే కానీ అంతకుముందు నుండి ఉన్నవి కూడా ఎక్కడా కనిపించరాదని అనడం ఎంతవరకు సబబు? పురపాలక సంఘాలకు, కార్పొరేషన్లకు హోర్డింగ్‌ల నుండి అధిక ఆదాయం వస్తుంది. ఇప్పుడు ఒక్కసారిగా హోర్డింగ్‌లో ఉన్న ఫ్లెక్సీలను తొలగించడం వల్ల అవి ఏర్పాటు చేసిన సంస్థలకు, వ్యాపార సంస్థలకు ఎంతో నష్టం వాటిల్లుతుంది. తద్వారా పురపాలక సంఘాలకు కూడా ఆదాయం పడిపోతుంది. నిజానికి ఫ్లెక్సీలను సామాన్య ప్రజానీకం కన్నా రాజకీయ నాయకులకే ఎక్కువగా ఉపయోగించుకొని లబ్ధి పొందారు. ఇప్పటి ముఖ్యమంత్రి నాడు ప్రతిపక్ష నాయకునిగా చేసిన ఓదార్పు యాత్ర, పాదయాత్రల్లో ప్రచారానికి అధికంగా వాడుకుంది ఈ ఫ్లెక్సీలనే. నదుల్లో ఇసుకను ఇష్టం వచ్చినట్లు తోడేస్తున్నారు. అడవులను ఇష్టం వచ్చినట్లు నరికేస్తున్నారు. పర్యావరణానికి విరుద్ధంగా గనులు తవ్వేస్తున్నారు. యధేచ్ఛగా రాష్ట్రంలో యురేనియం తవ్వకాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వభూములను ఆక్రమించుకునే క్రమంలో నదీపాయలు ప్రవహించే మార్గాలను చదును చేసి ప్లాట్లుగా మారుస్తున్నారు. రియల్ ఎస్టేట్ పేరుతో పంటపొలాలను నాశనం చేస్తున్నారు. విశాఖలో కాలుష్యనివారణకు అసలు చర్యలు తీసుకోకపోగా రుషికొండను బోడిగుండునుచేశారు. ఇలాంటివి ఎన్నో ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లోనే జరుగుతుందనేది వాస్తవం. నీటి వనరులను, పంట పొలాలను, మత్స్య సంపదను నాశనం చేస్తున్న కంపెనీలను అడ్డుకునే ప్రయత్నం ఒక్కటి కూడా వైకాపా ప్రభుత్వం చేయలేదు. ముఖ్యమంత్రికి నిజంగా పర్యావరణ పరిరక్షణ పట్ల చిత్తశుద్ధి ఉంటే ముందు రాష్ట్రంలో జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపాలి. నివారణ చర్యలు చేపట్టాలి. కానీ వాటన్నింటిని వదిలిపెట్టి ఫ్లెక్సీలను నిషేధించడం ఎంతవరకు సమంజసం? బాగా వాడుకల్లో ఉన్న ఒకవస్తువుని నిషేధించాలంటే అది ఒక క్రమపద్ధతిలో అంచలంచెలుగా జరగాలి. అంతేకాని ఉన్నపళంగా నిషేధం అంటే లాభం సంగతి అటుంచి నష్టమే ఎక్కువ జరుగుతుంది. నిజంగా సామాజిక శ్రేయస్సు, భద్రత దృష్ట్యా చిత్తశుద్ధితో తీసుకునే నిర్ణయాలు కాస్తా ఆలస్యంగానైనా తప్పకుండా జనామోదాన్ని పొందుతాయి. అంతేకానీ వ్యక్తిగత కక్షలతో తీసుకునే నిర్ణయాలు ఎప్పటికీ జానమోదం పొందవు సరికదా, ప్రజాపోరాటాలకు దారితీస్తాయి. పర్యావరణానికి అత్యంత హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, గ్లాస్‌లు నిషేధించకుండా ఫ్లెక్సీలను నిషేధించడమనేది నేల విడిచి సాము చేసినట్లే అవుతుంది. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం 1 నవంబర్ 2022


# బీచ్‌లో వెంకయ్య నడక .... వాకర్స్‌తో మాటామంతీ




విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సోమవారం తెల్లవారుజామున ఉదయపు నడకలో భాగంగా విశాఖ వాసుల్ని పలకరించారు. వ్యాయామానికి వచ్చిన ఆయన వైఎంసీఏ నుంచి ఆర్కేబీచ్ వరకు కొద్దిసేపు నడిచారు. అదే సమయంలో మార్వాడీ సోదరులు పూజలు నిర్వహిస్తుండగా.. భక్తుల్ని పూజా విశేషాల్ని అడిగి తెలుసుకున్నారు. పలువురు వాకర్స్‌తో మాటామంతీ కలిపారు. వివిధ అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## 2 నుంచి మరో వినూత్న కార్యక్రమానికి 'జగన్' శ్రీకారం

### ఫోన్‌లైన్ ద్వారా నేరుగా సమస్యల స్వీకరణకు సమాయత్తం



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

సీఎం జగన్మోహన్‌రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టబో తున్నారు. నేరుగా ప్రజలతో మాట్లా డేందుకు సన్నద్ధమవుతున్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా చెప్పుకొనేందుకు ప్రత్యేక ఫోన్ లైన్ ద్వారా 'జగనన్నకు చెబుతాం' అనే కార్యక్రమాన్ని చేపట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్టు తెలుస్తోంది. నవంబర్ రెండవ తేదీ నుంచి ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇందుకు కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్‌ను సైతం కేటాయించినట్టు విశ్వసనీయ సమాచారం. ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందనే యోచనలో సీఎం జగన్మోహన్‌రెడ్డి వున్నట్టు తెలుస్తోంది. ప్రజలకు చేరువుగా ఉండేందుకు సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చిన జగన్మోహన్‌రెడ్డి... ప్రత్యేక ఫోన్‌లైన్ ద్వారా 'జగనన్నకు చెబుతాం' అనే కార్యక్రమాన్ని ప్రజలకు పరిచయం చేయనున్నట్టు తెలుస్తోంది.

# కార్తీక శోభ

### శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు -భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు




విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

పవిత్ర కార్తీక మాస తొలి సోమవారం ఉమ్మడి విశాఖ జిల్లాలోని శివాలయాలు శంభో హర మహాదేవ్.. శివశంకర అంటూ మార్మోగాయి. తొలి సోమవారం కావడంతో వేకువ జామునుంచి భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. మహాదేవుని ఆలయాలు భక్తుల సందర్శన కోసం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జిల్లాల్లోని ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. వేకువ జామునుంచి ఆలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. పార్వతీ అమ్మవారితో పాటు మహాదేవుని విగ్రహాలకు మిగతా 7లో

# దేశంలోనే నెం. 1 ఐటి హాబ్‌గా విశాఖ

### ర్యాండ్ స్టాడ్ రాకతో విశాఖ ఐటికి బూస్ట్ ఆఫ్ -ప్రతి నియోజకవర్గంలో స్కిల్ హబ్ ఏర్పాటు -ఐటీశాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్




ప్రభాతవార్త, విశాఖపట్నం

దేశంలోనే నెంబర్ వన్‌గా ఐటి హబ్ విశాఖపట్నం నిలవనుందని అందుకు తగిన సహజవనరులు విశాఖలో ఉన్నాయని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక గ్రాండ్‌బే హోటల్‌లో ఏర్పాటు చేసిన ర్యాండ్ స్టాడ్ ఇండియా నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో నూపుణ్యతో కూడిన మావన వనరుల సంస్థ అయిన ర్యాండ్ స్టాడ్ ఇండియా నూతన కార్యాలయం విశాఖలో ఏర్పాటు కావడం శుభ పరిణామమని అన్నారు. ప్రపంచంలో పేరు పొంది 30 సంవత్సరాలుగా భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తూ నేడు విశాఖ వేదికగా కార్యక్రమాలు ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. కోవిడ్ తరువాత ఉద్యోగ అవకాశలు తగ్గిన నేపధ్యంలో ఇక్కడ ఉన్న విద్యార్థులకు ర్యాండ్ స్టాడ్ ఇండియా ఎంతో ఉపయోగమన్నారు. ఇక్కడ ఉన్న విద్యార్థులకు ర్యాండ్ స్టాడ్ ఇండియా ఎంతో ఉపయోగమన్నారు. ఈ సంస్థ ద్వారా రానున్న రెండు సంవత్సరాల్లో సుమారు 6వేల మందికి ఉద్యోగ అవకాశాలు పొందనున్నారన్నారు. విశాఖలోర్యాండ్ స్టాడ్ ఇండియా నూతన కార్యాలయ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం ఎప్పుడూ మద్దతుగా ఉంటుందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. భవిష్యత్‌లో విశాఖపట్నం ఐటి డిస్టినేషన్‌గా రూపాంతరం చెందుతుందన్నారు. మానవవనరుల అభివృద్ధికై గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో మానవవనరుల అభివృద్ధికై స్కిల్ హబ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అంతకు ముందు ర్యాండ్ స్టాడ్ ఇండియా లోగోను మంత్రి ఆవిష్కరించారు. చివరగా సంస్థ ప్రతి నిధులు మంత్రిని శాలువ కల్పి సత్కరించారు. కార్యక్రమంలో ర్యాండ్ స్టాడ్ ఇండియా ఎండి, సిఇఒ విశ్వనాథ్ టి ఎస్, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### జీవన విధానాలు ప్రమాణాలు మెరుగుపరచడంలో

# వైసీపీ ప్రభుత్వం ముందంజలో ఉంటుంది

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

కె కోటపాడు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

రొంగలినాయుడు పాలెం గ్రామాలలో రెండవ రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. రొంగలినాయుడు పాలెం శివారు కల్లలో ఉన్న ఇల్లాకు మంత్రి వెళ్లి వారికి అందిస్తున్నా సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగా తెలుసుకునానరు. అనతందరం కల్లలలో పెద్ద మనుషుల కోరిక మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి హామీ ఇచ్చారు మంత్రి పరిసరాలను పరిశీలించి విద్యుత్ స్తంబాలను పరిశీలించి వాటి మరమ్మత్తులకు విద్యుత్ అధికారు లకు ఆదేశాలు జారీ చేసి ఇళ్ళ పై వేలాడుతున్న తీగలను సరైన క్రమంలో ఏర్పాటు చేయాలనీ సూచన చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికి మంచి నీటి అవసరాలను త్వరితగతిన తర్చేందుకు 67లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గ్రామ పర్యటనలో మిగతా 7లో



### సర్దార్ వల్లభాయ్ పటేల్

# సేవలు నిరుపమానం

### మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు


7లో

## ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై నిషేధం అమలు జనవరి 26కు వాయిదా

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై నిషేధం అమలును జనవరి 26కు రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసింది. రేపటి నుంచే అమలుకావాల్సి వుండగా, ఫ్లెక్సీ తయారీదారులు మరికొంత సమయం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడంతో ఈ వాయిదా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. నవంబర్ ఒకటవ తేదీ నుంచి ప్లాస్టిక్ నిషేధంన పకడ్బందీగా అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే... ఆయా వ్యాపారులు కొంతసమయం కావాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రత్యామ్నాయ మార్గాల కోసం సాంకేతికత, తయారీ సామాగ్రి సమకూర్చుకోవాల్సి ఉందని విన్నవించారు. దీంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. వ్యాపారులు నష్టపోకుండా క్లాత్ బ్యానర్ల వైపు దృష్టిసారించేలా చేయాలని అధికారులను ఆదేశించారు.


## ఆర్టీసీ బస్సులో జీవీఎంసీ కార్యాలయానికి చేరుకున్న మేయర్ గొలగాని



విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

కాలుష్య నియంత్రణలో భాగంగా నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి సోమవారం ఉదయం తన క్యాంపు కార్యాలయం నుంచి ప్రజారవాణను ఆశ్రయించారు. తన క్యాంపు కార్యాలయం నుంచి కాలునడకన ఆర్టీసీ బస్టాప్‌కు చేరుకొని, అక్కడ నుంచి ఆర్టీసీ బస్సులో జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంతో పాటు ఇతర కార్యక్రమాలు నిర్వహించి అనంతరం బస్సులో తమ క్యాంపు కార్యాలయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని మాట్లాడుతూ, నగరంలో కాలుష్యాన్ని నియంత్రించేందుకు అందరి సహకారం అవసరం అని అందుకు వ్యాపారస్తులు, విద్యా సంస్థలు, పరిశ్రమల యాజమాన్యం వారంలో ఒకరోజు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తిచేశారు.

# జర్నలిస్ట్ వర్మకు సత్కారం



అల్లిపురం అక్టోబర్ 31, ప్రభాతవార్త

పాత్రికేయ రంగంలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ ఎమ్ఆర్ఎన్ వర్మకు డాక్టర్ ఎ పి జె అబ్దుల్‌కలాం ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం చేయడం హర్షదాయకమని సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు అన్నారు. సోమవారం ఎయు ప్లాటినం జూబ్లీ గెస్ట్ హౌస్‌లో జరిగిన అభినందన సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ అధ్యక్షులుగా సుపరిచితులైన వర్మ ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. మరో ముఖ్యఅతిధి నాగార్జున యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య బాలమోహన్‌దాస్ పాల్గొని మాట్లాడుతూ ఒక జర్నలిస్టుగా వృత్తిని నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలు పట్ల ఆసక్తి చూపడం ఆనందదాయకమన్నారు. ఉత్తరాంధ్ర జర్నలిస్టుగా వృత్తిని నిర్వహిస్తూ సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపడం ఆనందదాయకమన్నారు.ఉత్తరాంధ్ర వృద్ధికై యుజెఎఫ్ అధ్యక్షునిగా డాక్టర్ వర్మ చేసిన కతృషిని గుర్తుచేశారు భవిష్యత్తులో మరిన్ని సమాజహిత కార్యక్రమాలు మిగతా 7లో

# భర్తను హత్య చేయించిన భార్య

మద్యానికి బానిసయ్యి డబ్బుల కోసం భార్యకు వేధింపులు
-నగ్న చిత్రాలను యూట్యూబ్‌లో పెట్టి డబ్బులు ఆర్జించాలని ఒత్తిడి
-వివాహేతర సంబంధం పెట్టుకున్న వ్యక్తితో హత్యకు ప్రణాళిక
-భార్య ఆమె ప్రియుడితో పాటుగా సహకరించిన మరో వ్యక్తి అరెస్ట్


8లో

# చేసేది బిసి నినాదం.. కట్టింది రెడ్లకు పట్టం

### ఇదీ వైసీపీ నైజం -ఉత్తరాంధ్ర సామంతరాజు మొన్న విజయసాయిరెడ్డి నేడు సుబ్బారెడ్డి -బిసిలను అణగదొక్కి రాజారెడ్డి ఎదిగారు -బిసి ద్రోహి ఆర్ కృష్ణయ్య - ఎన్టీఆర్‌కు బిసిలు దత్తపుత్రులు - టీడీపీ హయాంలోనే బిసిల అభివృద్ధి : మాజీమంత్రులు అయ్యన్న, బండారు, కొల్లు రవీంద్ర



ప్రభాతవార్త, విశాఖపట్నం

గత మూడున్నర ఏళ్ళుగా రాష్ట్రంలో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల వారిని రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బిసిలను అభివృద్ధి చేస్తున్నామంటూ నినాదం చేస్తూ రెడ్ల కులస్తులకు పట్టంకడుతోందని తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మంత్రులు దుయ్యపట్టారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటైన ఉత్తరాంధ్ర బిసి సదస్సులో వక్తలు మాట్లాడుతూ బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, బిసి జాతీయ నేత ఆర్ కృష్ణయ్య తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్లదే హవా నడుస్తోందన్నారు. బిసిలను పాలెగాళ్ళుగా మార్చి ఉత్తరాంధ్రకు సామంతరాజులుగా సాయిరెడ్డి, సుబ్బారెడ్డిలను మిగతా 7లో

## చోడవరం గ్రంథాలయంలో సర్దార్ పటేల్ జయంతి వేడుకలు

**చోడవరం, అక్టోబరు 31, ప్రభాతవార్త**



చోడవరం శాఖాగ్రంథాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతిని పురస్కరించుకుని గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి అధికారిణి తిరులమకుమారి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 1875 అక్టోబరు 31న జన్మించారు. అనంతరం గ్రంథాలయం పాఠకులతో ప్రతిష్ట చెప్పించి సర్దార్ వల్లభాయ్ పటేల్‌ని భారతదేశంకు ఉక్కు మనిషిగా చెప్పారు. నెహ్రు భారతదేశంకు తొలి ప్రధానిగా వున్న సమయంలో ఆయన పటేల్ ఉపప్రధానిగా వున్నారు. గాంధీ పర్దార్ వల్లభాయ్ పటేల్ అత్యంత సన్నిహితులుగా వున్నారు. పటేల్ దేనికి కూడా భయపడే వ్యక్తి కాదని ప్రతి విషయంలో ధైర్యంగా అన్నింటిలో పోరాడి ఉక్కు మనిషిగా వుండేవారు. అతనికి భారతరత్న అవార్డు గ్రహిత అన్ని చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చోడవరం ప్రేమసమాజంలో చిత్రలేఖనం పోటీలు

**చోడవరం, అక్టోబరు 31, ప్రభాతవార్త**



చోడవరం చిత్రకళా నిలయం 4,5,6 నవంబరు 2022 5వ జాతీయ చిత్రకళా ప్రదర్శన ప్రేమ సమాజంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చోడవరంలో పాఠశాలలు, కాలేజీల విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు ప్రేమసమాజంలో నిర్వహించారు. ఈ పోటీలలో 60మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు నవంబరు 5వ తేదీన ప్రేమసమాజంలో బహుమతులు అందజేశారు. మిగిలిన విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇస్తారు.

## స్వసంపాదనతోనే యువతకు ఆత్మగౌరవం

### 'జాబ్‌మేళా'లో అరకు ఎంపి మాధవి, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

**కొయ్యూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**




స్వసంపాదనతోనే యువతకు ఆత్మగౌరవం ఉంటుందని, అందుకే విద్యావంతులైన యువత తమ అర్హతకుతగిన ఏదోఒక ఉద్యోగం సాధించేందుకు కృషిచేయాలని అరకు ఎంపి గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అభిప్రాయపడ్డారు. సోమవారం మండలంలోని శరభన్నపాలెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాల ఆవరణలో ఏపి స్కిల్‌డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో మినీజాబ్‌మేళా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధులుగా పాల్గొన్న ఎంపి,ఎమ్మెల్యేలు ముందుగా సర్దార్ వల్లభాయిపటేల్ జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలునాటి, ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మేళాకు విచ్చేసిన నిరుద్యోగులతో మాట్లాడుతూ నిరుద్యోగులు తమ స్థోమతకు తగిన ఉద్యోగాన్ని సాధించేవీలుగా సిఎం జగనన్న ఎపిస్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ప్రారంభించినట్టు వివరించారు. ఉద్యోగ కల్పనకు ముందుకొచ్చిన వివిధ సంస్థల నియమ నిబంధనలకు అనుకూలంగా వ్యవరిస్తూ ఆర్థికపురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఎంపికైన నిరుద్యోగులకు ఆఫర్ ధృవపత్రాలను అందించారు. అటుపై శరభన్నపాలెం గ్రామంలో హౌసింగు శాఖ ద్వారా మంజూరైన పక్కాఇళ్ల నిర్మాణాలకు శంఖుస్థాపనచేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మూడు కంపెనీల ప్రతినిధులు హాజరైన ఈ జాబ్‌మేళాలో నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్, ఎంపిపి బదుగురమేష్, జెడ్పీటిసి వారా నూకరాజు, తహశీల్దార్ తిరుమలరావు, వైస్‌ఎంపిపిలు అప్పన వెంకటరమణ, అంబటినూకాలమ్మ, మండల వైసిపి అధ్యక్షులు జల్లిబాబులు, బిసిడైరెక్టర్ గాడినాగమణి, నేతలు గాడి సత్యనారాయణ, కొప్పురాజులమ్మ, సురేష్ పట్నాయక్, శరభన్న పాలెం,డౌనూరు ఎంపిటిసిలు సోమగాంధీ, బిడిజనఅప్పారావు, సర్పంచ్ కిముడు సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.4కోట్లతో కొయ్యూరు వంతెనలకు ప్రతిపాదనలు

### చింతపల్లి డివిజన్ ఆర్అండ్‌బి శాఖ డిఇ ఆర్.శశిధర్ వెల్లడి

**కొయ్యూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కొయ్యూరు-కాకరపాడు మద్యగల రెండు వంతెనల నిర్మాణాలకుగాను రూ.4కోట్ల అంచనా ప్రతిపాదనలు పంపినట్టు ఆర్అండ్‌బిశాఖ చింతపల్లి డివిజన్ డిఇ ఆర్.శశిధర్ తెలిపారు. సోమవారం మండలంలో నిర్మించనున్న పలుపనులకు సంభందించి ప్రతిపాదనలు పంపేనిమిత్తం ఆర్అండ్‌బిశాఖ జెఇ ప్రసాద్‌తో కలిసి సర్వేనిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని నడింపాలెం నుండి శరభన్నపాలెం వరకుగల సుమారు రెండున్నర కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికిగాను రూ.40 లక్షలతోనూ, కాకరపాడు నుండి కొయ్యూరు వరకుగల నాలుగున్నర కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికిగాను రూ.80 లక్షలతో ప్రతిపాదనలు తయారుచేసి పంపినట్టు తెలిపారు. ముఖ్యంగా కాకరపాడు నుండి రాజేంద్రపాలెంమద్య రెండువంతెనలు కూడా వర్షాకాలంలో వర్షపునీరు వంతెనలపైనుండి ప్రవహించి ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపధ్యంలో ఈ వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేసి పంపినట్టు వారు 2024లో వివరించారు.

## మధురవాడలో గీతం ఉచిత వైద్యశిబిరం

**రుషికొండ, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



గీతం వైద్య కళాశాల మరియు ఆసుపత్రి (జిమ్‌సర్) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మధురవాడలో గీతం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 330మంది స్థానిక ప్రజలతో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు బిపి , సుగర్, ఇసిజి, కంటి, చెవి, ముక్కు, సుగర్ టెస్ట్‌లు స్త్రీలకు సంబందించిన వ్యాధులు చిన్నపిల్లల నిపుణులు, చర్మవ్యాధులు నిపుణులు, కీళ్ళు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. గీతం వైద్య కళాశాల ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ సునీల్‌కుమార్, డా.అరుణ్‌కుమార్, డా.సాకేత్, డా.వీరేంద్ర, డా.శ్రీప్రియ, డా.కావ్య, డా.ఆర్ కమల్‌నాయుడు, డా.శ్రీకాంత్, డా.ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరానికి కోఆర్డినేటర్‌గా పి రాజశేఖర్ , పి ముత్యాలనాయుడు, వ్యవహరించారు. స్థానిక నాయకులు తదితరులు పాల్గొని సహకరించారు.

## గీతంలో జాతీయ సమైఖ్యతా దినోత్సవం

### వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి

**రుషికొండ, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో జాతీయ సమైఖ్యతా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్ శరత్‌చంద్రబాబు మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ జాతి సమైఖ్యతకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. భిన్న మతాలు, ఆచార్యవ్యవహారాలు, కులంతో ఉన్న భారతీయులందరూ భారతీయులే అన్న సమైఖ్య భావన అవసరమన్నారు.గీతంలో వివిధ రాష్ట్రాల విద్యార్థులు దూరప్రాంతాల నుంచి వచ్చి విద్యాభ్యాసం చేయడం ద్వారా మినీఇండియా లాంటి వాతావరణం కనిపిస్తోందన్నారు. జాతీ సమైఖ్యంగా ఉండాలంటే కులమత విభేదాలు లేకుండా భారతీయులం అనే ఐ్య భావనతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు జాతి సమైఖ్యతను బోధించే సాంస్కృతిక రప్రదర్శనలతో అలరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బయోకెమిస్ట్రీ విభాగం అధిపతి కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విజయ రేఛల్ సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఐక్యత ర్యాలీ:**

గీతం జాతీయ సేవా పథకం వలంటీర్ల ఆధ్వర్యంలో జాతీయ సమైఖ్యత ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని ప్రొఫెసర్ పి వి వై జయశ్రీ, జండాఊపి రపారంభించారు. గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ శ్రీనివాస్ ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరు కుల, మత బేధాలు లేకుండా సామరస్యంగా కలిసి ముందుకు నడవడం జాతి ఐక్యతకు అవసరం అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమాఖ్య దినోత్సవం

**అరకులోయ, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల అరకువేలిలో జాతీయ సేవా పథకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో జాతీయ సమాఖ్య దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.కె.భరత్‌కుమార్ నాక్, డా.సిహెచ్ రామకృష్ణ, చేతుల మీదుగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. తదుపరి ఏక్తా దివస్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటోఎగ్జిబిషన్‌ను తిలకించారు. ప్రిన్సిపాల్స్, అధ్యాపకుఉ విద్యార్థులు కలిసి 3కె రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్‌ను ఆదర్శంగా తీసుకుని దేశ ఐక్యతకు కృషి చెయ్యాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత మాట్లాడుతూ, ఇటువంటి మహనీయులను నిరంతరం గుర్తు చేసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ స్వతంత్ర్యం వచ్చిన 15 నెలల్లోనే 562 సంస్థానాలను భారత్ యూనియన్‌లో విలీనంచేయడంలో పటేల్ చిరస్మరణీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో డా.కె.పుష్పరాజు, పి.సుందరిరాణి, జి.సుజాత, ఏవిఆర్ ప్రసాదరావు, ఎన్.నాగేశ్వరరావు, బి.గురవయ్య, ఎం.అనిత కుమారి, ఎస్.రాజు, కె.గోపాలకృష్ణ, వి.కామేశ్వరరావు, ఎస్.అప్పారావు, ఎన్‌వైకె వాలంటీర్ ఎస్.చిన్ని విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారికి మరమ్మత్తులు

వార్త ప్రభావం

**గోపాలపట్నం, అక్టోబరు 31, ప్రభాతవార్త**



స్థానిక పెట్రోల్‌బంకు సమీపంలో ద్విచక్రవాహన చోదకులకు ప్రాణ సంకటంగా పరిణమించిన రహదారి ప్రాంతానికి సోమవారం జెడి ఫౌండేషన్ గోపాలపట్నం సభ్యులు మరమ్మత్తులు చేపట్టారు. 'ప్రాణం పోతే భాధ్యులెవరు' శీర్షికన ఇటీవల వెలువడిన 'వార్త'కు స్పందించిన జెడి సభ్యులు సొంత నిధులతో పనులు చేపట్టారు. రహదారి ఉపరితలానికి ఎత్తుగా వున్న సిమెంట్ దిమ్మలుకు ఏటవాలుగా కాంక్రీట్‌ను వినియోగించి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. సభ్యులంతా సొంత నిధులతో పాటు వారే స్వయంగా పనులు చేపట్టడం విశేషం. వారి సమాజసేవకు స్థానికులు హర్షం వ్యక్తపరిచారు.

## పాడేరు శ్రీఉమానీలకంఠేశ్వర స్వామిని దర్శించుకున్న

### ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు, పిఒ గోపాలకృష్ణ, జెసి శివశ్రీనువాసు

**పాడేరు,అక్టోబర్ 31,ప్రభాతవార్త**



కార్తీక మాసం తొలి సోమవారం కావడంతో పాడేరు పట్టణంలో ఉన్న శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు సోమవారం తెల్లవారు జామునుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.దీంతో శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయం శివనామస్మరణతో మారుమోగింది. కార్తీకమాసం తొలి సోమవారం కావడంతో శ్రీఉమానీల కంఠేశ్వర స్వామివారిని దర్శించుకోవడానికి ప్రముఖులు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు,పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ,జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనువాసు ఆలయాన్ని సందర్శించి స్వామివారికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు దీపారాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయాన్ని దర్శించు కోవడానికి వచ్చే భక్తులకు స్థానిక వర్తకుడు



ఉప్పలవెంకటరత్నం, వైదేహి దంపతులు ప్రసాదాన్ని ఏర్పాటు చేయగా ఈ ప్రసాదాన్ని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి భక్తులకు అందజేశారు. శ్రీఉమానీలకంఠేశ్వర ఆలయంలో కార్తికమాసం తొలిసోమవారం కావడంతో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు రామం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.స్వామి వారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులతో ఆలయం లోపట, బయట భక్తులు బారులు తీరడంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసిపోయింది.

## శివనామ స్మరణతో మారుమ్రోగిన శివాలయాలు

**పాడేరు,అక్టోబర్ 31,ప్రభాతవార్త**



కార్తీకమాసం తొలి సోమవారం కావడంతో అల్లూరి జిల్లా పాడేరు పట్టణంలో ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పాడేరు పట్టణంలో ఉన్న శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయం. పాతపాడేరులో ఉన్న శివాలయం,పాడేరు కలెక్టర్ క్యాంప్ కార్యాలయం ఎదురుగా ఉన్న శివాలయాలు సోమవారం తెల్లవారు జామునుంచే భక్తుల తాకిడి మొదలుకావడంతో శివాలయాలన్నీ శివనామస్మరణతో మారుమ్రోగాయి. వందలాదిగా శివాలయాలకు భక్తులు రావడంతో ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. పాడేరు పట్టణంలో ఉన్న శ్రీ ఉమానీలకంఠేశ్వర ఆలయానికి వందలాదిగా భక్తులు రావడంతో ఆలయం ప్రాంగణం అంతా కిక్కిరిసిపోయింది. ద్వజస్తంభం వద్ద దీపారాధనలో మహిళలు పాల్గొనడంతో ఆ ప్రదేశం అంతా భక్తులతో కిక్కిరిసిపోయింది.

## యువతకు ఉపాధి లక్ష్యంగా కార్యాచరణ పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో అనుమతులు

### పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

**అల్లిపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. దాదాపు 500 మిలియన్ రూపాయల పెట్టుబడితో ర్యాండ్‌స్టాడ్ ఇండియా వైజాగ్‌లో ఏర్పాటుచేసిన నూతన కార్యాలయం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సింగిల్ విండో పద్ధతుల్లో పరిశ్రమలు పెట్టే వారికి త్వరితగతిన అన్ని అనుమతులు ఇస్తున్నామన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున పరిశ్రమల పెట్టే వారికి త్వరితగతిన అన్ని అనుమతులు ఇస్తున్నామన్నారు.దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున పరిశ్రమల స్థాపన జరుగుతోందన్నారు. ఈ హెచ్‌ఆర్ సేవాల అగ్రగామి తమ వైజాగ్ కార్యాకలాపాల కోసం వంద మంది ఉద్యోగులను నియమించుకుందన్నారు. ర్యాండ్‌సాడ్ ఇండియా ఎండీ విశ్వనాథ్ పీఎస్ మాట్లాడుతూ హెచ్‌ఆర్ సేవల పరిశ్రమలో సుప్రసిద్ధ సంస్థలలో ఒకటైన ర్యాండ్‌స్టాడ్ ఇండియా దేశవ్యాప్తంగా తమ వృద్ధి ప్రణాళికలను వేగవంతం చేసిందన్నారు. ఏపీ లో తమ విస్తరణ ప్రణాళికలు ర్యాండ్‌స్టాడ్ ఇండియా వృద్ధికి తోడ్పాటునందిస్తూ రాబోయే మూడు సంవత్సరాలలో ఈ ప్రాంతంలో 500 మిలియన్ రూపాయలను పెట్టబడిగా పెట్టనున్నట్లు వెల్లడించారు. బెంగళూరులోని కార్పొరేట్ ప్రధాన కార ఆయలయంతో పాటుగా అన్ని మెట్రో నగరాల్లోనూ నెట్‌వర్క్ కార్యాలయాలు కలిగి ఉన్నామన్నారు. వైజాగ్‌లోని ఈ నూతన ప్రాంగనం సంస్థ కార్యకలాపాలను రెట్టింపు చేయడంతో పాటు ర్యాండ్‌స్టాడ్ ఇండియా వృద్ధి వ్యూహానికితగినట్టుగా అభివృద్ది చెందుతున్న నగరాల్లో వృద్ధికి మద్దతు నందిస్తుందని భావిసాంకేతిక నైపుణ్యాలైనటువంటి ఫైథాన్, బిజినెస్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ యానిమేషన్/గ్రాఫిక్స్ తదితర భవిష్యత్ సాంకేతిక నైపుణ్యాలు కలిగిన అభ్యర్థుల నిలయంగా వైజాగ్ నిలుస్తుందని చెప్పారు.

## తెన్నేటి పార్క్‌లో గీతం ఎన్ఎస్ఎస్ స్వచ్ఛ భారత్

**రుషికొండ, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎష్) స్వచ్ఛ భారత్ మరియు క్లీన్ ఇండియా నినాధంతో ప్రత్యేక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తెన్నేటి పార్క్ మరియు బీచ్ పరిశ్రభ్రతతో గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పెద్దఎత్తున పాల్గొని బీచ్‌లోని ప్లాస్టిక్ కవర్లు బాటిళ్లు వ్యర్థాలను సేకరించి సంచులకు నింపి జివిఎమ్‌సికి అప్పగించారు. గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎ శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యాటకులు బీచ్ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా పర్యావరణ పరిరోనకు సహకారం అందించాలని వ్యర్థాలను తొలగించి బీచ్‌ను పరిశుభంగా ఉంచితే వ్యాధులను అరికట్టవచ్చునని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో గీతం బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ కాశీంబీబీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్ గోపినాద్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన సాయినగర్ నూతన కార్యవర్గం

**సింహాచలం, ప్రభాతవార్త**



98వ వార్డు కార్పొరేటర్ పిసిని. వరహ నరసింహంను సాయినగర్ కాలనీ నూతన కార్యవర్గం స్థానిక కల్యాణమండపంలో మార్యద పూర్వకంగా కలిశారు. అనంతరం కాలనీలో ఉన్న సమస్యలను పై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నూతన కార్యవర్గం అధ్యక్షులు టి.గోపాల్, ఉపాధ్యక్షుడు బి.ముత్యాలనాయుడు, సెక్రటరి జోగారావు, జాయింట్ సెక్రటరీ రామకృష్ణ పాల్గొన్నారు.

## అడవివరం శాఖా గ్రంథాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**సింహచలం ప్రభాతవార్త**



98వ వార్డు స్థానిక గ్రంధాల యంలో సర్దార్ వల్లబాయ్‌పటేల్ జయంతి వేడకలు ఘనంగా నిర్వమించారు. అనంతరం గ్రంధాలయం రీడర్స్ ఫారమ్ అధ్యక్షుడు బి.బి.రాజేంద్రప్రసాద్ మాట ్లడుతూ సమైక్యతను చాటిచెప్పిన పటేల్ ఉక్కుమనిషిగా కీర్తింపబడ్డారని అన్నారు. సోమవారం అడవివరం శాఖా గ్రంధాలయంలో సార్దర్‌వల్లబాయ్ పటేల్ జయంతి వేడుకలను గ్రంధాలయ అధికారి నరసింహం ఆధ్వర్యంలో తొలుత వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి వెలిగించి నివాళులర్పించారు. లైబ్రేరియన్ ఎన్.వి.నరసింహం మాట ్లడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన సామాజిక రాజకీయ నాయకుడు వల్లభాయ్ పటేల్ అని భారతదేశ సమగ్రతకు సమైక్యతకు చేసిన సేవ ప్రశంసనీయం అని జాతీయ సమైక్యత పై పాఠకులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సిబ్బంది యల్లమ్మ, పాఠకులు మధు, ఏడుకోండలు, రామకృష్ణ, శంకర్, కల, పుష్ప పాల్గొన్నారు.

## ఆర్‌బికెలలో ఈపంట నమోదు జాబితాను రైతులంతా పరిశీలించుకోవాలి

**నక్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



మండలంలోని అన్ని రైతు భరోసాకేంద్రాలలో ఈపంట నమోదు చేసిన జాబితాను ఆయాగ్రామాలలో గ్రామసభనిర్వహించి సామాజిక తనిఖీకోసం ఈపంట జాబితాను ఉంచడం జరిగిందని వ్యవసాయశాఖాధికారి ఉమా ప్రసాద్ తెలియజేశారు. రైతులందరూ వాళ్ళ జాబితాను ఒక్కసారి చూసుకుని ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆయా ఆర్‌బికె సిబ్బందికి తెలియపరచి సరిచేసుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖాధికారి ఉమాప్రసాద్ జానకయ్యపేట చినతీనార్లలో క్షేత్రపర్యటన చేశారు. ఈ గ్రామసభలలో సర్పంచ్ ముసలయ్య, ఆర్‌బికె సిబ్బంది కొండలరావు, ఆయా గ్రామ ప్రజాప్రతినిదులు పంచాయితీ కార్యదర్శులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఔదార్యం ప్రశంసనీయం

**నక్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 2001-02లో పదవ తరగతి చదువుతున్న పూర్వవిద్యార్థులు తమతో చదువుకుని అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న చీడికగ్రామ కాపురస్థుడు కింజారివెంకటరమణకు రూ40వేలుతో పాటు మూడు రైస్‌బ్యాగులు అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఇటీవల స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో వీరంతా ఒకే వేదికపై కలుసుకుని తమతో చదువుకున్న వారిలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కొంతమందిని గుర్తించి వారికి సహాయపడాలని నిర్ణయించుకున్నారు. సోమవారం నేరుగా వారి ఇంటికివెళ్ళి భార్య సరోజకు అందచేసారు. పూర్వవిద్యార్థుల అపూర్వకలయిక నిర్వాహకులు కాశింశెట్టినాగు, దయానంద్, నీలిఅశోక్, ముగ్ధా సన్యాసిరావు, గురునాధరావు, జగ్గారావు, వెంకటరమణ, అజయ్, బాలాజీ పాల్గొన్నారు.

## డిఎల్‌పురంలో శ్రీసర్ధార్ వల్లబాయ్ పటేల్ జయంతి

**నక్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం డిఎల్‌పురం గ్రామంలో జాతీయ సమైఖ్యతదినోత్సవం పురస్కరించుకుని గ్రామపంచాయితీ కార్యాలయంనందు శ్రీసర్ధార్ వల్లబాయ్‌పటేల్ జయంతి పురస్కరించుకుని పూలదండలతో సన్మానించి అనంతరం గ్రామంలో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కిల్లాడ రామకృష్ణ, కోఆప్సన్‌సభ్యులు లొడగలచంద్రరావు, పంచాయితీ సెక్రటరీ నరసింహారావు, ఆరుగులదేవుడు, మహిళా పోలీస్ సునీత, గ్రామపెద్దలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెదరామభద్రపురంలో డెంగీ జ్వరం

**పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



పాయకరావుపేట మండలం శ్రీరామపురం పిహెచ్‌సి పరిధి పెదరామభద్రపురంలో 59 ఏళ్ళవ్యక్తికి డెంగీజ్వరం వ్యాపించిందని ప్రస్తుతం ఆవ్యక్తి కాకినాడ వైద్యాసుపత్రిలో చికిత ్స పొందుతున్నట్లు వైద్యాధికారిణి పికావ్య సోమవారం తెలిపారు. జిల్లా ఇంచార్జి మలేరియా అధికారి డాక్టర్ సిహెచ్‌శ్రీధర్ ఆదేశాలతో మలేరియా సబ్ యూనిట్ అధికారి పిజెఎంఆర్‌సి నాయుడు సూచనలను అనుసరించి హెల్త్ సూపర్‌వైజర్ డిసూర్యనారాయణ పర్య వేక్షణలో కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్ మలేరియా ఇంచార్జినోడల్ ఆఫీసర్ పిఎన్‌విఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం హెల్త్ సెక్రటరీ పిఅనురాధ సహకారంతో గ్రామంలో యాంటీలార్వా ఆపరేషన్‌తో పాటు ఇండోర్ స్ప్రే చేయించాలని తెలిపారు. అక్కడ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని తద్వారా రోడ్లపై నీరు నిలువ ఉండి దోమలు వృద్దిచెంది డెంగీ, చికెన్‌గున్యా, మలేరియా, ఫైలేరియా, మెదడువాపు జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతిఒక్కరూ ఇంట్లో నీటినిల్వలపై మూతలు ఉంచాలని డ్రమ్‌లు రుబ్బురోళ్ళు ప్లవర్‌వ్లాజులు పూలకుండీలు ఫ్రిడ్జి వెనుకతొట్టెలు టైర్లు, సిమెంట్ గోళాలు కొబ్బరి బొండాలలో నీరు నిల్వలు లేకుండా కుటుంభసభ్యులు అలాగే గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా ఇంచార్జినోడల్ ఆఫీసర్ పిఎన్‌విఎస్ ప్రసాద్ తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయంలో పటేల్ జయంతి వేడుకలు

**పాయకరావుపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



పాయకరావుపేట పట్టణ శాఖాగ్రంధాలయంలో సోమవారం సర్ధార్ వల్లబాయ్‌పటేల్ 148వ జయంతి వేడుకలు గ్రంధాలయాధికారి వామాలలక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పటేల్ చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. సర్ధార్ వల్లబాయిపటేల్ భారతదేశానికి చేసిన సేవలను గ్రంధాలయాధికారి వామాల లక్ష్మణరావు గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, ఎన్‌టి సీతారామమూర్తి, వేగి వెంకటసత్యబాబు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్ బాల్‌లో శ్రీప్రకాష్ విద్యార్థి ప్రతిభ

**పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



ఈనెల 27 నుండి 29వ తేదీ వరకూ అమలాపురంలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్సు బాస్కెట్‌బాల్ ఛాంఫియన్‌షిప్ పోటీలలో విశాఖపట్నం జిల్లా మూడవ స్థానం కైవసం చేసుకుందని ఈ జట్టులో శ్రీప్రకాష్ 8వతరగతి విద్యార్థిని చేకూరినవ్య అత్యుత్తమప్రతిభ కనపరచి జట్టు విజయానికి కీలకపాత్ర పోషించినట్లు శ్రీప్రకాష్ విద్యానికేతన్ వైస్‌ఫ్రిన్సిఫాల్ ఎఅపర్ణ తెలిపారు. తమ విద్యార్థిని విశాఖపట్నం జిల్లా తరుపున ఆటలో పాల్గొనడం ఆనందదాయకంగా ఆమె తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థిని నవ్యను సంస్థ యాజమాన్యం నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, ఫ్రిన్సిపాల్ మూర్తి, వ్యాయామఉపాధ్యాయుడు విజయ్ తదితరులు అభినందించారు.

## పేటలో ఇందిరమ్మ వర్ధంతి వేడుకలు


**పాయకరావుపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



ఇందిరాగాంధీ 38వ వర్ధంతి వేడుకలను సోమవారం పాయకరావుపేటలో కాంగ్రెస్ కార్యకర్తలు జరుపుకున్నారు. స్థానిక మంగవరం రోడ్ ప్రాంతం వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహంవద్ద పిసిసి సభ్యుడు జగతాశ్రీనివాస్ ఆదేశాలమేరకు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వీరు మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నో సంస్కరణలు చేసి జనరంజకంగా పరిపాలన సాగించినట్లు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు పోలవరపు అప్పలరాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రిహేమంత్, రాజు కుమార్ జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన మేస్త్రీ కుటుంబానికి 2 లక్షల ఆర్ధికసహాయం అందజేత

**పాయకరావుపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



విద్యుత్‌షాక్ ప్రమాదంలో మృతిచెందిన సామవరం గ్రామానికి చెందిన తాపీమేస్త్రి కందార సతీష్ కుటుంబానికి భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్రనాయకులు శ్రీసాయి శ్యామలా తాపీకార్మికుల సంక్షేమసంఘం పాయకరావుపేట తుని సంఘఅధ్యక్షులు మజ్జూరి నారాయణరావు సోమవారం రూ2 లక్షలు సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పడాల నారాయణరావు, కూండ్రపు చంటి పంపనబోయిన చంటి, తమరాన త్రిమూర్తులు తదితరులు ఉన్నారు.

## జనసేనలో పలువురు చేరిక

**నక్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం వేంపాడుగ్రామానికి చెందిన 50మంది దళితులు సోమవారం జనసేనపార్టీ సీనియర్ నాయకులు గెద్దం బుజ్జి ఆధ్వర్యంలో జనసేన పార్టీలోనికి చేరారు. వీరందరికీ పార్టీచిహ్నాంగల కండువా వేసిన గెద్దంబుజ్జి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. జనసైనికులకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని మీకు ఏవిధమైన సహాయం అవసరమైనా మీకు తోడుగా ఉంటానని గెద్దం బుజ్జి జనసైనికులకు ధైర్యం చెప్పి వారిలో మరింత ఉత్సాహాన్ని నింపారు.

## రెవెన్యూ స్థలం స్వాధీనం

ఆరిలోవ, అక్టోబర్ 31, ప్రభాతవార్త



చినగదిలి మండలం సర్వే నంబర్ 55 ఆరిలోవ, బీటీఆర్ నగర్‌లో కబ్జాకు గురైన రెవెన్యూ స్థలాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బీటీఆర్ నగర్ కొండవాల ప్రాంతాన్ని ప్రొక్లైనర్స్‌తో చదును చేసి కబ్జా చేస్తుండడంతో స్థానికులు పిర్యాధి మేరకు తహాశీల్దార్ పాల్ కిరణ్ ఆదేశాలు మేరకు రెవెన్యూ అధికారులు ఆర్ఐ ప్రవీణ్, విఆర్ఓ సత్యందొర, 17వ సచివాలయం విఆర్ఓ మౌనిక, సిబ్బందితో కలిసి కబ్జాకు గురైన స్థలంలో రెవెన్యూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఎవరైన ప్రభుత్వ భూములు కబ్జా చేసేందుకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహాశీల్ధార్ పాల్‌కిరణ్ హెచ్చరించారు.

## విశాఖలో మొదటిసారిగా 5 డి ఎలిమెంట్ స్కానర్.. హార్మోని ఆర్తో డెంటిస్ట్



అల్లిపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

విశాఖ లోని సిరిపురం వాల్టర్ ఆఫ్ ల్యాండ్స్‌లో సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ తత్తపూడి ప్రసన్న ఇట్రో 5డి ఎలిమెంట్ స్కానర్ ప్రారంభోత్సవానికి తన తల్లిదండ్రులను ఆహ్వానించారు. డాక్టర్ ప్రసన్న మాట్లాడుతూ విశాఖలో మొట్టమొదటి సారిగా ఎత్తు పళ్ళ వంకర పళ్ళు చికిత్స కొరకు ముందుగా వారి ముఖచిత్రాన్ని 5డి ఎలిమెంట్ స్కానర్ ద్వారా ముందుగా వారి చిరునవ్వు ఎలా ఉండబోతుందని మా సంస్థ హార్మోని ఆర్తో డెంటిస్ట పరికరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె తెలిపారు. అనంతరం ఆమె తల్లిదండ్రులు మాట్లాడుతూ విశాఖ నగరవాసులు ఈ పరికరం ద్వారా మా సంస్థ ఎల్లప్పుడు మీ సేవల కొరకు అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా విశాఖ వాసులకు సులభతరంగా దంత వైద్య సేవలు అందించటం కొరకు కృషి చేస్తున్న డా.తత్తపూడి ప్రసన్నకు తన అభినందనలు తెలిపారు.

## అప్పన్న సన్నిధిలో ఆస్ట్రేలియా వాసులు

సింహచలం ప్రబాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారిని ఆస్ట్రేలియా వాసులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసర ప్రాంతాలను చూసి, అర్చకులు సీతారామచార్యులను అడిగి ఆలయం ప్రాముఖ్యతను గురించి అడిగి తెలుసుకోన్నారు.

## స్కిల్ కాలేజీల్లో శిక్షణలు ప్రారంభం

చోడవరం, అక్టోబరు 31, ప్రభాతవార్త

స్కిల్ కాస్కేడిర్ సిస్టమ్ అమల్లో భాగంగా స్కిల్ యూనివర్సిటీ స్కిల్ కాలేజీలు మరియు స్కిల్ హబ్స్‌ని ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా మొదటి దశలో 66స్కిల్ హబ్స్‌ని ప్రారంభించారు. మొదటి దశలో రెండు స్కిల్ కాలేజీలను సీఈఎంఎస్ విశాఖ జిల్లా మరియు ఎంఎస్ఎంఈ అనకాపల్లి జిల్లాలో ప్రారంభిస్తున్నారు. ఒక్కో సెంటర్‌లో మూడు కోర్సులు ఒక్కో కోర్సుకు 30మంది చొప్పున మూడు కోర్సులను 90మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా అధికారి చైతన్య తెలిపారు. వీరికి శిక్షణతోపాటు భోజన వసతి కూడా కల్పిస్తారు. ఈ రెండు స్కిల్ కాలేజీలను ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ మరియు సీఈవో ఎస్.సత్యనారాయణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ డీ.రామకోటిరెడ్డి వర్చ్యువల్ కాల్ ద్వారా ప్రారంభించారు. ఇందులో ముఖ్యఅతిథులుగా సీఈఎంఎస్, సీఈవో సేతు మాధ్యవన్ మరియు ఎంఎస్ఎంఈ ఏజీఎం ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. మొదటి బ్యాచ్‌ని మొదలు పెట్టారు. మిగిలిన రెండు బ్యాచ్‌లను త్వరలో మొదలు పెడతారన్నారు. ఈ అవకాశాన్ని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సంక్షేమ పథకాలే జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేస్తాయి

### కంఠారం 'గడప గడపకూ మనప్రభుత్వం'లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



కొయ్యూరు, అక్టోబర్31, ప్రభాతవార్త

ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలే రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ మరలా జగనన్నను సిఎం చేస్తాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ధీమా వ్యక్తం చేసారు. సోమవారం మండలంలోని కంఠారం గ్రామసచివాలయ పరిధిలోని కంఠారం గ్రామంలో గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని 196 గడపలకు వెళ్లిన ఆమె గడపగడపలోని సమస్యలను అడిగితెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అర్హులను అడిగితెలుసుకున్నారు. ఇటువంటి నవరత్నాల సంక్షేమ పథకాలను అమలుచేయడం ఒక్క సిఎం జగన్‌కేనే సాధ్యమన్నారు. కావున మరలా జగనన్న సిఎంగా చేసుకునే బాధ్యత ప్రతీఒక్కరిపైనా ఉందన్నారు. పసిబిడ్డ నుండి వండుముసలి వరకు అందరికీ సంక్షేమపథకాలు అందుతున్నాయన్నారు. ఒక్కో వాలంటీరు పరిధికి రూ.3కోట్ల రూ.4లక్షల వరకు లబ్దిపొందారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో స్థానికసర్పంచ్ జంపాకిరపువమ్మ, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారా నూకరాజు, టిసికార్పోరేషన్‌డైరెక్టర్ గాడినాగమణి, వైస్‌ఎంపిపిలు అప్పనగజ్జదొర, అంబటి నూకాలమ్మ, వైసిపిమండల పార్టీఅధ్యక్షులు జల్లిబాబులు, కొప్పు రాజులమ్మ, బిడిజనఅప్పారావు, మసిలి నాయుడు, గాడి అప్పిరాజు పాల్గొన్నారు.

## రాజేంద్రపాలెంలో పక్కా ఇళ్లనిర్మాణాలకు శంకుస్థాపన

కొయ్యూరు, అక్టోబర్31, ప్రభాతవార్త



మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో సోమవారం హౌసింగుశాఖ ద్వారా పక్కాఇళ్ళు మంజూరైన లబ్దిదారులు పక్కాఇళ్ల నిర్మాణాలకుగాను శంకుస్థాపన చేశారు. రాజేంద్రపాలెం సర్పంచ్ పీఠా సింహాచలం, పంచాయితీ కార్యదర్శి పోతురాజు రాంబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాఘునుధ, విఆర్వో ఎం.సత్యనారాయణ, హౌసింగ్ శాఖ వర్క్‌ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, గ్రామవాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొని పక్కాఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

## మర్రిపాలెంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు




కొయ్యూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

సోమవారం మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలో సర్దార్ వల్లభాయిపటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పటేలుచిత్రపటానికి తొలుత నివాళులర్పించారు. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ డా.షేక్‌హరూన్ మాట్లాడుతూ దేశానికి సమగ్రమైన ఏకరూపాన్ని ప్రసాదించిన ఉక్కుమనిషి, భారతదేశ తొలి ఉపప్రధానమంత్రి, దేశ తొలిహోంమినిస్టర్ వల్లభాయిపటేల్ అని అభివర్ణించారు. ఆతనిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైస్‌ప్రిన్సిపాల్ కె.శ్రీమన్నారాయణ మాట్లాడుతూ వల్లభాయిపటేల్ జన్మదినాన్ని జాతీయ ఐక్యతాదినంగా జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మేథ్స్ అధ్యాపకులు మంగమ్మ, చరిత్రవిభాగ అధ్యాపకులు ఆనంద్ వల్లభాయిపటేల్ గొప్పతనాన్ని, సాధించిన విజయాలను, దేశానికిచేసిన సేవలను స్మరించుకున్నారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల విద్యార్థులు, అధ్యాపకులు ఏక్తాదివస్ ప్లెడ్జను చేయించారు. కార్యక్రమంలో విద్యార్థినులు, అధ్యాపకులు బి.కృష్ణ, శ్రీవిద్య, కుమారి, గోవింద్, డి.శ్రీనివాస్, లక్ష్మీరమణమ్మ, లోవరాజు పాల్గొన్నారు.

## అంధవరపు కోటేశ్వరరావుకు విశిష్ట సేవా పురస్కార ప్రదానం

అల్లిపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



వైఎస్సీ సీనియర్ నాయకులు, సంఘ సేవకులు అంధవరపు కోటేశ్వరరావుకు విశిష్ట సేవా పురస్కారం లభించింది. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆంధ్ర యూనివర్సిటీ ఆడిటోరియం వేదికగా నిర్వహించిన ప్రతిభకు ప్రోత్సాహం కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, రాష్ట్ర మార్కెటింగ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఏయూ వీసీ ప్రసాదరెడ్డి, ఈపీడీసీఎల్ సీఎండీ కె సంతోషరావు, ఉడాన్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు, సినీ హీరో ఉపేంద్ర తదితర అతిరథమహారథుల చేతుల మీదుగా అవార్డును కోటేశ్వరరావుకు అందజేశారు. సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వ్యక్తి అంధవరపు కోటేశ్వరరావు అని ప్రజాసేవే శ్వాసగా బ్రతుకుతూ ఎంతోమందికి బాసటగా నిలిచారని కొనియాడారు. వితంతువులకు వృద్ధులకు, నిరుపేదలకు పేద విద్యార్థులకు వికలాంగులకు ఇలా ప్రతి ఒక్కరికీ తన పరిధి మేరకు ఎంతో సేవ చేస్తూ ఇలా అందరికీ బాసటగా నిలుస్తున్నారు. కరోనా సమయంలో కూడా తన ప్రాణాలను తెగించి నిరుపేదలకు అవసరమైన నిత్యావసర వస్తువులను ఆహారాన్ని అందించారు. అనాథ చనిపోయినా తెలిసిన ఎవరైనా నిరుపేదలు ఆర్థిక ఇబ్బందులలో ఉన్నవారిని తెలిసిన వెంటనే స్పందించి వారికి సహాయం చేయడంలో ఆయన ముందుంటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశిష్ట సేవా పురస్కారానికి తనను ఎంపిక చేసిన వైజాగ్ జర్నలిస్ట్స్ ఫోరం ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కార్తీక శోభ

5వ పేజీ తరువాయి

పూజలు చేసిన భక్తులు శివలింగానికి అభిషేకాలు చేశారు. కార్తీక మాసం నెలరోజుల పాటు ఆలయాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**శివాలయాలు కిటకిట**

నగరంలోని శివాలయాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. వన్‌టౌన్ పరిధిలోని భీమలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు దసపల్లా శివాలయం, బీచ్‌రోడ్‌లో వున్న శివాలయం, ఇసుకతోట, కైలాసపురంల్లో వున్న శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. 'శంభో హర మహాదేవ్.. శివశంకర' అంటూ స్మరించుకున్నారు.

## వైసీపీ ప్రభుత్వం ముందంజలో ఉంటుంది



5వ పేజీ తరువాయి

భాగంగా గ్రామస్తులు సమస్యలను అడిగి తెలుసుకుంటూ వారికి అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలను అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపిపి రెడ్డి జగన్‌మోహన్, ఓఎస్డి పోలినాయుడు, ఎమ్మార్వో, ఎంపీడీఓ, మండల గ్రామ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు నిరుపమానం

విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు భారతదేశానికి నిరుపమానంగా నిలిచాయని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు అన్నారు. పటేల్ స్ఫూర్తిని ఈ తరం గుర్తుంచుకుని దేశ సేవకు పాటుపడాలని కోరారు. పటేల్ జయంతిని పురస్కరించుకొని సోమవారం గవర్నర్ బంగ్లా వద్ద వున్న ఆయన చిత్రపటానికి వెంకయ్యానాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పటేల్ సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏయూ హిందీ విభాగాధిపతి ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ మాధవ్, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ వర్మకు సత్కారం

5వ పేజీ తరువాయి

చేయాలని ఆకాంక్షించారు. ఏయు జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ డి వి ఆర్ మూర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల నైపుణ్యానికి శిక్షణా తరగతులు నిర్వహించడంలో వర్మ చూపిన చొరవను కొనియాడారు. అవార్డు గ్రహీత ఎమ్ ఆర్ ఎన్ వర్మ మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉత్తరాంధ్ర అభివృద్ధికై పాత్రికేయుడుగా తమవంతు కృషిని మరింత ఉధృతం చేస్తామని అన్నారు యుజెఎఫ్ అధ్యక్షులుగా తాను నిర్వహించిన కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తిరుపతిలోని సంకల్ప సేవా సమితి ఆధ్వర్యంలో వర్మకు డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం ఎక్సలెన్సీ అవార్డు ప్రధానం చేయడాన్ని అబినందిస్తూ జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ ఏ శ్యాం, సమాచార శాఖ ఆర్‌జె డి మణిరామ్, బొమ్మన సత్యరాజ్‌కుమార్, విజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, సీనియర్ జర్నలిస్టులు శశాంక్‌మోహన్, కె రాము, ఎన్ నాగేశ్వరరావు పి సత్యనారాయణ, ఎన్ శ్రీనివాస్, డిశివకుమార్‌రెడ్డి, డి హరనాథ్, ఎస్ వి బి కుమార్, బి రవికాంత్ కె చక్రవర్తి నాగరాజు, పట్నాయక్, మధు గోపాల్, దాడి రవికుమార్, ఎస్ కనకరావు, ఎస్ అరుణ్‌కుమార్ తదితరలు పాల్గొన్నారు. డాక్టర్ వర్మను సత్కరించి అభినందించారు.

## చేసేది బిసి నినాదం.. కట్టింది రెడ్లకు పట్టం

5వ పేజీ తరువాయి

వైసీపీ ప్రభుత్వం నియమించిందన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి తాత రాజారెడ్డి హయాంలో బీసీలను అణగతొక్కి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగారని ఆరోపించారు. ఎన్నికలు వస్తున్నాయన్న భయంతో కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేందుకు జగన్మోహన్‌రెడ్డి కుట్రలు పన్నుతున్నారన్నారు. టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు, కేటాయించిన నిధులను దారి మళ్లించారని, సబ్సిడీలను ఎత్తివేశారన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ గెలుపు చారిత్రకం కావాలన్నారు. లేని పక్షంలో బీసీలు రాష్ట్రంలో బతకనివ్వరని హెచ్చరించారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మాట్లాడుతూ బీసీ కులాల జాతీయ నేత ఆర్ కృష్ణయ్యపై నిప్పులు చెరిగారు. ఆర్ కృష్ణయ్య ఒక బ్రోకర్‌లా వ్యవహరిస్తున్నారని, డబ్బులు తీసుకుని పదవులు ఇచ్చిన బీసీ ద్రోహిగా మిగిలారని ఆరోపించారు. అలాంటి వ్యక్తిని టీడీపీ నుంచి సాగనంపమని అప్పుడే అధినేతకు చెప్పామని గుర్తుచేశారు. ఆంధ్రుల ద్రోహి కృష్ణయ్యను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేరదీయడం ఆంధ్రులను అవమానించడమేనన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రులకు అన్యాయం జరిగినా కృష్ణయ్య మాట్లాడలేదన్నారు. అలాంటి ద్రోహికి జగన్ రాజ్యసభ సీటు ఇచ్చారన్నారు. ఆర్‌కృష్ణయ్య వల్ల ఇద్దరు బిసి మంత్రులను బలి చేసిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. ఎన్టీఆర్‌కు బీసీలు దత్త పుత్రులు అన్నారు. వెనుకబడిన కులాలకుచెందిన ఎర్రంనాయుడును కేంద్రమంత్రిని చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. టీడీపీ హయాంలో బిసిలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకున్న వ్యక్తి మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. బీసీల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను చంద్రబాబు ప్రవేశపెట్టారని బండారు వివరించారు. సదస్సులో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశాఖ పార్లమెంటు అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాస్, అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు, విజయనగరం జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఎంపి అభ్యర్థి ఎం.భరత్, పాశర్ల ప్రసాద్, లాలం కాశీనాయుడు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు కోళ్ళ లలిత కుమారి, పీలగోవింద సత్యనారాయణ, కోరాడ రాజబాబు, పివిజికుమార్, బత్తుల తాతయ్యబాబు, పీలా శ్రీనివాసరావు, చిక్కాల విజయ్, మాజీ ఎమ్మెల్సీ ద్వారపూడి జగదీశ్వరరావు, బిసి నేతలు తమ్మిన విజయ్‌కుమార్, రాజమండ్రి నారాయణ, అనసూరి మధు, ఎమ్మెల్సీ అభ్యర్థి గాదు చిన్నకుమారి లక్ష్మి, కోళ్ళ రాంప్రసాద్, బండారు అప్పలనాయుడు, గంటా నూకరాజు, దూళి రంగనాయకులు, లోడగల కృష్ణ, మల్ల సరేంద్ర, మొల్లి సర్వసిద్ధి అనంతలక్ష్మి, ఒలిశెట్టి తాతాజీ, పెద్దఎత్తున బిసి నాయకులు పాల్గొన్నారు.

## భగవద్గీత 8వ అధ్యాయంపై ప్రవచనములు



విశాఖపట్నం అక్టోబర్ 31 ప్రభాతవార్త

వేదాంత ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో ఈనెల 3 వ తేదీన గురువారం నుండి 6 వ తేదీ ఆదివారం వరకు ప్రతీ రోజూ సాయంత్రం 6.30ని.ల నుండి 7.45 ని.ల వరకు భగవద్గీత 8వ అధ్యాయం (అక్షర పరబ్రహ్మ యోగం) పై శ్రీస్వామి పార్థసారధి శిష్యురాలైన సుషీలా ద్వారా ప్రవచనములు చెప్పబడునని ఈ ప్రవచనములు వినుటకు వైబ్‌సైట్ వేదాంతవిశాఖపట్నం.ఓఆర్‌జీ ద్వారా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చునని జూమ్ వీడియోమీటింగ్‌లో పాల్గొనుటకు మీటింగ్ ఐడి 87279244727, పాస్‌కోడ్ గీతా2022, ఇతర వివరములకు సెల్ నెం 9948150911 సంప్రదించవచ్చునని ట్రస్టీ యస్.వి.సత్యనారాయణ తెలిపారు. ఈఅధ్యాయములో ముఖ్యంగా ఈ సృష్టిలోని చరాచర జీవుల సృష్టికంతటికీ తానే మేల కారణమని పరమాత్ముని చేరుకోవాలనే గాఢమైన కోరిక గలవారు తనను చేరుకోవచ్చునని యద్ భావం తద్ భవతి అని శ్రీకృష్ణుడు తెలిపెనని తెలియజేసారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం



గాజువాక, అక్టోబర్31, ప్రభాతవార్త

అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ ఐక్యత దినోత్సవం కార్యక్రమం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. జాతీయ జెండాలతో పిల్లలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, హెచ్‌ఎం కాంతం, జెడ్పీ సింహాచలం, స్థానిక వైసీపీ నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు, పీడీ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సేవా సంఘం సమావేశం

విశాఖపట్నం అక్టోబర్ 31 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కొణతాల వెంకటశ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. బీసీలను సమన్వయపరచి ఐక్యంగా ఉంచాలనే సదుద్దేశ్యంతో ప్రతీ నియోజకవర్గానికి సమన్వయకర్తను నియమించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈసందర్బంగా అధ్యక్షుడు కొణతాల వెంకటశ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో ఇప్పటికే వివిధ నియోజకవర్గాలకు అధ్యక్షులను నియమించామని పూర్తి స్థాయి వార్డు కమిటీలను ఏర్పాటు చేసి బీసీ సంక్షేమ సేవా సంఘం మరింత బలోపేతం చేసి బీసీలకు మరిన్న సేవలందిస్తామని తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షుని సహాయసహకారాలతో ఇన్‌చార్జి బాద్యతలు నిర్వహిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు అలేటి హేమలత, అదనపు ప్రధాన కార్యదర్శి కోటారమేష్, కార్యదర్శి కె.రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వం లక్ష్యం

ముంచంగిపుట్టు, అక్టోబర్ 31 ప్రభాతవార్త

గ్రామల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని సర్పంచ్ నీలకంఠం అన్నారు. మండలంలో గల జోలాపుట్టు పంచాయితీ లబ్బూరు గ్రామంలో సోమవారం గడప గడప నిధులు 4 లక్షలతో డ్రైనేజీ పనులను ఆ పంచాయితీ సర్పంచ్ నీలకంఠం, వైసీపీ నేతలు శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీలకంఠం మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి, పంచాయితీల్లో సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందని, సచివాలయానికి 20 లక్షలు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయడం జగనన్నకే సాధ్యమవుతుందన్నారు. వైసీపీ మండల నేతలు అరబీరు జగబంధు, దశరధి, ఇంజనీరింగ్, అసిస్టెంట్ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

## క్రీడాకారులు నిత్యం ప్రతిభను సానబెట్టాలి

ముంచంగిపుట్టు, అక్టోబర్ 31 ప్రభాతవార్త

క్రీడాకారులు నిత్యం ప్రతిభను సానబెట్టాలని అప్పుడే ఉన్నత ఫలితాలు సాధించవచ్చునని ఎంపిడివో ఎన్.కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక హోలీ గ్రౌండ్‌లో మండల స్థాయి పాఠశాలల ఆటల పోటీలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఎంఈవో చెల్లయ్యలు క్రీడాకారులన పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలుదోహద పడతాయని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆయన అన్నారు. 14 పాఠశాలల నుంచి 151 మంది విద్యార్థులకు వాలీబాల్ కబడ్డీ, ఖో ఖో, రన్నింగ్, షాట్‌పుట్ పోటీలను వ్యాయామ విద్యా సంచాలకులు సిహెచ్. ధనుంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## టిడిపి బలపరిచిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి గాదు చిన్నికుమారిలక్ష్మిని గెలిపించండి

### పట్టభద్రులకు టిడిపి విజ్ఞప్తి



పాడేరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి నార చంద్రబాబునాయుడు బలపరిచిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి గాదు చిన్నికుమారి లక్ష్మికి పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, మాజీ జిసిసి చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్ పిలుపు నిచ్చారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలం మోదాపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బొర్రా నాగరాజు, ఎంవివి ప్రసాద్ సోమవారం సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్న పట్టభద్రులను కలిసి పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బలపరిచిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి గాదు చిన్న కుమారి లక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర కార్యదర్శులు బొర్రా నాగరాజు. ఎంవివి ప్రసాద్ విజ్ఞప్తి చేసారు. పట్టభద్రులకు ఓటరు నమోదు పత్రాలను నాగరాజు, ప్రసాద్‌లు అందజేసారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాకూరు బాలరాజు. చింతపల్లి మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి బేరా సత్యనారాయణ, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఆర్టీసి బస్సు

### యువకుడికి తీవ్ర గాయాలు.. కెజిహెచ్‌కు తరలింపు



పాడేరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఆర్టీసి బస్సు ఢీకొనడంతో యువకుడుకి తీవ్ర గాయలు పాలయ్యాడు. పాడేరు ఎస్ఐ జి.లక్ష్మణరావు అందించిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం పాడేరు ఆర్టీసి డిపోకు చెందిన జికెవీధి నుంచి పాడేరు వస్తున్న ఆర్టీసి బస్సు పాడేరు నుంచి జి.మాడుగుల మార్గం వైపు వెళుతున్న ద్వీఛక్రవాహనాన్ని పాడేరు జిల్లా కలెక్టర్ బంగ్లా వద్ద ఆర్టీసి బస్సు ఢీ కొంది. దీంతో పాడేరుకు చెందిన బల్‌రోడా కౌశిక్ (19) కాలు విరిగిపోవడమే కాకుండా తలకు తీవ్ర గాయాలు తగిలాయి. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి తీవ్రగాయాలు పాలైన కౌశిక్‌కు పాడేరు జిల్లా ఆస్పత్రిలో ప్రదమ చికిత్స చేసి మెరుగైన చికిత్సలు కోసం విశాఖ కెజిహెచ్‌కు తరలించామని పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు తెలిపారు.

## పట్టభద్రులు ఓటరు పేరు నమోదు చేసుకోవాలి

పాడేరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు ధరఖాస్తు నమోదు చేసుకోవడానికి నవంబర్ 7వ తేదీ వరకూ గడువు ఉందని ఈ అవకాశాన్ని పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలని పాడేరు మండల తహాశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు పేర్కొన్నారు. పాడేరు మండలంలో ఇప్పటి వరకూ ఐదు వందల మంది పట్టభద్రులు మాత్రమే ఓటర్లుగా నమోదు అయ్యారని కావునా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి తప్పని సరిగా ఓటరు నమోదు చేయించుకోవాలని లేదంటే పట్టభద్రులు విలువైన ఓటు హక్కును కోల్పోతారని కావునా నవంబర్ 7వ తేదీలోగా ఓటరుగా మీ పేర్లను నమోదు చేసుకోవాలని మండల తహాశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు కోరారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఐక్యాతా దినోత్సవం

పాడేరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త



పాడేరు లక్ష్మి ప్రసన్న జూనియర్ కళాశాలలో ఉక్కుమనిషి సర్దార్ వల్లబాయ్ జయంతి వేడుకలు ఎబివిపి జిల్లా కన్వీనర్ గెమ్మిలి కళ్యాణ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎబివిపి గిరిజన విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్, కళా ్యణ్ వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వల్లబాయ్ పటేల్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని అంగనైని ఆనంద్ పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఎబివిపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అల్లంగి మహేష్‌బాబు, ఎబివిపి నగర కార్యవర్గ సభ్యులు బొండా దివాన్ కుమార్, ఎస్.సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు

## పారిశ్రామిక భద్రత చర్యలపై పోలీసు సిబ్బందికి శిక్షణ



పరవాడ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

పారిశ్రామిక భద్రతతో ప్రమాద తీవ్రతను తగ్గించడం, నివారించడం కొరకు జిల్లాలో ఏంపిక చేసిన పోలీసులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి అన్నారు. ఫార్మాసిటిలోగల ఎం.ఏ.ఎస్.ఆర్.ఎం సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు శాఖ నుండి ఎంపిక చేసిన పోలీసు సిబ్బందికి 3రోజుల శిక్షణా కార్యక్రమాలను సోమవారం ఎస్పీ గౌతమి శాలి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో అధిక శాతం పరిశ్రమలు ఉండడం వలన తరుచూ ప్రమాదాలు సంభవిస్తు ఉండడంతో అనకాపల్లి జిల్లా పోలీసులు ఈ పారిశ్రామిక ప్రమాదాలును ఎదుర్కొనేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో ఎం,ఎ.ఎస్.ఆర్.ఎం ట్రైనింగ్ సెంటర్ నిర్వాహకులతో సంప్రదించి శిక్షణ నిస్తున్నామని అన్నారు. పరిశ్రమల పరస్పర సహకారంతో మరియు వివిధ శాఖల సమన్వయంతో ప్రమాద తీవ్రతను తగ్గించడం, నివారించటం కొరకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా పోలీసులకు మూడు రోజులు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ శిక్షణలో పోలీసు సిబ్బందికి పారిశ్రామిక భద్రతపై ప్రాథమిక అవగాహన కల్పించడం, పరిశ్రమలలో జరిగే ఎలక్ట్రికల్, కెమికల్, లిక్విడ్ తప్పిదాల వలన సంభవించె అగ్ని ప్రమాదాల నివారణకు ఉపయెగించె వివిధ రకాలైన ఫైర్ ఫైటింగ్ డ్రిల్‌ను అగ్నిమాపక అత్యవసర వాహణం పనితీరు, వాటిలో విభాగాల పనితీరుపై ప్రత్యేక శిక్షణ నిస్తున్నామని అన్నారు. పరిశ్రమలలో అగ్ని ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు ఎమర్జెన్సీ రెస్పాన్సు టీమ్‌కు జిల్లా పోలీసులు తమవంతు సాయం చేయడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయెగపడుతుందని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎం,ఎ.ఎస్.ఆర్.ఎం ట్రైనింగ్ సెంటర్ ప్రతినిధులు సుబ్బారావు, శివరామ ప్రసాద్, రాజ్యలక్ష్మి, కోఆర్డినేటర్‌లు శ్రీనువాసరావు, మునిరత్నం నాయుడు, సిఐ ఈశ్వరరావు పాల్గొన్నారు.

## పరవాడలో జాతీయ సమైక్యతా ర్యాలీ

పరవాడ, అక్టోబర్31, ప్రభాతవార్త



జాతీయ సమైఖ్యతను చాటిచెప్పెందుకు జాతీయ సమైక్యతా ర్యాలీని నిర్వహించామని ఎంఇఓ సునీత తెలిపారు. సోమవారం పరవాడలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి జాతీయ సమైక్యతా ర్యాలీని పరవాడ సంతబయలు నుండి బాలికల పాఠశాల వరుకు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో మానవహారం నిర్వహించి దేశ సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేసారు. ఈర్యాలీలో ఎంఇఓ సునీతతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు ఎంవీ నాగేశ్వరరావు, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్‌లు బి అన్నాజిరావు, తులసి, సత్యవతి తదితరులతో పాటు రమణ, లోవరాజు, శ్రీదేవి, రౌతు దేవి, అమ్మాజి, శమాబాను, శ్రీలక్ష్మి, గౌరి తదిరులు పాల్గొన్నారు.

## రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంటపాత్రల పంపిణీ

పరవాడ, అక్టోబర్31, ప్రభాతవార్త




ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండడానికి తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంట పాత్రలు పంపిణీ చేస్తున్నామని విశాఖ ఫార్మాసిటి డిజియం గిరిధర్ బక్షి అన్నారు. సోమవారం ఫార్మాసిటిలో గల రాంకీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో తాణాం, తాడి గ్రామాల్లో గల ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండడానికి వంట పాత్రలను మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు అందజేసారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న విశాఖ ఫార్మాసిటి డిజియం గిరిధర్ బక్షి మాట్లాడుతు తమ సంస్థ సామాజిక అవసరాల నిధుల నుండి ఫార్మా సమీప గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామని అన్నారు. వీటిలో భాగంగానే ఇప్పటికే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫార్మా భూ నిర్వాసితులకు అనేక శిక్షణా తరగతులు నిర్వహించామని అన్నారు. అలాగే సమీప పాఠశాలల అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి కోసం నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంకీ ఏజియం రాఘవ రెడ్డి, రాంకీ ఫౌండేషన్ డిప్యూటి హెడ్ శ్రీకాంత్, ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటిలో కార్మిక చట్టాలు అమలు జరిగేలా చూడాలి

### సిఐటియు నాయకులు గణిశెట్టి



పరవాడ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఫార్మా పరిశ్రమల్లో కార్మిక చట్టాలు అమలు జరిగే విధంగా చూడాలంటు డిప్యూటి కమీషనర్‌ఆఫ్ లేబర్ హరీష్‌ను కోరామని సిఐటియు నాయకులు గణిశెట్టి సత్యనారాయణ అన్నారు. సోమవారం అయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతు ఫార్మాసిటిలో వలస కార్మికుల పట్ల పరిశ్రమల యాజమాన్యాలు, కాంట్రాక్టు సంస్థలు నిర్లక్ష్యం వహిస్తు వారికి అందాల్సిన సౌకర్యాలు అందించడం లేదని వీటిపై తాము పోరాటం చేసిన అమలు కావడం జరుటలేదని అన్నారు. దింతో డిప్యూటి కమీషనర్‌ఆఫ్ లేబర్ హరీష్‌ను కలిసి ఫార్మాసిటిలో వలస కార్మికులకు జరుగుతున్న అన్యాయాలపై విచారణ చేసి భాద్యులపై ఖఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ద్వారా కోరామని అన్నారు. వలస కార్మికులకు భద్రత లేకపోవడంతో వారి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని అయన దృష్టికి తీసుకువచ్చామని అన్నారు. వెంటనే ఫార్మా పరిశ్రమల్లో కార్మిక చట్టాలు అమలు అయ్యేవిధంగా చూడాలని కోరామని తెలిపారు.

## నగరంపాలెం తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పీఎం పాలెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

ఎపిఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్, జోన్-3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 11కెవి నగరంపాలెం ఫీడర్ నిర్వహణ పనులు 1 నవంబర్ మంగళవారం నిర్వహించబడ తాయి. కావున ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నగరంపాలెం, గణేష్ నగర్, బొట్టవానిపాలెం, హుద్ హుద్ బ్లాక్స్, దోబీ కాలనీ, స్వతంత్రనగర్, శ్రీనివాస నగర్ సరఫరాలో అంతరాయం కలుగు తెలిపారు.

## ఏ.వీరనారాయణలో ఫ్యామిలీ కాన్సెప్ట్ క్లినిక్

**మాడుగుల అక్టోబర్ 31 ప్రభాతవార్త**



మాడుగుల మండలం అవురువాడ పంచాయితీ ఏ వీరనారాయణ గ్రామం లో సోమవారం కింతలి పిహెచ్సి వైద్యా ధికారి డాక్టర్ కెఎం నాయుడు ఆధ్వ ర్యంలో ఫ్యామిలీ కాన్సెప్ట్ క్లినిక్ నిర్వ హించారు. ఇంటి వద్దకే వెళ్లి వైద్యం అందించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎవరూ చేయని విధంగా ఇంటి వద్దకే వైద్య విధానం అమల్లోకి వచ్చిందని ముఖ్యం గా వృద్ధులు దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నవారు ఇంటి వద్దనే వైద్యం పొందవచ్చు అని చెప్పారు. అలాగే వివిధ అనారోగ్య సమస్యలు దీర్ఘ కాలిక సమస్యలతో బాధపడుతున్నవారు 104 వాహనం ద్వారా వైద్య సేవలు పొంద వచ్చున్నారు. గ్రామ సర్పంచ్ మోద హైందవ గుప్తేశ్వరి, మాజీ సర్పంచ్ కే త్రిమూర్తులు, సిహెచ్ రామలక్ష్మి ఉపసర్పంచ్ వలసమ్మ పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీలు



**మాడుగుల అక్టోబర్ 31 ప్రభాతవార్త**

రైతులు వేసిన అన్ని రకాల పంటలను ఈ పంట ప్రక్రియలో నమోదు చేసి సిద్ధం చేసిన జాబితాలపై సోమవారం అన్ని రైతు భరోసా కేంద్రంలో సామా జిక తనిఖీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా పంట నమోదులపై రైతుల నుం చి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. మాడుగుల మండలంలో మొత్తం 15, 360 మంది రైతు లు, 19180 ఎకరాల్లో వేసిన అన్ని రకాల వంటల నమోదును జాబితా రూపంలో సిద్ధం చేశారు. వాటిపై చర్చించి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. దానిలో భాగంగా మాడుగుల రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఆర్బికే చైర్మన్ కే శ్రీధర్ సభ్యులు జీవరాహాలు చిన్ని అచ్చి బాబు ఏం కొండలరావు క్రరీ సీతారాం బి ఈశ్వరరావు ఏఈవోలు సత్యనారాయణ బి జగన్నా థం ఆర్బీ కే సిబ్బంది జ్యోతి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి రీజనల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**మాడుగుల అక్టోబర్ 31 ప్రభాతవార్త**



అంతర్జాతీయ వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్, గ్రామ ఉపసర్పంచ్, జూనియర్ డిగ్రీ కళాశాల చైర్మన్, వివిధ దేవాల యాలకు సంస్థలకు ప్రాతినిధ్యం వహి స్తున్న శ్రీనాథ్ శ్రీనివాసరావు 59వ జన్మదిన వేడుకలు సోమవారం మాడు గుల్లో ఘనంగా జరుపుకున్నారు. అయ న తిరుపతి వెంకన్న సన్నిధిలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోగా, మాడుగుల్లో వాసవి క్లబ్, వని త క్లబ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ తనయుడు స్వరూప్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం వస్త్ర దానం చేపట్టారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయగా వివిధ ఆసుపత్రుల్లో రోగులకు రొట్టెలు, పళ్ళు పంపిణీ చేశారు. ఆపద ఉన్నవారికి నేనున్నాను అంటూ భరోసా ఇస్తూ ఆదుకుం టున్న శ్రీనివాస్ సేవలను పలువురు కొనియాడారు. అలాగే వాసవి క్లబ్ ద్వారా కూడా అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు ప్రతినిధులు, పి బలరామ్, జే లక్ష్మి పుట్టా నాగేష్. పి నారాయణమూర్తి. పి.మాధవి. పి పద్మ, ఎస్ ప్రసాద్ పి.రాధిక కే నరీన్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిర వర్ధంతి వేడుకలు



**మాడుగుల అక్టోబర్ 31 ప్రభాతవార్త**

స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ 38వ వర్ధంతి వేడుకలు సోమవారం మాడుగుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా గవర వీధిలో గల ఇందిరాగాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పదాల కొండలరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఇందిరా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయ కులు పి.అమరయ్యగుప్త, మాజీ జెడ్పిటిసి బి భవాని సైదయ్య నాయుడు, బి బండి రాజు యేసు రాజు నాని తదితరులు పాల్గొన్నారు.

## భర్తను హత్య చేయించిన భార్య

**విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త**

విశాఖ నగరంలో న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన లారీ డ్రైవర్ హత్య కేసును పోలీసులు గంటల వ్యవధిలో ఛేదించారు. పోలీసుల సమాచారం మేరకు అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం సిహెచ్‌బి అగ్రహారానికి చెందిన మైలారపు అప్పారావు(45) కుటుంబంతో సహా నాలుగేళ్ల క్రితం గాజువాక వచ్చారు. వియ్యపువానిపాలెంలో నివాసం ఉంటూ ఓ ప్రైవేటు కంపెనీలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. భార్య ఉమ గాజువాకలోని ఓ హోటల్‌లో స్వీపింగ్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. అప్పారావు శనివారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి వచ్చి కొద్దిసేపటి తరువాత బయటకు వెళ్లాడు. ఆదివారం తెల్లవారుజామున ఇంటికి సమీపంలో రోడ్డుపై అంబేద్కర్ కాలనీ రోడ్డులో అప్పారావు నిర్జీవంగా పడివుండడాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇదిలా ఉండగా ఇంటి అద్దె చెల్లించేందుకు డబ్బులు లేకపోవడంతో, తన చెవిదిద్దులు తాకట్టుపెట్టి డబ్బులు తెస్తానని చెప్పి శనివారం రాత్రి తన భర్త బయటకు వెళ్లాడని ఉమ పోలీసులకు చెప్పింది. స్థానికులు మాత్రం ఇద్దరు వ్యక్తులు శనివారం రాత్రి అప్పారావు ఇంటికి వచ్చి, అతడిని ద్విచక్రవాహనంపై తీసుకు వెళ్లారని, అప్పారావు వారే హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. న్యూపోర్టు పోలీస్ స్టేషన్ సిఐ రాము అన్ని వివరాలు సేకరించి, ఉమను చేసి దర్యాప్తు అనంతరం లారీ డ్రైవర్ మైలారు అప్పారావును స్వయాన అతని భార్యే హత్య చేయించినట్లు తేల్చారు.

**డబ్బుల కోసం యూట్యూబ్‌లో నగ్న వీడియోస్ పెట్టాలంటూ ఒత్తిడి..**

మృతుడు లారీ డ్రైవర్ మైలారు అప్పారావు మద్యానికి బానిసయ్యి డబ్బుల కోసం భార్యను వేధిస్తూ వచ్చాడు. తన చేదు అలవాట్లను తీర్చుకోవడం కోసం యూట్యూబ్‌లో నగ్న వీడియోస్ పెట్టాలంటూ ఒత్తిడి తెచ్చేవాడు. అంతే కాకుండా వేరు మార్గాల ద్వారా సంపాదించి తనకు ఇవ్వాలని భార్యను డిమాండ్ చేసేవాడు. ఈ నేపథ్యంలో శ్రీ మైత్రి సెక్యూరిటీ ఏజెన్సీ గంట్యాడ, నెల్లిముక్కుకు చెందిన పాల వెంకటరెడ్డి(40)తో ఆమె అక్రమ సంబంధం పెట్టు కొంది. తన భర్త వేధింపులు తట్టుకోలేకపోతున్నానని అడ్డు తొలగించాలని వెంకటరెడ్డిని కోరింది. దీంతో లారీ డ్రైవర్ మైలారు అప్పారావును హత్య చేయడానికి వెంకటరెడ్డి అంగీకరించాడు. ఈ నేపథ్యంలో హత్యకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు. ఈ నెల 29వ తేదీన సీసీ కెమెరాలు ఇన్‌స్టలేషన్ సాకుతో అప్పారావును పిలిపించి పని పూర్తయిన తర్వాత ఇంటికి వెళ్లిన అప్పారావు మద్యం సేవించడానికి ఇంటికి రావాలని కోరాడు. దీంతో మృతుడు రాత్రి 9గంటల సమయంలో వెంకటరెడ్డిని కలిశాడు. అనంతరం మద్యం కొనుగోలు చేసుకుని ఎపిఐఐసి టవర్స్ వద్దకు తీసుకెళ్లి వెళ్లి హత్య చేశాడు. అనంతరం సమంతకనగర్‌కు చెందిన కిల్లా సింహాచలం (46) సహాయంతో అప్పారావు మృతదేహాన్ని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో వదిలేసి పరారయ్యారు. మృతుని శరీరంపై ఉన్న గాయాలు, సాంకేతిక సాయంతో పోలీసులు గంటల వ్యవధిలో హత్య కేసును ఛేదించారు.

## జెసిబి లారీ సీజ్

**పద్మనాభం అక్టోబర్ 31 ప్రభాతవార్త**

పద్మనాభం మండలం బుద్ధివలస అగ్రహారంలో తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో ప్రభుత్వ భూములు అక్రమంగా గ్రావెల్ తవ్వి తోలుతున్న సమయంలో రాత్రి గస్తీ ఉన్న పోలీసులు పట్టుకొని వాహనాలను పద్మనాభ స్టేషన్‌కు తీసుకువచ్చి సీజ్ చేయడం జరిగిందని పద్మనాభం పోలీస్ స్టేషన్ సిఐ ఎస్ సన్యాసినాయుడు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదు

**పద్మనాభం అక్టోబర్ 31 ప్రభాతవార్త**

మండలంలోని కృష్ణాపురం గ్రామంలో ఉన్న గోస్తని నది నుండి అక్రమంగా యంత్ర పరికరాలైన జెసిబితో ఇసుకను లోడ్ చేసి ట్రాక్టర్లతో అక్రమ రవాణా చేపడుతున్నారని కృష్ణాపురం గ్రామానికి చెందిన మొకర గౌరి నాయుడు పద్మనాభ మండల తహశీల్దార్‌కి స్పందన కార్యక్ర మంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ అక్రమ రవాణా వల్ల పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని నది ప్రవాహంలో భారీ రాళ్లను దంపు చేయడం వల్ల మూగజీవాల సైతం రాళ్ల మధ్య ఇరుక్కొని పెను ప్రమాదాలు జరుగుతాయని ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వ ఖజా నాకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై మండల తహ శీల్దార్ లోకేశ్వరరావు విచారణ జరిపి ఇసుక అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## సమయపాలన కల్పించండి....

**పద్మనాభం, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన వై.ఎస్.ఆర్. నవరత్నాలు పేదలంద రికి ఇండ్లు పథకంలో భాగంగా లబ్ధిదా రులను గుర్తించుట, రైతుల వద్ద నుండి భూమి సేకరించుట, సదరు సేకరించన భూమిలో లే అవుట్ చేయించుట, లే అవుట్లో రాళ్లు పాతించుట, లబ్ధిదారుల కు ప్లాట్లు అప్పగించుట తదితర కార్యక్రమాలు గత 2సం.ల నుండి రాత్రులు, పగలు సమయపాలన లేకుండా పనిచేసియున్నా మని ఇంకా ఈ కార్యక్రమం కొనసాగుతూ లబ్ధిదారుల 0/0 పూర్తి చేయాలని, రెవెన్యూ అజమా యిషి, వ్యసాయ శాఖకు చెందిన ఈక్రాపు, ఎలెక్షన్ విధులులో భాగంగా ఓటర్లు లిస్టులో గల పేర్లుకు ఆధార్ అనుసంధానం చేయుటకు ఫారం 68 సేకరించుట, రోజువారీ పనులలో భాగం గా కుల, ఆదాయం, ఇతర ధృవీకరణ పత్రాలు, స్పందన పిటిషన్లు నిర్ణీత సమయంలో దర్యాప్తు చేసి పై అధికారులకు నివేదికలు సమర్పించుట జరుగుచున్నదని అయితే పై పనులు అన్నీ ప్రాధాన్యత క్రమంలో కాకుండా అన్నీపనులు ఒకేసారి మాపై అధికారులు చెప్పుటవలన, సమ యపాలన లేకుండా 0/0 గం.లు విధులు నిర్వహించుటవలన మానసిక ఒత్తిడికి వలన అనారో గ్యానికి గురి అగుచున్నామని రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్షన పథకంలో భాగంగా భూములు రీ సర్వే చేయుటకుగాను తొందరగా రీసర్వే పూర్తి చేయవల సినదిగా తహశీల్దార్లు ఆదేశించు చున్నారని భూములు రీ సర్వే ప్రక్రియకు తగిన సిబ్బంది ఇవ్వకుండా తొందరగా చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, ఇది రైతులను రప్పించి చేయవలసిన పని కానీ చాలామంది రైతులు సంబంధిత గ్రామంలో నివాసం ఉండకపోవడం వలన భూములు రీ సర్వేకు సంబంధించి ఇతర మండలాల నుండి వచ్చిన సిబ్బందికి భోజనాలు ఇతర మౌలిక సదు పాయాలు సమకూర్చవలసినదిగా కోరుచున్నామని కావున మండల తహశీల్దారు దయతో ప్రాధా న్యత క్రమంలో ఉదయం 6గంటల నుండి సాయంత్రం 5గం. వరకు పనులు అప్పగించి నతో నిర్ణత సమయంలో పనులు పూర్తి చేయగలమని అలాగే సెలవులు ఉపయోగించుకొనుటకు వీలు కల్పించవలసినదిగా కోరుతున్నామని విఆర్వోలు వినతిపత్రం సమర్పించారు.

## దారకొండ దారాలమ్మ తల్లి నగల చోరీ ఎవరి వైఫల్యం

**నిత్యం నిండుకుండలా ఉండే అమ్మవారు బోసి పోవడానికి కారకులెవరు? -ఇంటి దొంగల పనేనా?**

**దేవదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యమా? అంతుపట్టని అనేక అనుమానాలు ఎన్నో.. నిగ్గు తేల్చేదెప్పుడు?**

**గూడెంకొత్తవీధి అక్టోబర్ 31 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండల కేంద్రానికి 22 కిలోమీటర్ల దూరంలో పచ్చటి కొండల నడుమ సోయగాలతో నిండిన వాతావరణంలో దారకొండ ఘాట్ రోడ్డులో దారలమ్మ తల్లి నగల అపహరణ అనేక అనుమానాలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే రాష్ట్ర నలుమూలల నుంచి నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తూ అమ్మవారిని దర్శించుకుంటూ ఉంటారు. కోర్కెలు తీర్చే మహాతల్లిగా మన్య ప్రాంత ఆరాధ్య దైవంగా కోట్ల మంది మనుషులు దోచుకున్న కల్పవల్లి దారాలమ్మ బంగారు వెండి నగల అపహరణ తీవ్ర సంచల నం సృష్టిస్తుంది. 1976వ సంవత్సరంలో కొలువుదీరిన దారాలమ్మ మన్యంలో అత్యంత శక్తివంతమైన దేవతగా ఉన్న విషయం విధితమే. గతంలో ఎప్పుడూ కూడా దొంగలు ఇంతటి ఘోరానికి ఒడిగట్టిన దాఖలాలు లేవు. భక్తులు లక్షల రూపాయలు విరాళంగా అమ్మవారికి పెడుతుంటారు. అటువంటి అమ్మవారి నగలు అపహరణకు గురయ్యాయంటే నమ్మశక్యం కావడం లేదని భక్తులు లబోదిబోమంటున్నారు. ఇంత జరుగుతున్న దేవదాయ శాఖ అధికారులు ఏం చేస్తున్నారు? ఇంటి దొంగల పనేనా? లేక అంతర్రాష్ట్ర ముఠాపనేనా అనే అనుమానాలు అనే కం తావిస్తున్నాయి. నగల అపహరణకు గురై ఐదు రోజులు గడుస్తున్నా కనీస జాడ కూడా ఇప్ప టివరకు గుర్తించలేని పరిస్థితి. చాకచక్యంగా పోలీసు యంత్రాంగం శతవిధాలుగా ప్రయత్ని స్తున్న దొంగల ముఠా జాడ కనిపించడం లేదు. వేల రూపాయలు ఆదాయం వస్తున్నా కనీస భద్ర త సౌకర్యాలు ఎందుకు ఏర్పాటు చేయలేదు.. గుడిలో ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలు పనిచేస్తు న్నాయా లేదా? దారాలమ్మ తల్లి నగలు నగదుకు లెక్క ఎవరి దగ్గర ఉంది. బహిరంగపరచాలని భక్తులు వేడుకుంటున్నారు. నిత్యం నిండుకుండలా బంగారు ఆభరణలతో దర్శనమిచ్చే దారా లమ్మ బోసిపోవడానికి కారకులెవరు నిందితులను పట్టుకోవడానికి దేవదాయ శాఖ అధికారులు ఎటువంటి చర్యలు చేపడుతున్నారు. ముందు ముందు అమ్మవారి భద్రతకు ఎటువంటి భద్రత నియమాలు తీసుకుంటున్నారు. ఇలా అనేక సందేహాలతో అనేక అనుమానాలు మన్య ప్రాంత భక్తులకు కలవర పెడుతున్నాయి. అధికారుల లోపమే అధికారుల నిర్లక్ష్యమే ఇంతటి దారుణా నికి కారణమని అనేకమంది విమర్శలు చేస్తున్నారు. లక్షల రూపాయలు ఆదాయం వచ్చే గుడు లకే భద్రత లేకపోతే చిన్న చిన్న గుడులకు భద్రత ఎక్కడా అని ప్రశ్నిస్తున్నారు. గత కొన్ని నెలలు గా మన్య ప్రాంతంలో పురాతన గుడిలపై గుప్తనిధుల పేరుతో ఎన్నో తవ్వకాలు జరిపి నిధిని దోచుకుపోతున్నారని ఈ మధ్య కాలంలో మనం వింటూనే ఉన్నాం. ఇంత జరుగుతున్న అధి కార యంత్రాంగం నిమ్మకు నీరెత్తనట్టు ఎందుకు వ్యవహరిస్తుందని భక్తులు అభిప్రాయపడు తున్నారు. ఇప్పటికైనా సంబంధిత దేవదాయ శాఖ అధికారులు స్పందించి నగలు అపహరణ కారకులను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టి భవిష్యత్తులో ఇటువంటి శోచనీయమైన సంఘ టనలు పునరావృతం కాకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేసి మన్యప్రాంత ఆరాధ్య దైవాలను పురాతన గుడిలను కాపాడుటకు చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## మరణించిన ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థిక సహాయం




**ముంచంగిపుట్టు, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

మండలంలోని వనబసింగి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మఠం నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉపా ధ్యాయ సంఘం నాయకులు సహచార ఉపాధ్యాయులు వారి ఇంటికి చేరుకుని వారి కుటుంబాన్ని ఓదార్చారు. వారి కుటుం బాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఉద్దేశంతో సహచర ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉద్యోగ కుటుంబ పొదుపు సంఘం తరపున బాధిత కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితాలను అందే విధంగా చర్యలు తీసుకుంటామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ప్రసాదరావుపడాల్ కే కృష్ణారావు ఆర్ చంద్రశేఖర్ పి. మేఘనాథుడు ఎస్ బాలయ్య సిహెచ్ రాజు పడాల్ ఆర్ రామకృష్ణ కె నరసింహామూర్తి తదితర ఉపాధ్యాయులు వారి కుటుంబాన్ని ఓదార్చారు.

## ఉత్తరాంధ్రలో బ్రాహ్మణ అగ్రహారాలు పుస్తక ఆవిష్కరణ

**రావికమతం, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



కొత్తకోట గ్రామ పోలీస్ సర్కిల్ ఇన్స్పె క్టర్‌గా పని చేస్తున్న సయ్యద్ ఇలియాస్ అహ్మద్ వారి తండ్రి రాసిన బ్రాహ్మణ అగ్రహారాలు అనే పుస్తకం ఆవిష్కరణ జరిగింది. ఆయన అందించిన వివరాలు ఇలాగ ఉన్నాయి. ఇలియాస్ మహ్మద్ తండ్రి అయిన సయ్యద్ మీర్ మొహ మ్మద్ రచించిన ఉత్తరాంధ్రాలో బ్రాహ్మణ అగ్రహారాలు అనే తృతీయ పుస్తకాన్ని విశాఖపట్నం ఓ హోటల్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, జిల్లా అధ్యక్షులు, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మశ్రీ మాట్లాడుతూ పుస్తక రచయిత గతంలో పోలీస్ శాఖలో ఉన్నత స్థాయి ఉద్యోగిగా పనిచేసిన నిబద్ధత ఉన్న వ్యక్తి అని కొనియాడారు. నియమ, నిబంధనలు కలిగిన సయ్యద్ మీర్ మహమ్మద్ లాంటి వారు సమాజంలో సమున్నత రీతిలో గౌరవం అందుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. పలువురు సాహితీవేత్తలు అడిషనల్ డీజీ గ్రేహౌండ్స్ విభాగం ఆర్కే మీనా సమాచార పౌర సంబందాల శాఖకి చెందిన ఆర్.జె.డి.మణిరాం, విశ్రాంత పోలీస్ అధికారులు రంగం జోగి పంతులు, దివాకర్, కనకమహా లక్ష్మి అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు నండూరి సుబ్రహ్మణ్యం సాహిత్యవేత్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శివ, కేశవస్వామి వారి తిరువీధి ఉత్సవాలు

**రావికమతం, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



మండలంలో మేజర్ పంచా యితీ కొత్తకోటలో ఉన్న శ్రీ రాజ రాజేశ్వరి సమేత రాజ లింగేశ్వరుడు, శ్రీదేవి భూదేవి సమేత కేశవ స్వామి వార్ల ఆలయంలో కార్తీక సోమ వారం పురస్కరించుకొని గ్రామ పురవిధుల్లో ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు జరి పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శాస్త్రి, భాస్కర్‌తో పాటు, డిసిఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ్, గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా మండల వైస్సార్సీపీ అధ్యక్షులు శిలం శంక రావు, శివాలయం చైర్మెన్ గుమ్ముడు దొరబాబు, కేశవ ఆలయం చైర్మెన్ పెనుగొండ నానాజీ, జిల్లా వైస్సార్సీపీ ఆఫీషియల్ సోషల్ మీడియా కో-కన్వీనర్ డిఎన్ఎస్ లక్ష్మి, మండల సోషల్ మీడియా కన్వీనర్ వెళ్ళంకి శ్రీనివాస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చోడవరం విద్యార్థి గర్జనలో పవన్ రావాలి



**రావికమతం, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా చోడవరం పట్టణంలో మూడు రాజధానులకి మద్దతుగా విద్యార్థి గర్జన పేరుతో స్థానిక ఎమ్మెల్యే ధర్మశ్రీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ అని పవన్ రావాలి పాలన మారాలి అనే నినాదాలతో హోరెత్తించారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంటున్నా వైసీపీ ప్రభుత్వం ఇక మీదనైనా సమ స్యలపై దృష్టి పెట్టుకోవాలని ఎమ్మెల్యే ధర్మశ్రీని చోడవరం జనసేన పార్టీ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు హెచ్చరించారు.

## గుండెపోటుతో విశ్రాంత విఆర్ఓ వీర భూపతిరాజు మృతి

**చింతపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త**



విశ్రాంత విఆర్ఓ గూడెపు వీర భూపతి రాజు మృతి చెందారు. కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం సుదీర్ఘ కాలం గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేసి గత నాలుగేళ్ల క్రితం ఉద్యోగ విరమణ చేసిన గూడెపు వీర భూపతిరాజు గొంది పాకల పంచాయతీ సమగిరి ఎర్రవరం గ్రామంలో నివాసం ఉంటున్నారు. సోమవారం గొందిపాకల సచివాలయా నికి విచ్చేసిన ఆయన తీవ్ర అస్వస్థతకు గురై కుప్పకూలారు. అక్కడున్న వారు ఆయనను హుటాహుటిన లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రా నికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీ కరించారు. గ్రామ రెవెన్యూ అధికారిగా సుదీర్ఘకాలం విధులు నిర్వహించి ప్రతి గ్రామంలో పట్టు సంపాదించిన ఆయన మరణంతో ఎర్రవరం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబం శోకసముద్రంలో మునిగింది. స్వగ్రామంలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహిం చబడునని కుటుంబ సభ్యులు తెలిపారు.

## పలు గ్రామాలకు నూతన గృహాలు మంజూరు

**చింతపల్లి అక్టోబర్ 31ప్రభాతవార్త**



ప్రభుత్వం మంజూరు చేసిన నూతన గృహాలు గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్, జెడ్పిటిసి దురియా పుష్పలత, పోతురాజు బాలయ్యలు అన్నారు. సోమవారం చింతపల్లి మేజర్ పంచాయితీ పరిధిలోని పలు గ్రామాలకు సుమారు 65 నూతన గృహాలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనుల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి, త్రాగునీరు వంటి మౌళిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. దానిలో భాగంగానే కందులగాది 30, చిన్నగెడ్డ 5, చిలకల మామిడి14, గడపరాయి 4, మల్లవరం12 మంజూరైన నూతన గృహ లను లబ్ధిదారులందరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పాంగి చిట్టిబాబు, గృహ నిర్మాణ వర్క్ ఇన్స్పెక్టర్ రమణ బాబు, సచివాలయం ఇంజ నీరింగ్ అసిస్టెంట్ బాలరాజు, గ్రామ వాలంటీర్లు, నూతన గృహ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చదువులో.. ఆటల్లో.. పనిలో కష్టపడండి

**యువత అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**పాడేరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



జిల్లాలో యువత అధికంగా ఉన్నార ని, వారికి అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినం సందర్భంగా స్థానిక తలారిసింగి కూడలి వద్ద జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మితో కలసి జాతీయ సమైక్యతా ర్యాలీని జెండా ఊపి ప్రారం భించారు. ఈ సమైక్యతా ర్యాలీ ఐటిడిఎ మీదుగా అంబేద్కర్ కూడలి వరకు సాగింది. అంబే ద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన మానవహారంను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ యువత చదువులో, ఆటల్లో, పనిలో కష్టపడాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ప్రతి ఏటా జరుపుకుంటున్నామని అందులో భాగంగా ఐక్యత ర్యాలీలు చేపట్టి దేశమంతా ఒక్కటే అని చాటి చెప్పడమే ముఖ్యోద్దేశమని కలెక్టర్ వివరించారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఐరన్ మ్యాన్ ఆఫ్ ది ఇండియాగా పిలవబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినాన్ని పురష్కరించుకొని ఈ సమైక్యతా ర్యాలీని చేపట్టడం జరిగిందని, యువత ఆరోగ్యంగా ఉండాలని, ఇటువంటి ర్యాలీలు యువతలో స్ఫూర్తి నింపుతాయని, జాతీయ సమైక్యతకు తోడ్పతుడుందని వివరించారు. ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, విద్యార్థులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



**పాడేరు, అక్టోబర్31, ప్రభాతవార్త**

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టు ఆధ్వర్యం లో సోమవారం ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టబ్బాయి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ సమ యంలో మహాత్మా గాంధీకి అత్యంత సన్నిహితుల్లో ఒకరైన సర్దార్ వల్లభాయ్ పటేల్ నో ఆద ర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు పోరాట పటిమను నాయకత్వ లక్షణాలను అలవర్చు కోవాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎస్ రసూల్ మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ అధ్యాపకబృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## సకాలంలో పనులు పూర్తి చేయాల్సిందే


**పనులపై స్పందించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టండి**

**పాడేరు, అక్టోబర్31, ప్రభాతవార్త**



పిఎంజిఎస్‌వై, ఎల్‌డబ్ల్యుఇఎ ఆర్‌సిపి పథకాల కింద మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం ప్రాజెక్ట్ ఇంప్లిమెంటే షన్ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల ప్రగతిని జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో సమీ క్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సకాలంలో పనులు పూర్తి చేయని, పనులపై స్పందించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని, వారికి పెనాల్టీలు విధించాలని ఆదేశించారు. జిల్లాకు పిఎంజిఎస్‌వై, ఎల్‌డబ్ల్యుఇఎ ఆర్‌సిపి పథకాల కింద 73 పనులు మంజూరు అయ్యా యని, అందులో 17 పనులు పూర్తి కాగా 41 పనులు వివిధ స్థాయిలలో ప్రగతిలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. కాగా ఆరు పనులకు సంబంధించి కొంత భాగం అటవీ ప్రాంతంలో ఉన్నం దున అవసరమైన మంజూరులు పొందాలన్నారు. మిగిలిన తొమ్మిది పనులు పూర్తిగా అటవీ క్లియరెన్సీ తీసుకోవలసి ఉన్నందున త్వరగా తగు ప్రతిపాదనలు పొంది త్వరగా అనుమతులు పొందాలని ఆదేశించారు. ప్రతి పనికి సంబంధించి ఆయా డిఇఇ, ఎఇఇలతో కూలంకషంగా చర్చించిన కలెక్టర్ సంబంధిత ప్రతి కాంట్రాక్టర్ ను పిలిచి వ్యక్తిగతంగా చర్చించి తగు సూచనలు జారీ చేసారు. అందుబాటులో లేని కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి పనుల పూర్తికి సమయాన్ని నిర్దేశిం చారు. అదేవిధంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, పనులు ఆలస్యమైతే సహించేది లేదని హెచ్చరించారు. బిల్లుల చెల్లింపుకు సమస్య లేదని, పని పూర్తి చేసిన వెంటనే బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని తెలిపిన కలెక్టర్ ముఖ్య కార్యదర్శికి సైతం ఫోన్ చేసి నిధుల మంజూరుకు హామీ పొందారు. ఇప్పటికే గత 15 రోజులుగా వర్షాలు ఆగిపోయాయని, ఐనప్పటికీ పనులు ప్రారంభించక పోవటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్త పరిచారు. వర్షాల వలన ఆగిన పనులు ఒక వారం లోగా తిరిగి ప్రారంభించకపోతే కాంట్రాక్టు రద్దు చేస్తామని హెచ్చరిం చారు. పనులను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న రోడ్లు, వంతెనల పనులు సకాలంలో నాణ్యవంతంగా పూర్తి చేయాలని ఆదేశా లిచ్చారు. క్షేత్ర స్థాయిలో సర్పంచ్లు అనేక మార్లు ఒత్తిడి చేస్తున్నందున పరిస్థితి అర్ధం చేసుకోవా లన్నారు. పిఐయు కార్య నిర్వాహక ఇంజనీర్ కే. లావణ్య కుమార్, డిఇఇలు పి మధు, బి రవికు మార్, ఐకళ్యాణ్, ఈశ్వరరావు, ఎఇఇలు, కాంట్రాక్టర్లు శేషారెడ్డి, పేరారెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

## సంఘ సభ్యుల డేటా రాష్ట్ర నాయకులకు అందజేత



**పాడేరు, అక్టోబర్31, ప్రభాతవార్త**

సోమవారం విజయవాడలో జరిగిన 12వ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో శ్రీ మోద ఉమా నీలకంటేశ్వర యూనియన్ సభ్యుల (డేటా) 103 మంది జాబితాను రాష్ట్ర నాయకులకు అందజేశామని సంఘం గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ సరమండ వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి సందడి దామోదర్ పాల్గొన్నారు.

## ఆలయంలో ఎలుగుబంటి



**మందస, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మందస మండలంలో గల బేతాళపురం గ్రామంలో ఉన్న పాతాళేశ్వర ఆలయంలో తెల్లవారుజామున ఎలుగు బంటి హల్‌చల్ చేయడంతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కార్తీక సోమవారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు ఆలయంలో పూజలు నిర్వహించే సమయంలో ఎలుగుబంటి ఆలయంలో ప్రవేశించడంతో అక్కడున్న భక్తులు భయంతో పరుగులు తీశారు. ఎలుగుబంట్లు దాడులు తరచూ ఈ ప్రాంతంలో జరుగుతుండడం గమనార్హం. గతంలో కూడా మత్స్యకార గ్రామాల్లో ఎన్నోసార్లు దాడులు జరిపినప్పటికి అటవీశాఖ అధికారులు సరైన సమయంలో స్పందించకపోవడంతో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. చుట్టుప్రక్కల గ్రామాలైన రట్టి, గెడ్డవూరు, ఎర్రముక్కాం గ్రామాల్లో తరచూ ఎలుగుబంట్లు సంచరించడంతో స్థానిక ప్రజలు ఏ పనులు చేసుకోలేక, జీవనోపాధికి దూరం అయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు నిబద్ధతతో ప్రజలకు భరోసా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### గిరిజన హక్కుల కోసం పోరాడిన

## కోరన్న మంగన్నల 55వ వర్ధంతి సభ



**కొత్తూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** గిరజనుల హక్కుల కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన కామ్రేడ్స్ కోరన్న మంగన్నల స్ఫూర్తిని నిలబెట్టేలా గిరిజను లందరూ పని చేయాలని గిరిజన సంఘం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు నిమ్మక అప్పన్న అన్నారు. ఈ మేరకు సోమ వారం మండలంలోని మెట్టూరు గూడలో జరిగిన కామ్రేడ్స్ కోరన్న మంగన్నల 55వ వర్ధంతి సభ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులను బానిస సంకెళ్ల వెట్టిచాకిరి నుంచి విముక్తి గావించిన అక్టోబర్ 31న కామ్రేడ్ కోరన్న మంగన్నల చనిపోయిన రోజని గిరిజనులకు ఆయన గుర్తు చేశారు. అలాగే ఆనాడు గిరిజన ప్రాంతాల్లోని ఆడవాళ్లపై జరిగిన అత్యాచారాలకి, మానభంగాలకి, దోపిడీ, పీడనలకి వ్యతిరేకంగా పోరాడిన కోరన్న, మంగన్నలు వీరోచితులని ఆయన ఇరువు కామ్రేడ్స్ యోధుల పోరాట పటిమను కొనియాడారు. అటువంటి గిరిజన నాయకులు కోరన్న మంగన్నల స్ఫూర్తిని నిలబెట్టేలా ప్రస్తుతం మన గిరిజనులందరూ పని చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సవర ప్రకాష్ పాపయ్య, ప్రసాద్ రాంబాబు, సవర ఆదినారాయణ తదితర గిరిజనులు పాల్గొన్నారు.

## గణిత పోటీల్లో సిరిపురం విద్యార్థుల ప్రతిభ



**సంతకవిటి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంతకవిటిలో సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం నిర్వహించిన గణిత పోటీల్లో సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. 9వ తరగతిలో మొదటి ఐదు ర్యాంకులు కైవసం చేసుకున్నారు. వీరిలో కొండవేటి శివాని 30 మార్కులతో ప్రథమస్థానం, బి.జ్యోత్స్న, పి.రమ్య 29 మార్కులతో ద్వితీయ స్థానం, పి.తరుణ్ 27 మార్కులతో తృతీయస్థానం, ఎ.వాహిని 25 మార్కులతో 4వ స్థానంలో నిలిచారు. లాగే 10వ తరగతి నుంచి లావేటి కీర్తన 26 మార్కులతో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. అలాగే కె.నిఖిత తృతీయ స్థానం సాధించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకటరావు, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే వీరిని తయారు చేసిన గణిత ఉపాధ్యాయులను అభినందించారు.

## అవార్డులే మరింత గుర్తింపునిస్తాయి



**వీరఘట్టం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** అవార్డులే మరింత గుర్తింపునిస్తాయని సేవ చేసేందుకు మరింత రెట్టింపు ఉత్సాహాన్ని ఇస్తాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. స్థానిక పిహెచ్‌సిలో హెల్త్ ఎడ్యుకేటర్‌గా పని చేస్తున్న కోలక ఆదిలక్ష్మి సోమవారం రాష్ట్ర సేవారత్న అవార్డును అందుకున్న సందర్భంగా ఆమెను అభినందిస్తూ మాట్లాడారు. ఈమె వైద్య రంగంలో ప్రజలతో మమేకమై ఎన్నో సేవలను అందించినందుకు ఈమెకు విశాఖపట్నంకు చెందిన మదర్‌థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సంస్థ సోషల్ సర్వీస్ విభాగంలో ఆదిలక్ష్మికి మెమోంటోతో పాటు మోడల్ ప్రశంసాపత్రాన్ని అందజేసి వైద్య రంగంలో ప్రజలకు మరింతగా సేవలు అందించి అందరి మన్ననలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి ఓ.శాంతికుమారి, పి.హెచ్ ఎన్.పార్వతి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి వేడుకలు



**సంతబొమ్మాళి, అక్టోబర్ 31 ప్రభాతవార్త** మండల కేంద్రం సంతబొమ్మాళి, నౌపడ శాఖా గ్రంథాలయంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్‌పటేల్ 147వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భవిత స్కూల్ ఉపాధ్యాయులు భాస్కర్, ఎం.సింహాచలం, గ్రంథాలయ అధికారులు కె.రామకృష్ణ, రూపావతి, రీడర్స్ సురేష్, నారాయణ, రాజా, సతీష్, హెల్పర్ బాబూరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నడుకూరులో వైద్య శిబిరం



**వీరఘట్టం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మండలంలోని నడుకూరు గ్రామంలో సోమవారం మెడికల్ క్యాంపును నిర్వహించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్‌లో భాగంగా ఈ వైద్య శిబిరానికి ఎక్కువగా షుగర్, బిపి ఉన్న రోగులు వచ్చారని వైద్య సిబ్బంది తెలిపారు. వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, వారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమామహేశ్వరి, డాక్టర్ వరప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కోలక ఆదిలక్ష్మి, హెచ్‌వి ఓ.శాంతికుమారి, పిహెచ్‌ఎన్ పార్వతి, ఎఎన్‌ఎం ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఏది స్వచ్ఛభారత్..ఎక్కడ స్వచ్ఛ సంకల్ప్

### – పారిశుద్ధ్య నిర్వహణాలోపంతో తలెత్తుకోలేకపోతున్నాం..
### – కౌన్సిల్ సమావేశంలో ఎంఎల్ఎతో సహా సభ్యుల ధ్వజం



**పాలకొండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** పాలకొండ నగరపంచాయతీలో పారిశుద్ధ్య లోపం కారణంగా పట్టణంలో ప్రజలముందు తలెత్తుకోలేకపోతున్నామని, ఏది స్వచ్ఛ భారత్, ఎక్కడ స్వచ్ఛ సంకల్ప్ అని పాలకొండ శాసన సభ్యురాలు విశ్వాసరాయి కళావతితో పాటు కౌన్సిలర్లంతా ఒక్కసారిగా ధ్వజమెత్తారు. పట్టణంలో ఎక్కడ చూసిన అపారిశుద్ధ్యం, మురికికాలువలు, కుక్కలు, పందులతో నగరమంతా కంపుకొడుతోందని, సచివాలయ శానిటరీ సెక్రటరీలు, పారిశుద్ధ్య కాంట్రాక్టర్లు, పారిశుద్ధ్య కార్మికులు ఏమి చేస్తున్నారో అర్థకాని ప్రశ్నగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిచేస్తే చేయండి లేకుంటే మానివేయాలని ఎంఎల్ఎ మొదటిగా కోపం వ్యక్తం చేయడంతో కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా సాగింది. సోమవారం స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో చైర్మన్ యందవ రాధాకుమారి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాలకొండ శాసనసభ్యురాలు విశ్వసరాయి కళావతి పాల్గొని మాట్లాడారు. మొత్తం ఎంతమంది శానిటరీ సెక్రటరీలు, పారిశుద్ధ్య సిబ్బంది వున్నారని, వారి జాబితా ఇస్తే వారు ప్రతి నిత్యం ఏమి చేస్తున్నారో పర్యవేక్షణ దక్షతే లేకుండా పోయిందని ఆమె తెలిపారు. పట్టణంలో ఎక్కడ చూసినా అపారిశుద్ధ్య వాతావరణమే కనిపిస్తుందని, స్వయంగా తానే గమనించానని పేర్కొన్నారు. ఇదేనా పారిశుద్ధ్య నిర్వహణా అంటూ కోపోద్రిక్తులయ్యారు. ఇకనుండి పనితీరు మారకుంటే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కౌన్సిలర్ కిల్లారి మోహనరావు తాము కౌన్సిల్ సమావేశానికి రావడమే మిగులుతుందని ఏ ఒక్క పని నగర పంచాయతీ ద్వారా జరగడం లేదని, తాము రావడమే వ్యర్ధమని విచారం వ్యక్తం చేశారు. తొలుత నగరపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ కౌన్సిల్ అజెండాను చదివి వినిపించారు. మొత్తం 35అంశాలను కమిటీ ఆమోదానికి సిద్ధం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు రౌతు హనుమంతరావు, పల్లా ప్రతాప్, కౌన్సిలర్లు వెలమల మన్మధరావు, భాసూరు కాంతారావు, దుప్పాడ పాపినాయుడు, తుమ్మగుంటి శంకరరావు, లక్ష్మి, కొంచాడ అరుణ్‌కుమార్, ఆకుల మల్లేశ్వరి, కౌన్సిలర్ ప్రతినిధులు గంటా సంతోష్, పండాల రాంబాబు, అడపాబాబ్జీ, కోఆప్షన్ మెంబర్లు కైలాష్ సాహు పాల్గొన్నారు.

## చిరు వ్యాపార సంస్థలతో పెద్ద ఎత్తున ఉద్యోగాలు

**సరుబుజ్జిలి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

పలు పరిశ్రమల వ్యాప్తంగా ఉద్యోగ నియామక ప్రక్రియల పరంగా భారతదేశంలో వృద్ధి కనిపిస్తున్న వేళ, దక్షిణ భారతదేశంలోతమ వ్యాపారాలను వృద్ధి చేసుకోవడానికి అత్యంత ప్రాచుర్యం పొందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని అప్నా ప్రతినిధులు చెప్పారు. సుప్రసిద్ధ జాబ్స్, ప్రొఫెషనల్ నెట్ వర్కింగ్ ప్లాట్‌ఫామ్ అప్నా డాట్ కో వెల్లడించే దాని ప్రకారం అత్యంత ప్రాచుర్యం పొందిన నగరాలలో విశాఖపట్నం ఒకటి కావడమే కాక ఉద్యోగావకశాల పరంగా అగ్రగామి కేంద్రాలలో కూడా విశాఖపట్నం నిలిచిందన్నారు. ఇక్కడ 50 శాతంకు పైగా ఉద్యోగావకాశాలను చిరు వ్యాపార సంస్థలు సృష్టించాయన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 5వేల మందికి పైగా ఎంప్లాయర్లకు నమ్మకమైన భాగస్వామిగా అప్నా నిలిచిందని, వీరిలో 2500 మంది ఒక్క విశాఖపట్నంలోనే ఉన్నారన్నారు. విశాఖపట్నంలో అమితాదరణ పొందిన ఉద్యోగాల్లో టెలికాలింగ్, బిజినెస్ డెవలప్‌మెంట్, డెలివరీ పర్సన్, ఫీల్డ్ సేల్స్, డాటా ఎంట్రీ ఉన్నాయని, గత 90రోజుల కాలంలో ఉద్యోగ ధరఖాస్తుల పరంగా భారీ వృద్ధి కనిపిస్తుందని చెప్పారు.

## చేపల చెరువు లీజును నిరసిస్తూ టీడీపీ కౌన్సిలర్లు వాకౌట్



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** చేపల చెరువుల లీజు వ్యవహారంపై నిరసిస్తూ ఇద్దరు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు సభ నుంచి వాకౌట్ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. మున్సిపాలిటీ పరిధిలో ఐదు చెరువులు లీజుకు ఇచ్చేందుకు కౌన్సిల్‌లో చర్చ జరిగింది. ఈ అంశంపై వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్లు సుగ్గ ప్రేమ్ కుమార్, పరపటి మంజులత, పల్లంటి మధుమూర్తిలు మరియు తెలుగుదేశం కౌన్సిలర్లు గేదెల శేఖర్, నారాయణ బెహరల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. గతంలో లీజుకు తీసుకున్న మత్స్యకారులకే కేటాయించాలని తెలుగుదేశం కౌన్సిలర్లు కోరగా మత్స్య కారులందరితో సమావేశం ఏర్పాటు చేసి సమిష్టి నిర్ణయంతో కేటాయించాలని వైసిపి కౌన్సిలర్లు పట్టుబట్టడంతో తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకోవడంతో ఈ అంశాన్ని చైర్‌పర్సన్ వాయిదా వేశారు. తెలుగుదేశం కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. ఎల్‌మ్యాక్స్ థియేటర్ వెనుక గతంలో 400మందికి ఇచ్చిన పట్టాలను రద్దు చేశారని వారికి స్థలాలు కేటాయించాలని కౌన్సిలర్ మధుమూర్తి కోరారు. అమీన్‌సాహెబ్‌పేట స్మశాన వాటికలో విద్యుత్ స్తంభాలు వేయాలని కౌన్సిలర్ పత్రి తవిటయ్య కోరారు.మున్సిపాలిటీ ఆవరణలో ఉన్న వ్యర్థాలను వేలం వేయాలని కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్ సూచించారు. సమావేశంలో కమిషనర్ ఎన్.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాదములతో బ్యూటిరేట్ పెరుగుదల

**బలగ, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**

తీసుకునే ఆహారం ప్రేగులలోని సూక్ష్మజీవులు (గట్ మైక్రోబయోమ్)పై ప్రభావం చూపుతుందని, దీని కారణంగా ఆరోగ్య ప్రయోజనాలు కలగడంతో పాటుగా వ్యాధుల నివారణ కూడా సాధ్యమవుతుందని పలువురు ఆహార రంగ నిపుణులు వెల్లడించారు. బాదములపై చేసిన నూతన అధ్యయనంపై వీరు మాట్లాడుతూ బాదములపై ఇటీవల నిర్వహించిన క్లీనికల్ అధ్యయనం ద్వారా గట్ మైక్రోబయోమ్ ఏ విధంగా బాదములు బ్యూటిరేట్ ఉత్పత్తి చేసేలా చేస్తాయని తెలుసుకోవడం జరిగిందన్నారు. పలు ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే మైక్రో బయోటా ఉత్పత్తి బ్యూటిరేట్ అని నూతన అధ్యయనం కనుగొన్న దాని ప్రకారం బాదముల వల్ల బ్యూటిరేట్ గణనీయంగా పెరుగుతుందన్నారు. పెద్దప్రేగుల్లో ఉండే ప్రయోజనకారి అయిన షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్ (ఎస్‌సిఎఫ్ఎ) రకం ఈ బ్యూటీరేట్ అని ఈ బ్యూటీరేట్‌ను పేగులలో ఉండే మైక్రోబయోమ్‌లు ఫైబర్‌ను జీర్ణించుకున్నప్పుడు ఉత్పత్తి చేస్తాయని దీనికి బాదములు అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు.

## మార్మోగిన శివనామస్మరణ



**గార, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** కార్తీకమాసం మొదటి సోమవారం శివాలయాలు కిటకిటలాడాయి. గార, కొర్ని కొర్లాం, సతివాడ, శ్రీకూర్మం, లంక పేట తదితర గ్రామాల్లో వేకువజాము నుంచి భక్తులు పాల్గొని శివున్ని దర్శించుకున్నారు.

## ఇండియా ఫార్మకోపియా సర్టిఫికేషన్ తప్పనిసరి చేయాలి

**అరసవిల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**

దిగుమతి చేసుకున్న ఐపిఎ వాడకం ప్రమాదాలతో నిండి ఉన్నందున కేంద్ర ప్రభుత్వం ఫార్మా అప్లికేషన్లలో ఉపయోగించే ఐసోప్రోపైల్ ఆల్కహాల్స్ (ఐపిఎ) కోసం ఇండియన్ ఫార్మాకోపియా (ఐపి) సర్టిఫికేషన్ తప్పని చేయాలి. యూవీ శోషణ పరీక్ష, అసంతృప్త హైడ్రో కార్బన్‌ల గుర్తింపు మరియు వేగంగా కర్బనీకరించదగిన పదార్థం వంటి ఫార్మకోపియా ప్రమాణాలలో కవర్ చేయబడిన వివిధ క్లిష్టమైన పారామితులను చౌకగా దిగుమతి చేసుకున్న ఐపిఎ విఫలమైందని భారతీయ ఐపిఎ తయారీదారులు ఆరోపిస్తున్నారు. అటువంటి సబ్ స్టాండర్డ్ నాన్ ఫార్మా గ్రేడ్ ఐపిఎ యొక్క వినియోగం మిలియన్ల మంది భారతీయ వినియోగదారులను తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు గురి చేసే ఔషధ నాణ్యతను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని జోడించారు. ఇది దేశ ఫార్మా పరిశ్రమ ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుంది.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
మంగళవారం, 01 నవంబర్ 2022

## ఘనంగా సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి



**ఆమదాలవలస, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్యామ సుందర్ పుష్పమాలను వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి వేసి నివాళులు అర్పించారు. ఆయన మనలో లేనప్పటికి ఆయన యొక్క ఆశయాలను మనం ముందుకు తీసుకెళ్లాలని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. జాతీయ సేవాపథకం అధికారి జలుమూరు రవిబాబు జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపక అధ్యాపకేతర బృందంతో సహా విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పెద్ద ర్యాలీ నిర్వహించారు. జాతీయ సేవా పథకం అధికారి రవిబాబు విద్యార్థులచే క్రీడా ప్రాంగణంలో 500 మీటర్ల పరుగు పందెం నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులచే 200మీటర్ల నడకను కూడా వాళ్లతో చేయించారు.

## ఈ గొయ్యిని కప్పేది ఎవరు?



**రాజాం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** రాజాం మండలం బొబ్బిలి రోడ్డులో అమ్మవారి గుడి వెనుక భాగంలో మూడు ప్రధాన స్కూల్స్‌కి వెళ్లే రహదారిలో పక్కనే ఇంటి నిర్మాణం కోసం పెద్ద గొయ్యి తవ్వి వదిలేయడంతో వందలాది మంది విద్యార్థులు ఆ పక్క నుంచి స్కూల్స్‌కి వెళ్లాలంటే పిల్లలు, వారి తల్లిదండ్రులు, ప్రయాణీకులు భయాందోళన చెందుతున్నారు. రాత్రి సమయంలో ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించడానికి రోడ్డు దిగితే గుమ్ములో పడి చాలా మంది ప్రయాణీకులకు తీవ్ర గాయాలు అయ్యాయని అన్నారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గొయ్యిని పూడ్చి వాహనదారులు మరియు పిల్లల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## వేకువజాము నుంచే దర్శనాలు



**జలుమూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** కార్తీకమాసం మొదటి సోమవారం భక్తులు వేకువజాము నుంచే శ్రీముఖలింగేశ్వర స్వామి దర్శనాలకు క్యూ కట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు గంటలు తరబడి క్యూలో నిలబడవల్సి వచ్చింది. భక్తులకు ఉచిత ప్రసాదాలు ఉదయం 10 గంటలకే పరిమితం అయింది. భక్తులకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో త్రాగునీరు సక్రమంగా అందేటట్లు సర్పంచ్ టి.సతీష్ ఆధ్వర్యంలో జరిగింది. భక్తులు తాకిడి కారణంగా పక్క జిల్లాలు, రాష్ట్రాల భక్తులు ఎక్కువ మంది వచ్చి స్వామివారి దర్శనములు చేసుకున్నారు. జిల్లా పరిషత్ సిఇఓ ఆర్.వెంకట రామన్ దంపతులు శ్రీముఖలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వారి గోత్రనామాలు చదివి పసుపు కుంకుమ, పూలుతో వారి పేరున పురోహితులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ ప్రభాకరరావు, పురోహితులు పాల్గొన్నారు. శ్రీముఖలింగంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎస్సై పారినాయుడు ఆధ్వర్యంలో 25 మందితో బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి



**టెక్కలి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** లింగాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉక్కుమనిషి సర్దార్‌వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సోమవారం ఏక్తాదివస్ పాఠశాలలో నిర్వహించారు. స్వాతంత్ర్యం రాకముందు బార్డోలి సత్యాగ్రమంలో పనులు నిరాకరణ చేసిన గొప్ప నాయకుడు సర్దార్ అని బిరుదు పొందిన మహావ్యక్తి. అలాగే స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశంలో గల 565 సంస్థానాలను ఏకం చేసిన ఉక్కు మనిషి. అందువల్లే ఏక్తా భారతంసాధించిన ఆ మహావ్యక్తి పుట్టినరోజు నాడు ఏక్తా భారత్ దివాస్ అతని జన్మదినం గుర్తుగా జరుపుకోవడం గొప్ప విషయం. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయిని అనూరాధ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వై.సింహాచలం, సూర్యప్రకాష్, శైలజ, సుభాషిణి, నాగేశ్వరరావు, పాపారావు, నారాయణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅభయాంజనేయస్వామి మందిర దశమ వార్షికోత్సవం

**కోటబొమ్మాళి,అక్టోబర్ 31 ప్రభాతవార్త :**

మండలంలోని చలమయ్యపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీఅభయాంజ నేయస్వామి మందిర దశమి వార్షి కోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు గేదెల వీరన్న స్వామి నీలవేణి దంపతులు తెలిపారు. నేడు మంగళవారం నుంచి బుధవారం వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఉమామహేశ్వర భజనబృందం వారిచే భజనలు సాయంత్రం4 గంటల నుంచి మేళతాళాలతో అభయాంజనేయస్వామి వారి తిరువీధి ఊరేగింపు ఉత్సవాలు జరగనున్నాయి. బుధవారం ఉదయం 7.30 గంటల నుంచిపంచామృతములు మరియు విశేష ద్రవ్యములతో స్వామి వారికి అభిషేకములు మరియు సిందూరత మాలపూజలు జరుపబడునన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నసమారాధన, సాయంత్రం 5 గంటల నుంచి ఆంజనేయ హోమం జరుగునన్నారు. కావున రెండు దినంలు జరిగే పూజల్లో పాల్గొని స్వామి వారి ప్రసాదాలు స్వీకరించి తరించగలరని వారు కోరారు. ఈ రెండు రోజులు మందిరం వద్ద భక్తులు అరటిగెలలు కట్టుకోవచ్చునని దీక్షల్లో ఉండే స్వాములకుప్రేత్యక బిక్ష ఏర్పాటు చేయబడునన్నారు. ఈ కార్యక్రమాలన్నీ గ్రామపురజనులు అంజన్న స్నేహితులు, సోదరులు, యువతీ యువకుల సహకారంతో జరుపబడునన్నారు.

## పెద్దింటి చిరంజీవి కుటుంబానికి పరామర్శ



**మెళియాపుట్టి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మెళియాపుట్టి మండలంలో దీన బందపురం పంచాయతీ పరిధిలో డి.పోలూరు గ్రామానికి చెందిన పెద్దింటి చిరంజీవి అనే ఆటోడ్రైవర్ శనివారం ఒడిశా రాష్ట్రంలో చింతపల్లి గ్రామ సమీపంలో హఠాత్ మరణం చెందడంతో ఈ విషయం తెలుసుకున్న మెళియాపుట్టి మండల ప్రజా ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్, జెడ్పీటిసి గూడ ఎండయ్య, వైస్ ఎంపిపి ఎస్.ఆదినాయుడు, స్టేట్ ట్రైకర్ డైరెక్ట్ ఎస్.సుభాష్, మండల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఆ కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు.

### మధుపాడ నుంచి 51 కోట్లతో

## గ్రావెటీ లైన్ ఏర్పాటుకు చర్యలు

### – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల





**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) :**
మధుపాడ వాటర్ వర్క్స్ నుంచి విజయనగరానికి 20 కిలోమీటర్ల మేర 51 కోట్ల రూపాయలతో గ్రావెటీ లైన్ వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈమేరకు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళతామని విజయనగరం ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో త్రాగునీటి పంపిణీకి ఇబ్బందులు ఏర్పడడమే కాకుండా బురదనీరు వస్తుందన్న ఫిర్యాదుల మేరకు ఇంజనీరింగ్ అధికారులు, కార్పొరేటర్లతో కలసి మధుపాడ వాటర్ వర్క్స్‌ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుపాడ నుంచి గ్రావెటీ పద్దతిలో విజయనగరానికి మంచినీటి సరఫరా జరుగుతుందని అయితే పైప్‌లైన్లు దెబ్బతిన్నందున అక్కడక్కడ లీకేజీలు కూడా జరుగుతున్నాయని, వీటిని దృష్టిలో పెట్టుకుని 51 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లాలని నిర్ణయించామని చెప్పారు. నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముందుగా క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన పంప్ హౌస్ వద్దకు వెళ్లి యంత్రాల పనితీరును పరిశీలించారు. తాటిపూడి రిజర్వాయర్ గేట్లు ఎత్తే సమయంలో ఊటబావుల చుట్టూమట్టి పేరుకుపోతుందని దీనివల్ల బురద నీరు వస్తుందని ఆయన తెలిపారు. ఇందుకోసం ప్రతీ ఊటబావి చుట్టూ 200 ఇసుక బ్యాగులను అమర్చే ప్రక్రియను ప్రారంభించామన్నారు. ఊటబావుల చుట్టూ ఇసుక తవ్వకాలు జరుగుతున్నందున వర్షాలు వచ్చే సమయంలో మట్టి పేరుకుపోవడం వల్ల బురదనీరు వస్తుందన్నారు. ఇసుక అనధికార తవ్వకాలను తక్షణమే అడ్డుకోవాలని అక్కడ ఉన్న పోలీసు అధికారులను ఆదేశించారు. అదే విధంగా రామతీర్ధం హెడ్‌వాటర్ వర్క్స్ నుంచి 25 డివిజన్లకు మంచినీటి సరఫరా జరుగుతోందన్నారు. అయితే ఆ ప్రాంతంలో మంచినీటి సరఫరాకు ఇబ్బందులు లేవని ఆయన పేర్కొన్నారు. మొత్తంమీద నగరంలో మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు, మున్సిపల్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు, డిప్యూటీ ఇంజనీర్ ఎస్.అప్పారావు, వైఎస్ఆర్‌సీపీ ఫ్లోర్‌లీడర్ ఎస్‌వివి రాజేష్, కార్పొరేటర్లు వింత ప్రభాకరరెడ్డి, పిన్నింటి కళావతి, పట్నాన పైడిరాజు, బోనెల ధనలక్ష్మి, వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు తదితరులు పాల్గొన్నారు.

## దారపర్తి సచివాలయంకు దిక్కెవరు!




**శృంగవరపుకోట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**
మండలంలోని పక్కా కొండ ప్రాంతంలో ఉన్న దారపర్తి గిరిజన సచివా లయం రాష్ట్రంలోనే కొత్త రికార్డు సృష్టిం చింది. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ప్రతీ సచివాలయంలో దాదాపు 12 మంది సిబ్బంది విధులు నిర్వహించాల్సి ఉంది. అయితే దారపర్తి సచివాలయం ప్రత్యేకతను పరిశీలిస్తే కేవలం ఇద్దరితోనే పాలన జరుగుతుండటం విశేషం. మిగిలిన పది మంది సిబ్బంది ఇన్‌చార్జిలు కావడం మరో విశేషం. ఇక విదులు నిర్వహిస్తున్న ఇద్దరిలో ఒకరు డిజిటల్ అసిస్టెంట మరోకరు మహిళా పోలీస్. మరి ఇన్‌చార్జులుగా విధులు నిర్వహిస్తున్న పది మంది సచివాలయం దుస్థితి. ఒక పక్క సచివాలయం వ్యవస్థ ఏర్పాటు ద్వారా ప్రజల ముంగిటే సేవలందిన్నామని ప్రభుత్వం గొప్పగా చెబుతున్నప్పటికీ మరి దారపర్తి సచివాలయం విషయంలో గిరిజనులకు అన్యాయం జరుగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం దారపర్తి సచివాలయం పరిదిలో ఉన్న గిరిజనులకు సక్రమంగా సేవలు అందడం లేదనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఏ పని మీద సచివాలయానికి సిబ్బంది ఉండటం లేదని, అంతేకాకుండా సచివాలయంలో ఇన్‌చార్జిలతో ఏ పని జరగడ లేదని ఇన్‌చార్జి సిబ్బంది ఎక్కుడుంటారో, ఎప్పుడ వస్తారో తెలియడం లేదని పలువురు గిరిజనులు ఆరోపిస్తున్నారు. మేము కొండ ప్రాంతంలో ఉన్న గిరిజనులమని ఇటు ప్రజాప్రతినిధులు, ఆయా అధికారులు మమ్మల్ని చిన్న ఊపు చూస్తున్నారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సచివాలయంకు మరో రికార్డు :**

ఇప్పటికే దారిపర్తి సచివాలయం పది మంది ఇన్‌చార్జిలతో రికార్డు సృష్టిస్తే దీనికి మరో రికార్డుతోడైంది. ప్రస్తుతం సచివాలయంకు ఉన్న కార్యదర్శి, విఆర్‌ఒలు కూడా ఇన్‌చార్జిలే కావడం విశేషం. సచివాలయంకు ప్రస్తుతం ఇన్‌చార్జి కార్యదర్శిగా అలుగుబిల్లి సచివాలయం రెగ్యులర్ కార్యదర్శి అప్పారావు విధులు నిర్వహిస్తున్నారు. అలాగే ఇన్‌చార్జి విఆర్‌ఒగా మరోక సచివాలయం రెగ్యులర్ విఆర్‌ఒగా పని చేస్తున్న సాధు విధలు నిర్వహిస్తున్నారు. అయితే ఇన్‌చార్జి విఆర్‌ఒగా విధులు నిర్వహిస్తున్న సాదు కూడా అనారోగ్యంతో శెలవులో ఉన్నట్లు సమాచారం. ఇలా దారపర్తి గిరిజన సచివాలయంకు దాదాపు అందరూ ఇన్‌చార్జిలు కావడంతో ప్రస్తుతం సచివాలయం పాలన స్తంబించుకుపోయిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇప్పటికైనా సంబదిత అధికారులు స్పందించి ఏ మేరకు చర్యలు చేపడతారో చూడాల్సిందే.

## పాలకొండ కమిషనర్‌గా ప్రసాదరావు

### – పూర్తి అదనపు బాధ్యతలు అప్పగింత



**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) :**
విజయనగరం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ పి.వి.వి.ప్రసాదరావును పాలకొండ నగరపంచాయితీ కమిషనర్‌గా నియమించారు. ఈమేరకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ ఎడ్మిని స్ట్రేషన్ ప్రవీణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పాలకొండ కమిషనర్‌గా గతంలో పనిచేసిన నడిపేన రామారావు ఏసీబీ దాడుల్లో పట్టుబడటంతో ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అక్కడ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ ఆమదాలవలస కమిషనర్ ఎం.రవిసుధాకర్‌ను నియమించారు. అయితే పాలనాపరమైన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని విజయనగరం అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఇంటింటికి రక్షిత మంచినీరే మాలక్ష్యం



**బొబ్బిలి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**
ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించి సంపూర్ణఆరోగ్యం కలిగించడమే మాలక్ష్యమని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. మండలంలోని కింతలవాణి పేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగ నూతనంగా నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని ఆయన ప్రారంబించారు. ఈగ్రామానికి తాగునీరు ధీర్ఘకాల సంమస్యగా మిగిలి పోయిందని దానిని పరిస్కరించడానికి కృషిచేఏసామన్నారు. 27లక్షలతో తాగునీటి సరఫరాకు ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేసామన్నారు. అనంతరం నిర్వహించిన గడపగడకు కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెల్లి లబ్ధి పొందిన వివరాలు తో కూడిన పత్రాలను అందజేసారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పధకాలు అందజేసామన్నారు. ఈకార్యాక్రమంలో ఎంపిపి శంబంగి లక్ష్మి, వైకాపా మండలఅద్యక్షుడు శంబంగివేణుగోపాలనాయుడు, ఎంపిపిడిఓ అల్లు బాస్కరరావు, ఏఓ మజ్జి శ్యామసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బొంపల్లి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అప్పలరాజు



**గరివిడి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**
కొండపాలెం -4 ప్రాదేశిక నియోజక వర్గ సభ్యురాలు బొంపల్లి పద్మావతి, గరివిడి వైకాపా నాయకుడు బొంపల్లి వెంకటరావు కుటుంబాన్ని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మత్యశాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పరామర్శించారు. ఈ నెల 17న వెంకటరావు తల్లి బొంపల్లి నూకరత్నం మృతి చెందారు. ఈ నేపథ్యంలో మంత్రి సీదిరి అప్పలరాజు గరివిడిలో గల వెంకటరావు ఇంటికి వెళ్ళి స్వర్గీయ నూకరత్నం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయన వెంట గరివిడి వైకాపా నాయకులు వలిరెడ్డి లక్ష్మణ, ప్రాదేశిక సభ్యులు సర్పంచ్ పి.ప్రమీల, న్యాయవాదులు కొమర నిరంజన, కొమర దేవరాజు, స్థానిక నాయకులు ఉన్నారు. మంత్రి స్థానిక నాయకులతో కాసేపు రాజకీయ పరిస్థితుల ఇతర అంశాలపై ముచ్చటించారు.

## మేజర్ పంచాయతీ పరిస్థితి ఇలా ఉంటే ఎలా!



**భోగాపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**
భోగాపురం మేజర్ పంచాయతీ సమస్యలతో నిండిపోయిందని, మండల కేంద్రంలో పంచాయతీ పరిస్థితి ఇలా ఉంటే మండలంలో ఉన్న మిగత 21 పంచాయ తీల పరిస్థితి ఎలా ఉంటుందో అంటూ జనసేన పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్‌చార్జి లోకం మాదవి ఎద్దేవా చేశారు. నెల్లిమర్ల జనసేన పార్టీ నాయకురాలు లోకం మాదవి మేజర్ పంచాయతీ బోగాపురంలో పర్యటించారు. చెత్తాచెదారాలతో పేరుకుపోయిన బట్టి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే మండలంలో ఉన్న మిగత పంచాయతీల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుందన్నారు. గ్రామం మద్యలో ఉన్న బట్టి కాలువ నిర్మాణం పూర్తి చేయకపోవడంతో కాలువలోని మరుగునీరు పారక దోమలు వృద్ధి చెంది ప్రజలు అంటురోగాల బారిన పడుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు కూడా పూర్తిస్థాయిలో ప్రజలకు అందడం లేదని, పంచాయతీలో ఉన్న నిధులు కూడా దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలందరూ కలిసి పార్టీలకతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పల్ల రాంబాబు, పిడుగు జోగారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తా!

### శ్రామిక సంఘం నూతన అధ్యక్షుడు చిక్కాల గోవిందరావు



**నెల్లిమర్ల, అక్టోబరు 31 ప్రభాతవార్త :**
నెల్లిమర్ల జూట్ మిల్లు కార్మికుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తానని జూట్ మిల్లు శ్రామిక సంఘం నూతన అధ్యక్షుడు చిక్కాల వెంకట గోవిందరావు వెల్లడించారు. ఇటీవల జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో గోవిందరావు అధ్యక్షుడుగా ఎన్నికయిన తర్వాత జూట్ మిల్లు గేటు వద్ద తొలిసారిగా సోమవారం ఉదయం జరిగిన కార్మికుల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రామిక సంఘం నాయకుడు వరహాలరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడు చిక్కాల వెంకట గోవిందరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పట్ల తనకు పూర్తి అవగాహన ఉందని అన్నారు. గత 40 ఏళ్లుగా తాను మిల్లులో కార్మికుడుగా పనిచేస్తూ అధ్యక్ష స్థానానికి చేరుకున్నానని అన్నారు. తనకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన కార్యవర్గ సభ్యులకు, కార్మికులకు రుణపడి ఉంటానని అన్నారు. తన హయాంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్మికులకురావాల్సిన పిఎఫ్, గ్రాట్యుటీ, ఇఎస్ఐ, బోనస్ తదితర ఆర్థిక పరమైన చెల్లింపులకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గోవిందరావు స్పష్టం చేశారు. మిల్లు యాజమాన్యం దృష్టికి కార్మికుల తీసుకువెళ్తానని అన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండాలని, అలాగే విధులను అంకిత భావంతో నిర్వర్తించి ఉత్పత్తి పెంపుదలకు కృషి చేయాలని అన్నారు. కార్మికుల బంగారు భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సంఘం నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రపు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మద్దిల వెంకటరమణ, సంఘం ప్రతినిధులు వరహాలరెడ్డి, అప్పారావు, కందివలస రమణ, గాసాడ ప్రసాద్, దన్నాన శంకరరావు, రెడ్డి సన్యాసినాయుడు తదితరులు ప్రసంగించారు. కార్మికులు పాల్గొన్నారు.

## పోలీసుల సహకారంతో స్థలం అప్పగింత



**మెంటాడ, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన మెంటాడ మండల కాంప్లెక్స్ ఆవరణలో 54 సెంట్లు భూమిని కొంత మంది రైతులు టేకు చెట్లు వేసి కంచె ఏర్పాటు ఆక్రమణకు పాల్పడి ఉన్నారు. 186 సర్వేనంబర్‌లో 18,19,20,24 సబ్ డివిజన్లలో సుమారు మూడు ఎకరాల 52 సెంట్లు భూమిని సుమారు 40 ఏళ్ళ కిందట పది మంది రైతులు అప్పటికే రేటు ప్రాప్తికి మండల కాంప్లెక్స్ నిర్మాణానికి భూయజమానులు సంతకాలు చేసి ప్రభుత్వానికి అప్పగించారు. ఆ ప్రాంతంలో మండల కార్యాలయాలు నిర్మాణం జరిగి మండల పాలన కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల మెంటాడ సొసైటీకి గిడ్డంగి మంజూరు చేయడం జరిగింది. గిడ్డంగి నిర్మాణానికి స్థలం మండల కాంప్లెక్స్‌లో 54 సెంట్లు స్థలాన్ని సొసైటీ పేరుతో మండల తహశీల్దార్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ స్థలం ఖాళీగా ఉండటంతో మండల కాంప్లెక్స్‌కు ఇచ్చిన రైతులు ఇద్దరు టేకు మొక్కలు వేసి కంచె ఏర్పాటు చేసి స్థలాన్ని ఖాళీ చేసే ప్రసక్తి లేదని పట్టుబట్టారు. భూములు తీసుకునేటప్పుడు ప్రత్యామ్నాయంగా వేరే చోట స్థలం ఇస్తామని చెప్పిన అధికారులు మాట తప్పారని వారు ఆవేదన చెందుతున్నారు. దీంతో మండల తహశీల్దార్ ఆదిబాబు ఉన్నతాధికారులు దృష్టికి విషయం తలపగా జిల్లా జాయింట్ కలెక్టర్ చొరవ తీసుకుని బొబ్బిలి డిఎస్పీకి 24 గంటలలో స్థలాన్ని అప్పగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ఆదేశాల మేరకు ఆంధ్ర ఎస్.ఐ సిద్దార్థ్, మహిళా పోలీసులు, సచివాలయ పోలీసులు, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు సహకారంతో జెసిబి సాయంతో చెట్లును తొలగించే సమయంలో పలువురు మహిళా రైతులు అడ్డగించే ప్రయత్నం చేయగా అడ్డగించిన మహిళలను ఆంధ్రస్టేషన్‌కు తరలించి స్థలాన్ని అప్పగించారు. పూర్వం నుంచి ఆయా రైతులు ఆ భూమిపైన ఆదారపడి పశువులశాలలు వేసి జీవనం సాగిస్తున్నామని తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## జ్యోతిరావు పూలే విగ్రహ ప్రాంతంలో అభివృద్ధి పనులు

### – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) :**
నగరంలోని కలెక్టరేట్ ప్రాంతంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహ ప్రాంతంలో త్వరలో చేపట్టనున్న అభివృద్ధి పనులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పరిశీలించారు. ఆ ప్రాంతాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన డిజైన్‌లను, ల్యాండ్ స్కేప్‌ను అధికారులను అడిగి తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్ మాట్లాడుతూ నగరంలో అన్ని ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా జ్యోతిరావు పూలే విగ్రహం పక్కన సావిత్రిభాయి పూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు, మున్సిపల్ ఇంజనీర్ శ్రీనివాసరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
మంగళవారం, 01 నవంబర్ 2022

## పార్టీలకు అతీతంగా అభివృద్దే మా లక్ష్యం



**పార్వతీపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**
పురపాలక సంఘం చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి అద్యక్షతన నేడు కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన సర్వసభ్యసమావేశంలో అద్యక్షులుగా స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొనగా కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, అధికారుల సమక్షంలో జరిగిన సమావేశంలో పురపాలక సంఘం అభివృద్ధిపై సమగ్రంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా పలు వార్డులలో చేపట్టబోతున్న వివిధ అభివృద్ధి పనులు అంశాలతో కూడిన తీర్మానాన్ని సభలో చదివి వినిపించడం జరిగింది. పలు వార్డుల కౌన్సిలర్ సభ్యులు వార్డుల పరిధిలోగల చిన్న చిన్న సమస్యలు సభదృష్టికి తీసుకురాగా వాటిన్నింటినీ పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతోందని చైర్‌పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పురపాలక సంఘం సమగ్ర అభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో కృషి చేయడం జరుగుతుందని అందుకు పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా అన్ని వార్డులను పూర్తిస్థాయిలోలో కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐ.గున్నేశ్వరరావు, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వార్డు కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సబ్యులు, కమిషనర్ రామప్పలనాయుడు, ఎఇ ఆనంద్, అధికారులు పాల్గొన్నారు.

## 25 మందికి రక్తదానం!



**గజపతినగరం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**
గజపతినగరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 25 మంది రక్తదానం చేశారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలు పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సోమవారం గజపతినగరం సిఐ లెంక అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ఎస్.ఐ సి.హెచ్.గంగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు ప్రజలతో మాట పడాల్సి వస్తోంది : కౌన్సిలర్లు



**సాలూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ అద్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం ఉదయం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం పలు సచివాలయం పరిధిలో ఉన్న అభివృద్ధి పనులను సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంతో త్వరితగతిన పూర్తి చేయాలని అదికారులను చైర్‌పర్సన్ ఆదేశించారు. అనంతరం జీరో ఆవర్‌లో 16వ వార్డు కౌన్సిలర్ రాపాక మాదవరావు, పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ అదికారులపై ధ్వజమెత్తారు. తమ వార్డులలో ఉన్న సమస్యలను అదికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా అలసత్వం ప్రదర్శిస్తున్నారని దీంతో వార్డులలో ఉన్న ప్రజలతో మాటలు పడాల్సి వస్తోందని మండిపడ్డారు. పైలట్ వాటర్ స్కీమ్, వీదిలైట్లు పలు అభివృద్ధి పనుల సమస్యలు పరిష్కరించాలని చైర్‌పర్సన్ దృష్టికి కౌన్సిలర్లు తీసుకెళ్ళారు. దీంతో చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ వెంటనే సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలిచ్చారు. మున్సిపల్ కమిషనర్ హెచ్.శంకరరావు, వైస్ చైర్మన్లు జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్లు గిరి రఘు, గొర్లె వెంకటరమణ, జగన, పప్పల లక్ష్మణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం ఎన్ఎస్ఎస్ ర్యాలీ




**కురుపాం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**
జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా కురుపాంలో ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. సోమవారం కురుపాం జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు నినాదాలతో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ, ఎన్ఎస్ఎస్ గ్రూప్ కోఆర్డినేటర్ ఆకుల రామ్మోహనరావు, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఎన్.మురళీకృష్ణ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్ కళాశాలలో ఎమ్మెల్సీ ఓటు అవగాహన త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు విషయమై యుటిఎఫ్ జిల్లా అద్యక్షులు రమేష్ అవగాహన కార్యక్రమం కురుపాం జూనియర్ కళాశాలలో నిర్వహించారు.

## ఇ-పంట నమోదు రైతుల జాబితా



**బాడంగి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**
మండలంలో అన్నీ రైతు భరోసా కేంద్రాల్లో ఈ పంట నమోదు రైతుల జాబితా ప్రదర్శించడం జరిగిందని అనంతరం గ్రామ ప్రజాప్రతినిధులు పెద్దల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించి రైతులు జాబితానీ రైతుభరోసా కేంద్రం సిబ్బంది చదివి వినిపించడం జరిగింది. ఈ పంట నమోదులో ఏమైనా అభ్యంతరాలు, గ్రీవెన్స్‌లు ఉంటే నోట్ ఏసి గ్రీవెన్స్ చేయడం జరుగుతోందని వ్యవసాయాధికారి కె.శిరీష తెలిపారు. కార్యక్రమంలో రైతుభరోసా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా

## వారం రోజుల పాటు ఐక్యతా దినోత్సవ వేడుకలు

**విజయనగరం (ప్రభాత వార్త) :**
ఎం.వి.జీ.ఆర్ ఎన్.ఎస్.ఎస్.యూనిట్, ఫిట్ ఇండియా సెల్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఐక్యతా దినోత్సవంగా అక్టోబర్ 25 నుండి 31 వరకు జరుపుకుంది. ఐక్యతను పెంపొందించడానికి, ప్రతి వ్యక్తి సమగ్రతను, సామరస్యాన్ని పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వ్యాసరచన, వక్తృత్వం వంటి అనేక కార్యకలాపాలను నిర్వహించారు. ఎం.వి.జీ.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు మాన్సాస్ కరస్పాండెంట్ డా.కె.వి.ఎల్.రాజు సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులు అర్పించారు. విద్యార్థులు, సిబ్బందిని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో వీరోచిత పోరాటం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్పతనాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఈవెంట్ విజేతలకు సర్టిఫికెట్లు అందించి, పాల్గొన్న వారందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.వి.ఎల్. రాజు, స్టూడెంట్స్ డీన్ ఎస్.మోహన్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.షణ్ముఖరావు, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్ధార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శప్రాయుడు

ప్రభాతవార్త, విశాఖపట్నం



సర్ధార్ వల్లభాయ్ పటేల్ దేశ ప్రజలందరికి ఐక్యతా భావాని కలిగించిన మహోన్నతుడని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతి ఉత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పటేల్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్ జయంతిని అక్టోబర్ 31న జాతీయ ఐక్యతాదినోత్సవంగా జరుపుకుంటున్నట్టు చెప్పారు. దేశ ప్రజలందరికీ ఐక్యతాభావాన్ని కలిగించిన సర్ధార్ పటేల్ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు డిప్యూటీ కలెక్టర్ జ్యోతి మాధవి, అనిత, డిఎం అండ్ హెచ్ఓ కె.విజయలక్ష్మి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



62వ వార్డు నందు బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో సోమవారం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. దుర్గానగర్, త్రినాధపురం, ఏఎస్ఆర్ కాలనీ, ప్రకాష్‌నగర్ నందు సుమారు రూ.24లక్షలతో నిర్మించబోవు సీసీ రోడ్లు, సీసీ మెట్లు, డ్రైనేజీలకు పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనందరం ఆయన 518మందికి జగనన్న ఇళ్ళ పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతూ మునుపెన్నడూ లేని విధంగా మన జగనన్న ప్రభుత్వం దేశంలోనే అగ్రగామిగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో పీవీ సురేష్ స్థాయి సంఘం సభ్యులు మాజీ కార్పొరేటర్ పిళ్లా కన్నబాబు, సీనియర్ నాయకులు, భీశెట్టి గణేష్, నాయి బ్రహ్మణ సంఘం ప్రెసిడెంట్ సిహెచ్ అప్పలరాజు, సూర్యనారాయణ, జి లక్ష్మణరావు, కె వెంకటరత్నం అనుదీప్, స్పందన బాబురావు చంటి, బాలు, మసేనమ్మ, భారతి, మరియు సీనియర్ నాయుడు కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఆర్పిలు పాల్గొన్నారు.



## ఆరిలోవలో శివనామస్మరణతో హోరెత్తిన శివాలయాలు

ఆరిలోవ, అక్టోబర్ 31, ప్రభాతవార్త



కార్తీకమాసం మొదటి సోమవారం పురస్కరించుకొని ఆరిలోవ ప్రాంతాలోగల శివాలయాలు శివనామస్మరణతో మారోమ్రగాయి. స్థానిక 11వ వార్డు ఆరిలోవలో శ్రీ బాలా త్రిపుర సుందరి సహితమమ మల్లేశ్వరస్వామి ఆలయంలో వేకువజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకొని బారుల తీరారు. భక్తులు కొరకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు భక్తి శ్రద్ధలతో కార్తీకదీపాలు వెలిగించారు. మరికొన్ని శివాలయాల్లో మొదటి సోమవారం సందర్భంగా భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాటు చేశారు.

## పరమేశ్వరుని సన్నిధిలో మేయర్ దంపతులు



కార్తీక మాసంలో శివారాధన చేస్తే సర్వ పాపాలు నశిస్తాయని నగర మేయర్ హరివెంకటకుమారి పేర్కొన్నారు. కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించుకొని స్ధానిక 11వ వార్డు ఆరిలోవ కైలాసనగర్‌లో ఉన్న గౌరీ పరమేశ్వర ఆలయంలో మహాశివున్ని దర్శించుకొని మేయర్ దంపతలు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మేయర్ దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు.

## రాష్ట్రీయ ఏక్తా దివాస్ పరుగు, ప్రతిజ్ఞ చేసిన జిల్లా పోలీసులు

### జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమి శాలి

అనకాపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త



అనకాపల్లి నాలుగు రోరడ్ల జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ మరియు జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది మరియు అధికారులతో రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించిన జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషి గా పిలువబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతిని దేశ ఐఖ్యతను పెంపొందించడం మరియు భారతతదేశ చరిత్రకు సర్దార్ వల్లభాయి పటేల్ చేసిన కృషి గురించి అవగాహన కల్పించడం ఈ వేడుక ప్రధాన లక్ష్యం అనేక రాచరిక రాష్ట్రాలను భారత యూనియన్‌లో చేరేలా చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించిన భారతదేశ మొదటి హోం మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ జాతీయ ఐక్యత దినోత్సవం లేదా రాష్ట్రీయ ఏక్తా దివాస్‌ను జరుపుకుంటామన్నారు. రాష్ట్రీయ ఏక్తా దివాస్ పరుగు అనకాపల్లి టౌన్ పోలీసులు, విద్యార్థులు, ప్రజలు రింగ్‌రోడ్డు జంక్షన్ వరకు పోలీసులు విద్యార్థులతో పరుగు తీసి నాలుగరోడ్ల జంక్షన్లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ నిర్వహించారు. దిశా డిఎస్‌పి మళ్ళ మహేశ్వరరావు, ఇన్స్పెక్టర్ మోహన్‌రావు, రవికుమార్, శ్రీను, రాజు, రామకృష్ణారావు, వెంకట్రావు ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారంభం

ఆరిలోవ, అక్టోబర్ 31, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు ఇందిరానగర్‌లో ఉన్న దశరధ రామాలయం నందు మణికంఠ మిత్ర బృందం ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప మాల ధరించిన స్వాములకు, భవీనాలకు నిత్య అన్నదాన ప్రసాద కార యక్రమం ప్రారంభించారు. స్వామివారి ప్రసాదం స్వీకరించేందుకు వివిధ ప్రాంతాల నుండి స్వాములు, భవానీలు అధిక సంఖ్యలో హాజరై ప్రసాదం స్వీకరించారు. నేటి నుండి 45 రోజుల పాటు ఈ అన్నదాన కార్యక్రమం జరుగునని, స్వాములు తప్పనిసరిగా నిత్య అన్నదాన కార్యక్రమం పాల్గొన్నాలని మణికంఠ మిత్ర బృందం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వేమన శ్రీనివాసరావు, మణికంఠ ప్రసాద్, నింగిబోతు శ్రీనివాసరావు, వాసు గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి ఆటలు అవసరం

### జీవీఎంసీ మినిస్ట్రీస్ ఎంప్లాయీస్‌కు రిక్రియేషన్ క్లబ్ ప్రారంభించిన మేయర్ గొలగాని హరి వెంకటకుమారి వెల్లడి

విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



ఆటలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి వెల్లడించారు. సోమవారం జీవీఎం సీ ప్రధాన కార్యాలయం సెల్లార్‌లోని ఏర్పాటు చేసిన జీవీఎంసీ ఎంప్లాయీస్ ఆఫ్ మినిస్టీరియల్ సర్వీసెస్(జెమ్స్) అసోసియే షన్ రిక్రియేషన్ క్లబ్‌ను కమిషనర్ రాజా బాబు, డిప్యూటీ మేయర్ శ్రీధర్‌తో కలసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మే యర్ మాట్లాడుతూ, ఉద్యోగులలో ఉద యం నుంచి సాయంత్రం వరకు పని ఒత్తిడి లేనవడంతో పాటు కదలకుండా ఒకేచోట ఉండటంతో శారీరక సమ స్యలు ఏర్పడి, అనారోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితులుంటాయన్నారు. సాయంత్రం ఆట విడుపుగా కొంత విరామం తీసుకునేందుకు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల వినతి మేరకు గతంలో వున్న రిక్రియేషన్ సెంటర్‌ను పున: ప్రారంభించడం జరిగిందని ఆమె వివరించారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, కమిషనర్ రాజాబాబు, డిప్యూటీ మేయర్ శ్రీధర్‌లు క్యారమ్స్ ఆడారు. అదనపు కమిషనర్లు డాక్టర్ సన్యాసి రావు, ఏవీ రమణి, డీపీఓ మణిరాం, జీవీఎంసీ ఎంప్లాయీస్ ఆఫ్ మినిస్టీరియల్ సర్వీసెస్ (జెమ్స్) అసోసి యేషన్ ప్రతినిధులు నాగేంద్ర, రామనారాయణ, రమేష్, బాబూరావు, పద్మజ, సురేష్, పాల్గొన్నారు.

## నాటి రాజన్న సుపరిపాలనను మరిపించిన నేత సీఎం జగన్ : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు





కె.కోటపాడు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

రొంగలినాయుడు పాలెం గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రనభుత్వ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పర్యటించి మన బడినాడు-నేడు ఫేజ్-117,50లక్షల రూపాయలతో ఆధునీకరించి పనులను ప్రారంభం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో ఏర్పాటు చేసిన అత్యాధునిక సౌకర్యాల పట్ల హార్షం వ్యక్తం చేశారు. తక్షణ గ్రామీణాభివృద్ధి పనుల నిమిత్తం 20లక్షల రూపాయల నిదులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. గత ప్రభుత్వం వేసిన ఛిద్రమైన రోడ్లకు పూర్తి స్థాయిలో నవీకరణకు ఆదేశాలు జారీ చేసి గతం తాలుకు నాయకుల పని తీరును ఎండగట్టారు. కాలనీల డ్రైనేజీ నిర్మాణాలకు ప్రతిపాదనలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు





అల్లిపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా విన్నవించారు. వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిస్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, ఆళ్ల లీలావతి, శ్రీనివాస్, పి ఉషశ్రీ చల్లా రజిని ఈశ్వరరావు కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు వార్డు అధ్యక్షులు నీలి రవి, పైడి రమణ, డైరెక్టర్ నూకరాజు, సీనియర్ నాయకులు అంబటి శైలేష్, వసంతల అప్పారావు, చిరంజీవి, సునీల్, రాఘవులు సదరం జ్యానేశ్, కె చిన్నా కృపా తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ శాశ్వత గృహ వసతి కల్పించడమే మన జగనన్న ప్రభుత్వం లక్ష్యం

### -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్





అల్లిపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

61వ వార్డు నందు కొణతాల సుధా ఆధ్వర్యంలో పశ్చిమ నియోజవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రియదర్శిని కాలనీ నందు సుమారు 6.2లక్షల రూపాయల సాధారన నిదులతో నిర్మించబోవు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. తదనంతరం 1062మంది కి జగనన్న ఇళ్ల పట్టాలు పంపినీ చేశారు. ఆనందకుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి శాశ్వతంగా నివాస సదుపాయం కల్పించి వారిని ఆర్ధికంగా సామాజికంగా అభివృద్ధి చేయడమే జగనన్న ప్రభుత్వం లక్ష్యం ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో దాడి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పిళ్లా కన్నబాబు, పిలక రామ్మోహన్‌రెడ్డి, కొల్లి నూకరెడ్డి, 90వార్డు నాయకులు నమ్మి శ్రీను, సి హెచ్ సత్యనారాయణ (పండు) చట్టి నూకరాజు, ఏపిడి పద్మావతి, సి ఓ సుధాకర్ మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు , సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

## భూకబ్జాలపై ఉన్న శ్రద్ధ పులిని పట్టుకోవడంపై లేదు

### టీడీపీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి అక్టోబర్ 31, ప్రభాతవార్త



బెంగాల్ టైగర్ తూర్పుగోదావరి జిల్లా నుండి పాద యాత్ర మొదలుపెట్టి ఉత్తరాంధ్రలో పర్యటనలో ఆవులు దూడలు గొర్రెలు మేకలు చంపుకు తింటున్న జిల్లా మంత్ర లకు చలనం లేదని రైతులు పొలాల్లోకి వెళ్ళడానికి భయ భ్రాంతులు చెందుతున్న గుడివాడ అమర్నాథ్‌కు బూడి ముత్యాలనాయుడుకు బొత్స సత్యనారాయణ అధికారు లకు ఆదేశాలు ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్య వైఖరితో ఉన్నా రని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్‌రావు మంత్రులపై ఘాటుగా విమర్శించారు. గత మూడు నెలలుగా పులి సంచిరిస్తున్న ట్లుగా నిర్ధారణ చేయడానికి తప్ప పులిని పట్టుకోవడానికి ప్రత్యేకమైన శిక్షకు లను రప్పించడంలో మంత్రులు శిక్షకులను రప్పించడంలో మంత్రులు అధికారులు వైఫల్యం చెందారని నాగజగదీష్ మండిపడ్డారు. 34వేల ఎకరాలు ప్రభుత్వానికి ఒక్క రూపాయి తీసుకోకుండా భూములు ఇచ్చిన అమరావతి రైతుల పాదయాత్రను విచ్ఛన్నం చేయడంలో ఉన్న శ్రద్ధ మంత్రులకు పులిని పట్టుకోవడానికి జిల్లా మంత్రులుగా ఒక్క నిమిషం కూడా సమీక్ష చేయడం లేదని జిల్లాలో భూములు, చెరువులు, కొండలు, వాగలు, ఇసుక, గ్రావల్, దోచుకోవడంలో ఉన్న శ్రద్ధ పులిని పట్టుకోవడంలో చూపిస్తు రైతులకు నష్టం కలిగేది కాదని అటవీ శాఖ అధికారులు రైతులకు నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని ప్రజలను చంపే వరకు ప్రభుత్వంలో చలనం రాదా అని నాగజగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా మంత్రులు బాద్యత వహించి పులులను పట్టుకోవడంలో నైపుణ్యం ఉన్న వ్యక్తులను రప్పించే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు.

## కృష్ణా కాలేజ్‌లో ఏక్తా దివాస్ పురస్కరించుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులు

అల్లిపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త




డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పధకం ఆధ్వర్యంలో సోమవారం కళాశాల ఆవరణంలో ఏక్తాదివాసను పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల జాతీయ సేవా పధకం అధికారులు డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు డాక్టర్ వి రత్న భారతి, డాక్టర్ వి సుధీర్ డాక్టర్ టి శామ్యూల్ డేవిడ్ రాజ్ పాల్గొని సర్దార్ వల్లబాయ్‌పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపకులు పాల్గొని సమైఖ్యత ప్రతిజ్ఞ చేశారు.

## రూ. 19.50 లక్షలతో బీటీ రోడ్డు, కాలువలకు శంకుస్థాపన

ఆరిలోవ, అక్టోబర్ 31, ప్రభాతవార్త



జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవ లక్ష్మీనగర్‌లో సోమవారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో బీటీ రోడ్లు, కాలువలుకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరై పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెలలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ప్రజలు రోడ్లు, కాలువలు వేయించాలని విజ్ఞప్తి చేయడంతో అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి రూ. 19.50 లక్షలతో బీటీ రోడ్లు, కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ ఏఈ అప్పాజీ, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, వైకాపా నాయకులు శిరీషా, బేత దుర్గారావు, బి. వెంకటరెడ్డి, పిల్లి వీర్రాజు, బాబురావు, పుణ్యవతి, దేవి, బేగం పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మద్దిలపాలెం బ్రాంచ్
డి.నెం.54-11-59/2, డా॥ వి.ఎస్. కృష్ణా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఎదురుగా, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ఇ-మెయిల్ ఐడి: ubin0558711@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

1. **శ్రీమతి అంబటి అనురాధ,** డి.నెం. 49-48-4, ఎస్‌జిజిఒ'స్ కాలనీ, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016.
2. **శ్రీ అంబటి సూర్యనారాయణ,** డి.నెం. 49-48-4, ఎస్‌జిజిఒ'స్ కాలనీ, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016.

డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా మద్దిలపాలెం బ్రాంచ్ నందలి **శ్రీమతి అంబటి అనురాధ** అనే పేరున గల మీ ఖాతాను తేది **29.12.2021**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 29.12.2021 నాటికి ఈ క్రింద చూపిన విధముగా **రూ.15,73,723.45 (అక్షరాల పదిహేను లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల ఇరవై మూడు రూపాయలు మరియు నలభై ఐదు పైసలు)** బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం చెల్లించవలిసిన బకాయి (రూ॥) |
|---|---|---|
| హౌసింగ్ లోన్ | రూ. 18,00,000/- | రూ. 15,73,723.45 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ.15,73,723.45 (అక్షరాల పదిహేను లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల ఇరవై మూడు రూపాయలు మరియు నలభై ఐదు పైసలు)** మరియు తేది. 30.12.2021 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నల్లపాడు గ్రామం, బ్లాక్ నెం. 3, సమీప డి.నెం. 2-16-83, డి.నెం. 256 & 273, మొత్తం 7937. 6 చ॥గ॥ లేదా 6636.62 చ॥మీ॥ (ఎ. 1.64 సెంట్లు) స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 40.5 చ॥గ॥ లేదా 33.86 చ॥మీ॥ వాటాతో "స్కై లార్క్ టవర్స్", 2వ అంతస్తులో 1000 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) ప్లింత్ ఏరియా గల డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం. 301. **స్థలానికి హద్దులు:** తూర్పు: చేబ్రోలు గాంధీ చౌదరి యొక్క ఆస్తి, దక్షిణం: రోడ్డు, పడమర: చేబ్రోలు రామయ్య అమ్మిన ఆస్తి సరిహద్దు 607'-3" క్రాస్ డిట్టో సరిహద్దు 33'-0", ఉత్తరం: పంచుమర్తి వెంకటరామయ్య కుమారుల యొక్క ఆస్తి. **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: మెట్లు మరియు శూన్యాకాశం.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.

2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.

3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్నీ ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

**తేది: 31.05.2022, స్థలం: విశాఖపట్నం** **సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

## ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివస్



మాధవధార, అక్టోబర్ 31 (ప్రభాతవార్త): తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో 31న మన భారతదేశ మొట్టమొదటి ఉపప్రధానమంత్రి, ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని నేషనల్ యూనిటీ డే అనగా రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను జరిపారు. మొట్టమొదటిగా కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణ్ రావు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందంతో జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల ఎన్సిసి విద్యార్థులు యూనిటీ రన్లో పాల్గొన్నారు. జాతీయ సమైక్యత కోసం అందరం పాటుపడాలని, దేశభక్తిని చాటుకొని భారతదేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడాలని, అందరం కలిసి ఉంటే ఏ పనైనా చక్కగా చేయవచ్చని, కలిసి ఉండడమే ఒక బలమని శశి భూషణరావు విద్యార్థులకు సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవ మణి ఎన్సిసి ఆఫీసర్ ఎం.ఉదయ్‌కిరణ్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూర్యనాయుడు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## నడక వాటి ఉపయోగంపై వ్యాసరచన పోటీలు



మాధవధార, అక్టోబర్ 31 (ప్రభాతవార్త): డాక్టర్ అల్వార్ దాస్ పుట్టినరోజు శుభ సందర్భంగా వాకర్ సెంటర్ నేషనల్ డే పురస్కరించుకొని మహిళా వాకర్స్ మాధవధార క్లబ్ ఆధ్వర్యంలో బాలభాను విద్యాలయంలో నడక వాటి ఉపయోగంపై వ్యాసరచన పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి బాలభాను ప్రధానోపాధ్యాయురాలు ఎస్వీ శుభశ్రీ ఉప ప్రధానోపాధ్యాయులు టి మనోరమణి వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ రమణ రావు టీచర్స్ సిహెచ్ ప్రవీణ జ్యోతి, మహిళా వాకర్స్ సభ్యులు అధ్యక్షులు డి శిరీష కే మాధవి ఎం శేషమని సిహెచ్ వరలక్ష్మి రాధా మాధవి లత లక్ష్మి జైశ్రీ పాల్గొన్నారు. ప్రథమ బహుమతి సుదీప్తి టెన్త్ క్లాస్ ద్వితీయ బహుమతి పీ పునీత్ తొమ్మిదవ తరగతి తృతీయ బహుమతి పి అభి 10వ తరగతి, మనోహర్ సాయి లావణ్య లకు కన్సొలేషన్ బహుమతి అందజేశారు.

## జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయండి



మాడుగుల అక్టోబర్ 31 (ప్రభాతవార్త): జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయవలసిందిగా జూనియర్ జడ్జ్ కం చైర్మన్ మండల లీగల్ సర్వీస్ కమిటీ మాడుగుల వారు ప్రధాన న్యాయమూర్తి డి.ఉమాదేవి తెలిపారు. మాడుగుల కోర్టు ప్రాంగణంలో సోమవారం న్యాయవాదులతో, పోలీస్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ నవంబర్ 12న జరుగుతున్న మెగా లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని తెలిపారు. న్యాయవాదులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ రాజధాని కావాలంటూ గర్జించిన విద్యార్థి భేరి

### వేలాదిగా తరలి వచ్చిన విద్యార్థులు -రాజధాని కోసం ఉద్యమిస్తామంటున్న విద్యార్థులు



చోడవరం అక్టోబర్ 31 (ప్రభాతవార్త): రాష్ట్ర వికేంద్రీకరణ, విశాఖ రాజధాని కాంక్షిస్తూ సోమవారం చోడవరం నిర్వహించిన విద్యార్థి భేరి రాజధాని కావాలంటూ గర్జించింది. వేలాదిగా తరలి వచ్చిన విద్యార్థులు రాజధాని కోసం ఉద్యమిస్తామంటూ ప్రతిన పూనారు. చోడవరం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షుడు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ నేతృత్వంలో జరిగిన ర్యాలీ విశాఖ రాజధానిని నినదించింది. తొలిత విద్యార్థులందరూ శివాలయం వద్దకు చేరుకోగా వారిని ఉద్దేశించి అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డా.బి.సత్యవతి, ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ విశాఖ రాజధాని ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం రాజధానికావాలంటూ పెద్ద ఎత్తున రికార్డులు ప్రదర్శిస్తూ చోడవరం పట్టణ పురవీధుల్లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కొత్తూరు జంక్షన్ నుంచి అర్బీసీ కాంప్లెక్స్ మీదుగా డిగ్రీ కళాశాల వరకు జరిగిన ఈ భారీ ర్యాలీ అనంతరం డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభవద్దకి చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో అనకాపల్లి ఎంపీ బి సత్యవతి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మన ముఖ్యమంత్రి జగన్ ఉద్దేశమని చెప్పారు. అలాగే విశాఖ రాజధాని ద్వారా నెలకొబాటు ఈ ప్రాంతం ఎంత అభివృద్ధి చెందగలరని విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించగలవని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ విశాఖ రాజధాని కోసం ఉద్యమించాలన్నారు. జేఏసీ కన్వీనర్ న్యాయవాది డేవిడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ అనాదిగా ఉత్తరాంధ్ర వెనుకబడి పోతుందని చిరకాల అనాదిగా మిగిలిపోతుందేమో అని భయంగా ఉందని చెప్పారు. ఇప్పటివరకు పాలకులు హైదరాబాద్ ని అభివృద్ధి చేసి ప్రాంతాల వెనుక పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్ ఆలోచన సరళితో వికేంద్రీకరణ ద్వారా మూడు ప్రాంతాలు అభివృద్ధి చేయాలని భావిస్తుంటే కొన్ని పక్షాలు అడుగుతున్నాయని మరి ఉత్తరాంధ్ర ముఖ్యంగా విశాఖ ఇంకెప్పుడు అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. మన ప్రాంతానికి చెందిన వారే మన ప్రాంత అభివృద్ధికి నిరోధకులుగా తయారవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు రాజధాని కోసం ఉద్యమించి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విశాఖ రాజధాని ఆవశ్యకతను వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జేఏసీ కన్వీనర్ ఆర్.ఆర్.ఆర్.కే, ఉప కన్వీనర్ దేవుడుబాబు, చొక్కాకుల వెంకటరావు, జేఏసీ ప్రతినిధులు డిఎస్ ప్రసాద్ దేవుడు మాస్టారు, హాలో విద్యార్థులు విశాఖ రాజధాని ఆవశ్యకతపై మాట్లాడుతూ ఎలాగైనా సరే విశాఖ రాజధాని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చోడవరం జేఏసీ ప్రతినిధులు వివిధ కళాశాల పాఠశాలలకు చెందిన యాజమాన్య ప్రతినిధులు అధ్యాపకులు పెద్ద ఎత్తున విద్యార్థులు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివాలయం వద్ద పోటెత్తిన భక్తులు

### శివనామ స్మరణతో హోరెత్తిన దేవాలయాలు



మాడుగుల అక్టోబర్ 31 (ప్రభాతవార్త): కార్తీకమాసం తొలివారం సోమవారం శివనామస్మరణతో శివాలయాలన్నీ మారుమోగాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు శివాలయం వద్ద పోటెత్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఉచిత ప్రసాదాన్ని పంపిణీ చేశారు. మాడుగుల గల ఉబ్బలింగేశ్వర స్వామి కృష్ణ బూపల్లేశ్వర స్వామి స్వర్గ లింగేశ్వర స్వామి, భీమలింగేశ్వర స్వామి వాసవి శివాలయం తదితర ప్రాంతాల్లో భక్తులు తాకిడి కనిపించింది. మాడుగుల మండలం ఏం కోడూరు కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో భక్తుల తాకిడి మనం ఎక్కువగా కనిపించింది ఇక్కడ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు అలాగే మండలంలో గల అన్ని శివాలయం తొలి సోమవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.

## ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు కల్పనే జగనన్న ధ్యేయం

ముంచంగిపుట్టు, అక్టోబర్ 31 ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగనన్న కృషి చేస్తున్నారని వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్ అన్నారు. మండలంలో గల దాబ్రెల పంచాయితీ పెద్దపీట గ్రామంలో సోమవారం హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లులో భాగంగా ప్రధానమంత్రి గ్రామీణ అవాస్ యోజన ద్వారా మంజూరైన 33 ఇళ్లకు వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, ఎంపీడీవో కిరణ్‌కుమార్‌లు కొబ్బరికాయలు కోటి శంకుస్థాపన చేశారు. గునపాలు పట్టి గోతులు తీశారు. గృహాలు మంజూరైన లబ్ధిదారులతో మాట్లాడి సకాలంలో ఇళ్లు పూర్తి చేసు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ నవరత్నాలలో భాగంగా ఇచ్చిన ప్రతీ హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేరుస్తారని, ప్రతీ పేదవాడికి సంక్షేమ ఫలాలతో పాటు ఇళ్లు మంజూరు చేసి నిర్మించి ఇస్తున్నారని అన్నారు. గతంలో జన్మభూమి కమిటీలకే ఇళ్లు మంజూరయ్యాయని, ప్రస్తుతం ప్రభుత్వ పాలనలో అర్హులు అయితే చాలు పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘునాథ్, వైసీపీ నేతలు లక్ష్మణ్, దామోదరం, గౌరి, అధికారులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శివాలయంలో పూజలు



పద్మనాభం, అక్టోబర్ 31 ప్రభాతవార్త

పద్మనాభం మండలం పద్మనాభం గ్రామంలో ఉన్న శివాలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని భక్తులు వేకువజామునే శివాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయాన్ని పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి ఆలయం చుట్టూ విద్యుత్ వెలుగులను అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. అర్చకులు భక్తులకు ప్రత్యేక అభిషేకాలను చేశారు. మండలంలో ఉన్న పలు గ్రామాల నుండి భక్తులు తరలి వచ్చారు.

## నేరోడివలసలో బోర్ పనులు ప్రారంభం



జి.మాడుగుల, అక్టోబర్31, ప్రభాతవార్త

సోమవారం ఉదయం మండలంలో ఉన్న నేరోడివలస గ్రామం లోని జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా మంజూరు చేసిన బోరును సర్పంచ్ కీముడు రాంబాబు, ఎంపిటిసి మత్స్యరాస విజయ కుమారి, పిఎసిఎస్ చైర్మన్ నుర్మని మత్స్యకొండం నాయుడు, వార్డ్ మెంబర్ జవ్వాది పద్మావతి వేణుబాబు తదితరులు, గ్రామస్తులు లాంఛనంగా ప్రారంభించారు.

## వీఆర్వోలపై పని భారం పెంచొద్దని వినతి

గూడెంకొత్తవీధి సెప్టెంబర్ 31 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాజ్‌కుమార్‌కు మండల పరిధిలో పనిచేస్తున్నటువంటి వీఆర్వోలు వినతిపత్రం అందించడం జరిగింది. వివరాల్లోకి వెళితే వీఆర్వోలకు ఇతర శాఖల పనులు అప్పగించి పనిభారం పెంచవద్దని కోరుతూ గ్రామ రెవెన్యూ అధికారులు సోమవారం తహశీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వీఆర్వోలు దేశ గిరి పద్మ, కుమారి, జోగులమ్మ, పెంటారావు మాట్లాడుతూ సమయపాలన లేకుండా విధులు నిర్వహించడం వలన మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నామని, తద్వారా ప్రభుత్వ పనులు ప్రాధాన్యత క్రమంలో పనిచేయుటకు ఇబ్బంది కలుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వైఎస్సార్ నవవరత్నాలు పథకంలో లబ్ధిదారులను గుర్తించి లేఅవుట్లు ప్లాట్లను వేసి లబ్ధిదారులకు అప్పగించే పనులపై వీఆర్వోలు గత రెండు సం.గా రాత్రి పగలు సమయపాలన లేకుండా పనిచేశామన్నారు. నవరత్నాల లబ్ధిదారులకు ఈ కేవైసీ, రెవెన్యూ అజమాయిసి, వ్యవసాయ ఈక్రాప్, ఓటర్ ఐడికి ఆధార్ లింక్ 6బి ఫారాలు సేకరించుట, నిత్యం కుల ఆదాయ ఇతర ధృవీకరణ పత్రాలు సిఫార్సు, స్పందన అర్జీలు సమయంలో దర్యాప్తు చేసి అధికారులకు సమర్పించుట వంటి పనులు ప్రాధాన్యత క్రమంలో కాకుండా వెంట వెంటనే చేయాలని అధికారులు వీఆర్వోలపై ఒత్తిడి తేవడంతో మానసికంగా ఒత్తిడికి గురై అనారోగ్య పాలవుతున్నామని ఆవేదన చెందారు. ఇతర శాఖల పనులపై వీఆర్వోలకు మినహాయించాలన్నారు. అత్యవసర సమయాలలో తప్ప మిగిలిన సమయాల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 5:30 వరకు విధులు నిర్వహిస్తామని సెలవు రోజుల్లో పండుగ రోజుల్లో పనిచేయలేమని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## బలడ సిందిపుట్టులో బాదుడే బాదుడు కార్యక్రమం



ముంచంగిపుట్టు, అక్టోబర్ 31 ప్రభాతవార్త

మండలం జర్జుల పంచాయితీ బలడ సిందిపుట్టు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామాలలో పర్యటించిన ఎక్కడ అభివృద్ధి లేదని సమస్యలే దర్శనం ఇస్తున్నాయని బలడ సిందిపుట్టు గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించాలని అదే విధంగా మంచినీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామాలలో కనీసం సిసి రోడ్డు, డ్రైనేజ్ మంచినీటి సమస్యలు పరిష్కరించలేని దుస్థితిలో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఉందని ప్రజలందరు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయడం మార్చిన జగన్ ప్రభుత్వమని గిరిజన పక్షపాతి అని గొప్పలు చెప్పడానికే తప్ప గిరిజనులకు చేసిందేమీ లేదనీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించడం చాలా దుర్మార్గమని రాష్ట్రంలో ప్రజలందరు వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలవటం ఖాయమని నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారని గడప గడపకు మన ప్రభుత్వం అని వైసిపి ప్రభుత్వ ఎమ్మెల్యేలు గ్రామాలలో వెళ్ళి సమస్యలు పరిష్కరించలేని స్థితిలో ఉన్నారని పాంగి శాస్త్రి బాబు అన్నారు. అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ శాస్త్రిబాబు, టిడిపి మండల సీనియర్ నాయకులు నీలకంఠం పాత్రో, చిరంజీవి, కె.రామదాసు, సూర్యనారాయణ అర్జున్, కె.ధన్ను, వి.మహాదేవ్ పి.సుంకర్రన్న, బి.సోద, సోమార, మాజీ సర్పంచ్ డాల్లిమ్మ, నొందో, తింగరు, చందర్ గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భారీగా తరలి వచ్చిన భక్తులు

### కిటకిట లాడిన శివ కేశవ ఆలయాలు

రావికమతం, అక్టోబర్ 31 ప్రభాతవార్త

మండలంలో గల మేజర్ పంచాయితీ కొత్తకోట గ్రామంలో ఉన్న శ్రీ శివ కేశవ ఆలయ ప్రాంగణం అంతా కార్తీక సోమవారం దృష్ట్యా సర్వ సుందరంగా అలంకరణ చేశారు. చుట్టూ పక్కల గ్రామాల నుండి భక్తులు యావన్మంది కూడా పాల్గొన్నారు. వేకువ జాము 4గం.ల ప్రాంతం నుండి కూడా భక్తులకి అభిషేకాలు, దర్శనాలు ప్రారంభం అయ్యాయి. కార్తీక సోమవారం దృష్ట్యా అర్చకులు విశేష పూజలు నిర్వహించడం జరిగింది. భక్తులు ఇబ్బంది కలగకుండా కమిటీ వారు వాహనాలు పార్కింగ్, ఆలయ ప్రాంగణంలో బారికెట్లు ఏర్పాటు చేసి భక్తులకి త్రాగునీరు సదుపాయం ఏర్పాటు చేశారు. గుడి ప్రాంగణంలో ప్రసాద వితరణ చేశారు.

## అందరం ఐక్యంగా ఉందాం మన ఐక్యతను చాటి చెబుదాం

### అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త

మనమందరం ఐక్యతగా ఉంటూ మన ఐక్యతను దేశానికే కాకుండా ప్రపంచానికి చాటిచెప్పాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పటేల్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి హెూం శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని గుర్తు చేసారు. నేడు ఆయన 147వ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జయంతి వేడుకలను, సమైక్యతా ర్యాలీలను నిర్వహించు కుంటున్నామన్నారు. దాదాపు 565 స్వయం పాలక రాచరిక రాష్ట్రాలను 1947 భారత స్వాతంత్ర్య చట్టం ద్వారా విలీనం చేసేందుకు ఒప్పించిన ఘనత ఆయనదన్నారు. స్వతంత్ర దేశంలో జాతీయ సమైక్యత పట్ల అతని గల నిబద్ధత,స్ఫూర్తికి భారతదేశపు ఉక్కు మనిషి అనే పేరు తెచ్చిపెట్టిందని గుర్తు చేశారు. అటువంటి మహనీయుని కృషి, దీక్ష, పట్టుదలను స్మరించుకుంటూ దేశ సమగ్రతకు, ఐక్యతకు, భద్రతకు మనమంతా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి రామ మోహన్ రావు, జిల్లా పౌర సంబందాలాదికారి పి.గోవింద రాజులు, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ స్థాయిల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు



పాడేరు, అక్టోబర్31, ప్రభాతవార్త

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి జిల్లా శాఖ ప్రెసిడెంట్ సుమిత్ కుమార్ మరియు ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ రెడ్ క్రాస్ వైస్ ప్రెసిడెంట్ రోణంకి గోపాల కృష్ణ ఆదేశాలమేరకు ఏపిటిడబ్ల్యు పాడేరు జూనియర్ కాలేజీలో విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు జరిగాయి. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి జిల్లా వైస్ చైర్మన్ ఎస్.గంగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ బాబు, విద్యార్థులకు దగ్గరుండి బ్లడ్ గ్రూప్ చెక్ చేసి, విద్యార్థుల యొక్క గ్రూప్ తెలియ జేయడం జరిగింది. సుమారు 62 మందికి బ్లడ్ గ్రూప్ టోకెన్స్ ఇవ్వడం జరిగింది. మరికొంత మందికి త్వర లోనే బ్లడ్ గ్రూప్ పరీక్షలు చేస్తామని సెక్రటరీ ఈశ్వరరావు తెలిపారు. లైఫ్ మెంబెర్ లోహితాస్, ఎఎన్ఎం భాగ్యలక్ష్మి, బ్లడ్ బ్యాంక్ సూపర్ వైజర్ రాజబాబు, టెక్నీషియన్ అప్పారావు, జూనియర్ రెడ్‌క్రాస్ టీమ్‌లీడర్స్ రాహేలు, ఇంద్ర, భారతి కోఆర్డినేటర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

పాడేరు, అక్టోబర్31, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రం పాడేరు పట్టణంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ చేసి వ్యవస్థాపక దినోత్సవంను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అల్లూరి జిల్లా కన్వీనర్ జల్లి రాజుబాబు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న బొం బాయిలో లాలా లజపతిరాయ్ తదితర నాయకుల ఆధ్వర్యంలో స్థాపించబడింది. బిజెపి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 చట్టాలుగా ఉన్నటువంటి కార్మిక హక్కులు కార్మిక చట్టాలని నాలుగు కోడ్లుగా కుదించిన కార్మిక వ్యతిరేక విధానాలని ఏఐటీయూసీ మొదటి నుండి ఖండిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్నది. అలానే కార్మికులకు వేతనాలని సమాన పనికి సమాన వేతనాలను ఇవ్వడం లేదని. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికుల పక్షాన ఏఐటియూసి పోరాడుతున్నదని అన్నారు. బీజెపి ప్రభుత్వం కార్మికు లకు అన్యాయం చేస్తూ కార్పొరేట్ శక్తులకు భారతదేశాన్ని తాకట్టపెడుతుందని అన్నారు. 32 మంది అమరవీరులతో తమ నెత్తుటి పునాదుల మీద ఏర్పడిన విశాఖ ఉక్కు అయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పోస్కో వంటి కార్పొరేట్ కంపెనీలకి అమ్మేయడాన్ని ఏఐటియూసి వ్యతిరేకిస్తూ సుదీర్ఘ కాలంగా పోరాటం నిర్వహిస్తునాదని అన్నారు. రానున్న కాలంలో దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసుకొని బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడుతమని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని బిజెపి లాంటి నిరంకుశ పాలనను ఎండకడతామని కార్మిక వర్గ పక్షాన బిజెపి ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయ కులు సింగరకొండ, ఏఐటీయూసీ అల్లూరి జిల్లా కో-కన్వీనర్ అమర్, ఏఐటీయూసీ జిల్లా నాయ కులు గొంతిని నూకినాయుడు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మువ్వలి లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రాజశేఖర్, ఆటో యూనియన్ నాయకులు హరి, రేమో శ్రీను, ప్రసాద్, రమేష్, నరేష్, వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ నాయకులు ఎస్. వరలక్ష్మి, జి.మచ్చమ్మ, మంగ, లక్ష్మి, వరలక్ష్మి ఏఐటీయూసీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సరోజ, ఏఐటీయూసీ నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రెక్కింగ్‌లో అనీల్ నీరుకొండ దంత వైద్యులు



తగరపువలస,అక్టోబర్31ప్రభాతవార్త

తగరపువలస దగ్గర ఉన్న అనీల్ నీరుకొండ దంత వైద్య కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్లు ఆదివారం కంబాలకొండ అభయారణ్యంలో ట్రెక్కింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.ఎల్.వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి నింపడంతో పాటు ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని చెప్పారు. ఎన్ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.శివకుమార్ మాట్లాడుతూ ఇప్పుడున్న ఆధునిక యాంత్రిక జీవన శైలిలో ఒత్తిడి నుంచి బయటపడేందుకు బాగా ఉపయోగ పడతాయని అన్నారు. అంతేకాకుండా భారత ప్రభుత్వ స్వచ్ఛ భారత్ ప్రచారం పిలుపు మేరకు స్వచ్ఛత కార్యక్రమం కూడా నిర్వహించారనీ ప్రిన్సిపాల్ తెలిపారు. వాలంటీర్లు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ద్వారా మాలో ఆరోగ్యంతో పాటు సేవా దృక్పథం కూడా ఏర్పడుతుందని చెప్పారు. ప్రిన్సిపల్ డా.ఎల్. వంశీకృష్ణారెడ్డి, ప్రోగ్రాం అధికారి డా.శివకుమార్, డా.స్వాతి, కాలేజ్ స్టూడెంట్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ డా.నవీన్, సెక్రెటరీ డా.మణికంఠ, 25 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.



## ప్రధానోపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు

నక్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

మండలంలోని డిఎల్ పురం పాఠశాల -1లో పని చేస్తున్న శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయుడికి ఎంఇవో డివిడి ప్రసాదు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఎంఇవో డివిడి ప్రసాదు సోమవారం ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల ఆవరణలో చెత్తా చెదారంగా ఉండడం అదే సమయంలో విద్యార్థులను దండించడం, మధ్యాహ్న భోజనాన్ని యాప్‌లో డౌన్‌లోడ్ చేయకపోవడం ఇలా ప్రధానోపాధ్యాయుడు నిర్లక్ష్యంగా ఉండడం గమనించి షోకాజ్ నోటీసు జారీ చేశానని, ప్రధానంగా మధ్యాహ్న భోజనం హాజరు విషయంలో తేడాలు గమనించడం జరిగిందని ఎంఇవో తెలిపారు. మండంలోనికి కొన్ని పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపా ధ్యాయులు విదులు పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని, అటువంటి వారిపై దృష్టి పెట్టడం జరిగిందని ఎంఇవో తెలిపారు.

## పట్టభద్రులు ఓటరు నమోదు పత్రాలను అందజేస్తున్న టీడీపీ



నక్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల నేపధ్యంలో ఓటరు నమోదు చేసుకునే వారు ఆరోవ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కోరారు. ఈ మేరకు ఓటరు నమోదు దరఖాస్తులను సోమవారం తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రికి అందజేశారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ నమోదు చేసుకోవాలని, పాత జాబితా ఉండదని ప్రతీ పట్టభద్రుడు నమోదు చేసుకోవాలని, అందుకు సహకరించాలని తహశీల్దార్ సూచించారు. టీడీపీ నాయకులు గిడుతూరి బాజ్జీ ఉన్నారు.

## ఘనంగా జాతీయ సమైఖ్యాతా ర్యాలీ

నక్కపల్లి , అక్టోబర్ 31 ప్రభాతవార్త



భారతమాత సేవలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పునీతులయ్యారని ఆయన ఆశయాలకను గుణంగా ప్రతీ ఒక్కరూ జాతీయ సమైక్యతకు కట్టుబడి ముందుకు అడుతువేస్తూ కాపాడుదామని ఎంఇవో డివిడి ప్రసాదు అన్నారు. పటేల్ జయంతి సందర్భంగా మండలంలోని ఎంఇవో డివిడి ప్రసాదు ఆధ్వర్యలో వివిధ చోట్ల విద్యార్థులు, ఉద్యోగాలు, ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించారు. పటేల్ ఆశయాలను నెరవేర్చాలని నినాదాలు చేశారు. మండలంలోని ఉపమాక, నక్కపల్లి, వేంపాడు, డిఎల్‌పురం, చినదొడ్డిగల్లు, జానకయ్యపేట, రాజయ్యపేట, ఇడిచెర్ల, ఉద్దండపురం, ప్రాంతాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ఈ ర్యాలీలో నడిచారు. ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్టీ వెంకటనారాయణ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి.పుష్యరాగం, వి.నూకరాజు, భవానీ, కోడి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ వీసంరాజు, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, కొల్నాటి నానాజీ, అల్లాడ కొండబాబు, మాజీ కార్యదర్శి కొల్నాటీ తాతాజీ, బీజేపీ మండల శాఖ అద్యక్షులు కోసూరి శ్రీను, టీడీపీ నాయకులు పెదిరెడ్డి రమేష్, ఇవో పివిపి రాజశేఖర్ పాల్గొన్నారు.

## నాడు నేడు పనులు పరిశీలన

నక్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

మండలంలోని యుద్ధ ప్రాతిపదికను జరుగుతున్న నాడు నేడు రెండో విడత పాఠశాల భవనాల నిర్మాణాలను ఎంఇవో డివిడి ప్రసాదు పరిశీలించారు. ఈ మేరకు ఉపమాక శివారు మనబాల వానిపాలెం, ఉపమాక సిహెచ్ పురం తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఎఇ ప్రసాదు ఉన్నారు.



## శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు

గాజువాక, అక్టోబర్31, ప్రభాతవార్త



కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో శివాలయాలు అన్ని కిటకిటలాడాయి. భక్తుల తాకిడితో శివాలయాలు అన్ని కిటకిటలాడాయి. దీనిలో భాగంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ అయ్యప్ప మాలధారణ చేసి అనంతరం కణితి పాత శివాలయంలో ఆయన సతీమణితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని కోరుకున్నానన్నారు. వడ్లపూడి కణితికాలనీలో ఉన్న మార్కండేయ స్వామి వారి దర్శనం కూడా చేసుకున్నారు. స్వామి వార్లను మారేడు దళాలతో, పూజలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## జాతి ఐక్యతకు మారుపేరు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్



గాజువాక, అక్టోబర్ 31, ప్రభాతవార్త.

గాజువాక పాత కర్ణవానిపాలెం బిజెపి కార్యాలయంలో సర్దార్ వల్భాఆయి పటేల్ జయంతి సందర్భంగా జాతి ఐక్యత దినోత్సవం కార్యక్రమం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో జరిగింది. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశపు తొలి హోం శాఖ మాత్యులు, భారత ఉప ప్రధానమంత్రి భారతరత్న సర్దార్ వల్లభాయి పటేల్ జీవితం మనందరికీ ఆదర్శమని అన్నారు. స్వాతంత్రం అనంతరం హైదరాబాద్ జునాగఢ్‌లాంటి సంస్థానాల భారతదేశంలో విలీనం కావడానికి విశేషంగా కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నూకరాజు, బొండా యల్లాజీరావు, జీలకర్రభువనేశ్వరి, నాగేశ్వరరావు, పేర్ల అప్పారావు, పుష్పలత, రాంబాబు, సుహాసిని, రాజశేఖర్, రామస్వామి, రామనాయుడు, శ్రీను, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 2 నుంచి 6 వరకు అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలు

గాజువాక, అక్టోబర్31, ప్రభాతవార్త



గాజువాక పాత కర్ణవానిపాలెంలో అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన నగర క్రీడాకారులకు అర్హత ధృవపత్రాలను కిక్ బాక్సింగ్ సంస్థ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీజెపి నేత కరణంరెడ్డి నరసింగరావు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూఢిల్లీ తల్కటోరా ఇండోర్ స్టేడియంలోనవంబరు 2వ తేదీ నుండి 6వ తేదీ వరకు అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలు జరగనున్నాయిని ప్రపంచ వ్యాప్తంగా 20దేశాలకు చెందిన క్రీడాకారులు తలపడనున్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం నుండి 11మంది ఎంపికయ్యారని వారికి అర్హత పత్రాలను అందజేసామని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు టెంకి దుర్గ, నాయకులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక చట్‌పూజలో పాల్గొన్న రాజ్యసభ ఎంపీ జీవీఎల్



గాజువాక, అక్టోబర్31, ప్రభాతవార్త

గంగవరం పోర్టు రోడ్డులో ఉన్న నోవాస్ అపార్టుమెంటు ఆవరణలో నోవాస్ ఫోరెన్స్ విలేజ్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హ్యాపీ చత్ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాజ్యసభ ఎంపీ, దక్షిణాది రాష్ట్రాల పార్లమెంట్ విప్ జీవీఎల్ నరసింహారావు, గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ చట్‌పూజా కార్యక్రమంలో భాగంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రాలు దాటి వచ్చిన మన సాంప్రదాయాలు, సంస్కృతిని మరిచిపోకూడదని చెప్పారు. అనంతరం స్దానిక వాయి కాలుష్య సమస్యను, రోడ్డు దుస్దితిని ఎంపీ జీవీఎల్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని జీవీఎల్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, రమణ, గీతాసింగ్, రోహిణి, పద్మ, పుష్పలత, భువనేశ్వరి, గౌరీ ప్రసాద్, సూరిబాబు, చందు, నోవాస్ అపార్టుమెంటువాసులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం

గాజువాక, అక్టోబర్31, ప్రభాతవార్త




భెల్ హెచ్‌పీవీపీ యునైటడ్ ఫ్రంట్ ఏఐటీయూసీ 103వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు ఈస్టు గేటు డైరీ ఎదురుగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించి అనంతరం కార్మికులనుద్దేశించి మాట్లాడారు. భారత రాజ్యాంగ పరిరక్షణ మతోన్మాధ ధోరణిలను కార్మికులు వ్యతిరేకిస్తూ రాజ్యాంగ పరిరక్షణకు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. సభాధ్యక్షులు ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి పీవీఎన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ ఉద్యోగి ఎంపీ రమణ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో యునైటెడ్ ఫ్రంట్ నాయకులు ఏ.వెంకటేశ్వరరావు, కె.సుధాకర్, బి.రవీంద్రబాబు, ఎ.నరసింగరావు, నవీన్, ఏ.వెంకటరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వందన సమర్పణ వి.బాబూరావు పలికి సభ ముగించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక, అక్టోబర్ 31, ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు రాజీవ్‌నగర్, చిన్న అక్కిరెడ్డిపాలెం, అక్కిరెడ్డిపాలెంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథిగా గడపగడపకు మన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిధులతో సచివాలయం ద్వారా వార్డులో కల్వర్ట్, డ్రైనేజీలు, సీసీ కాలువలకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేసి అప్పగించాలని గుత్తేదారుని ఆదేశించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారి పునరుద్దరణకు వినతి

గాజువాక, అక్టోబర్31, ప్రభాతవార్త



నాతయ్యపాలెం బంగారమ్మ గుడి, ఎలిమెంటరీ స్కూల్ వైపు నుండి ఎన్‌హెచ్-5 విశాఖ డైరీ ఆసుపత్రి, కిమ్స్ ఆసుపత్రి రోడ్డు వైపు రాకపోకలు సాగించుటకు సర్వే నెం 112, 113, 135, 136, 137వ గుండా పూర్వము రోడ్డు ఉండేది ప్రస్తుతం రోడ్డు ఇబ్బందికరంగా ఉన్నందున సదరు రహదారిని పునరుద్ధించుటకు ప్రజల తరుపున విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారికి, జాయింట్ కలెక్టర్ విశ్వనాథంకు వార్డు వైసీపీ అధ్యక్షులు బోగాది సన్యాసిరావు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. సదరు భూమి గుండా 40అడుగుల రోడ్డుకు గాను ఈఎసీఐ నుండి తమరు పరిశీలించాలని రహదారికి కావల్సిన భూమిని ఏర్పాటు చేసి సదరు రోడ్డు పనులు చేపట్టుటకు ఆదేశించాలని వినతిలో కోరారు.

## స్టీల్‌ప్లాంట్ సీజీఎంకు ఎమ్మెల్యే ఘనసత్కారం



గాజువాక, అక్టోబర్31, ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్(సీజీఎం) టౌన్ అడ్మిన్(హెచ్‌ఓడీ) ఎస్‌కెలకరా ఉద్యోగ విరమణ సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఘనంగా సత్కరించారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ ట్రైనీ నుండి సీజీఎం ఎదిగి స్టీల్‌ప్లాంట్ అభివృద్ధి కోసం అనేక సేవలు అందించిన లకరాకు కొనియాడారు. కార్యక్రమంలో వై.మస్తానప్ప, డి.ఆదినారాయణ, మార్టపూడి పరదేశి, గొందేశి రమణారెడ్డి, దేవులపల్లి సంపూర్ణం, పిట్టారెడ్డి, ఆసిరెడ్డి మనసేశ్వరావు, తోరాడ అప్పారావు, గొందేశి అప్పలరెడ్డి, బి.రాజు, కె.రాజబాబు, మిత్రా, బొద్ద సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ల భూలిరాజు ఆర్థిక సాయంతో అన్నసమారాధన

గాజువాక, అక్టోబర్31, ప్రభాతవార్త



షీలానగర్ అయ్యప్ప దేవాలయంలో శ్రీస్వామి నిత్యపూజ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాసం సోమవారం గవర జగ్గయ్యపాలెం గౌరీ సంఘం అధ్యక్షులు, శ్రీదేవ కన్‌స్ట్రక్షన్ అధినేత ఆళ్ల భూలిరాజు, సూర్యకుమారి దంపతులు ఆర్థిక సహాయంతో భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు. గురుస్వామి ఆరిపాక వెంకటరమణ ఆధ్వర్యంలో శరణుఘోష అనంతరం స్వాములు భిక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా భూలిరాజు దంపతులు మాట్లాడుతూ గత 20సంవత్సరాలుగా కార్తీక మాసంలో వచ్చే నాలుగు సోమవారాలకు తామే ఆర్థిక సాయం చేస్తున్నామని స్వామి దయతో మరెన్నో అన్నసమారాధనలు నిర్వహించేలా చూడాలని కోరుకున్నామన్నారు. కార్యక్రమంలో శంకరు భూలిరాజు, భూలిరాజు, చిరస్వామి, తమటపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సారాపై సమరం

జి.మాడుగుల, అక్టోబర్ 31 ప్రభాతవార్త

నాటు సారా నిర్మూలన కోసం ప్రభుత్వం ఎంతగా ప్రయత్నం చేస్తున్న, వాటి తయారీకి అల వాటు పడి, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని రహస్యంగా సారా తయారీ చేస్తున్న వారిపై జి.మాడుగుల మహిళా పోలీసులు సోమవారం దాడి చేసి పట్టుకున్నారు. మండలంలోని గడు తూరు, గొడ్డ గ్రామాలపై దాడి చేసి ఇరవై ప్లాస్టిక్ క్యాన్‌లలో ఉన్న సుమారు 100లీటర్ల సారా, 3000లీటర్ల బెల్లం ఊట, ఇరవై కిలోల అమ్మోనియా, అరవై కిలోల నల్ల బెల్లంను స్వాధీనం చేసు కొని జి.మాడుగుల స్టేషన్‌కు తరలించారు. నాటు సారా తయారు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు కోటేశ్వరీ, నూకరత్నం, కల్పన, ఉమామహేశ్వరి, సుబ్బలక్ష్మి, కల్పన పాల్గొన్నారు.

## 4, 5 తేదీలలో ప్రత్యేక మెగా సదరం క్యాంపు

### ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల కృష్ణ వెల్లడి

పాడేరు అక్టోబరు 31 ప్రభాతవార్త

ఈనెల 4,5 (నవంబరు) తేదీలలో చింతపల్లి మండల కేంద్రంలో ప్రత్యేక మెగా సదరం శిబిరం నిర్వహిస్తున్నామని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల కృష్ణ చెప్పారు. సదరం క్యాంపు నిర్వహణపై జిల్లా ఆసుపత్రి వైద్యాధికారులు, చింతపల్లి ఏరియా ఆసుపత్రి వైద్యాధికారులతో ఐటిడిఏ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం కెజిహెచ్, ఇతర ముఖ్యమైన ఆసుపత్రుల నుండి వైద్య నిపుణులు సదరం శిబిరంలో పాల్గొంటారన్నారు. కంటి వైద్య నిపుణులు, ఎముకల వైద్యనిపుణులు, మానసిక వైద్య నిపుణులు, ఇఎన్‌టి వైద్యనిపుణులు, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు తదితర 27 మంది వైద్యులు పాల్గొని సేవలందిస్తారన్నారు. వైద్యులు వికలాంగుల అంగవైకల్యంను సక్ర మంగా పరీక్షించి సదరం సర్టిఫికేట్లు జారీ చేస్తారన్నారు. జి.మాడుగుల, చింతపల్లి, జి.కె.వీధి, కొయ్యూరు మండలాలకు చెందిన దివ్యాంగులందరూ సదరం క్యాంపును సద్వినియోగం చేసుకో వాలన్నారు. చింతపల్లి ఏరియా ఆసుపతి అభివృద్ధికి ఐటిడిఏ నుండి అన్ని విదాల సహకారం అందిస్తామన్నారు. వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలకు అవసరమై మౌళిక సదుపాయాలు కల్పిస్తామ న్నారు. చింతపల్లిలో శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి వైద్యాధికారులు చొరవ చూపించాలన్నారు. గిరిజనులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా సేవలందించాలన్నారు. మాతా శిశు మర ణాలు జరగకూడదన్నారు. ఈ సమవేశంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డా.శంకర ప్రసాద్, శస్త్ర చికిత్సల వైద్య నిపుణులు డా.రవికిరణ్, చింతపల్లి ఆసుపత్రి సీనియర్ స్త్రీలవైద్యురాలు డా.సుధా శారద, డా.కీర్తి, డా.కిల్లో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు జనసైనికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నక్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం మేజర్ పంచాయితీ శివారా గోకులపాడు గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న జన సైనికుడు కుటుం బానికి జనసేన నాయకులు, 1.2లక్షల ఆర్థిక సాయం అందించారు. గోకులపాడు గ్రామానికి చెందిన సమ్మింగి శివ కొద్ది నెలల కిందట ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. జనసేన చేయూత కార్యక్రమంలో భాగంగా శివ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు రూ1.2లక్షలు సేకరించారు. ఈ మొత్తాన్ని శివ తల్లి కొండమ్మ పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేసి బాండును ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమం లో శానాపతి బాబురావు మాస్టర్, ప్రసాదుల గణేష్, మత్తి కార్తీక్, పప్పల శివ, అప్పికొండ లోవరాజు, గుర్రం ధన, దమ్ము రాజు, నక్క శ్రీనివాసు, పిల్లి నాగేష్, మాలెం చిన్నరాజు, మాలెం రమణ, బల్లంకి రాజు, ఏవీఎస్, కోలపాటి బాబ్జి, తమ్మన చంద్రశేఖర్, లింగంపల్లి నానాజీ, మరి కొంతమంది జనసైనికులు పాల్గొన్నారు.

## స్పందించిన సర్పంచ్.. ఆ వీధికి రహదారి నిర్మాణం

నక్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త



రహదారి నిర్మాణం కోసం ఎదురుచూసిన ఆ కాలనీవాసులకు సర్పంచ్ పంచాయతీ నిధులతో రహదారి నిర్మాణానికి సిద్ధమ య్యారు. మండలంలోని ఉద్దండ పురం సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు వైకాపా మండల శాఖ అధ్యక్షులు పొడగట్ల పాపా రావులు రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించారు. ఈ మేరకు జాతీయ రహదారి అను కున్న ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో ఈ రహదారిని నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. వారం రోజులు తిరగకముందే రహదారి పనులు పూర్తి చేశారు. సర్పంచ్ వెంకటేశ్వరరావు స్పందించిన తీరు పట్ల గ్రామస్తులు అభినందించారు. పొడగట్ల అబ్బాయి మాస్టర్. సూరిబాబు. కోమర్తి బాబురావు తదితరులు ఉన్నారు.

## మత్స్యకారుల సమస్యలపై అవిశ్రాంత పోరాటం

### జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.అప్పలరాజు



నక్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

మత్స్యకారుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు అవిశ్రాంత పోరాటం తప్పదని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మోసా అప్పలరాజు స్పష్టం చేశారు. ఎస్.రాయవరం మండ లం బంగారమ్మపాలెం గ్రామంలో జాతీ య మత్స్యకార సంఘం జిల్లా శాఖ అధ్య క్షులు కోవిరి వెంకటేష్ అధ్యక్షతన సోమవారం జరిగిన మత్స్యకారుల సమీక్షా సమావేశంలో ఆయ న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అప్పల రాజు మాట్లా డుతూ నియోజకవర్గ పరిధిలో మత్స్యకార సమస్యలపై నిరంతర కృషి చేయాలని సంఘం సభ్యు లకు ఆయన పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం మత్స్యకారులకు అమలు జరిపే వివిధ పధకా లపై గ్రామ స్థాయిలో అవగాహన కలిగిస్తూ మత్స్యకార కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడా లని సూచించారు. మత్స్యకారుల అపరిష్కృత సమస్యల పరిష్కారంలో కోసం మరింత అవగా హనతో పనిచేయాలని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.అప్పలరాజు సంఘం సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ఎస్ రాయవరం మండల మత్స్య కార సంఘం కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో జిల్లా మత్స్యకార యువత అధ్యక్షులుగా ఎం.జగ్గారావు, ఎస్.రాయవరం మండలశాఖ అధ్యక్షునిగా ఎం.సంజీవ్, నియోజకవర్గ కో కన్వీ నర్‌గా వాసుపల్లి కోదండ రావులను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు నియా మక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మత్స్యకార సంఘం నాయ కులు, మాజీ ఎం.పి.టి.సి మైలపల్లి రాజారావు, కాశీ మహారాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎం.గోవిం దు, గంగరాజు, కారే దారరాజు, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భారీగా అన్న సమారాధన తరలి వచ్చిన భక్తులు

నక్కపల్లి,అక్టోబర్ 31 ప్రభాతవార్త



కార్తీక మాసం మొదటి సోమవారం పర్వ దినాన్ని పరిష్కరించుకొని పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం ఉప్మాక శివాల యంలో నిర్వహించారు. గ్రామ పెద్దలు ఆల య నిర్వాహకులు వచ్చిన భక్తులకు అయ్య ప్ప స్వామి మాల ధారణ ధరించిన భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తులు ఈ అన్న సమారాధనలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## ఐటీబీపిలో విజిలెన్స్ అప్రమత్తత అవగాహన కార్యక్రమం

ఆనందపురం అక్టోబర్ 31 ప్రభాతవార్త

మండలంలోని పందలపాక వద్ద గల బోర్డర్ పోలీస్ ఫోర్స్ 56వ బెటాలియన్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అప్రమత్తత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమాండెంట్ పద్మనాభ బరాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం నుండి అవినీతిని తరిమికొట్టాలన్నారు. యువత అవినీతి నిర్మూలించి నవభారత్ ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. విజిలెన్స్ అప్రమత్తంపై ఈనెల ఆరో తేదీ వరకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

యలమంచిలి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

మండలంలో కొక్కిరాపల్లి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో సోమవారం మల్లాది వంశీ(31) అనే వ్యక్తి మృతి చెందారు. ఈ ఘటనపై రూరల్ ఎస్సై కె.సన్నిబాబు తెలిపిన వివరాల ప్రకారం విశాఖపట్నం జిల్లా గోపాలపట్నంకి చెందిన మల్లాది వంశీ, అతని భార్య ఉమా ప్రసన్నలు రాజమండ్రిలో ఉంటున్నారు. దీపావళి పండుగ కోసమై వారి స్వగ్రామంకి వచ్చి తిరుగు ప్రయాణంలో వారిద్దరూ కారులో రాజమండ్రి వెళ్తుండగా యలమంచిలి మండలం కొక్కిరాపల్లి జాతీయ రహదారి వద్ద ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెనుకనుంచి వారి కారు ఢీకొట్టడంతో మల్లాది వంశీకి తీవ్ర గాయలవ్వడంతో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించినట్లు తెలియజేశారు.అతని భార్య ఉమా ప్రసన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దరాప్తు చేసున్నామనారు.

## నేడు విద్యుత్ అంతరాయం

ఆనందపురం అక్టోబర్ 31 ప్రభాతవార్త

మండలంలోని తర్లువాడ, వేములవలస ఆనందపురం, పాలవలస ,వెల్లంకి పంచాయతీలకు మంగళవారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏఈ సురేష్ కుమార్ తెలిపారు. విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పొలాంకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విద్యుత్ మరమ్మత్తుల దృశ్య పారిశ్రామిక, గృహ, వ్యవసాయ విద్యుత్తు అంతరాయం కలుగుతుందని వినియోగాలు సహకరించాలన్నారు.

## నాడు-నేడు పనులు పరిశీలించిన ఎంపీపీ గోవింద్

యలమంచిలి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డులో స్కూలు, సోమవారం ఒక కార్యక్రమానికి హాజరైన ఎంపిపి బోదెపు గోవింద్ ఆ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. పనులకు సంబంధించిన వివరాలను ప్రధానోపాధ్యాయులు బి.సాయి బాబాను అడిగి తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం నాడు-నేడులో పాఠశాలల అభివృద్ధి కాబట్టి నిర్మాణ పనులలో నాణ్యత విషయంలో రాజీ పడద్దన్నారు.

## ఘనంగా ఘంటసాల శత దినోత్సవం

యలమంచిలి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఘంటసాల శత దినోత్సవం పరిష్కరించుకుని పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్ స్కూల్లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీపీ గోవింద్ పాల్గొని ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ ఏ ప్రాంతానికి ఘంటసాల భవనం, స్థలం లేదని మన పట్టణానికి పూర్వీకులు స్థలాన్ని కేటాయించారు. పట్టణంలోని గ్రంథాలయం పక్కన సుమారు 15 సెంట్లు స్థలాన్ని గ్రంథాలయం పక్కనే కేటాయించి ఉంచారని మొదట్లో అనేక కార్యక్రమాలు జరిగావని గుర్తు చేశారు. త్వరలోనే ఘంటసాల కళామందిర్ భవనాన్ని రిపేరు చేయించి మరుగున పడుతున్న గాయకులను బయటకు తీసుకురావడానికి ఇది ఒక మంచి నిర్మాణం అవుతుందని అన్నారు. గ్రామీణ కళాకారులు గుర్తించి ప్రోత్సహించడమే ఘంటసాల దేశమని అన్నారు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆడారి పూరి జగన్నాథ్, అసోసియేషన్ సెక్రటరీ మాట్లాడుతూ డిసెంబర్ 4 నుండి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గాయనీ గాయకులకు పోటీలు నిర్వహించబడతాయని, అనంతరం బహుమతులు ప్రధానం జరుగుతుందని. తరువాత జబర్దస్త్ టీం నవ్వుల హరివిల్లు, ఆర్కెస్ట్రా కార్యక్రమాలు రూపకల్పన చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో యలమంచిలి ఘంటసాల కల్చర్ అసోసియేషన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యలమంచిలి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ఎఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా యలమంచిలి పట్టణ మున్సిపల్ కార్యాలయం మున్సిపల్ కార్మికులతో కలిసి రాష్ట్ర సమితి సభ్యులు గనిశెట్టి ఏసుదాస్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబరు 31న బొంబాయి నగరం లో ఎఐటియుసి ఆవిర్భావం జరిగిందన్నారు. ఎఐటియుసి తొలి అధ్యక్షునిగా లాలాలజపతిరాయ్ ఎన్నికయ్యారన్నారు. వందేళ్ళకు పైబడిన కార్మికోద్యమ పోరాటాల చరిత్ర ఏఐటీయూసీదన్నారు. కార్మికులు యూనియన్లు పెట్టుకునే హక్కు నుంచి కనీసవేతనాలు, నిర్ణీత పనిగంటలు, పి.ఎఫ్, బోనస్ లాంటి అనేక కార్మిక చట్టాలను సాధించి కార్మికులను బానిసత్వం నుంచి విముక్తి చేసిన ఘనత ఏఐటీయూసీ దేనన్నారు. దేశంలో కార్మిక సంఘాలకు ఎఐటియుసి తల్లి లాంటిదని భీమారావు పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో ఏఐటీయూసీ వీరోచిత పాత్ర నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.నూకరాజు, సి.హెచ్. వెంకట రమణ, డి.మహేష్, వై.దుర్గారావు, వై.నాగరాజు, కార్మికులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం

భీమునిపట్నం, అక్టోబర్ 31 ప్రభాతవార్త

చిట్టివలస జ్యూట్ మిల్ సిజెఎం కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జె.వి కైలాష్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ అసలు పేరు ఇందిరా ప్రియదర్శిని అనీ,తండ్రి జవహర్ లాల్ నెహ్రూ, తల్లి కమలా నెహ్రు అన్నారు. ఫిరోజ్ తో 1942లో మ్యారేజ్ జరిగిందనీ, అప్పటి మన భారతదేశం ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రు పని చేశారనీ ఆయన మరణానంతరం ఇందిరా గాంధీ 1966 లో భారతదేశపు మొదటి ఏకైక ప్రధాన మంత్రిగా పదవి బాధ్య తలు చేపట్టారనీ తెలిపారు. ఆమె ధైర్యం,సమయస్పూర్తి ఎన్నో సంవత్సరాలు ప్రధానమంత్రిగా పని చేశారనీ అన్నారు. 1984 అక్టోబర్ 31న తన సొంత అంగ రక్షకుల తుపాకీ గుళ్ళకు బలైపోయినట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పల రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎం.ఆదినారాయణ రెడ్డి, ఆఫీస్ బేరర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేవీ ప్రధాన ద్వారం వద్ద ఉద్రిక్త వాతావరణం

భీమునిపట్నం, అక్టోబర్ 31 ప్రభాతవార్త

నేవల్బేస్ ఏర్పాటుతో నిర్వాసితులైన 8 గ్రామాల ప్రజలు ప్రభుత్వం ముందు ఉంచిన తమ న్యాయబద్ధమైన 13 డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం నేవీ ప్రధాన గేటుముందు ఉన్న రోడ్డుపై సుమారు 4 వేల మంది నేవీ నిర్వాసితులు బైటాయించి ఆందోళన చేశారు. ఉదయం 5 గంటలను నుంచి ఈ ఆందోళన ప్రారంభమవ్వడంతో భారీగా రోడ్లుపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆందోళన నేపథ్యంలో ప్రాంగణంలోఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ముందు ఉంచిన 13 డిమాం డ్లను పరిష్కరించాలని, గ్రామాలను తరలించేంతవరకు ఆధార్ కార్డు ఆధారంగా నేవీలోని శారదానదిలో చేపలవేట, ఇతరపనులకు వెళ్ళేందుకు అనుమతులు ఇవ్వాలని, పెస్టింగ్ ప్యాకేజీలు అమలు చేయాలని, చినకలవలాపల్లి, కొత్తపేట, వాడరాంబిల్లి, గోవిందపాలెం గ్రామాలను నేవీ ప్రభావిత గ్రామాలుగా గుర్తించి, అర్హులకు కూడా ప్యాకేజీలు అమలు చేయాలని, కొప్పుగొండు పాలెం నుంచి రజాల వరకు వ్యవసాయ భూముల కూడా ప్యాకేజీలు అమలు చేయాలని, కొప్పు గొండుపాలెం నుంచి రజాల వరకు వ్యవసాయ భూములకు రోడ్డు సౌకర్యాలు కల్పించాలని, తమ సమస్యలు పరిష్కరించేంత వరకు ఈ ఆందోళన విరమించేది లేదని ముక్తా కంఠంగా చెప్పారు. తమ న్యాయబద్ధమైన సమస్యలు, డిమాండ్లను పరిష్కరిస్తామని లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని లేకుంటే చర్చలకు ఎట్టిపరిస్థితిలోను వచ్చేది లేదని, సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తాము చేస్తున్న ఈ ఆందోళన విరమించేదిలేదని గ్రామాల పెద్దలు, అధికారు లకు ఖరాఖండీగా తేల్చిచెప్పారు. 8 గ్రామాల ప్రజా ప్రతినిధులు, నిర్వాసిత ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామీణ కళాకారులను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యం : ఎంపిపి గోవింద్

భీమునిపట్నం, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ఘంటసాల శత దినోత్సవం పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ మన పూర్వీకులు ఏర్పాటు చేసిన ఘంటసాల భవనానికి మరమ్మతులు చేయించి, మరుగున పడుతున్న గాయకులను బయటకు తీసుకురావడానికి ఇది ఒక మంచి వేదికవుతుందన్నారు. గ్రామీణ కళాకారులను గుర్తించి ప్రోత్సహించడమే ఘంటసాల యొక్క ప్రధాన ఉద్దేశం అని అన్నారు. తన పరిధి వరకు అవసర మైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్ సెక్రటరీ మాట్లాడుతూ డిసెంబర్ 4వ తారీఖున ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు గాయ కులకు పోటీలు నిర్వహించబడతాయని, అనంతరం బహుమతుల ప్రధానం తర్వాత జబర్దస్త్ టీం, నవ్వుల హరివిల్లు, ఆర్కెస్ట్రా కార్యక్రమాలు రూపకల్పన చేసామని తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

యలమంచిలి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

యలమంచిలి రేగుపాలెం రైల్వే స్టేషన్ల మధ్య సుమారు 40 సంవత్సరాలు వయసు గల వ్యక్తిని రైలు పట్టాలు సమీపంలో రైల్వే పోలీస్ సిబ్బంది కనుగొన్నారు. ఇతను గుర్తుతెలియని రైలు ఢీకొని అక్కడక్కడే మరణించినాడని ఇతని పేరు ఊరు తెలుగు రాలేదని ఇతని మరణానికి గల కారణాలు కూడా తెలియ రాలేదని, ఇతను కాషాయం రంగు గల లుంగి ధరించి ఉన్నాడని రైల్వే పోలీసులు తెలియజేశారు. ఇతని వద్ద ఎటువంటి ఆధారాలు లేవని ఈ కేసును తుని గవర్నమెంట్ రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్ అబ్దుల్లా అరూఫ్ దర్యాప్తు చేస్తున్నారు. వ్యక్తి మృతదేహం తుని గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ మాచరి నందు భద్రపరచడం అయినదని ఇతని యొక్క వివరాలు తెలిసిన యెడల తుని రైల్వే పోలీసులను సంప్రదించాలని సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అబ్దుల్ మారుఫ్ తెలియజేశారు.

## యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమంలో సీపీ శ్రీకాంత్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అహింసా సిద్ధాంతాలతో ముందుకు నడవాలని నగర పోలీసు కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా సోమవారం నగర పోలీసులు జాతీయ ఐక్యతా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. సిపి శ్రీకాంత్ మాట్లాడుతూ ఉక్కు మనిషిగా, స్వాతంత్ర యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యం అనంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి కృషి చేసి ఉక్కు మనిషి గా సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు పొందారన్నారు. నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశ సమగ్రతకు, ఐక్యతకు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందు పటేల్ జంక్షన్‌లో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. సి.ఆర్ రెడ్డి జంక్షన్ నుండి పటేల్ జంక్షన్ వరకూ నిర్వహించిన ఐక్యత ర్యాలీ (రన్ ఫర్ యూనిటీ )లో సీపీ శ్రీకాంత్ నగర పోలీసు అధికారులు, సిబ్బందితో పాల్గొని, అందరిలో ఐక్యత స్ఫూర్తి నింపారు. లా అండ్ ఆర్డర్ డిసిపి సునీల్ సుమిత్ గరుడ్, క్రియంఎస్ డిసిపి జి.నాగన్న, అడ్మిన్ ఎడిసిపి ఎం.ఆర్.కే.రాజు, ఎసిబి ఎడిసిపి కే.ఆనంద రెడ్డి, క్రైమ్స్ ఎడిసిపి డి. గంగాధర్, ట్రాఫిక్ ఎడిసిపి అరిపుల్లా, ఏఆర్ ఎడిసిపి కే.సుబ్రహ్మణ్యం, ఏ.సి.పిలు, సి.ఐలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సుధీర్ బాబు పాన్ఇండియా మూవీ 'హరోం హర'

నైట్రో స్టార్ సుధీర్‌బాబు 18వ చిత్రానికి యూత్‌ఫుల్‌ఎంటర్‌టైనర్ సెహరితో ఆకుట్టుకున్న టాలెంటెడ్ దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహిస్తున్నారు.. తన రెండోసినిమా కోసం భారీ కాన్వాస్‌తో కూడిన కాన్సెప్ట్‌ను ఎంచుకున్నారు దర్శకుడు.. ఎస్‌ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్.జి నాయుడు ఈచిత్రాన్ని నిర్మించబోతున్నారు.. అక్టోబర్ 31న మాస్



సంభవం అని ఇటీవల ప్రకటించిన నిర్మాతలు బిగ్ అప్‌డేట్‌తో వచ్చారు. ఈచిత్రానికి హరోం హర.. అనే పవర్‌ఫుల్ టైటిల్‌నులాక్ చేశారు.. ది రివోల్ట్ అనే ట్యాగ్ లైన్ కూడ ఉంది. టైటిల్ ఆధ్యాత్మికంగా ఉన్నప్పటికీ , ట్యాగ్‌లైన్ కథలోని ప్రతీకార కోణాన్ని తెలియజేస్తోంది. చిత్తూరు జిల్లా కుప్పంలో 1989 నాటికథ ఇది. సుబ్రహ్మణ్య స్వామి ఆలయం, జగదాంబ టాకీస్, రైల్వేస్టేషన్ వంటి ప్రసిద్ధ ప్రదేశాలు వీడియోలో చూపించారు. ఈవీడియోమునుపెన్నడూలేని విధంగా ఉంది. మాస్ అవతార్‌లో సుధీర్‌బాబు కన్పించారు. ఈసినిమా కోసం ఆయన కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందించారు. హరోం హర తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో పాన్ ఇండియా మూవీగా విడుదల కానుంది.. ఈచిత్రాన్ని సంబంధించిన మరిన్నివివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'మయూఖి' ఫస్ట్‌లుక్ విడుదల

టిఐఎం గ్లోబల్ ఫిల్మ్స్ సమర్పణలో నంద కిశోర్.డి. టెరెన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం మయూఖి. ఈచిత్రంపోస్టర్‌ను సోమవారం ప్రసాద్ ల్యాబ్స్‌లోవిడుదల చేశారు.. ఈ కార్యక్రమంలో డీజే టిల్లు దర్శకుడు విమల్‌కృష్ణ, రచయిత డార్లింగ్ స్వామి పాల్గొన్నారు. ఏఎల్ నితిన్‌కుమార్ దర్శకత్వం



వహించిన మయూఖి చిత్రం డల్లాస్ ఘర్షణలో అనే సబ్‌టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మేనకోడలి కోసంమేనమా చేసేసాహసాలు , గ్యాంగ్ వార్స్ నేపథ్యంలో ఆద్యంతం థ్రిల్లింగ్‌గా సాగిపోయే ఈచిత్రం షూటింగ్ మొత్తం అమెరికాలోనే జరుపుకుంది.. అమెరికాలో స్థిరపడ్డ వందమందికి పైగా భారతీయులు, అమెరికన్ల నుంచి ఎంపికచేసిన సరికొత్త నటీనటులకు శిక్షణ నిచ్చి నితిన్‌కుమార్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈ యాక్షన్, అడ్వెంచర్ మూవీఅమెరికాలో నిర్మించినా తెలుగువారి అభిరుచికి అనుగుణంగా ఉంటుంది. ఇది కచ్చితంగా ప్రేక్షకులకు కనువిందుచేస్తుందన్నారు. త్వరలో విడుదలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

# నాదృష్టి సౌత్ పైనే

**కర్ణాటక సీనియర్ పొలిటీషియన్ జమీర్ అహ్మద్ కుమారుడు జైద్ ఖాన్, జయతీర్థ దర్శకత్వం వహించిన పాన్ఇండియా ప్రాజెక్టు 'బనారస్'తో సినీరంగ ప్రవేశం చేస్తున్నారు.. బనారస్ సిటీ (వారణాసి) నేపథ్యంలో సాగే ఆహ్లాదకరమైన ప్రేమకథగా ఈచిత్రం రూపొందుతోంది.. ఈచిత్రంలో సోనాల్ మోంటెరో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎస్‌కె ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తిలకరాజ్ బల్లాల్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.. నాంది సతీష్ వర్మ ఈచిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదలచేస్తున్నారు. భారీస్థాయిలో తెరకెక్కిన బనారస్ నవంబర్ 4న విడుదల కానుంది.. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా హీరోయిన్ సోనాల్ మోంటెరోతో ఇంటర్వ్యూ విశేషాలు...**



**'బనారస్' విడుదలకు ఇంకా నాలుగు రోజులే ఉంది. ఎలా అన్పిస్తోంది?**
ఎక్సయిట్‌మెంట్, నెర్వస్నెస్, రెండూ ఉన్నాయి.. ఇది నామొదటి పాన్‌ఇండియా మూవీ. అన్నిపరిశ్రమలకు ఈసినిమాతో పరిచయం కావటం ఎక్సయిటింగ్ అదే సమయంలో నెర్వస్‌గా కూడ ఉంది.. ప్రేక్షకులు తప్పకుండా బనారస్ చిత్రాన్ని ఇష్టపడతారనే నమ్మకం ఉంది.

పాన్‌ఇండియాకు మీరు కొత్త..
**ప్రమోషన్స్‌లో ఎలాంటి స్పందన వచ్చింది?**
కన్నడలో ఎనిమిది సినిమాలు చేశాను.. మిగతాచోట్ల నేను కొత్తే. హిందీ, తెలుగు పరిశ్రమల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది.. ట్రైలర్, సాంగ్స్ ప్రేక్షకులకు నచ్చాయి.. ప్రేక్షకులు ఇచ్చిన ప్రేమను మా నమ్మకాన్ని పెంచింది.

**ట్రైలర్‌లో టైం ట్రావెల్ , ప్రేమకథ కన్పించాయి.. ఇంతకీ బనారస్ జోనర్ ఏంటి?**
టైం ట్రావెల్ కథలోచిన భాగం మాత్రమే.. లవ్‌స్టోరీ, థ్రిల్, సస్పెన్స్, సైన్స్‌ఫిక్షన్ ఇలా అన్ని వైవిధ్యమైన ఎలిమెంట్స్ ఉన్న చిత్రమిది.. ప్రేక్షకులకు విజువల్ ట్రీట్‌గా ఉంటుంది. బనారస్‌ను అద్భుతంగా చూపించాం.. కంటెంట్ పరంగా చాలా స్ట్రాంగ్‌గా ఉంటుంది.. అసాధారణమైన స్క్రిప్టు ఇది.. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది.

**బనారస్‌లో మీ పాత్ర ప్రాధాన్యత ఎలా ఉంటుంది?**
జయతీర్థ గారి సినిమాల్లో హీరోయిన్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది.. ఇందులో కూడ నా పాత్రచాలా కీలకమైంది.. ఇందులో ధని అనే పాత్రలోకన్పిస్తా.. నా పాత్రచుట్టూనే కథ తిరుగుతుంది.. హీరోకి ఎంత ప్రాధాన్యత ఉంటుందో హీరోయిన్ కూడ అంతే ప్రాధాన్యత ఉన్న కథ ఇది..

**కాంతార.. లాంటి విజయం తర్వాత కన్నడ నుంచి వస్తున్న చిత్రం బనారస్.. ఎలా అన్పిస్తోంది?**
కాంతార విషయంలో నేను చాలా ఆనందంగా, గర్వంగా ఉన్నాను. మా ప్రాంతానికి చెందిన ఒక గొప్ప కథనిచెప్పారు.. అయితే బనారస్ పూర్తిగా భిన్నంగా ఉండే సినిమా.. రెండు జోనర్స్ వేరు.. కాంతారని ఇష్టపడి నట్టే బనారస్‌నుకూడ ప్రేమిస్తారనే నమ్మకం ఉంది.

**మీకు హిందీలో కూడ అవకాశలు వచ్చాయి కదా.. చేయకపోవటానికి కారణం?**
నా దృష్టి సౌత్‌పైనేఉంది..తలులో నా కెరీర్ ప్రారంభించాను.. కన్నడ పరిశ్రమలోకి అడుగుపెట్టినపుడు నేనేవరో ఇక్కడవారికి తెలుసు.. నాకంటూ ఒక పేరు వచ్చింది.. వేరే పరిశ్రమలోకి డైరెక్టుగా జంప్ చేసేయటం ఇష్టం ఉండదు.. అందులోనూ సౌత్ సినిమాలు బాలీవుడ్ కంటే అద్భుతంగా ఉంటున్నాయి.. ప్రత్యేకంగా బాలీవుడ్‌కి వెళ్లాల్సిన అవసరం ఏముంది. తెలుగులో రాబర్ట్ సినిమాలో ఒక క్యామియో చేశా..తెలుగు సినిమాలు చేయాలనే ఆసక్తి ఉంది.


**తెలుగుసినిమాలు చూస్తారా? తెలుగు పరిశ్రమలోనచ్చిన అంశం ఏంటి?**
తెలుగు భాష అర్థమవుతోంది.. రామోజీ ఫిల్మ్‌సిటీలోనే నా సినిమాలు షూటింగ్‌జరుపుకుంటాయి.. చక్కటి నటన కనబరిస్తే తెలుగు ప్రేక్షకులు ఎంతగానో అభిమానిస్తారు. సీతారామం, ఆర్‌ఆర్‌ఆర్, పుష్ప సినిమాలు తెలుగులోనే చూశా.. విజయ్ దేవరకొండ అంటే ఇష్టం.

**జైద్ ఖాన్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**
జైద్ పొలిటికల్ నేపథ్యం నుంచి వచ్చారు.. ఆయన ఎలా ఉంటారోఅన్పించేంది .అయితే జైద్ నా ఆలోచనలు తప్పని నిరూపించారు. జైద్ వండర్‌ఫుల్ వర్సన్.. మంచి పెర్ఫార్మర్. చాలా సపోర్ట్‌చేస్తారు..ట్రైలర్ చూస్తేచాలా అనుభవం ఉన్న నటుడిలానే కన్పిస్తారు.. తప్పితే కొత్త నటుడనే భావన రాదు..

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**
మూడు కన్నడ సినిమాలు చేస్తున్నా.. అలాగే సరోజినీ నాయుడు బయోపిక్ చేస్తున్నా.. ఇది పాన్‌ఇండియా సినిమాగా రాబోతోంది.

# ప్రేక్షకులకు మరిన్ని మంచి సినిమాలు అందివ్వాలి: బాలకృష్ణ

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో అల్లు శిరీష్, అను ఇమ్మాన్యుయేల్ జంటగా రాబోతున్నచిత్రం ఊర్వశివో రాక్షసివో.. .. ఈచి త్రానికి రాకేష్ శశి దర్శకత్వం వహిస్తున్నారు. జిఎ2 పిక్చర్స్ ధీరజ్ మొగిలినేని నిర్మించిన చిత్రమిది.. అనూప్ రూబెన్స్, అచ్చు రాజమణి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రానికి విజయ్.ఎం సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది.. నవంబర్ 4న ఈచిత్రంప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌నుఘనంగా నిర్వహించారు.. నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ వేడుకలో దర్శకులుసాయి రాజేష్, చందు మొండేటి, వశిష్ట, వెంకటేష్, పరశురామ్, మారుతి, నిర్మాత జెమిని కిరణ్, ఎస్‌కెన్ తదితరులు పాల్గొన్నారు. అల్లు శిరీష్ అడిగిన ప్రశ్నలకు బాలకృష్ణగారు లైవ్‌లో ఆన్సర్ ఇవ్వటం అందరినీ ఆకట్టుకుంది.. బాలకృష్ణ ట్రైలర్‌ను విడుదల చేసిన అనంతరం అల్లు అరవింద్ అందించిన ఊర్వశివో రాక్షసివో.. బిగ్ టికెట్‌ను బాలకృష్ణ విడుదల చేశారు.. ఈసందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, ఇక్కడకు వచ్చిన దర్శకులు అందరూ ఇపుడున్న ట్రెండ్‌కు తగ్గట్టు మంచి కంటెంట్ ఉన్న సినిమాలు తీస్తూ, వారిని వారే ఆవిష్కరించుకుంటూ కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారని అన్నారు.. అల్లు ఫ్యామిలీతో మాకు ఎంతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. అలాగే అల్లు రామలింగయ్య గారితో కొన్ని సినిమాల్లో నటించే అవకాశం కూడ దక్కిందన్నారు.. యాక్టింగ్ పరంగా నన్ను మంచిన వాడు లేడనే గర్వం ఉండకూడదని అన్నారు.అలా లేనందుకే వారు ఎన్నో సినిమాలు చేశారని అన్నారు.. అల్లు అరవింద్‌గారు గీతాఆర్ట్స్‌ను స్థాపించి పెద్ద స్థాయికి తీసుకువచ్చారన్నారు. దీనికోసం తను చాలా కష్టపడ్డారన్నారు. ఆయన అసోసియేషన్‌లో నేను చేసిన అన్‌స్టాపబుబల్ మంచి సక్సెస్ అయ్యిందన్నారు. అది ఎందుకు చేయాల్సి వచ్చిందో కూడ వివరించటం జరిగిందన్నారు.. ప్రస్తుతం




యూత్ అభిరుచులుమారుతున్నాయన్నారు. సహజీవనం, ఎఫైర్స్ అనేవి నడుస్తున్నాయన్నారు. ఇలాంటి సమయంలో ప్రేక్షకులకు మంచిసినిమాలు అందించేలా దర్శక, నిర్మాతలు కృషిచేయాలన్నారు. ఈసినిమాకు అచ్చు మంచి సంగీతం ఇచ్చారని, అనూప్ పాడిన పాట బాగుందన్నారు. దర్శకుడు తీసిన విధానం, బాగుందన్నారు.. టైటిల్ చూస్తుంటేనే కలర్‌ఫుల్‌గా రొమాంటిక్ కన్పిస్తోందన్నారు.. అందుకే ప్రేమికుల రోజుఫిబ్రవరి 14 అయితే దాన్ని నవంబర్ 4కు మారాచల్సి వస్తుందేమో అన్పించిందన్నారు. నాకు ఇలాంటి చిత్రాల్లో నటించాలని ఉంటుందని కాకపోతే నా అభిమానులు, ప్రేక్షకులకు నచ్చనిది వాళ్లపై బలవంతంగా రుద్దాలనుకోను అన్నారు. ఈచిత్రం అందరికీ పెద్ద విజయం సాధించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. చిత్ర సమర్పకుడు అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఈ స్క్రిప్టును ఇచ్చిన భరద్వాజగారికి థాంక్స్ అన్నారు.. అలాగే దర్శకుడు రాకేష్ చేసిన సినిమా ఆడకపోయినా మేం నమ్మి భరద్వాజగారు ఇచ్చిన స్క్రిప్టును ఇచ్చానన్నారు.. అయితే తను మా నమ్మకాన్నినిలబెడుతూ బాగా తీశాడన్నారు. భరద్వాజగారు ఈసినిమాను చూసి బాగుందని చెప్పటం హ్యాపీగా ఉందన్నారు. జూబ్లీహిల్స్ కుర్రాడిని మిడిల్ క్లాస్ కుర్రాడుగా చూపించామని, తను కూడ ఛాలెంజ్‌గా తీసుకుని నటించాడని అన్నారు.. ప్రస్తుతం యూత్ ఫేస్ చేస్తున్న ప్రాబ్లమ్స్‌ను ఈసినిమాలో చూపించటం జరిగిందన్నారు. యూత్ అందరికీ కచ్చితంగా నచ్చుతుందన్నారు.. బన్నీవాసు ఈసినిమా ముందుకు రాకుండా వెనుక ఉండి వర్క్‌చేశాడన్నారు.. శిరీష్,అనూ ఇద్దరూ బాగా నటించారన్నారు.. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ, చిత్ర దర్శకుడు రాకేష్ శశి, చిత్ర హీరో అల్లు శిరీష్, చిత్ర హీరోయిన్ అనూఇమ్మాన్యుయేల్, ప్రముఖ దర్శకులు మారుతి, చందు మొండేటి, వశిష్ట, వెంకట్ మహా, చిత్రసంగీత దర్శకుడు అచ్చు రాజమణి, నటుడు సునీల్, దర్శకుడు పరశురామ్, లిరిక్ రైటర్ పూర్ణాచారి తదితరులు మాట్లాడారు.,




# ఓ తండ్రి తీర్పు... ప్రారంభం

తల్లిదండ్రులకు పిల్లలకు మధ్య పెరుగుతున్న ఎడబాటు, తరిగిపోతున్న ప్రేమల ఇతివృత్తంగా రూపొందుతున్నసినిమా ఓతండ్రి తీర్పు... సమర్పకులు లయన ఆరిగపూడి, విజయ్‌కుమార్ జన్మదినం సందర్భంగా ఈసినిమా హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది.. ఏవీకే ఫిలిమ్స్ బ్యానర్‌పై లయన్ శ్రీరామ్ దత్తి నిర్మిస్తునన ఈచిత్రాన్ని ప్రతాప్ భీమవరపు దర్శకత్వం వహిస్తుండగా, రాజేందర్ రాజు కాంచనపల్లి వర్యవేక్షిస్తున్నారు.. నటీనటులపై చిత్రీకరించిన ముహుర్తపు ,సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దామోదర్‌ప్రసాద్ క్లాప్ ఇచ్చారు.. ప్రముఖ సంగీత దర ధకులు కోటి కెమెరా స్విచ్చాన్ చేశారు. తెలుగుఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి గౌరవ దర్శకత్వం వహించారు.



నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ , రమేష్ చెప్పాల స్క్రిప్టు అందించారు.. అనంతర సమర్పకులు అరిగపూడి విజయ్‌కుమార్ మాట్లాడారు. తల్లిదండ్రులు, పిల్లల మధ్య బంధాలు ఎలా ఉండాలో ఎలా ఉండకూడదోతెలియజెప్పే సందేశాత్మక కథనమే ఈచిత్రమన్నారు.. మంచి మెసేజ్‌తో సినిమా నిర్మించటానికి ముందుకు వచ్చిన నిర్మాత, యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలోనిర్మాత శ్రీరామ్ దత్తి, దర్శకుడు ప్రతాప్ భీమవరపు, పర్యవేక్షకుడు రాజేందర్‌రాజు కాంచనపల్లి, తదితరులు మాట్లాడారు.

# మధ్యతరగతి ప్రేమకథ ట్విస్టులు.. 'అమ్మాయిలు అర్థం కారు'

అవార్డు సినిమాల దర్శకుడిగా నరసింహ నందికి ఓ ప్రత్యేకత ఉంది.. 1940లోఒకగ్రామం. కమలతో నాప్రయాణం.. జాతీయ రహదారి వంటి సామాజిక ఇతివృత్తాంతంతో అనే సినిమాలను ఆయన రూపొదించారు..తాజాగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'అమ్మాయిలు అర్థంకారు'..అల్లం శ్రీకాంత్, ప్రశాంత్, కమల్, మీరావలి హీరోలుగా సాయిదివ్య ప్రియాంక, స్వాతి, శ్రావణి హీరోయిన్లుగా నటించారు.. శ్రీలక్ష్మి నరసింహ సినిమాపతాకంపై నందిరెడ్డి విజయలక్ష్మి రెడ్డి, కర్ర వెంకట సుబ్బయ్య నిర్మిస్తున్నారు.. ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది.. ప్రస్తుతం రీరికార్డింగ్ జరుపుకుంటోంది.. ఈసందర్భంగాసినిమా ఫస్ట్‌లుక్‌ను హైదరాబాద్ ఫిలిం



ఛాంబర్‌లోవిడుదలచేశారు. తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి టి.ప్రసన్న కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈసందర భంగా ఆయనమాట్లాడుతూ ఈచిత్రం మంచి విజయంసాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. చిత్ర దర్శకుడు నరిసంహ నంది మాట్లాడుతూ, ఇంత వరకు తాను తీసినచిత్రాలకు భిన్నంగా మరో కొత్తకోణంలో ఈచిత్రం ఉంటుందన్నారు. నాలుగు జంల ప్రేమకథలో ఏర్పడే మలుపులు, భావోద్వేగాలతో నవరసభరితంగా ఈసినిమా ఉంటుందన్నారు. నిజజీవితానికి దగ్గరగా, మధ్యతరగతి జీవితాల్లో డబ్బు ఎలాంటి పాత్ర పోషిస్తుంది దాని వల్ల జీవితాలు ఎలా తారుమారు అవుతాయో అన్న అంశాన్ని ఇందులో చర్చించామన్నారు. కొలకలూరి రవిబాబు, మురళి, గనన్, వీరభద్రం, శంకర్ మహంతి, మల్లేష్, మండల విజయ భాస్కర్, జబర్దస్త్ ఫణి తదితరులు ఇతర పాత్రల్లో నటించారు.

# ఎల్‌ఎస్‌అండ్ ఎస్ నుంచి 'లచ్చమమ్మో..' వీడియో సాంగ్

సంతోష్ శోభన్, ఫరియా అబ్దుల్లా , మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లోరాబోతున్నచిత్రం లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్.. అముక్త క్రియేషన్స్, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈచిత్రం నుంచి లచ్చమమ్మోవీడియో సాంగ్‌ను తాజాగా విడుదలచేశారు. ఇప్పటికే



విడుదలైన ఈచిత్రం టీజర్, ట్రైలర్, పాటలకుమంచి స్పందన వచ్చింది. సినిమాపై అంచనాలను పెంచేశా యి.. తాజాగా ఈ వీడియో సాంగ్ ను మేకర్స్ విడుదల చేశా ే. ప్రవీణ్ లక్కరాజు ఈపాటను ట్రెండీ ఫోక్ సాంగ్‌గా కంపోజ్ చేసిన విధా నం ఆకట్టుకుంది.. గోరేటి వెంకన్న ఈపాటకు సాహిత్యం అందించారు. రామ్ మిరియాల తనదైన వాయిస్‌తో మెస్మరైజ్ చేశారు. సంతోష్ శోభన్, ఫరియా అబ్దుల్లా కెమిస్ట్రీ అలరిస్తోంది.. పాటలో కలర్‌ఫుల్ అండ్ ప్లజంట్‌బీచ్ విజువల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.. ఈచిత్రా నికిప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తు న్నారు.. నవంబర్ 4న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

1-11Pg5:Layout 1 11/1/22 12:23 AM Page 1



## ఒక్కరోజులో కరోనా కేసులు 1321, ముగ్గురు మృతి

### దేశంలో మొత్తం బాధితులు 4,46,53,592

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1321కేసులు నమోదయ్యాయి.ముగ్గురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితుల సంఖ్య 4,46,53,592కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,06,656 మంది కోలుకోగా 17,912మంది దేశంలోని వివిధ ఆసు పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,29,024కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనాపాజిటీవ్ కేసులసంఖ్య 81,31,744కి చేరగా, 79,81,854మంది వరకు కోలుకున్నారు. 1,48,386మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,21,762కి చేరింది. అందులో 67,47,067మంది కోలుకున్నారు. 71,383మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68,911కి చేరింది.అందులో 40,26,529మంది కోలుకున్నారు. 40,298 మందిమరణించారు. తమిళనాడులో కరోనాబాధితులసంఖ్య 35,91,891కి చేరింది. అందులో 35,52,111 మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.

## అధ్యక్ష తరహా పాలన దిశగా భారత్!



### కేంద్రం తీరుపై హెచ్చరించిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

**కోల్‌కతా, అక్టోబరు 31:** కేంద్రంలోని బిజెపి పాలనపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పరోక్షంగా విరుచుకుపడ్డారు. దేశంలో ప్రజాస్వామిక అధికారాన్ని సమాజంలోని ఓవర్గం తమ చేతుల్లో ఉంచుకుంటోందని ఆరోపించారు. ఇదే ధోరణి కొనసాగితే దేశం అధ్యక్ష తరహాపాలన దిశగా వెళుతుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్యాన్ని, సమాఖ్యనిర్మాణాన్ని పరిరక్షించాలని న్యాయవ్యవస్థను కోరారు. కోల్‌కతాలోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ జురిడికల్ సైన్సెస్ స్నాతకోత్సవంలో భాగంగా సిజెఐ జస్టిస్ యూయూలలిత్ సమక్షంలో మమత ఈమేరకు ప్రసంగించారు. దేశంలో ప్రజాస్వామ్యం ఎక్కడుంది? అధికారాన్నంతా ఓవర్గమే తన చేతుల్లో ఉంచుకుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలను అన్యాయం నుంచి రక్షించాలి. వారి అభ్యర్థనలను వినాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అని మమత వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే ఎన్‌యుజెఎస్‌ను ప్రపంచంలోని ముఖ్యమైన సంస్థల్లో ఒకటిగాప్రశంసించారు. రెండునెలల్లో న్యాయవ్యవస్థ అంటే ఏమిటో చూపించారంటూ సిజెఐ జస్టిస్ యూయూ లలిత్‌ను ఈ సందర్భంగా అభినందించారు.

## చెన్నై నగరాన్ని భారీగా విస్తరిస్తున్న తమిళనాడు!




**చెన్నై, అక్టోబరు 31:** ఎపికి దక్షిణ సరిహద్దుగా తమిళనాడు రాష్ట్రం ఉన్న సంగతి తెలిసిందే. ఎపిలోని చిత్తూరు, తిరుపతి జిల్లాలు తమిళనాడు సరిహద్దు జిల్లాలుగా ఉన్నాయి. తమిళనాడు సర్కారు చేపడుతున్న చర్యలు పూర్తయితే ఎపి సరిహద్దును దాటేస్తే మన అడుగు నేరుగా చెన్నైలో పడిపోతుంది. అంటే చెన్నై మహానగరాన్ని ఎపి సరిహద్దు దాకా విస్తరించేందుకు తాజాగా తమిళ నాడు సర్కారు తీర్మానించింది. ఈ విస్తరణ చర్యలు పూర్తయితే ఎపి సరిహద్దు లను దాటుతూ చెన్నై కనిపిస్తుంది. ఈ విస్తరణలో 15 అసెంబ్లీ నియోజక వర్గాలు, 1,225 గ్రామాలు పూర్తిగా చెన్నైలో కలవనున్నాయి. ప్రస్తుతం చెన్నై మెట్రోపాలిటన్ అథారిటీ పరిధి 1,189 చదరపు కిలోమీటర్లుగా ఉంది. దీనిని ఏకంగా 5,904 చదరపు కిలోమీటర్లకు పెంచాలని తమిళనాడు సర్కారు తీర్మా నించింది. హైదరాబాద్ మహానగరం కన్నా మిన్నగా చెన్నైని విస్తరించాలన్న దిశగా తమిళనాడు సర్కారు 2018లోనే ఆలోచన చేసింది.హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ పరిధి 7,257 చదరపు కిలోమీటర్లు కాగా దానిని మించి సిఎండిఎను 8,878 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించాలని తలచింది. అయితే ఆ తర్వాత ఈ ఆలోచనను ఆ రాష్ట్ర ప్రభుత్వం పక్కనపెట్టేసింది. తాజాగా ఈ ప్రతిపాదనలకు బూజు దులిపిన డిఎంకె సర్కారు సిఎండిఎ విస్త రణకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇటీవలి కాలంలో చెన్నైలోని మీనంబాక్కం విమానాశ్రయానికి విపరీతంగా రద్దీ పెరుగుతోంది. రానున్న 30 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నగరంలో మరో భారీ విమానాశ్రయానికి తమిళనాడు ప్రణాళికలు రచిస్తోంది. కాంచీపురం జిల్లాలోని పరందూరులో కొత్త విమానాశ్రయాన్ని నిర్మించాలని యోచిస్తోంది. ఇందుకోసం అక్కడి దాదాపు 13 గ్రామాల పరిధిలోని 4,563 ఎకరాలను సేకరించేందుకు యత్నిస్తోంది. చెన్నై విస్తరణతో తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఎంతో మేలు జరగనుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. చెన్నై విస్తరణతో ఈ రెండు జిల్లాల ప్రజలకు ఉపాధి అవకాశాలతో పాటు ఇతరత్రా పారిశ్రామీకరణ ఫలాలు కూడా అందనున్నట్లుగా అం చనా వేస్తున్నారు. ఇక తమిళనాడులోని తెలుగు ఓటర్లు అధికంగా కలిగిన పలు నియోజకవర్గాలు చెన్నైలో విలీనం కానున్నాయి. వీటిలో తిరువళ్లూరు, రాణిపేట, పొన్నేరి, ఉత్తుకోట, శ్రీపెరంబుదూరు నియోజకవర్గాలు ఉన్నాయి.

## సుప్రీంకోర్టు మాజీ జడ్జితో విచారణ జరిపించాలి: కాంగ్రెస్



**గాంధీనగర్, అక్టోబరు 31:** గుజరాత్‌లోని మోర్బీ నగరంలో మచ్చు నదిపై తీగల వంతెన కూలిన ఘటనపై సుప్రీంకోర్టు లేదా హైకోర్టు మాజీ జడ్జితో విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ ప్రమాదంలో బాధితులకు ప్రభుత్వం ఆర్థిక, వైద్య సాయం అందించాలని కోరింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 130 మందికిపైగా మరణించారు. ఈ ఘటనలో మృతులకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాళులు అర్పించారు. బాధి తుల కుటుంబాలకు ఈ కష్టాన్ని తట్టుకొనే శక్తి ఆ భగవంతుడు ఇవ్వాలని ఆయన ప్రార్థించారు. ఖర్గే విలేకర్లతో మాట్లాడుతూ, ఐదు రోజుల క్రితమే సందర్శకుల కోసం వంతెనను తెరిచారని, ఈ నేపథ్యంలో అంతమందిని వంతెనపైకి ఎలా అనుమతించారనే విషయం తెలియాల్సి ఉందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం,సాయంఅందచేసి ఆదుకోవాలని ఖర్గే కోరారు. గాయపడిన వారికి తగిన చికిత్సను అందించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు అక్కడికి చేరుకొన్నారు. అశోక్ గహ్లోత్ కూడా వెళ్లారు. వీలైనంత సాయం చేసేందుకు ప్రయత్నిస్తాం. ఈ అంశంపై మేము రాజకీయం చేయం. ప్రస్తుతా నికి ఎవరినీ నిందించం. దర్యాప్తు నివేదిక వచ్చిన తర్వాతే తప్పు ఎవరిదో తేలుతుందిఅని ఖర్గే పేర్కొన్నారు. గుజరాత్‌లోని మోర్బీ నగరంలో మచ్చు నదిపై తీగల వంతెన కూలిన ఘోర దుర్ఘటనలో మృతుల సంఖ్య భారీగా పెరుగుతోంది.

## ఆసుపత్రిలోచేరిన ఎన్‌సిపినేత శరద్‌పవార్



**ముంబయి:** రాజకీయ కురువృద్ధుడు ఎన్సీపి అధినేత శరద్‌పవార్ ఆసుపత్రి లోచేరారు. ఒంట్లో నలతగా ఉందని చికిత్సకోసం ముంబయిలోని బ్రీచ్‌కాండీ ఆసుపత్రిలో చేరినట్లుఎన్‌సిపి నేతలు తెలిపారు. కొద్దిరోజులపాటు పవార్ ఆసుపత్రిలోనే ఉంటారని, ఆ తర్వాత నవంబరు3నుంచి జరిగే పార్టీ సమా వేశాల్లో పాల్గొంటారని ఎన్‌సిపి ప్రధాన కార్యదర్శి శివాజీరావు గార్జె వెల్లడించారు. మూడు రోజులపాటు ఆసుపత్రిలోనే ఉంటారని, నవంబరు 2న డిశ్చార్జి చేయవచ్చున్నారు. పవార్‌కోసం ఆసుపత్రివద్ద గుమికూడవద్దని ఎన్సీపీ పార్టీనేతలు కార్యకర్తలకు ఆ ఆపార్టీ విజ్ఞప్తి చేసింది. మరోవైపు గత ఏడాది మార్చినెలలో పొత్తికడుపులో నొప్పికారణంగా ఇదే ఆసుపత్రిలో చేరగా ఆయనకు వైద్యులు గాల్‌బ్లాడర్ శస్త్రచికిత్స చేసారు.

## నరమాంసభక్షక బ్యాక్టీరియా 'నెక్రోటైజింగ్ ఫాసిటిస్'

### కోల్‌కతాలో ఒక వ్యక్తి ఈ వైరస్‌బారిన పడి మృతి



**కోల్‌కత్తా, అక్టోబరు 31:** మానవశరీరంలోని మాంసాన్ని తినేసే ఓప్రమాదకర బ్యాక్టీరియా బారినపడి కోల్‌కత్తాలో ఒక వ్యక్తి మృతిచెందాడు. కోల్‌కత్తాలోని ఆర్జీ కర్ మెడికల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆ 44 ఏళ్ల మృణ్మయ్‌రాయ్ అనే వ్యక్తిప్రాణాలు పోగొట్టుకున్నాడు. ఈ బ్యాక్టీరియాను నెక్రోటైజింగ్ ఫాసిటిస్ అని పిలుస్తారని డాక్టర్లు తెలిపారు. అత్యంతప్రాణాంతక నెక్రోసిస్ ఇన్ఫెక్షన్ కలిగిస్తుందన్నారు. చర్మం కింది కణజాలంలో వ్యాపించే ఈ మాంసభక్షక బ్యాక్టీరియా ఎంతో అరుదైనదని వివరించారు. ఇది ఎంతో వేగంగా వ్యాపిస్తుందని సకాలంలో గుర్తించి చికిత్స అందించకపోతే ప్రాణహాని తప్పదని వెల్లడించారు. మృణ్మయ్‌రాయ్ మధ్యమ్‌గ్రామ్‌ప్రాంతానికి చెందిన వ్యక్తి. ఇటీవల రైలులో ప్రయాణిస్తూ బోగీనుంచి పడిపోయాడు. నడుంకిందిభాగంలో ఆతడికి ఓరాడ్‌గుచ్చుకుంది. ఓవారంపాటు స్థానిక నర్సింగ్‌హోమ్‌లో చికిత్స పొందాడు. ఆతడి ఆరోగ్యపరిస్థితి మరింత క్షీణించడంతో ఆర్జీకర్ మెడికల్‌కళాశాల ఆసుపత్రికి తరలించారు. ట్రవుమా కేర్ యూనిట్‌లో ఆతడికి చికిత్స అందించగా పరిస్థితి మరింతగా విషమించింది. ఆతడి తీవ్ర అనారోగ్యానికి కారణం ఏంటన్నది వైద్యపరీక్షల్లో వెల్లడయింది. ఆతడు ప్రాణాంతక నెక్రోటైజింగ్ ఫాసిటిస్ బారినపడినట్లు నిర్ధారణ అయింది. అప్పటికే ఆ మాంసాహార బ్యాక్టీరియా ఆతడి జననావయవాల లోపలి భాగాలను తినేసినట్లు గుర్తించారు. ఇతర శరీరభాగాల కణజాలం కూడా నెక్రోసిస్‌కు గురికావ డంతో తాము ఏమీ చేయలేకపోయామని వైద్యులు తెలిపారు. నెక్రోటైజింగ్ ఫాసిటిస్ బ్యాక్టీరియా మొదట రక్తనాళాలపై దాడిచేసి థ్రాంబోసిస్ (నాళాల్లో గడ్డలు) కలిగిస్తుం దని వైద్యకళాశాల ప్రొఫెసర్ హిమా స్వరాయ్ వెల్లడించారు. కండరాలు, కణజా లాలకు క్రమేపీ రక్తసరఫరాను తగ్గించి చివరికి ఏమాత్రం రక్తం అందకుండా చేస్తుందని వివరించారు. కాగా మృణ్మయ్‌రాయ్ మద్యపానానికి బానిస అవడంవల్ల ఆతడిలో వ్యాధి నిరోధక శక్తిచాలా తక్కువగా ఉందని అందుకే ఆతడు నెక్రోసిస్‌కు త్వరగా బలయ్యాడని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

## లొంగిపోయిన మిలిటెంట్లకు లక్షన్నరచొప్పున పునరావాసం

### అస్సాం సిఎం హిమంత బిశ్వశర్మ




**గువాహతి, అక్టోబరు 31:** అస్సాం ప్రభుత్వం లొంగిపోయిన మిలిటెంట్ల పునరావాసం కోసం ప్రతి ఒక్కరికి రూ.1.5 లక్షలుచొప్పున నగదుసాయం అందచేసింది. ఇప్పటివరకూ 318 మంది మిలిటెంట్లు లొంగిపోయినట్లు సర్కారు ప్రకటించింది. యునైటెడ్ గూర్ఖా పీపుల్స్ ఆర్గనైజేషన్, టివా లిబరేషన్ ఆర్మీ, కుకి నేషనల్ లిబరేషన్ ఆర్మీ, యునైటెడ్ లిబరేషన్‌ఫ్రంట్ ఆఫ్ అస్సాం, దిమాసా నేషనల్ లిబరేషన్ ఆర్మీలకు చెందిన లొగిపోయిన మిలిటెంట్లకు ఈసాయం అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ అన్నారు. లొంగిపోయిన మిలిటెంట్లు జనజీవనస్రవంతిలో కలిసి స్వయం ఉపాధిని వెదుక్కునేందుకు వీలుగా ఈ సాయం అందిస్తున్నట్లు తెలిపారు. హింసామార్గం వీడి జనజీవన స్రవంతిలోనికి వచ్చేవారికి ఈసాయం విధిగా అందిస్తామన్నారు. డిఎన్ఎల్ఎకు చెందిన 11 మంది సభ్యులు మాత్రమే లొంగిపోయారని, ఇపుడు మొత్తం గ్రూప్ శాంతిచర్చల్లో పాల్గొంటున్నదని అన్నారు. ఈ గ్రూపుతో శాంతి ఒప్పందం జరుగుతుందన్న విశ్వాసం ప్రకటించారు. గడచిన 18 నెలలుగా ఉల్ఫా మినహా ఇతర అన్ని గ్రూపులు కూడా జనజీవనస్రవంతిలోకి వచ్చాయని అనేకమంది శాంతి ఒప్పందాలపైనా సంతకాలుచేసారనిశర్మ అన్నారు. ఒకానొకరోజు ఉల్ఫా కూడా చర్చలకు వస్తుందన్న నమ్మం ఉందని ఆయన అన్నారు. ఉల్ఫా మిలిటరీచీఫ్ పరేష్ బారువా శాంతిప్రక్రియలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తిచేసారు. రక్తంతోకాదని, చర్చలద్వారానే అస్సాం సమస్య పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. ఉల్ఫాలో రెండు వర్గాలున్నాయి. ఒక వర్గం శాంతి చర్చల్లో పాల్గొన్నది. బారువా ఆధ్వర్యంలోని గ్రూప్ ఇప్పటికీ తుపాకీలతోనే కొనసాగుతోంది. మైన్మార్‌నుంచి కార్యకలాపాలు సాగిస్తోంది. ఎగువ అస్సాంలోని నాలుగైదు జిల్లాల్లో పటిష్టంగా ఉంది. గడచిన 18 నెలలుగా ప్రభుత్వం చేపట్టిన పునరావాసంలో 6780 మంది మిలిటెంట్లు సాయం పొందారన్నారు. ప్రజలను చీల్చేందుకు ఎలాంటి హింసావాదాన్ని అస్సాం ప్రజలు అంగీకరించరన్నది తేలిందని ఆయన అన్నారు. ఆఫ్‌స్పా చట్టం 1980నుంచి అమలులో ఉందని, ఇపుడు 65శాతం ప్రాంతంలో చట్టం ఎత్తివేసారన్నారు. రానున్న కాలంలో మరికొంత ప్రాంతంలో ఈ చట్టం ఎత్తివేయగలమని హిమంతబిశ్వశర్మ పేర్కొన్నారు.

## స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీకి ఘననివాళి



**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీకి వర్థంతి సంద ర్భంగా ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీకేంద్ర కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, మాజీ పార్టీ చీఫ్ సోనియాగాంధీ ఇతర సీనియర్ నాయకులు శక్తిస్థల్ స్మారకం వద్ద పూల మాలలు వేసి నివాలులర్పించారు. ఆమె చూపించిన ప్రేమ ఉన్నత విలువలనే గుండెనిండా నింపుకుని ముందుకు సాగుతున్నట్లు ఎంపి రాహుల్ గాంధీ పేర్కొన్నారు. వ్యవసాయం, ఆర్థికవ్యవస్థ, మిలిటరీశక్తిపరంగా స్వర్గీయ ఇందిర చేసిన సేవలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలిచాయని ప్రపంచదేశాల్లో భారత్‌ను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాయని అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో బంగ్లాదేశ్‌కు విముక్తికల్పించడంలోనూ, హరిత విప్లవం సాధనలోను, ఇందిరాగాంధీ దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చారని అన్నారు. దేశ అభివృద్ధికి మొక్కవోని ధైర్యంతో ఆమెచూపించిన తెగువ, విశేష కృషి అందరికీ మార్గదర్శకమని వెల్లడించింది. 1984లో ఇందిరాగాంధీని ఇదేరోజు ఇద్దరు ఆమె సొంత సెక్యూరిటీ గార్డులే హత్యచేసిన సంగతి తెలిసిందే.

## 'రెండువేళ్ల పరీక్షలు' చేసేవారికి కఠిన శిక్షలు: సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,అక్టోబరు 31:** అత్యాచారం జరిగినట్లు తేల్చడానికి రెండువేళ్లతో పరీక్ష (టూ ఫింగర్ టెస్ట్) నిర్వహించడం పట్ల సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మన సమాజంలో ఈ విధానం ఇంకా కొనసాగుతుండడం దురదృష్టకరమని వ్యాఖ్యానించింది. ఇక మీదట కొనసాగకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. అత్యాచారం, హత్య కేసులో ఓ వ్యక్తిని ట్రయల్ కోర్టు దోషిగా తేల్చగా, దీన్ని కొట్టివేస్తూ ఝార్ఖండ్ హైకోర్టు నిందితుడిని విడుదల చేసింది. హైకోర్టు తీర్పును జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లీతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం రద్దు చేసింది. ట్రయల్ కోర్టు తీర్పునే సమర్థించింది. అత్యాచార బాధితులను పరీక్షించేందుకు చేసే టూ ఫింగర్ టెస్ట్ మహిళల గోప్యత, గౌరవానికి భంగకరమని దశాబ్దం క్రితమే సుప్రీంకోర్టు స్పష్టం చేయడాన్ని గుర్తుచేసింది. ఓ మహిళ శృంగారంలో చురుగ్గా ఉన్నంత మాత్రాన ఆమె అత్యాచారానికి గురి కాదని చెప్పలేమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పాఠ్యాంశాల నుంచి, విద్యా మెటీరియల్ నుంచి టూ ఫింగర్ టెస్ట్ అంశాన్ని తొలగించాలని ఆదేశించింది. ఈ టెస్ట్ నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, రాష్ట్రాల డిజిపిలను కోరింది.

# 141కి పెరిగిన 'బ్రిడ్జి' మృతులు

● సామర్థ్యం 150 అయితే, 650 మంది సందర్శకులు వంతెనపైకి ● ఇంకా 100మంది ఆచూకీ గల్లంతు



**అహ్మదాబాద్, అక్టోబరు 31:** గుజరాత్‌లోని మోర్బిప్రాంతంలోని మచ్చునదిపై జరిగిన కేబుల్‌బ్రిడ్జి కూలిపోయిన సంఘటన గుజరాత్ చరిత్రలో బ్లాక్ సండే లాంటిదని నిపుణులు చెపుతున్నారు. ఈ వంతెనపై నడిచేందుకు 17 రూపాయలు టికెట్ వసూలుచేస్తారు. కానీ ఆదివారం జరిగిన సంఘటనతో ఈ 17 రూపాయల టికెట్ డెత్ టికెట్‌గా పలువురికి మారింది. నిర్వహణ, పర్యవేక్షణకు నియమించిన ఓరేవా కంపెనీ ఈ కాంట్రాక్టును 15 ఏళ్లపాటు కొనసాగిస్తోంది. ఈజీ మనీకోసం చేపట్టిన వంతెన ప్రారంభం ఒక్కసారిగా విషాదంతో ముగిసింది. శతాబ్దాలకుపైబడిన ఈ వంతెనపైకి సామర్థ్యానికి మించి సందర్శకులను వదిలారు. సుమారు 650 టికెట్లను విక్రయించినట్లు తేలింది. అయితే ఈ వంతెన కేవలం 150నుంచి 200 మందిని మాత్రమే భరిస్తుంది. వంతెనపై నడిచేందుకు వీలులేదని చెపుతున్నప్పటికీ పర్యాటకులను ఒక్కసారిగా వదిలారు. ఇప్పటివరకూ సుమారు 11 మందిని అరెస్టుచేసారు. ఐపిసి 304, 308, 114 సెక్షన్లకింద ఏజెన్సీపై కేసులు నమోదుచేసారు. ఓరేవా కంపెనీపేరిట నమోదయిందేకానీ ఎవరిపేర్లు లేవు. అలాగే బాధ్యత వహించాల్సిన మున్సిపల్‌సిబ్బందిపైనా ఎలాంటి కేసులు నమోదు చేయలేదు. ఇప్పటికీ 100 మందికిపైగా ఆచూకీ గల్లంతయిందని అధికారులే పేర్కొంటున్నారు. మోర్బి మున్సిపాలిటీ చీఫ్ ఆఫీసర్ సందీప్‌సింగ్ ఝాలా మాట్లాడుతూ మచ్చునదిపై ఉన్న ఈ కేబుల్ బ్రిడ్జి ఓరెవా కంపెనీకి నిర్వహణ, మరమ్మతులు, పర్యవేక్షణకు 15 ఏళ్లకు లీజుకిచ్చినట్లు తెలిపారు. ఆధునీకరణకోసం ఈ ఏడాది మార్చిలో మూసి వేసామని తెలిపారు. ఈనెల 26వ తేదీనే పనుల తర్వాత ప్రారంభించారని, అదికూడా గుజరాతీ కొత్తసంవత్సరంరోజున ప్రారంభించినట్లు తెలిపారు. ఆధునీకరణ తర్వాత ఓరెవ కంపెనీ యజమాని జైసుఖ్ ఈ వంతెననుప్రారంభించారని తేలింది. ఇప్పటి వరకూ మొత్తం 141 మంది చనిపోయారు. మరికొందరి ఆచూకీ తెలియాల్సి ఉంది. రాజ్‌కోట్ రేంజి ఐజి యజమానిపేరు లేకపోవడంపై స్పందిస్తూ ఎవరు బాధ్యులని తేలినా వారిపై చర్యలు తప్పకుండా ఉంటాయని, సిట్ నియమించినందున వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన అన్నారు. ఈ వంతెనను యూరోపియన్ తరహా డిజైన్‌లో మోర్బి వాఫ్జీ ఠాకూర్ మహారాజా నిర్మించారు. 125 ఏళ్లక్రితం ఆయన్ను బ్రిటన్ రాణి నైట్ కమాండర్ ఆఫ్‌ది స్టేట్ ఆఫ్ ఇండియాగా అవార్డునిచ్చింది. 765అడుగుల పొడవు, 4.6 అడుగుల వెడల్పు, భూమికి 60అడుగుల ఎత్తులో ఉంటుంది. మోర్బి మహారాజా ఈ ప్రాంతాన్ని 1922 వరకూ పరిపాలించారు.ఆయనే ఈవంతెనను నిర్మించాలని నిర్ణయించారు. ఆకాలంలోనే అది సాంకేతికతకు పెట్టిందిపేరుగా నిలిచింది. దర్బార్‌గఢ్‌పేలస్‌నుంచి నజర్‌బాగ్‌పేలస్‌ను కలిపే విధంగా ఈ వంతెనను నిర్మించారు. ఆనాటి మహారాజాల నివాసాలను కలిపేందుకు ఈ వంతెన ఉపకరించింది.

# 63.55 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు

**జెనీవా, అక్టోబరు 31:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. సోమవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 63.55 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.94 లక్షలమంది చనిపోయారు. మరో 36,144 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 61.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.43 కోట్లమందికికరోనాసోకి 19.41లక్షలమంది చనిపోయారు. మరో 7706మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.71 కోట్లకుపైగా నమోదుకాగా మరో 53.01 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.77కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.52 లక్షలమంది చనిఓయారు. మరో 7793 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.58 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.37 కోట్లకుపైగా నమోదయ్యాయి. వారిలో 14.87 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 9513 మందిపరిస్థితి విషమంగాఉంటే రికవరీలు పెరుగుతున్నాయి. 18.72 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. 49.47 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.32లక్షలమంది చనిపోయారు.మరో10,130 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,39,462 మందిపరిస్థితి విష మంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.26కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 2,57,850 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,10,153 మందిపరిస్థితి మరింత విష మించింది. 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 21,581 మంది చనిపోయారు. రికవరీలు 1.23 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 2,52,214 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు.

**65.94 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు**



## చైనాలో కంచెలు దూకి పారిపోయిన ఉద్యోగులు!

### అక్కడి ఐఫోన్ ఫ్యాక్టరీలో తగ్గనున్న ఉత్పత్తి

**బీజింగ్, అక్టోబరు 31:** చైనా కొవిడ్ జీరో పాలసీ ఆ దేశ ప్రజలను బెంబేలెత్తిస్తోంది. అక్కడివారు లాక్‌డౌన్ పేరు వింటేనే వణికిపోతున్నారు. కొవిడ్ ఆంక్షలను తప్పించుకునేందుకు జెంగ్‌ఝౌలోని అతి పెద్ద ఫ్యాక్టరీ నుంచి సిబ్బంది ఫెన్సింగ్ దూకి బయటకు వెళుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. వారంతా వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న స్వస్థలాలకు కాలినడకనే వెళుతున్నట్లు సమాచారం. చైనా మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం వారంతా ఫాక్స్‌కాన్ సిబ్బంది అని తెలుస్తోంది. జెంగ్‌ఝౌ నగరంలో అతిపెద్ద ఐఫోన్ ఫ్యాక్టరీ నుంచి కార్మికులు కంచెలు దూకుతున్నారు. అక్కడి నుంచి దొంగచాటుగా బయటపడి, పారిపోతున్నారు అంటూ ఓ నెటిజన్ వీడియో షేర్ చేశారు. హెనాన్ జెంగ్‌ఝౌలో ఫాక్స్‌కాన్ ప్లాంట్ ఉంది. దానిలో యాపిల్ ఉత్పత్తులు అసెంబుల్ చేస్తారు. అందులో తాజాగా విడుదలైన ఐఫోన్ 14 పరికరాలు కూడా ఉన్నాయి. ఆ ఫ్యాక్టరీలో కొవిడ్ కేసులు వెలుగు చూడడంతో పలువురు సిబ్బందిని ఫాక్స్‌కాన్ సంస్థ క్వారంటైన్‌లో ఉంచిందని వార్తలు వచ్చాయి. ఉద్యోగుల సంచారంపై కఠిన ఆంక్షలు విధించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఆ తర్వాత నుంచి కంచెలు దూకిన దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ఫాక్స్‌కాన్ కేంద్రం 3,50,000 మందికి ఉపాధి కల్పించగలదు. అయితే ప్రస్తుతం ఎంతమంది పనిచేస్తున్నారో తెలీదు. అలాగే ఆ కేంద్రంలోని 20 వేల మందికి వైరస్ సోకిందన్న వార్తలను ఫాక్స్‌కాన్ తోసిపుచ్చింది. అయితే ఈ వీడియోలు వెలుగులోకి రావడంతో ఇంటికి వెళ్లాలనుకునే ఉద్యోగుల కోసం సంస్థ, ప్రభుత్వ యంత్రాంగం వాహనాలను ఏర్పాటు చేసింది. చైనా కొవిడ్ ఆంక్షలను కఠినతరం చేయడంతో యాపిల్ ఐ ఫోన్ల ఉత్పత్తి వచ్చే నెలలో దాదాపు 30 శాతం పడిపోవచ్చని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ లోటును భర్తీ చేసుకోవడానికి షెన్‌జెన్ నగరంలోని మరో కేంద్రంలో ఉత్పత్తిని పెంచనున్నట్లు తెలుస్తోంది. ఎలక్ట్రానిక్ తయారీదారులకు అత్యంత కీలకమైన సెలవుల సీజన్‌లో ఈ ఆంక్షలు రావడంతో ఉత్పత్తిపై ప్రభావం పడనుంది. దీనిపైఫాక్స్‌కాన్ స్పందించింది. లోటును భర్తీ చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది.



## రాజ్‌కోట్ ఎంపి కుటుంబంలో 12 మంది మృతి

### విషాదాన్ని నింపిన కేబుల్‌బ్రిడ్జి సందర్శన

**మోర్బి(గుజరాత్),అక్టోబరు 31:** రాజ్‌కోట్ లోక్‌సభసభ్యుడు మోహన్ కుందారియా కుటుంబానికి చెందిన 12మంది కేబుల్ బ్రిడ్జి కూలిన ఘటనలో మృతి చెందినట్లు వెల్లడించారు. వారంతా కూడా ఆదివారం బ్రిడ్జిని సందర్శించేందుకు వెళ్లారని బిజెపికి చెందిన రాజ్‌కోట్ ఎంపి వెల్లడించారు. కుందారియా మాట్లాడుతూ తన కుటుంబంలోని 12మంది చనిపోయారని, వారిలో ఐదుగురు చిన్నారులు, నలుగురు మహిళలున్నారని ముగ్గురుపురుషులు ఉన్నారని, వీరంతా తనకు తన సోదరునికి అత్యంత సన్నిహిత బంధువులని తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులను ఎవ్వరినీ వదిలిపెట్టబోమని కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టంచేసారు. ఆదివారం శెలవుదినం కావడంతో కేబుల్‌బ్రిడ్జికి సందర్శకుల తాకిడి పెరిగింది. సామర్థ్యానికి మించి వెళ్లడంవల్లనే వంతెన కూలిందని నిపుణులు చెపుతున్నారు. అయితే వారిలో ఎంపి కుటుంబీకులు కూడా ఉండటం విషాదాన్ని నింపింది. సంఘటన జరిగిన అర్థగంటకే ఈప్రాంతానికి వచ్చానని, ముందురోజునుంచి సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## అంతులేని బాధను అనుభవించా: ప్రధాని మోడీ



**గాంధీ నగర్, అక్టోబరు 31:** గుజరాత్‌లోని మోర్బీ నగరంలో మచ్చు నదిపై తీగెల బ్రిడ్జి ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటన తననెంతో బాధించిందని ప్రధాని నరేంద్రమోడీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని కేవడియాలో ఉన్న ఐక్యతా ప్రతిమ వద్ద ప్రధాని నివాళి అర్పించారు.' ప్రస్తుతం కేవడియాలో ఉన్నా, నా ఆలోచనంతా మోర్బీ బాధి తుల గురించే. ఇంతటి బాధను అనుభవించిన సందర్భాలు చాలా తక్కువ. ఒకవైపు గుండె అంతా విషాదం నిండి ఉన్నా, తప్పక నిర్వహించాల్సిన విధులు ముందున్నాయి. ఆదివారం రాత్రే గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మోర్బీకి చేరుకున్నారు. సిఎం సహాయ చర్యలను పర్య వేక్షిస్తున్నారు.వాటిలో ఎలాంటి అలసత్వం ఉండదని మీకు హామీ ఇస్తు న్నాను. ఈఘటనకు గత కారణాలను గుర్తించేందుకు కమిటీని నియ మిం చాం. ఈ క్లిష్టసమయంలో బాధితకుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుం దని, గాయపడిన వారికి తక్షణ వైద్యం అందేలా చూస్తున్నాం' అని ప్రధాని నరేంద్ర మోడీ విచారం వ్యక్తంచేశారు. సవాళ్లను ఎదుర్కొంటూ తన పనిని కొనసాగించిన విషయంలో పటేల్ ఆదర్శమని నివాళి అనంతరం వ్యాఖానించారు.

## ఉరి ప్రాక్టీస్ చేస్తూ 12యేళ్ల బాలుడి మృతి



**బెంగళూరు, అక్టోబరు 31:** స్కూలులో జరిగే నాటకంలో పాల్గొనేందుకు ఇంట్లో ప్రాక్టీస్ చేస్తూ ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. కర్ణాటకలోని చిత్రదుర్గలో చోటు చేసుకుందీ విషాదకర సంఘటన. బాలుడి తల్లిదండ్రులు, పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, చిత్రదుర్గకు చెందిన నాగరాజ్ గౌడ, భాగ్యలక్ష్మి దంపతులు తిప్పాజీ సర్కిల్‌లో చిన్నపాటి హోటల్ నడుపుతుంటారు. ఈ దంపతుల కుమారుడు సంజయ్ గౌడకు 12యేళ్లు. బదవానెలోని ఓ స్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్నాడు. సంజయ్‌ను ఇంట్లో ఉంచి నాగరాజ్, భాగ్యలక్ష్మి హోటల్‌కు వెళ్లిపోయారు. రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్న భాగ్యలక్ష్మి ఎన్నిసార్లు తలుపుతట్టినా సంజయ్ తెరవలేదు. దీంతో పక్కింటి వాళ్ల సాయంతో తలుపులు బద్దలు కొట్టి చూడగా, ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకున్న సంజయ్ కనిపించాడు. కిందకి దింపి పరీక్షించగా, అప్పటికే ప్రాణాలు కోల్పోయిన తేలింది. స్కూలులో త్వరలో జరగబోయే వేడుకలలో పాల్గొనేందుకు సంజయ్ ప్రాక్టీస్ చేస్తున్నాడని తండ్రి నాగరాజ్ చెప్పారు. భగత్‌సింగ్ నాటకం ప్రాక్టీస్ చేస్తున్నాడని వివరించారు. ఈ తరుణంలో ఉరి వేసుకునే సీన్‌ను ప్రాక్టీస్‌చేస్తూ ప్రమాదవశాత్తూ చనిపోయి ఉంటాడని నాగరాజ్ చెప్పారు. అయితే స్కూల్ యాజమాన్యం మాత్రం నాటకం వేయాలని కానీ, భగత్‌సింగ్ వేషం పోషించాలని కానీ విద్యార్థులు ఎవరికీ చెప్పలేదని స్పష్టం చేసింది. దీంతో సంజయ్ మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

01-11Pg10exHMNWJQE:Layout 1 11/1/22 12:15 AM Page 1



# పసికూన ఐర్లాండ్‌పై ఆస్ట్రేలియా విజయం

## 42 పరుగుల తేడాతో ఐర్లాండ్ ఓటమి

## మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఆరోన్‌ఫించ్



**సిడ్నీ:** కీలకమైన టి20 ప్రపంచకప్ మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై ఆస్ట్రేలియా విజయం సాధించింది. 42 పరుగుల తేడాతో గెలుపొందింది. 180 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్‌ను 18.1 ఓవర్లలో 137 పరుగులకే ఆలౌట్‌చేసింది. ఈ మ్యాచ్‌లో విజయంతో ఆసీస్ ఐదు పాయింట్లతో గ్రూప్‌వన్‌లో రెండోస్థానానికి పెరిగింది. సెమీస్ ఆశలు సజీవంచేసుకుంది. అయితే పసికూన అయినా ఐర్లాండ్ జట్టు ఆసీస్‌ను ఇబ్బందులుపెట్టింది. వికెట్‌కీపర్ టక్కర్ 48 బంతుల్లో తొమ్మిదిఫోర్లు ఒక సిక్స్‌కొట్టి 71 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఒకదశలో ఆసీస్‌కు చుక్కలు చూపించాడు. మరో ఎండ్‌లో క్రమంతప్పకుండా వికెట్లు పడుతున్నా ఒంటరిపోరుచేసి ఐర్లాండ్ శిబిరంలో ఆశలు రేకెత్తించాడు. చివరికి లిటిల్‌రనౌట్‌గా వెనుదిరగడంతో టక్కర్ అద్భుత ఇన్నింగ్స్‌కు తెరపడింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 179 పరుగులుచేసింది.

ఐర్లాండ్ బౌలర్లు కట్టు దిట్టంగా బౌలింగ్‌చేసి ఆరంభంలోనే ఆసీస్‌ను ఇబ్బందులకు గురిచేసారు. వార్నర్‌మూడు, మార్ష్2 వికెట్లను తీసి ఐర్లాండ్‌కు బ్రేక్ ఇచ్చాడు మెకార్థీ. మాక్స్‌వెల్ 13పరుగులతో సత్వరమే పెవిలియన్‌కు చేరాడు. ఈదశలో ఆరోన్‌ఫించ్ మార్కస్ స్టొయినస్‌లు ఆసీస్‌ను ఆదుకున్నారు. ముఖ్యంగా ఫించ్ 44 బంతుల్లో ఐదుఫోర్లుమూడు సిక్సులతో 63 పరుగులుచేసి చెలరేగాడు. ఒకదశలో స్కోరుబోర్డు 200 దాటుందనుకున్నా చివరిలో ఐర్లాండ్ బౌలర్లు మళ్లీ కట్టడిచేసారు. నాలుగో వికెట్‌కు 70 పరుగుల భాగస్వామ్యం అందించిన ఫించ్, స్టొయినస్‌ను వెంటవెంటనే ఔట్‌చేసారు. దీనితో 290 ఓవర్లకు ఆసీస్ 179 పరుగులు చేసింది. ఐర్లాండ్ బౌలర్లలో మెకార్థి మూడు వికెట్లు జాష్ లిటిల్ రెండు వికెట్లుతీసారు. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో టక్కర్ తర్వాత రెండో అత్యధిక పరు గులు 14 మాత్రమే చేసారు. డెలనీ 14 పరుగులు, స్టిర్లింగ్ 11 పరుగులు, మార్క్ అడైర్ 11పరుగులు, కెప్టెన్ ఆండ్రూ బాల్‌బెర్నీ ఆరుపరుగులుచేసి వెనుదిరిగారు. టక్కర్‌కు ఏఒక్కరు సహకరించినా మ్యాచ్ ఫలితం మరోలా ఉంటుందని నెటిజన్లు పోస్టులు పెట్టారు. ఆసీస్‌బౌలర్లలో కమిన్స్ మాక్స్‌వెల్, మిచెల్‌స్టార్క్, ఆడంజంపా రెండు వికెట్లు చొప్పున తస్తే స్టొయినిస్ ఒక వికెట్‌తీసాడు. 63 పరుగులు చేసి ఆసీస్ విజయంలో కీలకంగామారిన ఆరోన్‌ఫించ్ ప్లేయర్‌ఆఫ్‌దిమ్యాచ్‌గా నిలిచాడు.



## ఫీల్డింగ్‌లో వైఫల్యంవల్లే జట్టు ఓటమి

### భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ

**పెర్త్:** దక్షిణాఫ్రికాచేతిలో ఓటమి చవిచూసిన భారత్‌జట్టు ఆటతీరుపై కెప్టెన్ రోహిత్ ఓటమిని అంగీకరించాడు. ఫీల్డింగ్‌లో తమజట్టు దారుణప్రదర్శన చేసిందని అన్నాడు. ఫీల్డ్‌లో మాప్రదర్శన సరిగ్గా లేదని, గతంలో మేం ఎన్నోసార్లు ఇలాంటిపరిస్థితుల్లో ఆడామని, కాబటి పరిస్థితులను మా ఓటమికి కారణంగాచెప్పి తప్పించుకోలేమని అన్నాడు. మాప్రదర్శన నిలకగడగా ఉండాలనికోరుకుంటున్నామని, మాకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగంచేసుకోలేకపోయామని నాతోపాటు మేం కొన్ని రనౌట్‌లను మిస్‌చేసామని అన్నాడు. ఇక అశ్విన్‌తో 18వ ఓవర్ వేయించడంపైనా కెప్టెన్ స్పందించాడు. స్పిన్నర్లతోచివరి ఓవర్లను వేయిస్తే ఏమవుతుందో నాకుతెలుసు. అందుకే చివరి ఓవర్‌కుముందే అశ్విన్‌తో బౌలింగ్‌చేయించాలనుకున్నానని అన్నాడు. సీమర్లతో సరైనఓవర్లు వేయించాలనుకున్నా. కొత్త బ్యాటర్ కావడంతో అశ్విన్‌బౌలింగ్ చేయడానికి ఇదే సరైన సమయం అనుకున్నానన్నాడు. దక్షిణాఫ్రికాతోజరిగిన మ్యాచ్‌లో పేలవమైన ఫీల్డింగ్‌తో మ్యాచ్‌ను రోహిత్‌సేన చేజార్చుకున్న విషయం తెలిసిందే. జోరుమీదున్న మార్‌క్రమ్ 12వ ఓవర్‌లో అశ్విన్ బౌలింగ్‌లో ఇచ్చిన ఓ తేలికైన క్యాచ్‌ను డీప్‌మిడ్‌వికెట్‌లో కోహ్లీ విడిచిపెట్టాడు. ఇక 13వ ఓవర్‌లో మార్‌క్రమ్‌ను రనౌట్‌చేసే చక్కని అవకాశాన్ని రోహిత్ వృధాచేసాడు. అతిసమీపంనుంచి కూడా ఆతడు స్టంప్స్‌ను కొట్టలేకపోయాడు. సూర్యకుమార్ సరిగ్గాత్రోచేసి ఉంటే 9వ ఓవర్‌లోకూడా మార్‌క్రమ్ ఔట్ అయ్యేవాడు. టి20 ప్రపంచకప్‌లో భారత్ నిన్న తొలిపరాజయాన్ని మూటగట్టుకుని పాయింట్లపట్టికలో రెండోస్థానానికి పడిపోయింది.

## ప్రపంచకప్ నుంచి ఇంటిముఖంవైపు పాకిస్థాన్

### బైబై పాక్ అంటూ భారత్ నెటిజన్ల ప్రతీకారం




**పెర్త్:** దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఓటమి పాకిస్థాన్ సెమీస్ అవకాశాలపై ప్రభావంచూపించింది. పాక్‌కు టెక్నికల్‌గా ఇప్పటికీ సెమీస్‌చేరే అవకాశం ఉన్నప్పటికీ ఆజట్టు టాప్‌ఫోర్‌లో నిలవడం దాదాపుకష్టమే. చివరి రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా భారత్ దక్షిణాఫ్రికా జట్లు చిత్తుగా ఓడితే తప్పితే పాకిస్థాన్ సెమీస్‌చేరలేదు. సెమీస్‌రేసులో దక్షిణాఫ్రికా ముందంజలో ఉంటే భారత్ తర్వాత స్థానంలో ఉంది. మనజట్టు ఓడితే ఎప్పుడూ విమర్శిస్తూ లేదంటే బాధపడే ఫ్యాన్స్ సఫారీల చేతిలోఓటమిని మాత్రం వేడుకచేస్తున్నారు. కారణం పాక్ సెమీస్‌కు చేరే అవకాశాలు దాదాపుగా మూసుకుపోయాయి. బైబై పాకిస్తాన్ అంటూ టీమిండియా ఫ్యాన్స్ సోషల్‌మీడియాలో పోస్టులుపెడుతున్నారు. 2021 టి20 ప్రపంచకప్‌లో భారత్ తొలిరౌండ్‌లోనే ఇంటిముఖం పడితే పాకిస్థానీ బైబై ఇండియా అంటూ వెక్కిరింత ధోరణిలో అవహేళనచేసారు. ఇందుకుప్రతీకారంగా ఇపుడు భారత నెటిజన్లు బైబై పాకిస్థాన్ అంటూ ప్రతీకారంతీర్చుకుంటున్నారు. ఈమ్యాచ్‌లో మార్‌క్రమ్ ఇచ్చిన తేలికైన క్యాచ్‌ను విరాట్‌కోహ్లీ వదిలేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తనచేతుల్లోని జారిన బంతిని విరాట్‌మళ్లీ అందుకునే యత్నంచేసినా ఫలితం రాలేదు. దీనితో బౌలింగ్‌వేసిన అశ్విన్ తనకుతాను నమ్మలేకపోయాడు. ఇపుడు దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఓటమి పాలవడంతో ఆ ప్రభావం పాకిస్థాన్‌పై చూపిస్తోంది. ప్రపంచకప్‌నుంచి పాక్ ఇంటిముఖం పడుతుందని నెటిజన్లు సంబరాలతో పోస్టులు వెల్లువెత్తించారు.

## బంగ్లా పర్యటనకు టెస్ట్, వన్డే జట్టు రె'ఢీ'



**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌పర్యటనకు టీమిండియా జట్టును బిసిసిఐ ప్రకటించింది. వన్డే, టెస్ట్‌జట్టును సెలక్టర్లు ఒకేసారి సెలక్ట్‌చేసారు. భారత జట్టులో ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా వచ్చాడు. మోకాలి గాయంతో శస్త్రచికిత్స చేయాల్సిన జడేజా టి20 ప్రపంచకప్‌కు దూరం అయ్యాడు. భారత్ బంగ్లా టూర్ డిసెంబరు నాలుగున వన్డేసిరీస్‌తో ప్రారంభం అయి డిసెంబరు 26న రెండో టెస్టుతోముగుస్తుంది. జడేజా వన్డే టెస్ట్‌జట్టులో చోటుదక్కించు కున్నాడు. ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యాకు విశ్రాంతి ఇచ్చారు. ప్రస్తుతం టి20 ప్రపంచకప్‌తర్వాత భారత్‌న్యూజిలాండ్‌పర్యటిస్తుంది. ఈ పర్యటనకు కెప్టెన్ రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ ఇద్దరికీ విశ్రాంతి ఇచ్చారు. బంగ్లాపర్యటనకు వారిద్దరూ తిరిగి జట్టులోకి వచ్చారు. వెన్నుగాయం కారణంగా టి20 ప్రపంచకప్‌కు దూరమైన దీపక్‌చాహార్‌కూడా జట్టులోకి వచ్చాడు. రజత్‌పటీదార్, రాహుల్‌త్రిపాఠిలను కూడా ఎంపికచేసారు. వన్డే జట్టులో కెప్టెన్ రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్ వైస్ కెప్టెన్; శిఖర్‌ధావన్, విరాట్‌కోహ్లీ, రజత్‌పాటీదార్, శ్రేయస్ అయ్యర్, రాహుల్‌త్రిపాఠి, రిషబ్‌పంత్, ఇషాన్‌కిషన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్; వాషింగ్టన్‌సుందర్, శార్దూల్‌ఠాకూర్; వమ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, దీపక్‌చాహర్, యష్‌దయాల్‌లు ఉంటారు. ఇక టెస్ట్ జట్టులో రోహిత్, రాహుల్, శుభమన్‌గిల్, ఛటేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రిషబ్‌పంత్, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్‌లు ఉంటారు.

## అడిలైడ్‌లో బంగ్లాతో భారత్ ఢీ



**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లోభాగంగా టీమిండియా అడిలైడ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనున్నది. ఇండియా ఇప్పటికే అడిలైడ్‌చేరుకుంది. ఇందుకు సంబంధించిన విడియోను బిసిసిఐ పోస్టుచేసింది. అయితే బంగ్లాతో జరిగే మ్యాచ్‌కు వర్షం అడ్డు వస్తుందన్న అంచనాలున్నాయి. వాతావరణ శాఖ నివేదికప్రకారం అడిలైడ్‌లో 90శాతం వర్షంకురిసే అవకాశం ఉందని తేలింది. దక్షిణాఫ్రికాతో జరిగినమ్యాచ్‌లో ఓటమి పాలయిన భారత్ బంగ్లాదేశ్‌తోజరిగే మ్యాచ్ ఒకవేళ వర్షం కారణంగా రద్దు అయితే చరోపాయింట్ వస్తుంది. అలా జరిగితే భారత్ జింబాబ్వేతో జరిగేమ్యాచ్‌లో భారత్ తప్పక గెలవాలి. ఎలాంటి సమీకరణాలతో పనిలేకుండా భారత్‌న ఏరుగాసెమీస్ చేరాలంటేమిగిలిన రెండు మ్యాచ్‌లలో తప్పక విజయం సాధించాలి. గ్రూప్2నుంచి దక్షిణాఫ్రికా సెమీస్‌కువెళ్లడం దాదాపు ఖాయమైంది. టీమిండియా అడిలైడ్‌చేరుకునే క్రమంలో విరాట్‌కోహ్లీ ఓ ఫోటోను ఇన్‌స్టాలో షేర్‌చేసాడు. దీనిపై నెటిజన్లు స్పందించారు. హోటల్ గదిని లాక్‌చేసుకుని వెళ్లండి ఆటతోపాటు మీభద్రత కూడా మాకు ముఖ్యమే. దయచేసి జాగ్రత్తగా ఉండండి అంటూ కోహ్లీకి సలహా ఇచ్చారు.

## ట్విట్టర్ ఇకపై మరింత భారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** టెస్లాసిఇఒ, బిలియనీర్ ఎలాన్ మస్క్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విట్టర్ కొనుగోలు చేసినప్పటి నుంచి ప్రతీ రోజు ఏదో ఒక సెన్సేషన్‌లో సోషల్ మీడియాలో హల్‌చల్‌చేస్తున్నారు. మస్క్ సరికొత్త ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు తాజాగా తెలుస్తోంది. బ్లూ టిక్ సబ్‌స్క్రిప్షన్‌ల ద్వారా ఆదాయం పెంచుకోవాలని యోచిస్తున్నారన్న వార్త ట్రెండ్ అవుతోంది. ఇప్పటి వరకు బ్లూటిక్ అంటే గౌరవంగా, అఫీషియల్ ఖాతాగా భావించేవారు. ఇప్పుడిక వారికినెలకు సుమారు రూ.1640 భారంగా మారనుంది. 44 బిలియన్ డాలర్లు వెచ్చించి ట్విట్టర్‌ను కైవసం చేసుకున్న మస్క్ ట్విట్టర్ చందాదారులకు గట్టి షాక్ ఇవ్వనున్నట్లు తెలిసింది. ముఖ్యంగా ట్విట్టర్‌కు బాగా ఎడిక్ట్ అయిన బ్లూ టిక్ వెరిఫైడ్ అకౌంట్ యూజర్ల నుంచి సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలను వసూలు చేయాలని ఎలన్ మస్క్ భావిస్తున్నారు. ది వెర్జ్



నివేదిక ప్రకారం, బ్లూటిక్ సబ్‌స్క్రిప్షన్ కోసం వినియోగదారుల నుంచి నెలకు 20 డాలర్లు వసూలు చేయనున్నట్లు తెలిసింది. దీనిపై అధికారిక ధృవీకరణ లేనప్పటికీ, బ్లూటిక్ ఉన్న చందాదారులు ఈ కొత్త నిబంధన ప్రకారం చెల్లింపు చేయాల్సిందే. ఇందుకుగాను యూజర్లకు 90 రోజులు గడువు ఇస్తారు. గడువులోపు చెల్లించక పోతే సదరు యూజర్లు ట్విట్టర్ వెరిఫికేషన్ బ్యాడ్జ్‌ను కోల్పోతారు. అంతేకాకుండా ఈ ఫీచర్‌కు ప్రారంభించడానికి ఉద్యోగులకు నవంబర్ 7 వరకు గడువిచ్చారు. లేదంటే వారికి ఉద్వాసన తప్పదని కూడా హెచ్చరించినట్లు సమాచారం. అయితే అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో సబ్‌స్క్రిప్షన్ పద్ధతి అమల్లో ఉంది. ప్రస్తుతం అమెరికాలో నెలకు 5 డాలర్లు వసూలు చేస్తోంది.

## ఫోర్బ్స్ జాబితాలో అదానీకి మూడో స్థానం

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** దేశీయ అత్యంత సంపన్నుడు గౌతమ్ అదానీ మరోసారి ప్రపంచ కుబేరుల జాబితాలో మూడోస్థానానికి చేరుకున్నారు. భారతీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండు వారాలుగా ర్యాలీ చేయడంతో గౌతమ్ అదానీ సంపద పెరిగింది. దీంతో ఫోర్బ్స్ తాజా రియల్ టైమ్ బిలియనీర్ల జాబితాలో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌ను అధిగమించి అదానీ మూడో స్థానంలో నిలిచారు. సోమవారం అదానీ సంపద సుమారు రూ.3,500 కోట్లకుపైగా పెరగడంతో మొత్తం సంపద రూ.10.90 లక్షల కోట్లకు చేరుకుంది. ఇక ఫోర్బ్స్ తాజా వివరాల ప్రకారం, 223.8 బిలియన్ డాలర్లతో ఎలాన్ మస్క్ అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, రెండోస్థానంలో 154.4 బిలియన్ డాలర్లతో బెర్నార్డ్ ఆర్నాల్ట్, 126.9 బిలియన్ డాలర్లతో జెఫ్ బెజోస్ నాలుగో స్థానంలోనూ, 104.5 బిలియన్ డాలర్లతో వారెన్ బఫెట్ ఐదోస్థానంలో, 102.9 బిలియన్ డాలర్లతో బిల్‌గేట్స్ ఆరో స్థానంలో, 102.5 బిలియన్ డాలర్లతో ల్యారీ ఎలిసన్ ఏడో స్థానంలో, 89.8 బిలియన్ డాలర్లతో భారతీయ సంపన్నుడు ముఖేష్ అంబానీ ఎనిమిదో స్థానంలో, 83.5 బిలియన్ డాలర్లతో ల్యారీ పేజ్ తొమ్మిదో స్థానంలో, 81.6 బిలియన్ డాలర్లతో కార్లోస్ స్లిమ్ హెలూ పదో స్థానంలో ఉన్నారు. గత వారం అమెజాన్ బలహీనమైన అమ్మకాలను వెల్లడించిన నేపథ్యంలో జెఫ్ బెజోస్ సంపద గణనీయంగా తగ్గింది. దీని తర్వాత అమెజాన్ కంపెనీల షేర్ ధర క్షీణించింది. తాజాగా గౌతమ్ అదానీ గ్రూప్ విలువను లక్ష కోట్ల డాలర్లకు చేర్చాలనే లక్ష్యంలో భాగంగా 12.30 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్లు కంపెనీలు ప్రతినిధులు ప్రకటించారు. ఈ పెట్టుబడులను గ్రూప్ గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్లు, విమానాశ్రయాలు, హెల్త్‌కేర్ వంటి పరిశ్రమల్లో పెట్టనున్నట్లు పేర్కొన్నారు. కాగా అదానీ గ్రూప్ మార్కెట్ విలువ కేవలం యేడేళ్లలో 16 రెట్లు పెరిగింది. 2015లో సుమారు 1.32 లక్షల కోట్ల రూపాయల నుంచి 2022 నాటికి 21.50 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది.



## డిసిఎక్స్ సిస్టమ్స్ ఐపిఒ షురూ




**ముంబై, అక్టోబరు 31:** ఎలక్ట్రానిక్ సబ్‌సిస్టమ్‌లు, కేబుళ్లు, వైర్ హార్నెస్ అసెంబ్లీలను ఉత్పత్తి చేసే డిసిఎక్స్ సిస్టమ్స్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. నవంబర్ 2వ తేదీ వరకు ఈ ఐపిఒ కొనసాగనుంది. ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ ప్రాజెక్టుల్లో ఈ కంపెనీ విదేశీ 'ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్'కు భారత ఆఫ్‌సెట్ భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఈ ఐపిఒలో మొత్తం రూ.500 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీంట్లో 400 కోట్ల రూపాయలు తాజా షేర్ల ద్వారా సమీకరించుకోనుండగా, మిగిలిన 100 కోట్ల రూపాయలు 'ఆఫర్ ఫర్ సేల్' షేర్ల విక్రయం ద్వారా పొందనున్నారు. డీమ్యాట్ ఖాతాలకు షేర్ల బదలీ నవంబర్ 10. కనీసం ఆర్డర్ చేయాల్సిన షేర్లు 72. ఒక్కో షేరు ముఖ విలువ రూ.2గా నిర్ణయించారు. అర్హతగల సంస్థాగత ఇన్వెస్టర్లకు వాటా 75శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్ల వాటా 15శాతం, చిన్న ఇన్వెస్టర్లు 10 శాతం చొప్పున ఉన్నారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధుల నుంచి 110 కోట్ల రూపాయలను రుణ భారం తగ్గించుకోవడానికి, రూ.160 కోట్లను నిర్వహణ మూలధనానికి, రూ.44.9 కోట్లను అనుబంధ సంస్థల్లో పెట్టుబడికి వినియోగించనున్నారు. ఈ కంపెనీ ఇప్పటికే రూ.225 కోట్లను యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి సమీకరించింది. బిఎన్‌పి పరిబస్, వోల్‌రాడో వెంచర్, హెచ్‌డిఎఫ్‌సి లార్జ్ అండ్ మిడ్‌క్యాప్, మోతీలాల్ ఓస్వాల్ వంటి దిగ్గజ సంస్థలు యాంకర్ ఇన్వెస్టర్ల జాబితాలో ఉన్నాయి.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై,అక్టోబరు 31:** విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, అంతర్జాతీయ మార్కెట్ల అండతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు, ఏ దశలోనూ వెనక్కి తగ్గలేదు. దాదాపు అన్ని రంగాల్లో కొనుగోళ్లపై ఆసక్తి చూపాయి. ఉదయం సెన్సెక్స్ 60,246.96 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 786.74 పాయింట్లు పుంజుకొని 60,749.59 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 225.40 పాయింట్లు పెరిగి 18,012.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.76 వద్ద స్థిరపడింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ పిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు పుంజుకున్నాయి. డాక్టర్ రెడ్డీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టపోయాయి. అతుల్‌ఆటో షేరు సోమవారం 4శాతానికిపైగా పుంజుకొని రూ.289 వద్ద నిలిచింది. అక్టోబరులో ఈ షేరు ఇప్పటివరకు 58శాతం ర్యాలీ తీసింది. జులై-సెప్టెంబరులో బలమైన త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో మారుతి సుజుకి షేరు ఇంట్రాడేలో మూడుశాతానికిపైగా పెరిగింది. గత రెండు రోజుల్లో ఈ స్టాక్ 8శాతం పెరిగింది. బంధన్ బ్యాంకు షేరు సోమవారం 9.78 శాతం క్షీణించి రూ.239.40 పాయింట్ల వద్ద 10 నెలల కనిష్టానికి చేరింది.



## జొమాటోను వీడని చిక్కులు

**బెంగళూరు, అక్టోబరు 31:** ఫుడ్ డెలివరీ యాప్ జోమాటోకు తాజాగా మరో షాక్ తగిలింది. జనరల్‌గా ఆన్‌లైన్‌లో ఏదైనా ఆర్డర్ చేసేటప్పుడు, షాపింగ్ చేసేటప్పుడు, హోటల్‌కు వెళ్లేటప్పుడు రివ్యూలపై ఎక్కువ ఆధారపడతాం. ఎక్కువ రేటింగ్, పాటిజివ్ రివ్యూలు ఉన్నవాటిని మరో ఆలోచనలేకుండా ముందుకుపోతాం. అయితే జొమాటో తన ప్లాట్‌ఫాంలో నెగిటివ్ రివ్యూలను డిలీట్ చేసినట్లు తెలిసింది. ఈ మేరకు బెంగళూరుకు చెందిన ఒక మహిళా కస్టమర్ ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే, బెంగళూరుకు చెందిన దిశా సంఘ్వీ కోరమంగళలోని ఓ రెస్టారెంట్‌కు వెళ్లి భోజనం చేశారు. అయితే ఆ తర్వాత తనకు తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్ అయ్యిందంటూ జొమాటోలో రివ్యూ ఇచ్చారు. అంతేకాకుండా ఇలాంటి అనుభవం కేవలం తన ఒక్కదానికి మాత్రమే పరిమితం కాలేదని ఆరోపించారు. తన సహోద్యోగి కూడా ఫుడ్ పాయిజనింగ్‌కు గురయ్యాడని, గత కొన్ని నెలల్లో ఇలాంటి అనుభవాన్ని కలిగి ఉన్న అనేక మంది తన దృష్టికి వచ్చారని పేర్కొన్నారు. అయితే ఈ రివ్యూని తొలగించడం వివాదాన్ని రేపింది. అయితే ఇంటర్నెట్ వినియోగదారులు కంపెనీ చెబుతున్న కంటెంట్ మార్గదర్శకాలపై మండిపడుతున్నారు. తమ అనుభవాన్ని షేర్ చేస్తే దుర్వియోగం అంటున్నారు. ఇక కమెంట్స్ ఆప్షన్ దేనికి అని వినియోగదారులు ప్రశ్నించారు. 'హలో జొమాటో', నేను చూడాలనుకుంటున్నది సరిగ్గా ఇలాంటి రివ్యూనే. ఆహారం యావరేజ్‌గా ఉంటే, అది కేవలం ప్రయత్నించి దాటవేయడం మాత్రం. కానీ ఆ ఆహారం నా ఆరోగ్యాన్ని ప్రభావితం చేయగలిగితే, అది కచ్చితంగా హైలైట్ చేయాల్సిన విషయం. సమాధానం చెప్పాలి అని మరొకరు రాశారు.




## వాణిజ్యం

### చట్టాలపై అవగాహనలేని ఆటోమొబైల్ సిఇఒలు

**ముంబై, అక్టోబరు 31:** ప్రతి రంగంలోనూ కంపెనీలు పాటించాల్సిన నిబంధనలు, చట్టాలు చాలానే ఉంటాయి. సంస్థలు ఏ నిర్ణయం తీసుకోవాలన్నా, కార్యక్రమాలు జరపాలన్నా వీటిని తప్పక పాటించాలి. అయితే ప్రస్తుత దేశీయ ఆటోమొబైల్ కంపెనీల్లో ఈ పరిస్థితులు కాస్త భిన్నంగా ఉన్నాయి. ఆయా కంపెనీలు మేనేజ్‌మెంట్‌లోని కీలక హోదాల్లో ఉన్న వారికి వీటిపై అవగాహన అంతంత మాత్రంగానే ఉంటోంది. ఈ అంశం టీమ్‌లీజ్ రెగ్‌టెక్ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ఆటోమొబైల్ పరిశ్రమ పాటించాల్సిన నిబంధనలను సరళతరం చేయాల్సిన ఆవశ్యకతపై రెగ్‌టెక్ దీన్ని రూపొందించింది. దీని ప్రకారం చిన్నపాటి వాహనాల తయారీసంస్థ ఒక రాష్ట్రంలో వన్‌టైమ్, యేటా పాటించాల్సిన నిబంధనలు కనీసం 900 పైచిలుకు ఉంటున్నాయి. వన్‌టైమ్ అంశాలైన రిజిస్ట్రేషన్లు, అనుమతుల్లాంటివి పక్కన పెడితే కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి జాబితా కింద పాటించాల్సిన నిబంధనలు కూడా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో వందల కొద్దీ చట్టాలు, నిబంధనలను తెలుసుకుని, పాటించడంపై కెంపీల్లో అవగాహన అంతంత మాత్రంగానే ఉంటోంది. అనేకా నిబంధనలు, తేదీలు, డాక్యుమెంటేషన్ మొదలైనవన్నీ పాటించడం కష్టతరమవుతోంది. ఫలితంగా అనూహ్యంగా షోకాజ్ నోటీసులు అందుకోవడం, పెనాల్టీలు కట్టడం, లైసెన్సులు రద్దు కావడం వంటి పరిణామాలను ఎదుర్కొనాల్సి వస్తోంది. ఈ యేడాది ఏప్రిల్-మే మధ్య కాలంలో 34 ఆటోమొబైల్ కంపెనీలపై రెగ్‌టెక్ సర్వే నిర్వహించింది. దీని ప్రకారం గడచిన యేడాది కాలంలో తాము పాటించడంలో విఫలమైన కీలక నిబంధన కనీసం ఒక్కటైనా ఉంటుందని 95శాతం మంది కెంపిలు తెలిపారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.